ఈనాడు
చిత్తూరు
ఆదివారం 31 డిసెంబరు 2017 16 పేజీలు

వైకుంఠ ప్రదక్షిణం.. పుష్కర స్నానం



చక్రత్తాళ్వార్‌కు హారతి

- పరమపావనం... పర్వదినాలు పరిసమాప్తం
- లక్షలాదిగా వైకుంఠ ద్వార ప్రదక్షిణ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల దివ్యక్షేత్రం పరంగా అత్యంత విశేషమైన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలు పరిసమాప్తమయ్యాయి. రెండు పర్వదినాల్లో భక్తకోటి ఆధ్యాత్మికానందంతో తరించింది. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో శ్రీవారిని దర్శించి ముక్కోటి ప్రదక్షిణ మార్గంలో ప్రవేశించి దివ్యానుభూతిని పొందింది. శుక్రవారం వేకువజామున వైకుంఠ ఏకాదశి ఘడియల నుంచి శనివారం అర్ధరాత్రి వరకు రంగురంగుల విద్యుద్దీపాలతో, పరిమళాలు వెదజల్లుతున్న వర్ణరంజిత పుష్పాలతో అహ్లాదంగా అలంకరించిన వైకుంఠ ... మిగతా 7లో



ఈవ్ క్రాఫ్ట్ సంస్థ శనివారం రాత్రి తిరుపతిలో నిర్వహించిన 'సూపర్ మచ్చి' కార్యక్రమంలో విశేషంగా అలరించిన ఈటీవీ జబర్దస్త్ బృందం స్కిట్. కళాంజలి వస్త్రాలతో ర్యాంప్‌పై హొయలొలికించిన ఓ యువతి! 16లో

సూపర్ మచ్చి.. అందాలు నడిసొచ్చి!





గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, 'ఈనాడు' సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో 'యువత-భవిత' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్(బెంగళూరు) కె.విజయభాస్కర్ రాజు. చిత్రంలో ప్రొఫెసర్ ఎం.సురేష్, శ్రీచైతన్య విద్యాసంస్థల డీన్ రామ్‌మోహన్‌రావు, బీఎస్ఎంఎస్ డైరెక్టర్ (బెంగళూరు) ఎం.వి రామ్‌ప్రసాద్. 9లో

స్వచ్ఛ.. జన్మభూమిశ్చ!

- జనవరి 2 నుంచి 'జన్మభూమి-మా ఊరు'
- సమాయత్తమవుతున్న యంత్రాంగం
- గ్రామసభల నిర్వహణకు రూ.కోటి నిధులు



ఈనాడు డిజిటల్-చిత్తూరు

ప్రభుత్వ యంత్రాంగమంతా ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యల్ని పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలకు సర్వం సిద్ధమవుతోంది. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినప్పటి నుంచి ఏటా జనవరిలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ప్రతిసారీ ప్రజల నుంచి అర్జీలు పోటెత్తుతూనే ఉన్నాయి. పరిష్కారం పాక్షికంగానే ఉంది. ఈ సారి గతం కంటే పూర్తి భిన్నంగా గ్రామసభలను నిర్వహించాలని మంత్రి అమర్‌నాథరెడ్డి, కలెక్టర్ ప్రద్యుమ్న అన్నిశాఖల అధికారులకు ఇప్పటికే మార్గనిర్దేశం ... మిగతా 7లో

కొత్తగా రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు: **45520**
ఆన్‌లైన్‌లో నమోదు చేసినవి: **40598**
(వీటికి గ్రామసభల్లో మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.)

పింఛన్ల కోసం ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తులు : **36వేలు**

జన్మభూమి గ్రామ సభల్లో వచ్చే అర్జీల అంచనా: రోజుకు **10-15** వేలు.
మొత్తం స్వీకరించనున్న అర్జీలు: దాదాపు **1.5** లక్షలు

రూ.4 కోట్లతో ఈ-రిక్షాల కొనుగోలు

స్మార్ట్‌సిటీ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలిక సంస్థకు అవసరమైన 50 ఈ-రిక్షాల కొనుగోలుకు స్మార్ట్‌సిటీ పాలకమండలి సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. తుడా కార్యాలయంలో జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న అధ్యక్షతన జరిగిన స్మార్ట్‌సిటీ పాలకమండలి సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. పాలకమండలి తీర్మానాలను నగరపాలిక కమిషనర్ హరికిరణ్ వివరించారు. నగరంలోని స్మార్ట్‌సిటీ ప్రతిపాదిత 746 ఎకరాలలో ఉన్న నాలుగు ప్రాథమిక పాఠశాలల్లో ఈ-హెల్త్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సభ్యులు ఆమోదం తెలిపారని, దిల్లీకి చెందిన హెల్త్‌సెట్ గో అనే సంస్థ విద్యార్థుల సంపూర్ణ సంరక్షణ ... మిగతా 7లో

9న కుప్పంలో ముఖ్యమంత్రి పర్యటన

❖ శాఖల వారీగా లక్ష్యాలను పూర్తి చేయండి ❖ జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న, అధికారులు

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 9న తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తారని.. ఈ మేరకు అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలో జిల్లాస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. జనవరి 2 నుంచి నిర్వహించనున్న జన్మభూమి-మావూరు 5వ విడత కార్యక్రమాన్ని అధికారులంతా సమన్వయంతో పండుగలా నిర్వహించాలన్నారు. ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన వినతులను వందశాతం పరిష్కరించాలని, ఆర్థికాంశాలు కాని వినతులను 1వ తేదీకి పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా పంచాయతీ అధికారి, గ్రామీణాభివృద్ధి, జడ్పీ, హౌసింగ్ శాఖల్లో పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. రానున్న రెండు రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు. జన్మభూమిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల వారీగా బుక్‌లెట్‌లను తయారు చేసి ప్రదర్శించాలని ఆదేశించారు. అధికారులంతా సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా వ్యవహరించాలని, ఫేస్ బుక్, ట్విట్టర్‌లలో ఖాతాలు తెరవాలని సూచించారు. 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కుప్పంలో చేపట్టాల్సిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల జాబితాను రూపొందించాలన్నారు. వీటికి సంబంధించిన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం కచ్చితంగా పూర్తి చేసి వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ-2 చంద్రమౌళి, సీపీవో భాస్కర శర్మ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి :

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు వేగవంతం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ పక్కా గృహాల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో పక్కా గృహనిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. అంగన్‌వాడీ భవనాలు, ఉపాధిహామీ పథకం పనులు, ఎన్టీఆర్ జలసిరి, గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, పీఎంజీఎస్‌వై తదితర పథకాలపై సమీక్షించారు. జిల్లాలో పక్కాల గృహాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయిస్తున్నట్లు జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న సీఎస్‌కు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ జేడీ విజయకుమార్


సాగు సమస్యల పరిష్కారమే లక్ష్యం

○ త్వరగా పూర్తిగా రైతు రథాల పంపిణీ
○ వ్యవసాయ శాఖ జేడీ విజయకుమార్

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి గ్రామసభల్లో పంట రుణమాఫీ, వేరుసెనగ పంట నష్టపరిహారానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖ తరఫున కృషి చేయాలని జేడీఏ విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. రుణమాఫీ కోసం మూడో విడతగా ఇప్పటి వరకు 1.10 లక్షల మంది రైతులకు రూ.110 కోట్లు జమ అయ్యిందని, ఇంకా 1.14 లక్షల మంది రైతులకు నగదు జమ కావాల్సి ఉందన్నారు. బాండ్లు రాకపోవడం, ఆధార్, బ్యాంకు నమోదులో తప్పుల కారణంగా కొందరు రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రుణమాఫీ, వేరుసెనగ పంట నష్టపరిహారం నగదు జమలో తలెత్తిన సమస్యలపై బ్యాంకు అధికారుల నుంచి సరైన సమాధానం ఇవ్వకపోవడంతో రైతులు వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. జన్మభూమి గ్రామసభలకు ముందుగానే గ్రామాల వారీగా రైతుల సంఖ్య, ఎంత మంది రుణమాఫీ, పంట నష్టపరిహారం పొందారు, జమ అయిన నగదు వివరాలెంత? తదితర వివరాలు చదివి విన్పించాలన్నారు. రుణమాఫీ, పంట నష్టపరిహారంపై ప్రస్తావనకు వచ్చే సమస్యలపై స్పష్టంగా పరిష్కారాలను సూచించాలని చెప్పారు. సేంద్రియసాగు ఆవశ్యకత, ప్రయోజనాలపై రైతులకు వివరించాలని కోరారు. జనవరి 5 లోగా లబ్ధిదారులకు రైతు రథాలు పంపిణీ చేయాలన్నారు. రసాయనిక ఎరువులు విక్రయాలకు బయోమెట్రిక్ విధానం పాటించని దుకాణాలపై చర్యలు తీసుకోవాలని జేడీఏ స్పష్టం చేశారు. ఎరువులు, విత్తనాల, పురుగు మందుల నమూనా(శాంపుల్స్) లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత మిషన్ తదితర పథకాల అమలు, ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డీడీలు యుగంధర్, రేణుకాదేవి, ఏడీలు మనోహర్, ఓబులేష్‌నాయక్, ఏడీలు, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన వ్యవసాయాధికారులు



ప్రజలకు అవసరమైన మొక్కలను అందించండి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి మొక్కలు కావాలో తెలుసుకుని వాటినే పంపిణీ చేయాలని అటవీశాఖ పశ్చిమ విభాగం డీఎఫ్‌వో చక్రపాణి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో ఆ శాఖ రేంజర్లు, డిప్యూటీ రేంజర్లతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. కొత్తగా ప్రారంభించిన నర్సరీల్లో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. కందకాల తవ్వకం పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనులకు ఇది వరకు బిల్లులు బకాయిలుండేవని, ప్రస్తుతం నిధులు మంజూరైనందున లబ్ధిదారుల ఖాతాలో జమ చేసినట్లు స్పష్టం చేశారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో జనవరి 7న ప్రకృతి వనరులు అనే అంశాన్ని కేటాయించారని, ఆరోజు అటవీ అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో రేంజ అధికారి మాధవరావు, డీఆర్‌వో మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అటవీ శాఖ అధికారులతో సమావేశమైన డి.ఎఫ్.ఓ చక్రపాణి



టెలీ సంభాషణలో జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, పక్కన జడ్పీ సీఈవో తుకారాం

పకడ్బందీగా జన్మభూమి నిర్వహించండి

టెలీ సంభాషణలో జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

చిత్తూరు (జిల్లాపరిషత్), న్యూస్‌టుడే : జన్మభూమి ఐదో విడత కార్యక్రమాన్ని పకడ్బందీ ప్రణాళికతో విజయవంతం చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి ఎంపీడీవోలను ఆదేశించారు. శనివారం ఆమె జిల్లాలోని ఎంపీడీవోలతో జడ్పీ కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి జన్మభూమిలో పాల్గొందామని, అందరూ సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామసభల్లో ప్రజలందరిని భాగస్వాములను చేయాల్సిన బాధ్యత ఎంపీడీవోలు, తహశీల్దార్లపై ఉందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలి ఆమె పేర్కొన్నారు.

‘మీ కోసం’ సమస్యలను పరిష్కరించండి : జడ్పీ సీఈవో

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ‘మీ కోసం’లో వచ్చిన వినతులను జన్మభూమి సభలకు ముందే పరిష్కరించాలని అధికారులకు జడ్పీ సీఈవో తుకారాం ఆదేశించారు. పలు మండలాల్లో 8వేలకు పైగా వినతులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిపై ఎంపీడీవోలు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో అత్యధికంగా బైరెడ్డిపల్లె మండలంలో 8వేలకు పైగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెద్దపంజాణిలో 5వేలు, వి.కోటలో 5,600 తదితర మండలాల్లో ఉన్న సమస్యలను పంచాయతీలుగా వారీగా వర్గీకరించి.. పరిష్కారానికి చొరవచూపాలని చెప్పారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి మాట్లాడుతూ బ్యాంకు రుణాలు మంజూరు కాకుండా పెండింగ్‌లో ఉన్నవాటిపై ఎంపీడీవోల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే వాటి మంజూరుకు బ్యాంకు అధికారులతో చర్చించి పరిష్కరించాలని పేర్కొన్నారు.

పాదయాత్రలో..పలకరింత..!

తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర 47వ రోజు తంబళ్ళపల్లె మండలంలో కొనసాగింది. వసంతపురం క్యాంపు నుంచి ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర ఉప్పుళూరివాండ్లపల్లె, కొత్తపల్లె, గోపిదిన్నె, ఎర్రగుండ్లపల్లె క్రాస్, బోర్రెడ్డివారికోట, బోయపల్లె, గోల్లపలోల్లపల్లె, దిగువబోయపల్లె, బాలకవారిపల్లె గుండా తంబళ్ళపల్లె వరకు సాగింది. తంబళ్లపల్లె క్రాస్‌లో బహిరంగ సమావేశం అనంతరం బూదలవారిపల్లె, రామిగానిపల్లె, మూలపల్లె క్యాంపు వరకూ 12 కిలోమీటర్ల దూరం కొనసాగింది. పాదయాత్రలో రాష్ట్ర నేత, ఎంపీ విజయసాయిరెడ్డి, జిల్లాలోని ప్రధాన నాయకులు, నియోజకవర్గం నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు. దారిపొడవునా మహిళలు, దివ్యాంగులు, యువకులు, రైతులు, నిరుద్యోగులను జగన్ ప్రత్యేకంగా పలకరించారు. తంబళ్లపల్లెలో పాదయాత్ర జనంతో నిండింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ ద్వారకనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు కార్యక్రమం పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి బర్నిగుట్ట మద్దిరెడ్డి, మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పాదయాత్రలో జగన్ పరివారం

పట్టుగూళ్ల ధరలు

రూ.లలో

కనిష్టం	370.10
గరిష్టం	480.10
సగటు	436.52

టమోటా ధరలు

ఏ.గ్రేడ్	04.00-06.00
బి.గ్రేడ్	01.60-03.80


వైకుంఠ ద్వారం వద్ద వేంచేసిన శ్రీదేవిభూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి


స్వామివారి దర్శనం కోసం వరుసలో వేచిఉన్న భక్తులు

మార్మోగిన గోవింద నామస్మరణ

వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారి దర్శనభాగ్యం

నారాయణవనం, న్యూస్‌టుడే: నారాయణవనంలో వెలసిన శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వైకుంఠ ద్వాదశి పర్వదినం సందర్భంగా శనివారం గోవిందనామస్మరణలతో మార్మోగింది. ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు చేసి నిత్యకైంకర్య పూజలు చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామివారికి వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ స్నపన తిరుమంజనసేవ చేసి నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు, సుగంధపరిమళ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. దేవేరులతో తిరుచ్చివాహనాన్ని అధిరోహించిన స్వామివారు వైకుంఠ వాకిలి వద్ద వేంచేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేలసంఖ్యలో భక్తులు ఉత్తరద్వారం ద్వార ప్రవేశించి స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్‌భట్టాచార్యులు, శ్రీనివాసభట్టాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ చంద్రమౌళీశ్వరశర్మ, పర్యవేక్షకుడు నాగరాజు, జూనియర్ సహాయకులు వీరయ్య, జమేదారు వేంకటేశ్వర్లు, ఎస్సై దస్తగిరి, తితిదే, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దోష నివారణ పూజలకు ఆదరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏదైనా.. అనుకున్న పనులు సక్రమంగా జరగకపోతే.. గ్రహస్థితి బాగోలేదని.. అందుకు పరిహారంగా పూజలు చేయించడం సర్వసాధారణం. విదేశీయులూ అదే రీతిలో.. వాళ్ల సమస్యల పరిష్కారం కోసం ఇక్కడి ఆలయంలో రాహు, కేతు సర్పదోష నివారణ పూజలను చేయించడం ప్రత్యేకతను సంతరించుకుంది. సాధారణంగా విదేశీ భక్తులు హిందూ ఆలయాల సందర్శనకు రావడం సర్వసాధారణమే. ఇక్కడ పూజలు చేయించుకోవడం విశేషం. రష్యాకు సంబంధించిన భక్తులు శనివారం ఆలయంలోని సహస్రలింగేశ్వరుని సన్నిధిలో రాహు, కేతు సర్పదోష నివారణ పూజలను చేయించారు. రష్యాలో వాళ్లు నివాసముంటున్న ప్రాంతానికి సమీపంలో ఉన్న ప్రవాస భారతీయులు.. ముక్కంటీశుని ఖ్యాతిని గురించి చెప్పడంతో పూజలు నిర్వహించేందుకు వచ్చినట్లు భక్తులు 'న్యూస్‌టుడే'కు వివరించారు. ఇక్కడి సంప్రదాయాలకు అనుగుణంగా భక్తిశ్రద్ధలతో ముగ్గురు విదేశీ మహిళలు పూజలు చేయించుకోవడం ఇక్కడి భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది.


సహస్రలింగేశ్వరుని సమీపంలో రాహు, కేతు పూజలు చేయిస్తున్న విదేశీ భక్తులు


ప్రదోష నందీశ్వరునికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రధానార్చకులు కార్తికేశవన్


వైభవంగా మహాప్రదోష పూజలు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పళ్లికొండేశ్వరాలయంలో మహాప్రదోష పూజలు శనివారం వేడుకగా జరిగాయి. క్షీరసాగర మథనంలో వెలువడ్డ హాలాహల సేవనంతో మైకంలోని పరమేశ్వరుడికి చేసిన సపర్యలకు లోకపాలన వరాన్ని పొందిన నందీశ్వరునికి అర్చకులు విశేష అభిషేకాలను నిర్వహించారు. ఆలయంలోని 12 అడుగుల పళ్లికొండేశ్వరునికి ఉదయం తైలకాభిషేకం చేసి వెండి తొడుగులతో అలంకరించారు. సాయంత్రం ఆలయ ప్రదోష మండపంలో కొలువైన ఏకాంత నందీశ్వరునికి ప్రధానార్చకులు కార్తికేశవన్ మహాప్రదోష పూజలు చేశారు. అనంతరం వెండితొడుగులు, ఫలపుష్పాదులు, పచ్చగడ్డిలతో అలంకరించి కుంభహారతి, మహాదీపారాధన అందించారు. ప్రదోష పూజానంతరం ఆలయంలో కామధేనువాహనంపై ఆసీనులైన మరగదాంబికా సమేత వాల్మీకేశ్వరులను ఆలయ ప్రదక్షిణ చేయించారు. ఏర్పాట్లను ఛైర్మన్ తిరునీలకంఠన్, ఈవో మునిశేఖరరెడ్డి, పాలకవర్గసభ్యులు ఆటోబాలాజి, పార్థిబన్, వెంకటకృష్ణయ్య, వాసురెడ్డిలు పర్యవేక్షించారు. స్వామిని ఎమ్మెల్యే ఆదిత్య భార్య కాత్యాయణి సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. సత్యవేడు ఎస్సై మల్లేష్‌యాదవ్ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.


కామధేను వాహనంపై ఆసీనులైన మరగదాంబికా సమేత వాల్మీకేశ్వరస్వామి

చారిత్రక గోపురాన్ని పరిరక్షించాలి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి కోటకు సమీపంలో రెడ్డివారిపల్లె గ్రామంలోని పొలాల్లో శిథిలావస్థకు చేరిన చారిత్రక గోపురాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని పురావస్తు పరిశోధకుడు, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు. వారసత్వ కట్టడాలు పరిరక్షణలో భాగంగా ఆయన జీవీ రమణ, డాక్టర్ పి.సుబ్రమణ్యం తదితరులతో కలిసి తిరుపతి పరిసరాల్లో పర్యటించారు. చంద్రగిరి కోటకు వెనుక వైపున గల రెడ్డివారి పల్లె పొలాల్లో చుట్టూ చెట్లు, పొదలతో కమ్ముకున్న ఒక గోపురం, యజ్ఞశాల, ఆలయ పునాదులు శిథిలావస్థకు చేరడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల మొదటి ప్రాకారంలోని భాండాగారపు బయట గోడమీద ఉన్న శాసనంపై సిద్ధన్‌కుట్టై అనే గ్రామ వివరాలు ఉన్నాయని, అదే నేటి రెడ్డివారి పల్లె అని తెలిపారు. సమీపంలో ఉన్న కొట్టాల గ్రామం (రైల్వేస్టేషన్) నాటి కొట్టాల స్థలమని, ఆలయ శిథిలాలున్న స్థలాన్ని యజ్ఞశాల అని పిలిచే వారని.. తితిదే చరిత్రపై పరిశోధన చేసిన గోపీకృష్ణ వివరించారు. 584 సంవత్సరాల చరిత్ర గల గోపురాన్ని పరిరక్షించడానికి రాష్ట్ర పురావస్తు శాఖ చర్యలు చేపట్టాలని, తితిదే దీనిని దత్తత తీసుకుని జీర్ణోద్ధరణ చేయాలని శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.


గోపురం వద్ద కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి

1నుంచి విధుల్లోకి క్షురకులు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే కల్యాణకట్టలో పనిచేస్తున్న సేవ క్షురకులు భక్తుల నుంచి నగదు వసూలు చేస్తున్నారనే విజిలెన్స్ నివేదికతో 240 మందిని తొలగించడంతో వారు నెల రోజులకు పైగా తిరుపతిలోని తితిదే పరిపాలనా భవనం ఎదుట ధర్నా చేసిన విషయం విధితమే. క్షురకుల పోరాట ఫలితంగా.. నూతన సంవత్సర కానుకగా 2018 జనవరి 1వ తేదీ నుంచి తిరిగి విధుల్లోకి తితిదే తీసుకోనుంది. దీంతో క్షురకులు ఆనందంగా 1వ తేదీ నుంచి విధుల్లోకి చేరనున్నారు.


ప్రత్యేకతను సంతరించుకున్న ముక్కంటి ఆలయంలోని మహాద్వారం

మహాద్వారం.. హరితమయం

ముక్కంటి ఆలయంలోని మహాద్వారం వద్ద.. ఇన్నాళ్లపాటు కన్పిస్తున్న రాతిగోడలు ఒక్కసారిగా.. హరితవనంగా మారడం భక్తులను ఎంతో ఆశ్చర్యానికి.. ఆకర్షణకు గురిచేస్తోంది. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సూచన మేరకు ఆలయ ఆవరణలో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు వీలుగా.. వేలాడే మొక్కలు (వర్టికల్ గార్డెన్) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ పనులకు టెండర్లు నిర్వహించగా.. హైదరాబాదుకు చెందిన ఓ సంస్థ టెండర్ దక్కించుకుంది. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఆలయంలోని మహాద్వారం వద్ద ఈ వేలాడే మొక్కలను ఏర్పాటు చేశారు. దర్శనార్థం వచ్చే భక్తులను ఈ మొక్కలు ఎంతో కనువిందు చేస్తున్నాయి. రోజూ రెండు దఫాలు నీళ్లు నింపేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలోని పలు గోపురాలు, మండపాల వద్ద ఈ తరహా హరిత వనాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

5న కాణిపాకం ఆలయంలో సంకటహార గణపతి వ్రతం

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో జనవరి 5వ తేదీన సంకటహర చతుర్థి సందర్భంగా... సంకటహర గణపతివ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు తెలిపారు. ప్రతినెల సంకటహర చతుర్థి సందర్భంగా ఉదయం, సాయంత్రం భక్తుల సౌకర్యార్థం సామూహిక వ్రతం జరుపుతున్నట్లు ఈవో వివరించారు. రాత్రి స్వామివారికి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈవో తెలిపారు.

తిరుపతి

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, TIRUPATI
S.O.P.No.119/2017

B.Rami Reddy, S/o. B.Subba Reddy, Hindu, aged about 41 years, residing at 1-2, Bus Stand, Tiruchanur, Tirupati Urban Mandal (Adhaar No. 8580 7255 3375) **..Petitioner**

Vs.


1. The Tirumala Tirupati Devasthanams, represented by its Executive Officer, Tirupati.
2. The Special Grade Deputy Executive Officer, Sri Padmavathi Ammavari Temple, TTD, Tirupati. **...Respondents**

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా కె.వసంత అను ఆమె పిటిషనర్‌ను వివాహం చేసుకొన్నది. ఆమె టి.టి.డి.లో స్వీపర్ ఉద్యోగం చేస్తూ 26-8-2015వ తేదీన మరణించినది. వీరికి పిల్లలు లేరు. సదరు కె.వసంతకు సంబంధించిన ఉద్యోగం, ఇతర లావాదేవీలు పిటిషనర్‌కు సంక్రమించవలెను. కావున పిటిషనర్ పైకోర్టునందు తన పేరున సక్సేషన్ సర్టిఫికేట్ ఇవ్వవలసినదిగా కోరియున్నారు. ఇందుపై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల తేదీ: 23-1-2018 ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తిరుపతినందు నేరుగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు.

వాయిదా తేది: 23-1-2018

ఎం.మోహన్‌రాజు
అడ్వకేట్, తిరుపతి.



☛ జీవన మరణాలు, సుఖదుఃఖాల్లో భగవంతుడి కృప సమానంగా ప్రసరిస్తుంది. ఆయన ప్రపంచమంతా నిండి ఉన్నాడు. మనో నేత్రాన్ని తెరచి, ఆయన్ని గ్రహించండి. - స్వామి వివేకానంద



అగ్నిమాపక శాఖ విస్తృత తనిఖీలు

నూతన సంవత్సర వేడుకల భద్రతా ఏర్పాట్లపై పరిశీలన

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో అగ్నిమాపక నిరోధక పరికరాల వినియోగంపై జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. శనివారం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఒక బృందం, కార్పొరేషన్ ఆర్ఎఫ్‌వో జ్ఞానసుందరం ఆధ్వర్యంలో మరో బృందం తనిఖీలను చేపట్టాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 హోటళ్లు, ఫంక్షన్ హాళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపకశాఖాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. తిరుపతి నగరంలోని కొన్ని ప్రముఖ హోటళ్లలో చిన్నచిన్న లోపాలు ఉన్నాయని వాటిని సరిదిద్దుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. మరోమారు వాటిని పరిశీలిస్తామన్నారు. ముఖ్యంగా పార్టీలు జరిగే హోటళ్లలో విద్యుత్ అంతరాయం ఏర్పడినా, రేడియం స్టిక్కర్స్‌తో బయటకు వెళ్లేలా సూచికలు ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. కిటికీలు, తలుపులు పూర్తిస్థాయిలో మూయకూడదని తెలిపారు. ప్రమాదాలు నియంత్రించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలను విపత్తు నివారణ శాఖ చేపట్టినట్లు వెల్లడించారు. అందులో భాగంగానే హోటల్ సిబ్బందికి అగ్నినిరోధక పరికరాల వినియోగంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. తనిఖీలు ఆదివారం కూడా కొనసాగుతాయని తెలిపారు. తనిఖీల్లో తిరుపతి అగ్నిమాపక శాఖాధికారి శంకరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని ప్రముఖ హోటల్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసులు, నగర అధికారి శంకరప్రసాద్ తదితరులు



ఊంజల్ మండపంలో స్కంధమూర్తి

తెప్పలపై స్కంధుని దర్శనం

తిరుపతి(కపిలతీర్థం), న్యూస్‌టుడే: శ్రీ కపిలేశ్వరాలయంలో జరుగుతున్న తెప్పోత్సవాల్లో భాగంగా మూడో రోజున స్కంధమూర్తి తెప్పలపై విహరించారు. శనివారం సాయంత్రం స్కంధమూర్తిని ఊంజల్ మండపంలో కొలువుదీర్చారు. ఆలయ పండితులు మణిస్వామి, స్వామినాథస్వామి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పుష్కరిణిలోని తెప్పలపైకి తీసుకొచ్చి భక్తుల సమక్షంలో పూజలు చేశారు. పుష్కరిణిలో అయిదు చుట్లు తిరుగుతూ భక్తులను కటాక్షించారు. ఉత్సవంలో ఆలయ డిప్యూటీ ఈవో సుబ్రహ్మణ్యం, ఏఈవో శంకర్‌రాజు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

టి.ఎం.ధాయాపతి, అడ్వకేట్,
డి.నెం. 10/62, మారుతీనగర్, తిరుపతి సెల్: 9000550679


కళాంజలి డ్రా విజేతకు రూ.3.75 లక్షల బంగారు నెక్లెస్



డ్రా తీస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

కళాంజలి షోరూమ్‌లలో కొనుగోళ్లు చేసిన వినియోగదారులకు వారం వారం 'మా బంగారు కళాంజలి' పేరుతో లక్కీ డ్రా తీస్తున్నారు. డిసెంబరు 23 నుంచి 29 మధ్యలో కొనుగోలు చేసిన వారి కూపన్లను శనివారం రాత్రి విశాఖ ఆర్కే బీచ్‌లో 'విశాఖ ఉత్సవ్' వేదికపై రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు డ్రా తీశారు. సుధీర్ (కూపన్ నెంబరు 002085) అనే వినియోగదారుడు రూ. 3.75 లక్షల విలువైన బంగారు నెక్లెస్ గెలుచుకున్నారు.

- ఈనాడు, విశాఖపట్నం



ప్రతాప్ - ఒక్కక్షణం	**సీవీఎస్**-సప్తగిరి ఎల్ఎల్‌బీ
జయశ్యామ్- 2 కంట్రీస్	**మినీప్రతాప్-** టైగర్ జిందాహై
విఖ్యాత్ - ఆక్సిజన్	**శ్రీనివాసతేజ-** జ్యూమాంజి
బిగ్‌సినిమా- గృహం	**పీజీఆర్-** హలో
వేల్‌రామ్స్- హలో	**తేజ -** సీత రామునికోసం
జగత్- ఎమ్‌సీఏ	**ఐ.ఎస్.మహల్-** నెక్స్ట్ నువ్వే
శ్రీనివాస - ఒక్కక్షణం	**పళణి-** వేళక్కారన్(త)
కృష్ణతేజ- ప్రాజెక్టు జెడ్	**సీఎస్ సినిమాస్(దేవేంద్ర)-** జ్యూమాంజి
సంధ్య - ఎమ్‌సీఏ	

రైతుబజారులో కూరగాయల ధరలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతిలోని రైతుబజారులో కూరగాయల ధర(కిలో)ల వివరాలను ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తెలిపారు. శనివారం నాటి ధరలు ఇలా..

టమోటా- రూ.07, వంకాయలు- రూ.18,34, బెండకాయలు- రూ.26, మిరపకాయలు- రూ.20, కాకరకాయలు- రూ.22,32, బీరకాయలు- రూ.30, కాలిఫ్లవర్(1)- రూ.25, అల్లం- రూ.36, క్యారెట్- రూ.46, క్యాబేజి- రూ.18, దొండకాయలు- రూ.20, సొరకాయలు- రూ.12, ఉర్లగడ్డలు- రూ.16, తెల్లగడ్డలు- రూ.40, ఎర్రగడ్డలు- రూ.42, చామగడ్డలు- రూ.30, కందగడ్డలు- రూ.30, పందిరి చిక్కుడు- రూ.24,34, గోరుచిక్కుడు- రూ.22, దోసకాయలు- రూ.16, అరటికాయ(1)- రూ.08, మునక్కాయలు- రూ.110, బీట్‌రూట్- రూ.24, ముల్లంగి- రూ.10, బీన్స్- రూ.16, ఆకుకూరలు(1)- రూ.05. ఈ ధరలు ఆదివారం ఉదయం 8గంటల వరకు అమలులో ఉంటాయి.





తిరుపతి



లబ్ధిదారుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ

పేదల సొంతింటి కల సాకారం

సంక్రాంతికి మరో 1256 ఇళ్లు పంపిణీకి సిద్ధం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరంలోని ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయనున్నట్లు తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలోని లలిత కళా ప్రాంగణంలో కమిషనర్ హరికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గృహ నిర్మాణ పథకం లబ్ధిదారుల సమావేశంలో ఆమె మట్లాడుతూ స్మార్ట్‌సిటీగా తిరుపతి మారనుందని, నగరంలో అద్దె ఇళ్లలో ఉంటూ అనేక అవస్థలు పడుతున్న ప్రజల సమస్యలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చుతామన్నారు. సంక్రాంతి నాటికి మూడో విడతలో మరో 1256 ఇళ్లను పంపిణీ చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం నగరపాలిక కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చారన్నారు. అనంతరం నగరపాలిక కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ దామినేడు వద్ద సకల సౌకర్యాలతో నాణ్యమైన ఇళ్లను నిర్మించామని, వాటిని ఇప్పటికే కంతులు చెల్లించిన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో అందజేయనున్నట్లు వివరించారు. ప్రతి లబ్ధిదారుడు రూ.40 వేలు చెల్లిస్తే వారికి సంక్రాంతికి ఇంటి తాళాలు అందజేస్తామన్నారు. తిరుపతి నగరపాలిక సంస్థ కార్యాలయంలో జనవరి 8 వరకు ప్రత్యేక రుసుముల వసూలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని, ఈనెల 8లోపు వారి వారి వాటాలను చెల్లించాలని కోరారు. ఇళ్లను కేటాయించేందుకు జనవరి 10న లబ్ధిదారుల సమక్షంలో లాటరీ తీయనున్నట్లు ప్రకటించారు. నగరపాలిక ఉపకమిషనర్ బాలాస్వామి మాట్లాడుతూ ఇప్పటికే కొందరు రూ.వెయ్యి నుంచి రూ.16 వేల వరకు వాటా సొమ్ము చెల్లించారని, మిగిలిన మొత్తాన్ని చెల్లించిన వారికి ఇళ్లను కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో నగరపాలిక అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: స్థానిక ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో గ్రంథాలయాధికారిగా పనిచేస్తున్న కె.ముత్యాలయ్య శెట్టికి ద్రవిడ వర్సిటీ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 'ది ఇంపాక్ట్ ఆఫ్ ఐసీటీ ఆన్ ది రీడింగ్ హాబిట్స్ ఆఫ్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ ఇన్ చిత్తూరు డిస్ట్రిక్ట్-ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై విభాగాధ్యాపకులు డాక్టర్ ఎ.కిషోర్ మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు ఆ వర్సిటీ పరీక్షల విభాగం ఒక ప్రకటనలో పేర్కొంది.



ముత్యాలయ్య శెట్టి

నేడు అండర్ 16, 19 రెజ్లింగ్ జిల్లా జట్లు ఎంపిక

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: సబ్-జూనియర్, జూనియర్ అండర్ 16, 19 రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు రెజ్లింగ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శ్రీనివాస క్రీడా సముదాయంలో ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఎంపికలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. సబ్-జూనియర్ విభాగంలో 2003 డిసెంబరు ఒకటో తేదీ లోపు పుట్టిన క్రీడాకారులు, జూనియర్ విభాగంలో 1998 జనవరి ఒకటో తేదీ లోపు పుట్టిన క్రీడాకారులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, పాఠశాల నుంచి వయస్సు ధ్రువీకరణ ప్రతం తప్పని సరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఎంపికైన జిల్లా జట్లు 2018 జవవరిలో ఒంగోలు, కడపలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్, జూనియర్ ఛాంపియన్‌షిప్ పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 83092 82917, 99590 17778 చరవాణి సంఖ్యలను సంప్రదించాలని సూచించారు.

అంతర్ వర్సిటీ క్రికెట్ పోటీలకు ఎస్వీయూ జట్టు



పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ఆచార్య శ్రీనాథ్, డాక్టర్ కృష్ణమూర్తి, టీమ్ మేనేజర్, శిక్షకులు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: విశాఖలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో వచ్చేనెల 3వ తేదీ నుంచి జరిగే దక్షిణ ప్రాంత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీలకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు ఎస్వీయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.కృష్ణమూర్తి పేర్కొన్నారు. పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు శనివారం ఆ వర్సిటీ గణితశాస్త్రం విభాగం, యూనివర్సిటీ డెవలెప్‌మెంట్ డీన్ ఆచార్య ఎస్.శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా దుస్తులను అందజేశారు.

* ఎంపికైన క్రీడాకారులు.. ఎ.సూర్య, ఇ.హేమాద్రి నాయుడు, ఎస్.బాబు, టి.ప్రవీణ్‌రాజు, కె.కల్యాణ్, ఎం.ఎన్.చారుకేష్, డి.మహ్మద్‌అలీ, పి.శశి కుమార్, ఎం.హేమంత్ ఉన్నారు. జట్టుకు టీమ్ మేనేజర్‌గా ఎస్వీయూ వ్యాయామ విభాగంకు చెందిన ఎస్.జాఫర్, కోచ్‌గా ఎస్వీయూ క్రికెట్ శిక్షకులు కె.శ్రీనివాసరెడ్డి వ్యవహరిస్తారని డైరెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు.

శ్రీసిటీ ఘన పురోగతి

అందరి సహకారంతో మరింత ముందడుగు: ఎండీ



రవీంద్రసన్నారెడ్డి, శ్రీసిటీ ఎండీ

శ్రీసిటీ (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: అంతర్జాతీయ వాణిజ్యానికి అనువైన కేంద్రంగా ప్రత్యేక ఆర్థిక జోన్ (సెజ్), దేశీయవిపణి కోసం డొమెస్టిక్ టారిఫ్ జోన్ (డీటీజడ్), ఫ్రీ ట్రేడ్ అండ్ వేర్ హౌసింగ్ జోన్(ఎఫ్‌టీడబ్ల్యూజడ్) ఎలక్ట్రానిక్ మ్యాను ఫ్యాక్చరింగ్ క్లస్టర్... ఇలా అన్నీ కలసి ఒకే చోట అభివృద్ధి సాధించిన దేశంలోని అత్యుత్తమ ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీగా.. శ్రీసిటీ ప్రత్యేక గుర్తింపు సాధించింది. బహుళారాష్ట్రంలో ఎన్నో విదేశీ పరిశ్రమలకు వేదికగా నిలిచిందని శ్రీసిటీ ఎండీ రవీంద్రసన్నారెడ్డి వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఇక్కడ ఆయన ప్రకటన విడుదల చేశారు.

● ఈ ఏడాది రూ.3146కోట్ల పెట్టుబడులతో 19 నూతన కంపెనీలు యూనిట్ల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటునకు తమతో ఎంవోయూ ఒప్పందం కుదుర్చుకున్నాయి.

● ఈ ఏడాది శ్రీసిటీలో నెలకొల్పిన వివిధ పరిశ్రమల నుంచి రూ. 659 కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయి.

● వ్యాపార, పారిశ్రామిక వర్గాల ప్రోత్సాహం, రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ అండదండలు, సిబ్బంది సహకారం, దైవానుగ్రహం తోడై 2017లో సైతం శ్రీసిటీ గణనీయమైన వృద్ధి సాధించి, ప్రగతిపథంలో ముందుకెళ్లింది.

● గత జులై 12వ తేదీన జెట్రో బృందం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలసి, శ్రీసిటీలో తమకు కావాల్సిన మరిన్ని వసతులపై ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన సీఎం రెండు వారాల్లో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు, రెండు నెలల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా వంటి కీలక నిర్ణయాలపై ఆదేశాలివ్వడమే కాకుండా, త్వరితగతిన ఏర్పాటుచేసేలా కృషిచేయడం గర్వకారణం. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ, చిత్తశుద్ధికి ఇదో ఉదాహరణ.

● ఈ ఏడాది పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కడం శ్రీసిటీ ప్రగతిలో మైలురాయి. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రగతి సాధించినందుకు ఇండియన్ బిల్డింగ్ కౌన్సిల్‌కు చెందిన 'గ్రీన్‌సిటీ గోల్డ్ రేటింగ్' అవార్డు శ్రీసిటీకి దక్కింది. ఈ అవార్డుతో దేశంలోని అతికొద్ది గ్రీన్‌ఫీల్డ్ నగరాల్లో శ్రీసిటీ ఒకటిగా గుర్తింపు సాధించింది. నేషనల్ సీఎస్ఆర్ లీడర్ షిప్ కాంగ్రెస్ అవార్డ్స్ వారిచే 'నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్', అసోఛామ్ వారిచే 'వైబ్రంట్, అండ్ ఫాసెస్ట్ గ్రోయింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఇన్ ఇండియా', సీఎంవో ఆసియా నుంచి 'మోస్ట్ సస్టయినబుల్ ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీ' అవార్డులను సొంతం చేసుకోవడం మాకెంతో సంతృప్తినిచ్చింది. ఇటీవలే బ్యాంకాక్‌లో హెరాల్డ్ మీడియా, బార్క్ సంస్థలచే 'ప్రిస్టేజియస్ బ్రాండ్స్ ఆఫ్ ఆసియా' అవార్డును అందుకున్నాం.

● రానున్న నూతన సంవత్సరంలో పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల మెరుగు వంటి అంశాలలో మరింత ప్రగతి సాధించేందుకు ప్రణాళికబద్ధంగా, సమష్టిగా పయనిస్తాం.



నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ జ్ఞాపికను తీసుకుంటున్న శ్రీసిటీ ఫౌండేషన్ అధ్యక్షుడు రమేష్ సుబ్రహ్మణ్యం (పాతచిత్రం)

పరిస్థితులకు అనుగుణంగా

రెవెన్యూలో మార్పులు రావాలి

❖ ఏడాదిలోనే డీఆర్వోగా మంచి పేరు తెచ్చుకున్నారు

❖ ఘనంగా డీఆర్వో పదవీవిరమణ సన్మాన కార్యక్రమం

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : భవిష్యత్తు పరిపాలనకు అనుగుణంగా రెవెన్యూలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ చేయనున్న రజియా బేగం సన్మాన కార్యక్రమాన్ని శనివారం రాత్రి జిల్లా సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలో కాలానికి అనుగుణంగా మార్పులు రావాలని, ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని వేగవంతమైన పాలన అందించేలా తమనుతాము తీర్చిదిద్దుకోవాలన్నారు. ఏడాది కాలంలోనే డీఆర్వోగా రజియా బేగం మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. వివిధ కార్యక్రమాలతో తాను, జేసీ బిజీగా ఉన్నా.. కలెక్టరేట్‌లో దస్త్రాలను సకాలంలో పూర్తి చేయడంతో రజియా బేగం కృషి అభినందనీయమన్నారు. పదవీవిరమణ అనంతరం స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. వృత్తిపై నిబద్ధతతో పనిచేశారని జేసీ పీఎస్ గిరీష కొనియాడారు. జేసీ-2 చంద్రమౌళి, ఇతర జిల్లా అధికారులు ప్రసంగించారు. ఏడాది పాటు జిల్లాలో పనిచేయడంతో ఎంతో తృప్తిని ఇచ్చిందని డీఆర్వో రజియా బేగం చెప్పారు. సమర్థులైన అధికారులతో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం డీఆర్వో దంపతులను అధికారులు సత్కరించి జ్ఞాపికలను అందించారు. సచివాలయ ఏవో తులసీరాం సహా అన్ని శాఖల ఉద్యోగులను డీఆర్వోను ఘనంగా సన్మానించారు.



డీఆర్వో రజియా బేగం దంపతులను సన్మానిస్తున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న, జేసీ పీఎస్ గిరీష, జిల్లా సచివాలయ ఉద్యోగులు



చంద్రగిరి రైల్వేస్టేషన్‌లో రైలు వద్ద అధికారులు



రైలు ఇంజను వద్ద చెలరేగిన మంటలను అదుపు చేస్తున్న దృశ్యం

రైలు ఇంజన్‌లో మంటలు

అప్రమత్తతతో తొలగిన పెనుప్రమాదం

చంద్రగిరి, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి చంద్రగిరి మీదుగా హిమసాగర్‌కు వెళ్తున్న రైలు ఇంజన్‌లో ఉన్నఫలంగా మంటలు చెలరేగాయి. దీన్ని గుర్తించిన రైలు ఆపరేటర్లు(డ్రైవర్లు) చంద్రగిరి రైల్వేస్టేషన్‌లో రైలును నిలుపుదలచేసి తిరుపతి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి తమ సిబ్బందితో హుటా..హుటిన చంద్రగిరి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. రైలు ఇంజన్‌లో చెలరేగుతున్న మంటలను అదుపు చేశారు. రైల్వే అధికారులు తెలిపిన వివరాల మేరకు.. శనివారం ఉదయం 11 గంటలకు తిరుపతి నుంచి హిమసాగర్ రైలు బయలుదేరింది. శ్రీనివాసమంగాపురం సమీపిస్తున్న సమయంలో ఇంజను కిందభాగంలో చిన్నపాటి మంటలు చెలరేగాయి. ఇంజను ఆపరేటర్లు గుర్తించి వాహనవేగాన్ని తగ్గిస్తూ సమాచారాన్ని అగ్నిమాపకకేంద్రం, రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. చంద్రగిరి రైల్వేస్టేషన్‌కు ఉదయం 11.20 గంటల సమయంలో చేరుకున్న రైలును ఆపి ఉంచారు. ఇంజనుభాగంలో చెలరేగిన మంటలు ఎక్కువ కాకుండా ఆపరేటర్లు నిలువరించే ప్రయత్నం చేశారు. ఈలోగా తిరుపతి నుంచి చంద్రగిరి రైల్వేస్టేషన్‌కు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేశారు. సాంకేతిక లోపాల కారణంగా ఇంజనుభాగంలో మంటలు వ్యాపించాయని తెల్పారు. వాటిని సరిచేసి 11.30 గంటల సమయంలో పాకాల మీదుగా హిమసాగర్‌కు రైలు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు.. అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

చరిత్రలో లేనంతగా భక్తుల రాక!

● రికార్డు స్థాయిలో వైకుంఠ ద్వార దర్శనం
● భక్తులకు అసౌకర్యంపై చింతిస్తున్నాం
● తిరుమల జేఈవో శ్రీనివాసరాజు



తిరుమల, న్యూస్‌టుడే: దేవస్థానం చరిత్రలో ఎన్నడూ లేనంతగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు తరలివచ్చారని తిరుమల జేఈవో శ్రీనివాసరాజు తెలిపారు. తిరుమలలో శనివారం రాత్రి జేఈవో విలేకరులతో మాట్లాడుతూ అంచనాకు మించి అనూహ్యంగా యాత్రికులు తరలిరావడంతో అన్నపానీయాల వితరణ చేయడంలో కొంత అసౌకర్యం కలిగిందని, మరుగుదొడ్ల కొరత తలెత్తినట్లు వివరించారు. ఈ విషయంలో కలిగిన అసౌకర్యంపై భక్తులను క్షమాపణ కోరుతున్నట్లు ప్రకటించారు. ఇతర అంశాల విషయంలో ప్రణాళిక మేరకు ఏర్పాట్లు చేసి రికార్డు స్థాయిలో 1.70 లక్షల మందికి శ్రీవారి దర్శనం కల్పించినట్లు జేఈవో వివరించారు. గతం కంటే తక్కువగా ప్రముఖులకు పాసులు జారీ చేయడంతో పాటు సామాన్యులకు ప్రాధాన్యమిచ్చినట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా 74,012 మంది, ద్వాదశి రోజున సాయంత్రం 7 గంటలకు 75,658 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు చెప్పారు. అర్ధరాత్రికి మరో 20 వేల మంది వరకు శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు.

"యాత్రికులకు తగ్గట్లు తితిదేలోని అన్ని విభాగాల సిబ్బంది విశేషంగా సేవలందించారు. క్యూలైన్లలో భక్తులను క్రమబద్ధీకరించడంలో ఎస్పీ అభిషేక్ మహంతి విశేష కృషి చేశారు. విశిష్టమైన పర్వదినమైనప్పటికీ శ్రీవారికి కైంకర్యాల విషయంలో ఎలాంటి రాజీ పడలేద'ని వివరించారు. భవిష్యత్తులో ఆధార్ కార్డు లేకుండా తితిదే తరఫున పొందే ఏ దర్శనాలనూ కల్పించబోమని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ అనంతరం దరఖాస్తుల్లో పేర్కొన్న భక్తులందరి ఆధార్‌కార్డు నకలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దివ్యదర్శనం టోకెన్లను జనవరి 1న అర్ధరాత్రి నుంచి జారీ చేయనున్నట్లు తెలిపారు.

రేపు వేకువజామున 2.30 గంటలకే సర్వదర్శనం నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం వేకువజామున 2.30 గంటలకే సామాన్య భక్తులకు సర్వదర్శనం ప్రారంభిస్తామని తిరుమల జేఈవో శ్రీనివాసరాజు వెల్లడించారు. జనవరి 1న ప్రత్యేక ఏర్పాట్లు చేయడం లేదని, సాధారణ రోజుల తరహాలోనే భక్తులకు స్వామి దర్శనం కల్పిస్తామని వివరించారు. వేకువజామున 2 గంటలకు తిరుప్పావై పఠనం, ధనుర్మాస కైంకర్యాలు తర్వాత సర్వదర్శనం ప్రారంభించి నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. జనవరి 2న శ్రీవారికి ఆర్జిత సేవలు పునరుద్ధరిస్తామన్నారు. సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో కోదండ రామారావు, అన్నప్రసాదం ట్రస్టు డిప్యూటీ ఈవో వేణుగోపాల్, ఎస్టేటు రమేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఐటీ విభాగాధిపతి శేషారెడ్డి, క్యాటరింగ్ అధికారి జీఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

కొత్త సంవత్సర సంబరాలకు హార్సిలీహిల్స్ ముస్తాబు

నేడు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో వేడుకలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలకు హార్సిలీహిల్స్ సిద్ధమైంది. సుదూర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు ఇప్పటికే కొండపైకి చేరుకున్నారు. ఈనెల 31వ తేదీ నుంచి రెండో తేది ఉదయం వరకు కొండపై రద్దీ కొనసాగుతుందని భావిస్తున్నారు. ప్రతి ఏడాదిలాగానే ఈసారి పర్యాటక శాఖ విందు, వినోద కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పర్యాటక హోటల్లో ఆదివారం రాత్రి ఏడు గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రెడిషనల్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు పర్యాటక మేనేజరు మురళి తెలిపారు. సంగీత, నృత్య కార్యక్రమాలు, మిమిక్రీ, మ్యాజిక్‌తో పాటు వివిధ రకాల పోటీలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యాటకులకు 35 రకాల వంటలను వడ్డించనున్నట్లు వివరించారు. కొండపై ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవడానికి ఈ నెల 31వ తేది మధ్యాహ్నం నుంచి వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ సాయంత్రం వరకు ఆంక్షలను అమలు చేయనున్నట్లు మదనపల్లె రూరల్ సీఐ మురళి తెలిపారు. కొండపైకి ద్విచక్ర వాహనాలను అనుమతించబోమని ,మద్యం తీసుకెళ్లనివ్వబోమని పేర్కొన్నారు. కొండపై రద్దీని పురస్కరించుకుని ఘాట్ రోడ్డులో ముమ్మరంగా తనిఖీలు చేస్తామని పేర్కొన్నారు.

జిల్లాలో ఆరుగురు ఎస్సైలు బదిలీ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు ఎస్సైలు బదిలీ అయ్యారు. ఈ మేరకు వీరిని ఇతర స్థానాలకు అటాచ్ చేస్తూ అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకరరావు ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయినవారు వెంటనే రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బదిలీ అయిన ఎస్సైల వివరాలు

ఎస్సై	ప్రస్తుతం	బదిలీ స్థానం
విక్రమ్	నగరి	గుడిపాల
మునస్వామి	చిత్తూరు-2 పట్టణం	నగరి
మనోహర్	పలమనేరు అర్బన్	యాదమరి
సుమన్	పుత్తూరు	పీలేరు
చంద్రశేఖర్	గుడిపాల	నాగలాపురం
రఘుపతి	వీఆర్ చిత్తూరు	చిత్తూరు ఎస్బీ

నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : జన్మభూమి జనవరి 2నుంచి నిర్వహించనున్న నేపథ్యంలో నేటి ఉదయం అన్ని పాఠశాలల యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులతో ఎంఈవోలు సమావేశం నిర్వహించాలని డీఈవో పాండురంగస్వామి తెలిపారు. మండల కేంద్రాల్లో జరిగే ఈ సమావేశాలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా హాజరు కావాలన్నారు. జన్మభూమిలో విద్యాశాఖ తరపున చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించాలని సూచించారు.

'స్వచ్ఛ'.. జన్మభూమిశ్చ!

(మొదటి పేజీ తరువాయి) చేశారు. గత మూడు రోజులుగా జిల్లా అధికార యంత్రాంగమంతా ఇవే ఏర్పాట్లలో నిమగ్నమైంది.

ఈసారి ఇదీ ప్రత్యేకం

ఈసారి నిర్వహించే జన్మభూమి గ్రామసభలకు ఓ ప్రత్యేకత ఉంది. గతంలో మాదిరిగా కాకుండా పదిరోజుల పాటు వరుసగా అధికారులు గ్రామల్లో మకాం వేయనున్నారు. ఇప్పటివరకు నాలుగు విడతలుగా జరిగిన గ్రామ సభల్లో మండల అధికారుల బృందం రోజుకో గ్రామంలో సభ నిర్వహించేది. ఇప్పుడు అలా కాకుండా.. ఆయా అధికారులకు కేటాయించిన గ్రామాల్లో పది రోజుల పాటు సభ నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పటికే పల్లెనిద్రలో భాగంగా మండలాలకు ప్రత్యేకాధికారులుగా జిల్లా స్థాయి అధికారుల్ని నియమించారు. వారినే ఈ జన్మభూమి సభలకూ కొనసాగిస్తున్నారు. ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన మండలాల్లో, గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జి (మండల స్థాయి) అధికారులు ఆయా గ్రామాల్లో వరుసగా పది రోజుల పాటు గ్రామసభలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేకాధికారులకు పది రోజుల షెడ్యూలుతో కూడిన విధివిధానాలను ప్రభుత్వం నిర్దేశించింది. పది రోజుల సభల తర్వాత గ్రామ స్థాయిలో మౌలికమైన మార్పు కన్పించాలని కలెక్టర్ ప్రద్యుమ్న స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా గ్రామ సభల నిర్వహణకు జిల్లాకు రూ.కోటి నిధుల్ని కేటాయించారు.

మరుగుదొడ్లపై అవగాహనకు వేదిక

పది రోజుల పాటు సాగే గ్రామ సభల్లో రోజువారీ ప్రణాళికను పకడ్బందీగా రూపొందించారు. మరుగుదొడ్ల నిర్మాణం, పంట సంజీవని, బిందు సేద్యం, నీరు-ప్రగతి, అంగన్వాడీ భవనాలు, అంగన్వాడీ- పాఠశాల మరుగుదొడ్లు, మొక్కల పెంపకం వంటి నిర్దిష్ట లక్ష్యాలను కలెక్టర్ వారికి సూచించారు. గ్రామ సభలు పూర్తయిన తర్వాత కచ్చితంగా ఆయా అంశాల్లో మార్పులు కన్పించాలని ఆదేశించారు. వచ్చి కూర్చొని అర్జీలు తీసుకుని వెళ్లిపోయారనే అసంతృప్తి ప్రజల్లో కన్పించకూడదంటూ హితబోధ చేస్తున్నారు..

ఈ క్రమంలో జిల్లా స్థాయి అధికారుల్ని మండలాలకు.. మండల స్థాయి అధికారుల్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియమించారు. వీరితో పాటు 'మండల స్థాయి బృందం' రోజుకో గ్రామంలో పాల్గొంటుంది. ఈ బృందంలో తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయాధికారి, ఎస్సై, హౌసింగ్ ఏఈలు ఉంటారు. గత జన్మభూమి గ్రామ సభల్లో కేవలం మండల స్థాయి బృందం మాత్రమే ఉండేది. ఈ సారి కొత్తగా గ్రామ స్థాయి బృందాలను ఏర్పాటు చేశారు. గ్రామ స్థాయి బృందం పది రోజుల పాటు కేటాయించిన గ్రామంలో మకాం వేసి ప్రజల విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కారానికి చర్యలు తీసుకుంటుంది.

ప్రజాప్రతినిధి.. పాల్గొనడం విధి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలైన జన్మభూమి గ్రామసభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కచ్చితంగా పాల్గొనాల్సి ఉంది. 2016 జనవరిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో జిల్లాలోని ముగ్గురు ఎంపీలు పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ మూడు రోజులు, తిరుపతి ఎంపీ వరప్రసాద్ ఒక రోజు మాత్రమే పాల్గొన్నారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు ఒక్క రోజైనా పాల్గొనలేదు. అప్పటి మంత్రి బొజ్జల మాత్రం కాళ్లకు చక్రాలు కట్టుకుని మరీ మొత్తం తిరిగారు. మిగతా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి వారి పరిధిలో బాగానే పాల్గొన్నారు. ఈ సారి అదే తరహాలో కాకుండా ప్రతి జన్మభూమికి విధిగా హాజరై.. సమస్యల్ని గుర్తించాల్సిన అవసరం ఉంది. పరిష్కారానికి బాటలు వేయాల్సిన బాధ్యత ఉంది.

ఈ జన్మభూమి సభల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రాయితీ రుణాలు, పక్కా గృహం మంజూరైన వారికి స్థల పట్టాలు.. పంపిణీ చేయడమే ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకున్నారు. ఈక్రమంలో జిల్లాలో దాదాపు 45 వేల మంది కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా.. 40 వేలమంది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దాదాపు అన్ని మంజూరవుతాయని, వాటిని సభల్లో పంపిణీ చేస్తామని అధికారులు అంటున్నారు. ఇక పింఛన్ల విషయానికొస్తే.. 36వేల మంది అర్హులున్నట్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తులున్నాయి. గతం వరకూ దాదాపు 30వేల మందికి 'స్థల, నివాస ధ్రువీకరణ పత్రాలు' ఇవ్వగా.. ఈ జన్మభూమిలో కొత్తగా మరో 10వేల మందికి ఇవ్వనున్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా 23వేల రాయితీ రుణాలు లక్ష్యం కాగా.. ఇప్పటికే 13వేల రుణాలు మంజూరు చేశారు. మిగతావి ఈ జన్మభూమిలో అందించాలని అధికారులు ఆదేశించారు. దీనికోసం బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇక చంద్రన్న బీమా, డ్వాక్రా సంఘాల్లోని మహిళల పిల్లలకు ఉపకార వేతనాల పంపిణీ.. వంటివి కూడా ఉంటాయి.

మార్పు కన్పించాలి..

గతంలో నాలుగు సార్లు జరిగిన జన్మభూమి గ్రామ సభలకు ఈసారి పూర్తి భిన్నం. ప్రతి ఉద్యోగికి లక్ష్యాలను నిర్దేశించాం. మార్పు తేవాల్సిన అంశాలపై వివరించాం. నిర్దిష్టమైన ప్రణాళికతో.. పూర్తి స్థాయి అవగాహనతో జనం ముందుకు వెళుతున్నాం. ఈ పది రోజుల తర్వాత ఆయా గ్రామాల్లో కచ్చితంగా మార్పు కన్పించాలి. అది 'జన్మభూమికి ముందు.. జన్మభూమికి తర్వాత' అనే లాగా చర్చించుకోవాలి.

- పీఎస్ ప్రద్యుమ్న, కలెక్టర్, చిత్తూరు



సమావేశంలో పాల్గొన్న జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న, కమిషనర్ హరికిరణ్, ఇంజినీర్ ఇన్ చీఫ్ చంద్రయ్య తదితరులు

రూ.4 కోట్లతో ఈ రిక్షాల కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)బాధ్యతలు చేపడుతుందన్నారు. ఇందుకోసం రూ.10 లక్షలు కేటాయించామని వివరించారు. ఈ-పాఠశాలల బలోపేతం కోసం కొత్తగా రూ.13లక్షలతో ఈ-తరగతి గది అనే ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా సిద్ధం చేస్తామని, ఐఎల్ అండ్ ఎస్ఎఫ్ అనే సంస్థకు ఈ- తరగతి గది ప్రాజెక్టు నిర్వహణకు అనుమతించామని చెప్పారు. నగరంలో కాలుష్య నియంత్రణ కోసం తొలిదశలో బ్యాటరీ ఆధారంగా నడిచే ఈ-రిక్షాలను కొనుగోలు చేసేందుకు రూ.4 కోట్ల వ్యయం అవుతుందని, హైదరాబాద్‌కు చెందిన గయం అనే సంస్థకు రిక్షాల సరఫరా, మూడేళ్ల నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. నగరంలోని రెండు బ్యాటరీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని, వాటి ద్వారా నగరంలో బ్యాటరీ వాహనాల సంఖ్యను పెంచి పర్యావరణాన్ని పెంపొందిస్తామని హరికిరణ్ వెల్లడించారు.

వైకుంఠ ప్రదక్షిణం.. పుష్కర స్నానం

(మొదటి పేజీ తరువాయి) మార్గంలో ప్రవేశించి పునీతులైంది. దేశ విదేశాల నుంచి భక్తజనులు తరలివచ్చారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశిని భక్తిశ్రద్ధలతో ఆచరించిన వారికి పునర్జన్మ ఉండదనే విశ్వాసంతో తరలివచ్చిన యాత్రికుల గోవింద నామస్మరణతో సప్తగిరులు ధ్వనించాయి. ముక్కోటి ప్రదక్షిణ కోసం భక్తులు పోటీపడుతూ స్వామి సన్నిధికి చేరుకుని తమ సంకల్పాన్ని పరిపూర్ణం చేసుకున్నారు. చలి తీవ్రతను లెక్కచేయకుండా స్వామి సేవలో తరించారు. మూడున్నర కోట్ల తీర్థాలు, పుష్కరుణులు దివ్యసూక్ష్మరూపంలో లీనమైన శ్రీవారి పుష్కరిణిలో సుదర్శన చక్రత్తాళ్వారుకు అభిషేకం, పవిత్రస్నానం జరిగింది. వేలాది మంది యాత్రికులు పవిత్ర స్నానాలు ఆచరించారు. గోవిందమాల ధరించిన భక్తులు పవిత్రంగా ఇరుముడులు సమర్పించుకుని ధన్యులయ్యారు. అంతకుముందు శనివారం తెల్లవారుజామున స్వామివారికి తిరుప్పావై పఠన నివేదన, ధనుర్మాస కైంకర్యాల అనంతరం 3 గంటల నుంచే దర్శనదర్శనం ప్రారంభమైంది. అనంతరం విరామం లేకుండా రాత్రి 7.30 గంటల వరకు కొనసాగింది. ఈ సమయంలో నైవేద్య విరామం అనంతరం తిరిగి దర్శనం ప్రారంభించారు. అర్ధరాత్రి 12 గంటలకు వైకుంఠ ద్వారాలు శాస్త్రోక్తంగా మూసివేశారు. శనివారం ముందస్తుగా కొనుగోలు చేసిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లపై 5 వేల మందిని దర్శనానికి అనుమతించారు. సాయంత్రం 4 గంటల నుంచి తితిదే ఉద్యోగులు, కుటుంబ సభ్యులను, పోలీసు సిబ్బందిని శ్రీవారి దర్శనానికి అనుమతించారు. యాత్రికుల రద్దీ శనివారం కూడా కొనసాగింది. సాయంత్రం వరకు వేలాది మంది వరుసల్లోకి వచ్చి చేరుతుండడం కనిపించింది. ఆళ్వారు చెరువు చుట్టూ ఉన్న వరుసలు నిండిపోయి నారాయణగిరి ఉద్యానవనంలో కొందరు శ్రీవారి దర్శనానికి వేచి ఉన్నారు. వీరికి వైకుంఠ ద్వార దర్శనం లభించే అవకాశాలు లేవు. యాత్రికుల రద్దీ ఆదివారమూ కొనసాగే అవకాశాలున్నాయి. తితిదే సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదు. సోమవారం వరకు ఆర్జితసేవల రద్దును కొనసాగించనుంది. మంగళవారం నుంచి ఆర్జిత సేవలతో పాటు వయోవృద్ధులు, దివ్యాంగులు, చంటిబిడ్డల ప్రత్యేక దర్శనాలను పునరుద్ధరించనుంది.

పరిశోధనల్లో పోటీ.. విస్తరణలో మేటి!

- తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి అరుదైన గౌరవం
- ఉత్తమ పరిశోధన స్థానం అవార్డు
- అన్నదాతల సేవలో అధికారులు, శాస్త్రవేత్తలు



తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన భవనం

కరవు పీడిత ప్రాంత రైతులకు ఆశాజ్యోతిగా తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సేవలందిస్తోంది. పంటలో సమస్య ఏదైనా.. మేమున్నామంటూ శాస్త్రవేత్తలు భరోసా ఇస్తున్నారు. ఆధునిక సాంకేతికను ఉపయోగించి నూతన సాగు విధానాలను ఆచరణలోకి తీసుకురావడం, అందుకు అవసరమైన పరిశోధనలు కొనసాగించడంలో పరిశోధన స్థానానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. 2016-17 సంవత్సరానికి రాష్ట్రంలోని ఉత్తమ వ్యవసాయ పరిశోధన స్థానంగా ఎంపికైంది. గుంటూరులో గతవారం నిర్వహించిన రాష్ట్ర పరిశోధన, విస్తరణ మండలి సమావేశంలో పరిశోధనస్థానం సహ పరిశోధన సంచాలకులు టీసీఎం నాయుడు అవార్డును అందుకున్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం)

రాష్ట్రంలోని 13 జిల్లాల రైతుల అవసరాల కోసం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరు ప్రాంతీయ స్థాయి పరిశోధన స్థానాలను ఏర్పాటు చేయగా అందులో తిరుపతి ఒకటి. చిత్తూరు, నెల్లూరు, కడప రైతులకు అవసరమైన పరిశోధనలు, విస్తరణ సేవలందించేందుకు 1979లో తిరుపతి కేంద్రంగా 23.47 హెక్టార్ల విస్తీర్ణంలో పరిశోధన స్థానం ఏర్పాటు చేశారు. రాయలసీమ జిల్లాల్లో వేరుసెనగ విస్తీర్ణం గరిష్ఠంగా ఉండడంతో ఇక్కడి కేంద్రం నుంచి వేరుసెనగ, సుస్థిర వ్యవసాయ సాగు విధానాలు, అపరాలు, నేల ఆరోగ్యం, నీటి యాజమాన్యం, వ్యవసాయ యాంత్రీకరణ, పంటకోత అనంతరం సాంకేతిక పరిజ్ఞానం అనే ప్రధానాంశాల మీద పరిశోధనలు సాగిస్తున్నారు. పంటల జన్యుశాస్త్రం, సేద్య విభాగం, నేల ఆరోగ్య విభాగం, పంటల శరీర ధర్మ శాస్త్రం, పంటల రక్షణ విభాగం, కీటకశాస్త్ర విభాగం, విస్తరణ విభాగం, వ్యవసాయ ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ 16 పరిశోధన ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కరవు పరిస్థితులను అధిగమించే వేరుసెనగ రకాలను రూపొందించడం, సేంద్రియ వ్యవసాయ విధానాలపై అధ్యయనం, దిగుబడుల పెంపునకు యంత్రాల వినియోగం, ఎర్రగొంగళిని నియంత్రించే ఎర్రల తయారీ, జీవన ఎరువుల తయారీ, ఉద్యాన పంటల్లో భూసార పరీక్షల ఆవశ్యకతను తెలిపే రాష్ట్ర స్థాయి ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారు.

విడుదలైన పంటల రకాలివే

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఇప్పటి వరకు 12 రకాల వేరుసెనగ విత్తనాలను రూపొందించి విడుదల చేశారు. ఇందులో నారాయణి, ధరణి రకాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. బెట్ట పరిస్థితులను తట్టుకునేలా రూపొందించిన నారాయణి రకం రాష్ట్రంలోని సాగవుతున్న టీఎంవీ2, జేఎల్ 24 రకాలను అధిగమించి వాటి స్థానంలో 20 శాతాన్ని ఆక్రమించాయి. 2013లో తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం విడుదల చేసిన ధరణి రకం అనతి కాలంలో రైతుల నుంచి మన్ననలు పొందింది. అపరాల్లో ప్రధానంగా కందిలో టీఆర్‌జీ 22, టీఆర్‌జీ 33, ఎండు తెగులు, గొడ్డుతెగులును తట్టుకునే టీఆర్‌జీ 59 విడుదలకు సిద్ధం అవుతోంది. ఏడాది క్రితం అందుబాటులోకి వచ్చిన టీఆర్‌జీ 104 ప్రాచుర్యం పొందింది. అనపలో టీఎఫ్‌బీ-1, టీఎఫ్‌బీ-2 రకాలు మినుములో టీబీజీ 104 అనే రకం జాతీయస్థాయిలో విడుదలయ్యాయి. పల్లాకు తెగుళ్లను తట్టుకుని అధిక అధిక దిగుబడిని ఇచ్చే మెరుపు రకం విత్తనం దక్షిణ భారత దేశంలో ఆదరణ పొందింది. జీవ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి తొలి మినుము రకం ఇది కావడం విశేషం. టీపీటీసీ 29 రకం అలసంద తిరుపతి నుంచే విడుదలైంది. జట్రోఫాలో సైతం బాలాజీ రకం ఇక్కడి నుంచి వచ్చిందే.




ఉత్తమ పరిశోధనస్థానం అవార్డు అందుకుంటున్న ఏడీఆర్ టీసీఎం నాయుడు, శాస్త్రవేత్తలు (పాత చిత్రం)

వాతావరణ సమాచారం, నానో టెక్నాలజీ

వ్యవసాయ పరిశోధనస్థానంలో వాతావరణ సమాచార వ్యవస్థకు విశేష ఆదరణ ఉంది. వారంలో రెండు పర్యాయాలు చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన రైతులకు వాతావరణ సమాచారం చేరవేస్తున్నారు. ఇందుకోసం భారత వాతావరణ సంస్థ ప్రత్యేక వ్యవస్థను రూపొందించింది. దేశంలోని వ్యవసాయ పంటల్లో నానో టెక్నాలజీ పరిజ్ఞానానికి తిరుపతి కేంద్రంగా బీజం పడింది. రెండుసార్లు జాతీయ స్థాయి సదస్సులు నిర్వహించి దేశంలోని వ్యవసాయ రంగ నిపుణులను ఆలోచింపజేసి నానో టెక్నాలజీ వైపు మళ్లించారు. పరిశోధనస్థానంలోని ఆధునిక వ్యవసాయ ప్రయోగశాలలో ప్రారంభమైన జీవన ఎరువులకు రాష్ట్రంలో అత్యంత డిమాండ్ ఏర్పడింది. దీంతో ఘన, ద్రవ రూప జీవన ఎరువుల తయారీకి ప్రత్యేక కేంద్రాన్ని నిర్మించారు. పంటల్లో పురుగు మందుల అవశేషాలను గుర్తించేందుకు ప్రయోగశాలను అందుబాటులోకి తెచ్చారు. విస్తరణ విభాగం రూపొందించిన మన వేరుసెనగ ఆండ్రాయిడ్ యాప్ రైతులకు చేరువకావడం గుర్తింపు తెచ్చిపెట్టింది.

అవార్డుతో మరింత గుర్తింపు



తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఇప్పటికే ఎంతో గుర్తింపు సాధించింది. రాష్ట్రంలో అనేక రకాల పరిశోధనలు చేపట్టి సత్ఫలితాలు రాబట్టిన చరిత్ర పరిశోధన స్థానానికి ఉంది. జిల్లాలోని రైతులకు ఏ ఆపద వచ్చినా నేరుగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి వస్తున్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ రైతులకు సేవలందిస్తున్నాం. పరిశోధనలు నానాటికి ఉధృతంగా సాగుతున్నాయి. వాటిని రైతులకు చేర్చేందుకు విస్తరణ కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగిస్తున్నాం. 2016-17 సంవత్సరానికి అన్ని కోణాల్లో తిరుపతి పరిశోధనస్థానం ముందంజలో ఉండడానికి శాస్త్రవేత్తలు పోటీ పడి పరిశోధనలు చేపట్టారు. దాని ఫలితంగా ఏ గ్రేడ్ సాధించడంతో పాటు ఉత్తమ పరిశోధనస్థానంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుర్తించి అవార్డును అందజేసింది. అవార్డుతో బాధ్యత పెరిగింది. భవిష్యత్‌లో రైతులకు అవసరమైన సాంకేతికతను అందుబాటులోకి తెస్తాం.

- డాక్టర్ టీసీఎం నాయుడు, సహ పరిశోధన సంచాలకులు, పరిశోధనస్థానం

రైతులకు అండగా..



వ్యవసాయ పరిశోధనల్లో మంచి ఫలితాలు వస్తున్నాయి. పరిశోధన ఫలితాలను రైతులకు చేర్చడంతో కాస్త వెనుకబాటు తనం కనిపించేది. ఈ సమస్యను అధిగమించి రైతులను ఆకట్టుకోవడంతో తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం ఉత్తమ పరిశోధనస్థానంగా కమిటీ ఎంపిక చేసింది. నవ్యాంధ్రలోని అన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానాలు ఇదే కోవలో నడుస్తూ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పోటీ పడుతున్నాయి. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం ముందువరుసలో ఉండడంతో వ్యవసాయ విశ్వవిద్యాలయం అవార్డును అందజేసింది. త్వరలో సకల సౌకర్యాలతో కూడిన ప్రయోగశాలలు, పరిశోధన కేంద్రాలు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయి.

- డాక్టర్ ఎన్.వరదరాజులునాయుడు, పరిశోధన సంచాలకులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం

వేదగణితంలో.. విజయం

- 50 అంకెలను 25తో గుణించి 33 సెకన్లలో ఫలితం
- తిరుపతి యువకుడి ప్రపంచరికార్డు
- ఆదర్శం.. జయప్రకాష్‌రెడ్డి

వేద గణితం.. ప్రాచీన కాలంలో భారతీయ విద్యావిధానం అమల్లో ఉన్న గణితశాస్త్రం. మానవ మేధస్సు సామర్థ్యస్థాయిని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. నేటి ఆధునిక కాలంలో క్యాలికులేటర్ సాయంతో గణిత గణన ప్రక్రియలను నిమిషంలో చేస్తున్న విధానాలను చూస్తున్నాం. వేదగణితం అమల్లో ఉన్నప్పుడు నాలుగైదు సెకండ్లలోనే భారతీయులు గణిత ప్రక్రియల్లో ఫలితాల్ని రాబట్టేవారు. బ్రిటీష్ పాలనలో ఈ గణితం కనుమరుగైపోయి.. 19వ శతాబ్దం ప్రారంభంలో తిరిగి పూర్వవైభవాన్ని సంతరించుకుంది. మూలనపడ్డ వేదగణితాన్ని ప్రముఖ వేదపండితులైన భారతికృష్ణతీర్థాజీ మరోమారు వెలుగులోకి తీసుకొచ్చారు. భారతదేశ వ్యాప్తంగా కొంతమంది యువకులు దీనిపై దృష్టిసారించి అద్భుతాలు సృష్టిస్తున్నారు. వారిలో తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన గణితశాస్త్ర విభాగం పూర్వ విద్యార్థి అరవ జయప్రకాష్‌రెడ్డి ఒకరు.

- న్యూస్‌టుడే, తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం)



వేదగణితంతో వేగంగా ఫలితాలు

ప్రాథమిక విద్యాభ్యాస సమయంలో గణితమంటే చాలా భయపడేవాడిని. గణితం మాస్టారు ఎం.హర్షద్ ప్రోత్సాహంతో గణితంపై దృష్టిసారించా. తర్వాత ఎస్వీయూకు చెందిన సుధాకరయ్య ద్వారా వేదగణితం తెలుసుకుని ఆ దిశగా శిక్షణ పొంది.. ప్రపంచరికార్డును సాధించా. ప్రస్తుతం దేశంలోని గుజరాత్, ఝార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో వేద గణితం అమల్లో ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనూ వేద గణితాన్ని విద్యావిధానంలో అమల్లోకి తీసుకొస్తే విద్యార్థులు గణితశాస్త్రంలో మంచి పట్టు సాధించడానికి వీలౌతుంది. ప్రస్తుత్తం అమల్లో ఉన్న గణితశాస్త్రం వలన విద్యార్థుల సమయం వృథా అయ్యే ప్రమాదం ఉంది. వేదగణితంతో వేగంగా ఫలితాలను రాబట్టుకోవచ్చు. సూత్రాలను సాధన చేయడం సులభం. వేదగణితంపై పట్టు సాధించడం ద్వారా పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సమయం కలిసొస్తుంది.

- అరవ జయప్రకాష్‌రెడ్డి

గంగాధర నెల్లూరు మండలం అగరమంగళం గ్రామం.. జయప్రకాష్‌రెడ్డి స్వస్థలం. తల్లిదండ్రులు విజయకుమారి, ఆంజనేయులురెడ్డి. తల్లి అంగన్‌వాడీ కార్యకర్త. తండ్రి ఎస్వీయూలోని గ్రంథాలయంలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేశారు. 2004-06 విద్యా సంవత్సరంలో ఎస్వీయూలో ఎమ్మెస్సీ గణితశాస్త్రం పూర్తిచేసిన జయప్రకాష్‌రెడ్డి కొద్దికాలం పాటు గణితశాస్త్ర ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారు. తొలినుంచి వేదగణితంపై మక్కువ ఉండటంతో ప్రఖ్యాత వేద పండితులు భారతీకృష్ణతీర్థ రాసిన వేద గణిత పుస్తకాల ఆధారంగా శిక్షణ తీసుకోవడం ప్రారంభించారు. వేదగణితంలోని 16 ప్రధాన సూత్రాలు, 13 ఉపసూత్రాలను క్షుణ్నంగా పరిశీలించారు. వాటి ఆధారంగా కూడికలు, తీసివేతలు, గుణించడం, భాగహారాలు చేయడం ప్రారంభించారు. రోజుల వ్యవధిలోనే ఫలితాలను సాధించే సమయంపై మరింత పట్టు సాధించి సెకన్ల వ్యవధిలోనే పూర్తిచేయగలిగాడు.



'ఆర్‌హెచ్‌ఆర్' నుంచి ప్రపంచరికార్డును అందుకుంటున్న జయప్రకాష్‌రెడ్డి

ప్రపంచ రికార్డు

వేదగణితం ఆధారంగా గణితశాస్త్రంలో తక్కువ సమయంలో యాభై అంకెలను 25తో గుణించి 33సెకన్లలో ఫలితాన్ని రాబట్టిన జయప్రకాష్‌రెడ్డికి బ్రిటన్‌కు చెందిన 'రికార్డ్ హోల్డర్స్ రిపబ్లిక్'(ఆర్‌హెచ్‌ఆర్)సంస్థ ప్రపంచరికార్డును ఇటీవల అందజేసింది. అంతకుముందు ఇదే ఫలితాన్ని 50సెకన్లలో హైదరాబాద్‌కు చెందిన సాయికిరణ్ కనుగొని రికార్డును కైవసం చేసుకున్నారు. ప్రపంచ రికార్డు సాధించిన యువకుడు మరో అడుగు ముందుకేసి 'వేదిక్ మ్యాథమెటిక్స్' పేరుతో పుస్తకాన్ని రచించారు. ఇందులో.. వేదగణితంలోని 16 ప్రధాన సూత్రాలు, 13 ఉప సూత్రాల వినియోగ పద్ధతులను, సందర్భాలను, ఫలితాలు రాబట్టే విధానాన్ని ఉదాహరణలతో పొందుపర్చారు. 207పేజీలు గల ఈ పుస్తకంలో దాదాపు రెండువేల పైచిలుకు గణిత సమస్యలను ఆయన పరిష్కరించారు. పుస్తకాన్ని 20 రోజుల కిందట ఎస్వీయూ వీసీ ఆచార్య దామోదరం ఆవిష్కరించారు.

ప్రతిభతో ఉజ్వల భవిత

- గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, 'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- పెద్దసంఖ్యలో హాజరైన విద్యార్థులు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: అవకాశాల కోసం ఎదురుచూడటం మానేసి అవకాశాలను కల్పించుకుని ముందుకు సాగితే అనుకున్న లక్ష్యంవైపు సాగుతామని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్(బెంగళూరు) డాక్టర్ కె.విజయభాస్కర్ రాజు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, 'ఈనాడు' సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 'యువత- భవిత' అనే అంశంపై అవగాహన సదస్సు తిరుపతిలోని భీమాస్ రెసిడెన్సీలో జరిగింది. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథులు జ్యోతి వెలిగించగా.. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థిని జి.అజయ భువన ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ప్రతి విద్యార్థి ఇంజిరింగ్ వైపు ఆసక్తి చూపుతుండడంతో ఇంజినీరింగ్ విద్యకు డిమాండ్ పెరిగిందన్నారు. విద్యార్థులు మార్కులకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, సమాచార నైపుణ్యాలు(కమ్యూనికేషన్ స్కిల్స్)ను అభివృద్ధి చేసుకుంటే తప్పకుండా ఉద్యోగాలు మీ ముందుకు వస్తాయన్నారు. కళాశాలను ఎంచుకునే సమయంలో ఒకే దానిపై ఆధారపడకుండా మూడు, నాలుగు ఎంచుకుంటే నచ్చిన కోర్సులో సీటు సాధించవచ్చని తెలిపారు. ఇంజినీరింగ్‌లో చేరాలనుకునే విద్యార్థులు ఏ అర్హతలను గమనించాలి? ఎంచుకునే కళాశాలలకు కావాల్సిన గుర్తింపులు, చేరే కోర్సులను ఎలా ఎంచుకోవాలి? ఏఐసీటీఈ వెబ్‌సైట్‌లో ఉన్న అనుమతిని ఎలా చూడవచ్చు, కోర్సులను ఎలాంటి గుర్తింపు ఉందనే అంశాలను వివరించారు. ఏఐసీటీఈ, నాక్ గుర్తింపు, యూజీసీ 12బి హోదా, నాక్ 'ఎ' ప్లస్ గ్రేడ్, ఎంహెచ్ఆర్‌డీ అక్రిడియేషన్ 1వ కేటగిరి, పరిశోధనలకు యూజీసీ నుంచి నిధులు అందడంలో గీతం విశ్వవిద్యాలయం దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా ఉందని తెలిపారు. తమ విశ్వవిద్యాలయాలు విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరులో ఉన్నాయని, విశాలవంతమైన ప్రాంతంలో అధునాతన భవనం, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ల్యాబ్‌లు, పరిశోధన అంశాలు, పర్సనాల్టీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక ల్యాబ్‌లు, డిజిటల్ గ్రంథాలయాలు, వీడియో లెక్చరర్స్, విశాలవంతమైన ఆటస్థలాలు, బాలబాలికలకు విరివిరిగా హాస్టల్ సౌకర్యంతో గీతం నెలకొల్పబడిందని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.





మాట్లాడుతున్న బీఎస్ఎంఎస్ గీతమ్(బెంగళూరు) డైరెక్టర్ ఎం.వి.రామ్‌ప్రసాద్ , హాజరైన విద్యార్థులు

ఇష్టపడి చదవాలి

విశ్వవిద్యాలయం బీఎస్ఎంఎస్ డైరెక్టర్(బెంగళూరు) ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వి రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదవాలని, విద్యతో పాటు తమకు ఉన్న విజ్ఞానాన్ని సరైన సమయంలో ప్రదర్శిస్తే విజయం సాధించవచ్చని తెలిపారు. నేటి కాలంలో ఉద్యోగాలకు కొదవలేదు.. ప్రతిభకు తగిన విధంగా ఉద్యోగాలు వస్తున్నా వాటికంటే ఎక్కువ స్థాయి ఉద్యోగాలు సాధించాలనే తపనతో ముందుకు సాగితే కచ్చితంగా ఉన్నతస్థాయిలో నిలుస్తారని తెలిపారు. ఇంజినీరింగ్‌లో చేరాలనే విద్యార్థుల ఆశకు తగిన విధంగా కోర్సులు గీతంలో అందుబాటులో ఉన్నాయని, ఏ కోర్సు తీసుకుంటే ఏ రంగంలో ముందుకు వెళ్లొచ్చో వివరించారు. ఇంజినీరింగ్‌తో పాటు మేనేజ్‌మెంట్ కోర్సులను వర్సిటీ అందుబాటులోకి తెచ్చిందని, అయితే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న కోర్సులను తెలుసుకుని వాటిలో చేరాలని సలహా ఇచ్చారు.

ఆసక్తి చూపితే మంచి ఫలితాలు



వైజాగ్ గీతం వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ **సురేష్‌కుమార్** మాట్లాడుతూ విద్యార్థి తాను ఎంచుకున్న మార్గంలో ఆసక్తి చూపితే మంచి ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. ఒత్తిడి లేని విద్య.. ప్రశాంతమైన వాతావరణం.. మానసిక ప్రశాంతత పొందేలా.. నేను చదవగలను అనే విషయాలు మనస్సులో బలంగా ముద్రిస్తే ఒత్తిడి లేని విద్యను పొందవచ్చన్నారు. అనవసరమైన ఆలోచనలను పక్కన పెట్టి దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని, నూతన అంశాలపై పరిశోధన చేయాలని సూచించారు.

తపన అవసరం



శ్రీచైతన్య విద్యాసంస్థల **డీన్ రామ్ మోహన్** మాట్లాడుతూ సాధించాలనే తపన ప్రతిఒక్కరిలో ఉండాలని, ఎంచుకున్న లక్ష్యం వైపు నిర్ణీత సమయాన్ని కేటాయించుకుని ప్రణాళికతో ముందుకుసాగాలని కోరారు. 'ఈనాడు' సంస్థ ఏ సమయంలో ఏది అవసరమో గుర్తించి.. ప్రతిఒక్కరికి దిశానిర్దేశం చేస్తుందని కితాబిచ్చారు. 'ఈనాడు' ప్రతిభ పేపరు చదివితే అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం కావచ్చని వివరించారు. ప్రతిరోజు సుమారు 400 నుంచి 500 బిట్లు నేర్చుకోవడం ద్వారా తెలియని విషయాలను తెలుసుకోవడంతో పాటు నూతన అంశాలపై ఆసక్తి చూపుతారని, ఇంటర్ తరువాత అన్ని పరీక్షలకు ఈ మార్గం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పరీక్షల సమయం కావడంతో చదవడంతో పాటు పరీక్ష మూడు గంటలు ఎలా రాయాలి అనే అంశంపై దృష్టిపెట్టి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి నిమిషం ఒక యజ్ఞంలా మలుచుకుని ఉన్న సమయాన్ని వృథా చేయకుండా చూసుకోవాలని కోరారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే..

తిరుపతి 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు మాట్లాడుతూ యువత తలచుకుంటే సాధించలేనిది ఏదిలేదని.. తాము అనుకున్న లక్ష్యంవైపు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. తమ బిడ్డలు ఉన్నత స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు సైతం ఎంతో కష్టపడి మంచి కళాశాలల్లో చేరుస్తుంటే.. అనవసర ఒత్తిళ్లకు పోయి ప్రాణాలు తీసుకోవడం ఎంతో బాధకరమని.. ఏ పరిస్థితిలో ఆత్మస్థైర్యం వీడకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చివరగా వ్యక్తిత్వ వికాస నిపుణులు రామ్మూర్తి మన జీవితంలో తల్లిదండ్రులు, గురువు గొప్పతనాన్ని కథల రూపంలో వివరించారు. అనంతనం మిమిక్రీ ద్వారా చదవాలనే అంశాలను ఉత్తేజపరిచేలా అవగాహన కల్పించారు.

సకలం.. గోవిందనామ స్మరణ

- వైభవంగా వైకుంఠ ద్వాదశి పర్వదినం

తిరుమల, న్యూస్‌టుడే: గోవింద నామస్మరణతో కలియుగ వైకుంఠం మారుమోగింది. వైకుంఠ ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీవారిని దర్శించుకుని ఉత్తరద్వారం ద్వారా వైకుంఠ ప్రవేశం చేసి భక్తులు పునీతులయ్యారు. శ్రీవారికి శనివారం ప్రాతఃకాల ఆరాధనం పూర్తయ్యాక చక్రత్తాళ్వారును బంగారుపీఠంపై అధిరోహించి ఊరేగింపుగా పుష్కరిణి గట్టుపైకి తీసుకువచ్చారు. ఇక్కడ పూజాదికాల అనంతరం పుష్కరిణిలో చక్రస్నానం జరిగింది. ఈ సమయంలో వేలాది మంది యాత్రికులు పుణ్యస్నానాలు చేసి వైకుంఠ ఏకాదశీ వ్రతఫలాన్ని పరిపూర్ణం చేసుకున్నారు. ప్రతి ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సమయంలో మాత్రమే వైకుంఠ ద్వారాన్ని తెరచి ఉంచడం ప్రత్యేకత. వైకుంఠద్వారం మార్గంలో వేలాది మంది భక్తులు శ్రీవారికి ప్రదక్షిణం ఆచరించి తమ జన్మలను ధన్యంకావించుకున్నారు. భక్తకోటిని విశేషంగా ఆకర్షించేలా ఫల, పుష్పాలంకరణను దేవస్థానం ఉద్యానవన విభాగం చేపట్టింది. ఆలయ సమీపంలో శ్రీలక్ష్మీ సమేత శ్రీమహావిష్ణువు ఆలయానికి సెట్టింగ్ రూపంలో ఏర్పాటు చేసి భక్తకోటిని ఆకర్షించేలా ఏర్పాట్లు చేపట్టింది.



శ్రీవారి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన సెట్టింగ్ ఆలయంలో భక్తుల కిటకిట

గుణపాఠాలు నేర్పిన పర్వదినాలు

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలు తితిదేకు గుణపాఠాలు నేర్పాయి. ప్రణాళిక అద్భుతంగా ఉన్నా.. ఆచరణలో లోపాలను ఘటనలు ఎత్తిచూపాయి. భవిష్యత్తులో భక్తకోటి కష్టాలకు మంగళం పలకడానికి ఇప్పటి నుంచే శ్రీకారం చుట్టాల్సిన తరుణం ఆసన్నమైందన్న అభిప్రాయం వ్యక్తమైంది. వైకుంఠ ద్వార దర్శనం చేయించగల ఆలయ సామర్థ్యం, రెండు పర్వదినాల్లో ఎంత మందికి అవకాశం లభిస్తుందనే విషయంలో భక్తకోటికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. భక్తుల రద్దీని అంచనా వేసుకుని క్యూలైన్ల ఏర్పాటు, నేలపై తివాచీలు పర్చుడం, పైభాగంలో కప్పు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భం నొక్కి చెప్పింది. అందులోనూ అటవీప్రాంతం వైపునకు క్యూలైన్లు ఏర్పాటు తీవ్ర విమర్శలకు దారితీసింది. రెండు నెలల పాటు ప్రణాళికలు రూపొందించిన అధికారులు అసలు రోజున నిర్లిప్తంగా వ్యవహరించడంతో భక్తులకు కష్టాలు తప్పలేదు. ఎన్ని ఏర్పాట్లు చేసినా పర్యవేక్షణ లోపం, సమాచార వ్యవస్థ బలంగా లేని వైనం బయటపడింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నిర్దేశిత సమయంలో వైకుంఠ ద్వార దర్శనం కల్పనకు ముందస్తుగా ఉచిత టోకెన్లు జారీ చేయడం, వీఐపీ దర్శనం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే.. ఇంతటి విమర్శలు వచ్చేవి కాదన్న వాదనలు విన్పిస్తున్నాయి.



చక్రత్తాళ్వార్ ఊరేగింపులో పాల్గొన్న ఈవో సింఘాల్, అర్చకులు



శ్రీవారి ఆలయం ఎదుట భక్తుల సందడి



శనివారం కూడా తగ్గని యాత్రికుల సందడి

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

హాయ్! బుజ్జీ!!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఆకు కాదిది జీవి..



ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.



ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఎంత పనిచేసింది!



ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్కులతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

EENADU THE WAY CLASSIFIEDS

AUTOMOTIVE

శివా కార్ లింక్స్: మావద్ద అనిరకాల కార్లు కొ & అ. ఇన్నోవా, ఆల్టో 5 to 11, బీట్, స్కోడ, పోలో మొII కార్లు అII కలవు. పార్కింగ్ సేల్ & ఫైనాన్స్ కలదు. TPT. ✆ 95539 74444.

MURALI CARS. Swift- 10, 11, Swift Dizir- 09, 10, 12, Vista- 10, 11, Innova- 06, 09, Tavera- 06, 07, Maruthi 800 అన్నిరకాల కార్లు అమ్మబడును & కొనబడును. ✆ 98492 44563.

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

TATA SUPER ACE Mint 2015 Model for Sale. ST Construction, R.C.Road, Tirupati. ✆ 99667 70246.

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్ట్‌నర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

జిల్లా వ్యాప్తంగా GST సువిధ కేంద్రాలు ఏర్పాటు చేసి GST రిటన్స్ దాఖలు చేయుటకు దరఖాస్తులు/ ఫ్రాంఛైజ్‌లు కోరుచున్నాము. ✆ 94941 23514.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

హోటల్‌కు షాపు కలదు. హోటల్ సామాన్లు ఉండి సొంతంగా నడుపుటకు స్త్రీ/ పు పార్ట్‌నర్ (or) పనికి కావలెను. హోల్‌సేల్ షాపులో పనికి పుII కావలెను. తిరుపతి. ✆ 94932 35713.

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

S.V. క్యాండిల్స్ తిరుపతి మైనపువత్తులు తయారుచేసి రోజుకి రూ. 1,500 సంపాదించవచ్చు. మావద్ద ముడిసరుకులు హోల్‌సేల్ ధరలకు అమ్మబడును. ✆ 82975 50869.

FRANCHISE OFFER

Jawaharlal Nehru Technical Center-Board for Skill Development is registered with MHRD and Niti Ayog, Govt. of India is Offering: Master Coordinator : 2-3 Districts,- Investment : Rs.2 Lacs (all courses) District Coordinator : 1.District, Investment : Rs.1 Lac (all courses) Authorized Training Center: Investment : Rs. 10,000-30,000 Courses: Hotel Management, Fire Safety, PPTTC, Health Care, Yoga Courses, Fashion Design, Aviation, Computer, Women Oriented, Agricultural,etc

Ct: S B Srinivas, Program Director Vizag ✆ 9885586244 (www.jntc.in)

BUILDING & CONSTRUCTION

సివిల్ మెటీరియల్ కాంట్రాక్టర్, ఇండివిడ్యువల్, డూప్లెక్స్ హౌసెస్, కమర్షియల్ బిల్డింగ్స్, మెటీరియల్‌తో వాస్తు ప్రకారం నిర్మించి ఇవ్వబడును. ఉదయగిరి బిల్డర్స్ & ప్లానర్స్, TPT. ✆ 94938 59332.

EDUCATION

మార్గ్ ఆధ్వర్యంలో మెప్మా ద్వారా 3 నెలలు 10th పాస్, తెల్ల రేషన్ కార్డు కలిగిన 18- 35 సంII యువతీ యువకులకు ఉచిత శిక్షణ, MS Office, Tallyలో ఇవ్వబడును. ✆ 99897 25927, 77992 23265.

COACHING CENTRES

TET + DSC only for Maths (Short Time) Hindi DSC, AP Assistant Professor Exams Paper-I Coaching at Tirupati. ✆ 83740 68717.

SI, గ్రూప్-II, IV, VRO, SSC, BANK, కానిస్టేబుల్ పరీక్షలకు తిరుపతిలో ఉచిత శిక్షణ. బిగ్ లెర్నింగ్స్, M.R.Palli, Tirupati. ✆ 76809 66718.

HOME TUITIONS

VI to X (All Sub), Inter (MPC), Engg (M1, M2), DSC & Jobs (Arthametic) Reasoning, Pure Maths Home Tuition. Time: 5 AM to 5.30 PM/ 9 to 10 PM. ✆ 83175 41400

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

PERSONAL INTEREST COURSES

PAINTING CLASSES

హరి ఆర్యావర్క్స్ మావద్ద శారీ పెయింటింగ్స్, ఆర్యావర్క్స్, హ్యాండ్ ఎంబ్రాడరింగ్, పాట్, నిబ్, గ్లాస్, ఎంబోసింగ్ పెయింటింగ్స్ నేర్పబడును. నాదముని వీధి, TPT ✆ 79895 53929.

PEOPLE CARE

OLD AGE HOME

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

తిరుపతి మరియు పరిసరప్రాంతాలలో తుడా అప్రూవల్ కలిగిన Plots, Flats, Lands అమ్మదలచినవారు, కొనదలచినవారు సంప్రదించండి. ✆ 98495 95987.

తిరుపతిలో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ల్యాండ్స్, కమర్షియల్ బిట్స్ అమ్మదలచిన/ డెవలప్‌మెంట్ కొరకు ఇవ్వదలచిన డైరెక్ట్ ఓనర్స్. సంప్రII 90006 37999.

FLAT FOR SALE

2 BEDROOM Apartment 1265 Sft. 2nd Floor fully furnished New Apartment for sale. Sri Radha Govind Apts. Hotel Grand World Road, TPT. ✆ 94402 70772.

3 BEDROOM Flats for Sale. Ready to Occupy. Kothapalem Layout, Tiruchanur Road, Tirupati. ✆ 85559 75805, 94411 63784.

తిరుపతి JKS అపార్ట్‌మెంట్ DBR హాస్పిటల్ ఎదురుగా, కొర్లగుంట, మారుతినగర్, శ్రీనివాసం వెనుక S/N ఫేస్ 1134 Sq.feet 2 BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94902 71391.

2BHK, 1200 sq. ft, S2 Flat, W/Wood Work & Approval at New D.No: 1836-S12-1632 INA Group Housing at Khadi Colony for Resale ✆ 99666 08319.

తిరుపతి, కె.టి.రోడ్డు, లక్ష్మీ అపార్ట్‌మెంట్స్‌నందు అన్ని వసతులు గల 2 BHK ప్లాటు కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్రదించండి ✆ 95151 25854, 98856 34077.

IN TIRUPATI Near APSPDCL Main Office & Opp. SPW University. 3 BHK Flats (1450 & 1550 Sft) for sale. ✆ 89789 19386.

తిరుపతి, ప్రకాశంరోడ్డు, బలిజవీధిలో 2 BHK 935 Sq.feet E/W ఫేస్ కలిగిన Flats & రైల్వేకాలని మాతృశ్రీ స్కూల్ ప్రక్కన 2 BHK- 1035 Sq.feet E/N ఫేస్ గల Flats అమ్మబడును. (అండర్ కన్‌స్ట్రక్షన్) ✆ 73374 02957.

తిరుపతి విద్యానగర్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా 3rd Floor తూర్పుముఖం కల 2 BHK (1425 Sft.) Flat అమ్మకానికి కలదు. ✆ 94928 60633.

HOUSE FOR SALE

Tirupathi Sarojini Layout Nr. Nehru Municipaliti School Indp House 78 Ankanas 60' x47' E/F 5-5-316 for Sale ✆ 9866124780

తిరుపతి సాయినగర్ రేకుల ఇల్లు 18 అంII నార్త్ ఫేస్ 20 లక్షలు. గజలక్ష్మి లే అవుట్ ప్లాట్ 44 అంII వెస్ట్ ఫేస్ 1 అంకణం 36,000 అమ్మబడును. ✆ 91822 69660.

రేణిగుంట వసుంధరనగర్‌నందు మంచి నాణ్యతతో నిర్మించిన Duplex Houses M.N. Sri Padmavathi Gardens నందు ఓనర్ భాగములైన 11 అమ్మబడును. ప్రతి హౌస్‌కి Site Approval + Construction Approval కలిగి బ్యాంక్ లోన్ కూడా వచ్చును. 100% వాస్తు. ప్రతి ఇంటికి కాంపౌండ్‌వాల్‌తో సహా 3 BHK + 2 హాల్స్, 1 కిచెన్ + 1 పూజ, 1 Sitout మరియు కారు పార్కింగ్ కలదు. ✆ 70130 34621, 0877- 2230844.

తిరుపతి మధురానగర్‌లో 7 హిల్స్ స్కూల్ దగ్గరలో 50 అంకణాలు గల 3 ఫ్లోర్స్ 6 పోర్షన్‌లు గల ఇల్లు అమ్మబడును. ✆ 94932 75531, 96526 58531.

తిరుపతి పల్లివీధిలో గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ ఈస్ట్ ఫేస్ 18.5 అంకణముల ఇల్లు అమ్మబడును. మున్సిపల్ వాటర్ సౌకర్యం కలదు. (10 అడుగుల వెడల్పు రోడ్డు) ✆ 93947 50101, 96662 58482.

తిరుపతి, గ్రాండ్ వరల్డ్ హోటల్ సమీపాన S.L.V.నగర్, 2వ స్ట్రీట్, పడమర ముఖం 25 feet సిమెంట్ రోడ్డునందు 22.5 x 40 = 25 అంIIల సింగిల్ బెడ్‌రూం ఇల్లు అమ్మబడును. ✆ 80741 21101, 98850 90577.

LAND FOR SALE

Prime Land at Tirupathi Fast developing area 7.56 Ac. Situated at Ramapur in the Proximity of Tirupathi Town Abelting Ramachandra Puram to Pudi Road 10KM from Tirupathi Chandragiri bypass Road, Suitable for IT Companies/ Schools/ Colleges/ Residential Complexes and other large commercial establishments. Contact: 9494014162/ 9494004384

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

చిత్తూరు- వేలూరు నేషనల్ హైవే (NH4) ప్రక్కన, కలెక్టరు ఆఫీసు- CMC హాస్పిటల్ మధ్యలో నాలుగు వైపుల రోడ్డు సౌకర్యం గల 280' x 220' కమర్షియల్ ల్యాండ్ & బిల్డింగ్ మరియు హౌస్ ప్లాట్లు అమ్మబడును. ✆ 89857 04049, 93979 48839.

PLOT FOR SALE

చిత్తూరునగరం, అప్రూవ్డ్ & నాన్ అప్రూవ్డ్ ప్లాట్లు మరియు 1 ఎకరం నుండి 10 ఎకరముల వరకు బస్టాండ్‌కి 2 కి.మీ. లోపల అమ్మకమునకు కలదు. ✆ 90302 47061.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

చెన్నై- తిరుపతి NH లోని పుత్తూరు పట్టణంలో "అమరావతినగర్" (గేటెడ్ కమ్యూనిటీ) లే అవుట్‌లో కేవలం 4 లక్షలకే 25 x 50 = 1250 Sft. ప్లాట్లు అమ్మబడును. వెంటనే ఇల్లు కట్టుకొనుటకు/ ఇన్వెస్టర్లకు మంచి అవకాశం. ✆ 88858 05252.

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి గుడికి సమీపంలో (పూడి రోడ్డు) వేగంగా అభివృద్ధి చెందిన ఏరియాలో దోర బిల్డర్స్ వెంచర్ నందు తుడా అప్రూవల్ 3 ప్లాట్లు సేల్స్‌కు కలవు. ✆ 99631 10765.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అIIమెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

తిరుపతి బస్టాండ్/ రైల్వేస్టేషన్ నుండి 4 KM దూరంలో తుడ ఫైనల్ అప్రూవల్ ప్లాట్లు చుట్టూ ఇండ్ల మధ్య అందరికీ అందుబాటు ధరలలో అమ్మకానికి కలవు. ఇల్లు కట్టుకొనుటకు/ ఇన్వెస్టర్లకు సువర్ణ అవకాశం. ✆ 72072 50099.

తిరుపతి ఓల్డ్ తిరుచానూరు రోడ్డు KVP రెసిడెన్సి ప్రక్కన 3461 Sq.feet గల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. ✆ 98663 71888.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి గుడికి 3KM సమీపంలో కొత్తూరు- గంగనగుంట వద్ద లక్ష్మీనారాయణ టెంపుల్ సిటి నందు Tuda ప్లాట్లు కలవు. ✆ 98490 99268.

MK GARDENS: ఏర్పేడు IIT, IISER, IT HUB లకు అతి చేరువలో హైవే మెయిన్ రోడ్డు వెంచర్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్‌కు ప్లాట్లు కలవు. RKN Homes & Developers. ✆ 88015 01376, 90006 37999.

LEASE / RENT

GROUND FLOOR 3,000 Sq.ft. 2,000 Sq.ft. 1st Floor 5,000 Sq.ft. 4,000 Sq.ft. at Renigunta Road, Tirupati for Showroom Office, Godown. ✆ 73308 26308.

TOLET: GODOWN Lease or Rent for Commercial Purpose 3,000 Sq.ft. Add: 2-1479, Over Bridge Down, Chittoor. Cell: 94405 23731.

తిరుపతి, చంద్రగిరి రోడ్డు విజయనగర్‌కాలని కెనరా బ్యాంక్ ప్రక్కన ఎ. 1.75 సెంట్లు భూమి కాంపౌండ్‌గోడ మరియు బోరు వసతి కలిగిన కమర్షియల్ స్థలం లీజు/ రెంటుకు ఇవ్వబడును. ✆ 98853 49639, 97017 40555.

LEASE / SALE

SALE/LEASE

తిరుపతి, బైరాగిపట్టెడలో పద్మావతి పార్క్ ఎదురుగా ఉన్న దంతవైద్యశాల అమ్మబడును/ లీజుకు ఇవ్వబడును.

94408 07787
85004 89419

TOLET

GODOWN/ FACTORY Sheds 10,000 Sft. + 6,000 Sft. available for rent. Near Srinivasamangapuram. Cont: 99490 93939.

CO-WORKING SPACE Available for Companies. Near Leela Mahal Junction, Including Maintenance will Cost 2,000/- seat ✆ 95818 62132, 7981651607.

తిరుపతి, రాయల్‌నగర్ R.C.రోడ్డు నందు తుడా ప్లాట్‌లో సెల్లార్ 1000 sq. ftలు, గ్రౌండ్ ఫ్లోర్ 1000 sq. ftలను ఆఫీసులకు గానీ, గోడౌన్‌లకు గానీ బాడుగకు ఇవ్వబడును. ✆ 94410 36242.

తిరుపతి, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, Opp: డీమార్ట్, లెనిన్ క్లబ్ ప్రక్కన 1st ఫ్లోర్‌లో 750 sq. ft. ను అన్ని కమర్షియల్ పర్పస్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆ 98491 68649, 91768 90098.

3 BEDROOM Flat 1350 Sq.ft. for rent at Pasupurthy Enclave, Opp. RTO Office, Mangalam, Tirupati. Con: 91779 56449.

JOBS

WANTED DRIVERS to work in Chittoor City. Prefered Retired Drivers/ Experience. Salary: 9 to 12,000/-. Cont: 98661 91362, 88979 49999.

WANTED TEACHERS to teach Pre Primary, Science & Social Studies for Higher Classes in a reputed School of Renigunta. ✆ 93471 25288.

GOOD MORNING Academy: Wanted Teachers P/F Time. we serve Tuitions for 3rd Class to Degree All Subjects. #194/A, Balaji Colony, TPT. ✆ 90525 30123, 90525 40123.

తిరుపతిలోని Womens బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు లేడీ బ్యూటీషియన్స్ కావలెను. సంప్రదించండి. ✆ 82473 81427, 72004 45929.

WANTED SALES Girls for New Jayalakshmi Medical Agencies. Qual: 10th, Inter. K.K.Layout, Tirupati. ✆ 94402 59411, 83338 43155.

5సంII అనుభవంగల హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్స్ కావలెను మరియు LKG to X అన్ని సబ్జెక్ట్స్‌కు, ఇంగ్లీష్‌లో మాట్లాడ కల్గిన టీచర్స్ కావలెను. మంగళం, తిరుపతి ✆ 80748 78339.

తిరుపతి Make My Trip లో టీమ్ లీడర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (టు వీలర్ ఉండాలి) Qul: Inter to PG. ✆ 90301 44447, 0877- 6641979.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

WANTED TYPIST for Notary in Tirupati Court Campus. Only Physical Enquiry. No Phone. Enquiry Cont: C.V.Chalapathi Royal ✆ 89195 58271.

Andromeda sales & Distribution Pvt. Ltd. Largest Loan Distributor in India Associated with HDFC, AXIS, ICICI, Bajaj, Personal Business & Home Loans Required Sr Executives We Prefer SriRam & Insurance Ex-Employees. Sal+Ins. Franchises also Reqd. Ph: 87123 44888.

తిరుపతిలో పనిచేయుటకు 30 మంది తాపీ మేస్త్రీలు, కూలీలు కావలెను. రూం, భోజనము ఉచితము. ప్రతిరోజు పని కల్పించబడును. 18 సంII - 45 సంII లోపువారు సంప్రII ✆ 96526 23937.

చిత్తూరుటౌన్‌లో ప్రముఖ సంస్థనందు పనిచేయుటకు లేడీ ఆఫీస్ అసిస్టెంట్స్ & రిసెప్షనిస్టులు కావలెను. డిగ్రీ/ B.Tech. విద్యార్హత. 8 నుండి 15 వేలు జీతం. ✆ 98661 91362, 88979 49999.

సాయిపద్మ ట్రేడర్స్, తిరుపతిలో పనిచేయుటకు అనుభవం గల హెవీ లైసెన్స్ గల లారీడ్రైవర్లు, సేల్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం. ✆ 86397 24626.

తిరుపతి కపిలతీర్థం సర్కిల్ వద్ద ప్రముఖ లాడ్జికి పనిచేయుటకు అనుభవంగల రూం బాయ్స్, బెల్ బాయ్స్, స్వీపర్స్ వెంటనే కావలెను. (మంచి జీతం) ✆ 94947 98787, 94940 72608.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

శ్రీగోపీకృష్ణ ఆయిల్ ట్రేడర్స్‌నందు పనిచేయుటకు ఆడవారు/ మగవారు గాని కావలెను. & ఆటోడ్రైవర్ కావలెను. సంప్రII భేరివీధి, తిరుపతి. ✆ 0877- 2220248.

బెంగుళూరు వృద్ధాశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్ కావలెను. భోజనం, వసతి ఉచితం. సంప్ర: 8123437666.

SSC, ఇంటర్, డిగ్రీ, P.G., B.Tech వారికి ప్రైవేటు సంస్థలలో, MNC కంపెనీలలో అవుట్ సోర్సింగ్ ద్వారా కంప్యూటర్ OP, అటెండర్స్, సూపర్‌వైజర్స్, నర్సింగ్, హౌస్‌కీపింగ్ వారు కావలెను. తిరుపతి ✆ 70939 76549.

ఆన్‌లైన్ మార్కెటింగ్‌నందు M/F ఉద్యోగ అవకాశం కలదు. Qua: 10th & Above. తిరుపతి. ✆ 99668 23090, 79810 19946.

తిరుపతి, రేణిగుంట, పుత్తూరు నందు పార్ట్‌టైం- 5,000. ఫుల్‌టైం- 10,000- 20,000 + ఫించన్ + లోన్ లభించును. ఆఫీస్, రూం కలవారు (డీలర్) అధిక ఆదాయంకై సంప్రII ✆ 93926 05869.

COLOUR CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

REAL ESTATE

FLAT FOR SALE

KR AKSHITHA Heights 3 BHK, First Floor, Ready to Occupy. 24 Hrs Water & Car Parking, Generator, Near D Mart, Opp. Reddy Bhavan, Tirupati. ✆ 91103 81108.

2BHK Flats 1730 Sft East/ West Facing Ready to Occupy Wood Side Apartments Near Mesanical Grounds ✆ 9160703046/ 8056392215

తిరుపతి, మంగళం రోడ్డు, M.V.V. శ్రీపాద రెసిడెన్సీలో ఫ్లాట్ నెం. 207, పక్కా వాస్తు కల్గిన 837 చ.అ. కార్‌పార్కింగ్, ఇంటీరియర్‌తో కలిపి అమ్మబడును. ✆ 98480 86008.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

LAND FOR SALE

తిరుపతి బస్టాండ్‌కు 9 కిలోమీటర్ల దూరంలో రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామంవద్ద 2.52 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మబడును. ✆ 77319 91312.

TOLET

2/ 3 BHK Decent House with Lift & All Modern Facilities, Near Sri Hospital, Subbareddy Nagar, Akkarampalli, TPT. (Veg. Only) ✆ 94413 22161.

తిరుపతి శ్రీనివాస థియేటర్ ప్రక్కన కోటక్ మహేంద్ర బ్యాంక్ మిద్దెపైన 1st Floor నందు 3000 sft హాస్పిటల్స్‌కు, 2nd Floor నందు 700 sft ఆఫీస్‌లకు బాడుగకు ఇవ్వబడును. Cont: 94407 06789.

షాపు అద్దెకు ఇవ్వబడును. తిరుపతి మునిసిపల్ ఆఫీసు సర్కిల్ ప్రక్కన గల షాపు కమర్షియల్ స్పేస్, గ్రౌండ్ ఫ్లోర్ షాపు అద్దెకు ఇవ్వబడును. ✆ 91103 81108.

తిరుపతి పద్మావతిపురం (LV కళ్యాణ మండపం వెనుక) 5 ఫ్లోర్స్ భవనం వాణిజ్య అవసరాలకు, కాలేజీస్ మరియు హాస్పిటల్స్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆ 98852 42727, 097512 90771.

JOBS

ప్రముఖ DTH (డిష్) కంపెనీ కొరకు టెక్నీషియన్స్ కావలెను. Fresh/ Exp. Hydలో పని చేయుటకు, ఫ్రీ వసతి సదుపాయం. జీతం: 7K-15K ✆ 9640877778

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 80961 83999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.



హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

చిత్తూరుటౌన్‌లో Call Centerలో పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. Q: Inter. Salary: 7,000/-. 20 కి.మీ.లోని వారికి మాత్రమే. ✆ 85208 91943.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

తిరుపతిలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ/జెంట్స్ వంటమనుషులు, వార్డన్స్ (ఇన్‌ఛార్జ్) కావలెను. మంచి జీతం, వసతి. ✆ 97032 98464.

ప్రముఖ కంపెనీయొక్క మస్కిటో మెస్‌లు & జనరేటర్స్ సేల్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టూ వీలర్ మస్ట్. ✆ 89199 77511, 81256 96884.

MARKETING / SALES


సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.





గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి + 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న. శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.



గమనిక


క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.







CARDIOLOGY



ENDOCRINOLOGY

డా॥ ఎ.శైలజ, MD, DM, తిరుపతిలో షుగర్, థైరాయిడ్ సమస్యలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలందిస్తున్న ఏకైక ఎండోక్రినాలజి హాస్పిటల్, తిరుమల హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877- 2226609, 95156 14824.

ENT

డా॥ కలికిరి అశోక్‌రెడ్డి, M.S. (ENT): చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ సురక్ష హాస్పిటల్, 490 'ఏ', రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. సంప్ర: ✆ 91602 38669.

EYE

సప్తగిరి ఐ కేర్ సెంటర్, 746-F, తిరుమల బైపాస్ రోడ్, తిరుపతి. డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, M.S. (Opth), కంటి వైద్య నిపుణులచే కంటిపరీక్షల ఆపరేషన్లు మరియు జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు Madurai, Banglore, Chennai, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లలో ప్రత్యేక శిక్షణ పొందినారు. గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ ✆ 98490 12366, 0877-2280488. సం॥ వేళలు: సా॥ 3 to 9 P.M.

మోడల్ డయాగ్నోస్టిక్ సెంటర్: అత్యాధునిక ల్యాబొరేటరీలో అన్ని రకములైన రక్త పరీక్షలు మరియు హార్మోన్ల పరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇ.సి.జి., పి.యఫ్.టి., స్కానింగ్, వీడియో ఎండోస్కోపి, డయాబెటిక్ ఫుట్ పరీక్షలు కలవు. D.No. 10-25-S3-129, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 96661 38962.

డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీనియర్ ఫిజీషియన్. షుగర్, థైరాయిడ్, బి.పి., గుండె, ఊపిరితిత్తులు, నరములు, కీళ్ళు, లివరు, కాళ్లవాపులు, మొ॥ వ్యాధులకు చికిత్స చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877- 2251116, 2255357, 98491 84990.

CHEST PHYISICIAN

డా॥ ఎస్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశవ్యాధుల నిపుణులు, వీడియోబ్రాంకోస్కోపి, Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2254208, Cell: 94414 86168.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D. (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 80999 37397.

HEALTH CARE ఆరోగ్యమే మహాభాగ్యం

డా॥ ప్రసన్నకుమార్‌రెడ్డి, M.S. వెన్నెల సూపర్ స్పెషాలిటీ కంటి & దంత వైద్యశాల, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యము. అన్ని ఇన్సూరెన్స్ గలవారికి క్యాష్‌లెస్ సౌకర్యం కలదు. 502B, 1st Floor, Opp. SBI, భవానినగర్, తిరుపతి. ✆ 0877 2228266.

గోపిమాధవి హాస్పిటల్ (Eye & Maternity) 20 Bedded Shifted to 4th Street, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. డా॥ పి.గోపి (M.S) FIAS, Phaco, Laser Operations, డా॥ ఎల్.మాధవి, M.D. (OBG), గర్భిణీ & స్త్రీల వైద్యనిపుణులు, అడ్వాన్స్‌డ్ ల్యాపరోస్కోపి, హిస్ట్రో స్కోపి, Cashless Insurance ✆ 0877 2255660, 81065 85397.

సింధూరి ఐకేర్: సింధూరి హాస్పిటల్ రోడ్డు, వైకుంఠపురం ఆర్చి దగ్గర, ముత్యాలరెడ్డిపల్లి, డా॥ ఆర్.ఆర్.రెడ్డి, MBBS, DOMS, CDiab కంటి పరీక్షలు, ఆపరేషన్లు మరియు పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, సరోజినిదేవి కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందినారు. సంప్ర॥ ✆ 98490 99750, 0877- 2240824. Time: ఉ॥ 9 గం. నుండి రా. 9 గం. వరకు.

GASTRO ENTEROLOGY

డా॥ గోపీక్రిష్ణారెడ్డి దండోలు M.S., P.D.C.C. (Surgical Gastroenterology) అల్సర్, జాండిస్, రక్తవాంతులు, దీర్ఘకాలిక విరోచనాలు, రక్త విరోచనాలు చూడబడును. డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ సౌకర్యం కలదు. సం॥ డి.బి.ఆర్. & ఎస్.కె. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డి.బి.ఆర్. హాస్పిటల్ రోడ్డు, టి.ఎం.సి., కొర్లగుంట, తిరుపతి. ✆ 0877 2222443, 2223512, Video Gastroscopy, Colonoscopy, Laproscopic, Appendisectomy, Cholorecystectomy etc.

డా॥ S. అన్వర్‌బాషా, MBBS, DNB (Gen Surg.) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ (Ex. SVIMS), ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్, గర్భసంచి ఆపరేషన్లు, వీడియో - ఎండోస్కోపి ద్వారా అల్సర్, అసిడిటి, గ్యాస్ ట్రబుల్, అజీర్ణము, గుండెల్లో మంట, తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/ చికిత్స, హెర్నియా, థైరాయిడ్, రొమ్ము ట్యూమర్లు, క్యాన్సర్, పైల్స్, పిస్టులా, పిజర్స్, హైడ్రోసిల్‌కు ఆపరేషన్లు, జాండిస్, లివర్ జబ్బులు, డయాబెటిక్ ఫుట్‌కేర్, M.M. Hospital, యశోదనగర్, Opp. ఆంధ్రా బ్యాంక్, కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 2255226, 85000 51279.

డా॥ ఎస్.హరినాధరెడ్డి, M.S., జనరల్ & ల్యాపరోస్కోపిక్ సర్జన్, ఎండోస్కోపిస్ట్. అన్నిరకాల కడుపునొప్పులు, అపెండిక్స్, పిత్తాశయంలో రాళ్ళకు, హెర్నియా గర్భాశయ & అండాశయ సమస్యలకు ల్యాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును. రొమ్ము గడ్డలకు, థైరాయిడ్ గడ్డలకు పైల్స్ (మొలలు), ఫిస్టులా, ఫిజర్స్, వరిబీజం (హెర్నియా), హైడ్రోసిల్‌లు, వారికోస్, వీన్స్ డయాబెటిక్ పుట్‌లకు ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, 10-25-03-109, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2251116, 2255357, 98491 84990.

డా॥ సి.సతీష్‌చంద్రా, M.D., D.M. శ్రీకృష్ణా సూపర్ స్పెషాలిటీ, టి.నగర్, తిరుపతి. ఎండోస్కోపి, హెపటైటిస్-బి, సి, లివర్, కామెర్లు, కడుపునొప్పులు, కలనోస్కోపి, గ్యాస్ట్రిక్ సమస్యలు చూడబడును. ✆ 73963 84618.

డా॥ రమేష్, M.S. (Gen Surgery) శస్త్రచికిత్స వైద్యనిపుణులు. ల్యాపరోస్కోపిక్ సర్జన్, అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్ల, జీర్ణకోశ వ్యాధులు, థైరాయిడ్ గడ్డలు, రొమ్ములో గడ్డలు, హైడ్రోసిల్, హెర్నియా, మొలలు, ఫిస్టులా, నరములు ఉబ్బుట, కాలేయ సంబంధిత సమస్యలు 24 గం. ఎమర్జెన్సీ సదుపాయం. K.R. హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2231999.

GOVERNMENT HEALTH SCHEME



GYNOCOLOGY

డా॥ ఐ.ఇందిర, M.D., D.G.O. స్త్రీల వైద్య నిపుణులు: సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన, K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 93936 23070.

డా॥ బి.చైతన్య, M.S. (OBG) స్త్రీల వైద్యనిపుణులు. సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, గర్భకోశ వ్యాధులు, పిల్లలు లేనివారికి చికిత్స. 24 గం. ఎమర్జెన్సీ సదుపాయం. K.R. హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2231999.





NEPHROLOGY

డా॥ ఎస్.పావని, M.D., D.M. శ్రీకృష్ణా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, టి.నగర్, తిరుపతి. డయాలసిస్, ICU, ఎమర్జెన్సీ, B.P. వాపులు, కిడ్నీ సమస్యలకు చూడబడును. సం॥ 73963 84618.

NEURO

Dr. T.M.NAGESH, M.D. D.M. (Neuro) 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877 2230331, 2231599.





SKIN

ఇందు స్కిన్ & లేజర్ క్లినిక్: డా॥ జె.ఇందుమతిగారిచే అన్నిరకముల చర్మవ్యాధులకు, గోరు, కేశ సంబంధిత సమస్యలకు చికిత్స. ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్డు, TPT. ✆ 0877- 2220143.

డా॥ నీలిమ పార్లపల్లి M.D. (Derma) FDS (Mumbai), Ex. Asst. Prof. NMC (Nellore), RIMS (Kadapa), డెర్మటాలజిస్ట్ & కాస్మటాలజిస్ట్. ఈస్థటిక్స్ క్లీనిక్ - స్కిన్ హెయిర్ Laser, Un Wanted Hair, Tatto & Scars, K.K.లేఅవుట్, తిరుపతి. ✆ 0877 2220928.

హెచ్.ఐ.వి./ ఎయిడ్స్, చర్మ, సుఖ నిపుణులు. Dr. M.శ్రీనివాసరావు, శ్రీసాయి హాస్పిటల్, ఎస్.వి.నగర్, వెస్ట్ చర్చి దగ్గర, Opp. వెస్ట్ రైల్వేస్టేషన్, తిరుపతి. ✆ 0877- 2243016, 6451389.

THYROID







అలిపిరి వద్ద హుండీలో వినతిపత్రాలు సమర్పిస్తున్న విద్యార్థులు

సమస్యలపై శ్రీవారికి వినతి పత్రాలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: డాక్టర్ ఆఫ్ ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ శ్రీవారికి ఫార్మా- డి విద్యార్థులు వినతిపత్రాలు సమర్పించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అలిపిరి పాదాలమండపం వద్ద రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రీవారి హుండీలో వినతిపత్రాలు వేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మా-డి విద్యార్థులకు ఉద్యోగాల సమస్య పరిష్కారం అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీవారు మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టు భర్తీకి 5న ఎంపికలు

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని రూరల్ ఉమెన్ టెక్నాలజీ పార్క్ ప్రాజెక్టులో ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టు భర్తీకి జనవరి 5వ తేదీన ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య ఎ.జ్యోతి పేర్కొన్నారు. ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ/బయోటెక్నాలజీ/బయోకెమిస్ట్రీ/ఫుడ్ టెక్నాలజీ/ఫుడ్ సైన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ కోర్సు పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు ఎంపికలకు హాజరుకావచ్చని తెలిపారు. ఈనెల 5న మధ్యాహ్నం 2.30గంటలకు వర్సిటీ సైన్స్‌బ్లాక్-1లో ఎంపికలు జరుగుతాయని చెప్పారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌నుగానీ, చరవాణి సంఖ్య 94945 14648ను సంప్రదించాలని సూచించారు.

జనవరిలో టైలరింగ్‌లో శిక్షణ

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: ఆంధ్రా బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ తొండవాడలో వచ్చేనెల 4వ తేదీ నుంచి ముప్పై రోజుల పాటు ఉచితంగా 'టైలరింగ్' పై శిక్షణ నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ వై.సౌజన్య ప్రకటనలో పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాకు చెంది 18సంవత్సరాలు పూర్తై 40సంవత్సరాల లోపు ఉండి, కనీసం ఎనిమిదో తరగతి వరకు చదువుకున్న మహిళలు శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉచిత శిక్షణ, భోజన సదుపాయం కల్పిస్తారని చెప్పారు. ఆసక్తిగల మహిళలు ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో సంస్థకు వచ్చి శిక్షణ పొందవచ్చనని తెలిపారు. వివరాలకు ఫోన్: 94903 08364, 98664 01814నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు

10 దుంగల స్వాధీనం

తలపుల (పీలేరు గ్రామీణ), న్యూస్‌టుడే : ఎర్రచందనం స్మగ్లర్‌ను అరెస్టు చేసి, దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు ఎఫ్ఆర్వో రామ్లానాయక్ శనివారం తెలిపారు. శనివారం వేకువజామున పీలేరు - యల్లమంద మార్గంలోని తలపుల సమీపం ఉలవలగంగమ్మ ఆలయం వద్ద తనిఖీలు నిర్వహించగా ఒక వాహనంలో 139 కిలోల 10 ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. దీనికి సంబంధించి తమిళనాడులోని తిరుత్తణి సమీపాన ఉన్న పూడిపేటకు చెందిన దినేష్ కుమార్ (25)ను అరెస్టు చేసి రిమాండుకు పంపామని చెప్పారు. దుంగలను పీలేరు అటవీశాఖ కార్యాలయంలో భద్రపర్చామన్నారు. ఈ దాడిలో ఎఫ్ఎస్వోలు మురళి, చిన్నబాబు, ఎఫ్‌బీవోలు శ్రీనివాసన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



అటవీశాఖాధికారులు అరెస్టు చేసిన ఎర్రచందనం స్మగ్లర్. స్వాధీనం చేసుకున్న దుంగలు

ప్రాంగణ నియామకాల్లో 46మంది ఎంపిక

పూతలపట్టు, న్యూస్‌టుడే: పూతలపట్టు మండలంలోని వేమూ ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధి కొలువుల జాతర జరిగింది. బెంగళూరుకు చెందిన ఐఎల్‌ఎం సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 46 మంది విద్యార్థులు ఉపాధి అవకాలు పొందినట్లు కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. నిర్దిష్టమైన ప్రణాళికా బోధన, ప్రాంగణ ఎంపికలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారానే ఈ విజయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. 20017-2018కుగాను ఇప్పటికే 117మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఉపాధి అవకాశాలు పొందారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేవీఎస్వీఎన్ రావు, ప్రాంగణ ఎంపికలాధికారి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

జాతీయస్థాయి పోటీలకు తితిదే విద్యార్థులు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: స్కూల్స్ గేమ్స్ టంగ్ సుడో మార్షల్ ఆర్ట్స్ జాతీయ స్థాయి పోటీలకు తితిదే విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు తితిదే విద్యాసంస్థలు క్రీడా శిక్షకుడు గోపినాయుడు పేర్కొన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో గుంటూరు జిల్లా రేపల్లెలో జరిగిన 63వ అంతర జిల్లాల స్కూల్ గేమ్స్‌లో పోటీల్లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌ను సాధించి జాతీయ స్థాయికి అర్హత సాధించారని తెలిపారు. 2018 జనవరి రెండు నుంచి తొమ్మిదో తేదీ వరకు దిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల, ఎస్వీయూ జూనియర్ కళాశాల, ఎస్వీయూ ఉన్నత పాఠశాల, శ్రీకోదండరామస్వామి ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అండర్ 14, 17 స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి కేశవులు విద్యార్థులను అభినందించారు.

- శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు: జె.సాయిప్రియ, కె.సులోచన, కె.తనుష, ఎన్.హరిణిరెడ్డి, జె.జ్ఞానేశ్వరి, జె.షర్మి, ఎస్.సౌమ్య, వి.దేవి, ఎం.వాణి విశ్వనాథరెడ్డి, పి.అనిత, బి.పరిమళ, ఎ.స్వప్న భారతి, ఎ.వర్ధిని, కె.అనురాధ.
- ఎస్వీయూ జూనియర్ కళాశాల విద్యార్థులు: ఎ.విష్ణు, బి.అంపయ్య, ఎన్.నితన్, ఎ.అమరనాథ్, ఎం.వీరప్ప, ఎం.శ్రీకాంత్, టి.వినయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, కె.వంశీ, బి.చంద్రశేఖర్, పి.శ్రీనివాసులు, ఎం.రామిరెడ్డి, ఎన్.నాగేంద్ర. ఎస్వీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం.రంజిని, శ్రీకోదండరామస్వామి ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థి ఎం.దిల్లీ ప్రసాద్, తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎం.భువనేశ్వరి ఉన్నారు. వీరికి శిక్షకుడిగా 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధకుడు గోపినాయుడు వ్యవహరించనున్నారు.



రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపిన శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు



శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు



ఎమ్మెల్యే సుగుణమ్మ, నగర పాలక కమిషనర్ హరికరణ్ నుంచి స్వచ్ఛత ర్యాంకులు అందుకుంటున్న ఆశాలత అసుపత్రి యాజమాన్యం, కెన్సస్ హోటల్ యాజమాన్యం కాలనీ సంక్షేమ సంఘం, బ్లిస్ హోటల్ యాజమాన్యం

స్వచ్ఛతలో పోటీ అనివార్యం

స్వచ్ఛత ర్యాంకులు ప్రకటించిన నగరపాలక సంస్థ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతిని స్వచ్ఛతతో నింపాలన్న అధికారుల ఆలోచనలకు అనుగుణంగా నగరంలోని ప్రధాన వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్లు, కాలనీ సంక్షేమ సంఘాలు, హోటళ్లకు ర్యాంకుల ప్రకటించే విస్తృత కార్యక్రమాన్ని నగరపాలిక అధికారులు ప్రారంభించారు. నెల రోజులుగా ప్రత్యేక బృందం నగరంలో సర్వే నిర్వహించి నిర్దిష్టమైన ప్రమాణాలు పాటిస్తూ స్వచ్ఛతను ఘనంగా నిర్వహిస్తున్న వాటికి ర్యాంకులను శనివారం తిరుపతి నగరపాలిక కమిషనర్ హరికిరణ్ సమక్షంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ ప్రకటించారు. స్వచ్ఛత కోసం పోటీ తత్వాన్ని పెంచి స్థానికులతో పాటు యాత్రికులకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. నగరపాలిక లలిత కళాప్రాంగణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛతో మేటిగా నిలిచిన తొలి మూడు సంస్థలకు అవార్డులను అందజేశారు. సర్వే విధానాలను నగరపాలిక ఉపకమిషనర్ బాలాస్వామి వివరించారు.

- ⇨ స్వచ్ఛతలో ప్రతిభ చూపిన సంస్థలు..(వరుసగా మొదటి, రెండు, మూడు స్థానాలు)
- ⇨ ఆసుపత్రులు 1.ఆశాలత ఆసుపత్రి 2.రమాదేవి ఆసుపత్రి, 3.మనోహరి ఆసుపత్రి
- ⇨ హోటళ్లు.. 1.కీస్ విహాస్ 2.బ్లిస్ 3.ఫార్చున్ కెన్సస్
- ⇨ పాఠశాలలు.. 1.శ్రీచైతన్య టెక్నో స్కూల్ 2.ఎంజీఎం నగరపాలిక పాఠశాల 3.అక్కారంపల్లె ప్రభుత్వ పాఠశాల
- ⇨ మార్కెట్లు.. 1.ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ 2.రైతు బజార్ 3.పట్నూలు వీధి మార్కెట్
- ⇨ కాలనీ సంక్షేమ సంఘాలు 1.గోకుల్ నివాస్ 2. బృందావనం 3.రాయల్‌నగర్ కల్చరల్ సొసైటీ

హ్యాండ్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో హ్యాండ్‌లూమ్ పార్కు, క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పెట్టామని చేనేత, హస్తకళ కమిషనర్, ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు సీఈవో ఐ.శ్రీనివాసశ్రీనరేష్ చెప్పారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన ఆయన కుటుంబ సమ్మేతంగా బెంగళూరుకు వెళ్తూ మదనపల్లెకు వచ్చారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో చేనేతకు సంబంధించి 200 క్లస్టర్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామన్నారు. ప్రస్తుతం జిల్లాకు ఒక్కటి చొప్పున 14 మాత్రమే మంజూరయ్యాయన్నారు. మదనపల్లె నీరుగట్టువారిపల్లెను క్లస్టర్‌తోపాటు, హ్యాండ్‌లూమ్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు పెట్టామని, ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సి ఉందన్నారు. నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు సంబంధించి గుర్తింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. చేనేత సొసైటీలకు సంబంధించి ఇటీవల వచ్చిన ఆరోపణలపై రీజనల్ డైరెక్టర్‌ను విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించామన్నారు.



శ్రీనివాసశ్రీనరేష్, చేనేత, హస్తకళ ప్రభుత్వ రాష్ట్ర కార్యదర్శి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం
- 11:00 పోవే..పోరా రిపీట్
- 12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
- 01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
- 02:00 పటాస్ పంచెస్ రిపీట్
- 03:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం
- 04:00 పటాస్ రిపీట్
- 05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్ '

రాత్రి
- 07:30 పటాస్ పంచెస్ రిపీట్
- 08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
- 09:30 నా షో నా ఇష్టం రిపీట్
- 10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
- 11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ముగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, **ఉ.8:30 వావ్ ఏమి రుచి** - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, **ఉ.9.30: గోరుముద్దలు** - సూజీ & బ్రెడ్ పిజ్జా, **ఉ.9.45: మమ్మీస్ కిచెన్** - కోకోనట్ కాజు మైసూర్ పాక్, **ఉ.11.00: బాబాయ్ హోటల్** - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, **ఉ.11.30: షాహీ దక్కని** - తుటక్ & తల్వా మూర్గ్, **మ.12.00, రా.8.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **మ.1.00, సా.5.30: అతిథి** - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా షెఫ్** - పొటాటో వీల్స్, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, **మ.2.45: పదండి విందుకు** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్)** - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, **సా.3.30: కారాలు, పొడులు** - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, **సా.4.30: షాహీ దక్కని** - తుటక్ & తల్వా మూర్గ్, **రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - ఖీమ సమోసా, **రా.7.45: డైట్ మెనూ** - మష్రూమ్ ఆమ్లెట్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం–3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

స్టార్ మూవీస్: **ఉదయం:** 06-16 పెర్సి జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

సోనీ PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.


StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.



ప్రతిభ

2017 క్రీడలు

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్టాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ పుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్‌ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్




భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

30 మే



ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

6 సెప్టెంబరు



ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

5 అక్టోబరు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.
1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of


A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.
2. Do something bad. Eg: He perpetuated the murder.
3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.
4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.
5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.
6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.
7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో
Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. **Expedite** = Speed up. (వేగవంతం చేయడం)
Eg: The manager wanted the setting up of another branch of the company expedited.
✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
Eg: The progress of the work on the bridge has slowed down.

2. **Interrupt** = To cause a break (అంతరాయం కలిగించడం).
Eg: To announce something, he interrupted the programme.
✪ Interrupt X Continue (కొనసాగించడం).
Eg: They continued the programme without any interruption.

3. **Sedentary** = Not moving / seated at a place / stationary (ఒకచోట కూర్చుని చేసే పని)
Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).
✪ Sedentary X mobile (moving) (కదిలే).
Eg: A police constable's job is mobile.

4. **Transparent** = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)
b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
Eg: His ideas are very transparent
✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. **Adequate** = Enough (చాలినంత)
Eg: He has adequate money to buy a house.
✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.
1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).
Eg: Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.
Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.


6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English
ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.
1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా
Eg: Because of a high fever, he was convulsing.
2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.
3. This is the same as No 2.
4. Make a difference (వ్యత్యాసం చూపడం).
Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.
5. Wish strongly for something.
Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense:
a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.



కళాంజలి షోరూం వస్త్ర ప్రదర్శన



జబర్దస్త్ హైపర్ ఆది టీం ప్రదర్శన



ఆటపాటా

మస్తుగా మస్తుగా.. సూపర్ మచ్చి

ఆకట్టుకున్న కళాంజలి గ్లేమ్ వాక్



ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు

ఈవ్ క్రాఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సూపర్ మచ్చి' కార్యక్రమం నగర ప్రజల మనసు దోచుకుంది. తిరుపతి ఇందిరా ప్రియదర్శిని మైదానంలో శనివారం సాయంత్రం 5.30 గంటలకు మొదలైన కార్యక్రమం ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. కార్యక్రమానికి ఈటీవీ జబర్దస్త్ రైజింగ్ రాజు, బుల్లెట్ భాస్కర్ బృందం విచ్చేసి వినోదం పంచారు. పాడుతా తీయగా బృందం పాటలతో వీనుల విందు చేసింది. ప్రత్యేకంగా కళాంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన యువతీ, యువకుల గ్లేమ్ వాక్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, ఈవ్ క్రాఫ్ట్ సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి(గాంధీరోడ్డు)



పాటల సందడిలో..









వస్త్ర సోయగం.. కళాంజలి దుస్తులతో ఆకట్టుకున్న ప్రదర్శన



అందరికన్నా నేనే నంబర్ 1: నృత్యంతో ఆకట్టుకున్న తిరుపతి వాసి తిరుమల

వీఆర్వోల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న, జేసీ, డీఆర్వో తదితరులు

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో)ల సంఘం క్యాలెండర్‌ను జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న, జేసీ పీఎస్ గిరీష, డీఆర్వో రజియా బేగం ఆవిష్కరించారు. శనివారం రాత్రి జిల్లా సచివాలయంలో వీఆర్వోల సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించి పంపిణీ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బాలాజీరెడ్డి, జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షుడు విజయ సింహారెడ్డి, కార్యదర్శి రామచంద్ర, చిత్తూరు డివిజన్ అధ్యక్షుడు మార్కండయ్య, జిల్లా కార్యదర్శి హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరో 35 వెండి నాణేలు స్వాధీనం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి ఎద్దులపల్లె వద్ద తవ్వకాల్లో బయట పడిన మరో 35 వెండి నాణేలను స్థానికులు శనివారం రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈనెల 25న ఎద్దులపల్లెలో తాగునీటి పైపులైను ఏర్పాటుకు తవ్వుతూండగా మట్టికుండలో వెండి నాణేలు బయట పడటం.. వాటిని కొందరు రహస్యంగా పంచుకోవడం.. సమాచారం పోలీస్, రెవెన్యూ అధికారులకు తెలియడంతో విచారణ ప్రారంభించిన విషయం తెలిసిందే. తవ్వకాల్లో లభించిన నాణేలను పూర్తిగా ప్రభుత్వానికి అప్పగించకపోతే తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించడంతో పలువురు స్థానికులు శనివారం మండల సచివాలయానికి వచ్చి శాసన మండలి సభ్యుడు గౌనివారి శ్రీనివాసులు సమక్షంలో 35 నాణేలను రెవెన్యూ అధికారులకు అప్పగించారు. గతంలో 15 నాణేలను అధికారులు స్వాధీనం చేసుకోగా.. మొత్తంగా 50 నాణేలు వెలుగులోకి వచ్చాయి.



అధికారులు స్వాధీనం చేసుకున్న పురాతన వెండి నాణేలు

ప్రజలతో కలిసి వేడుకలు జరుపుకోండి

పోలీసులకు ఎస్పీ రాజశేఖర్‌బాబు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : పోలీసులందరూ.. కొత్త సంవత్సరంలో కొత్తగా ముందుకెళ్లండి. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ.. ప్రజలతో వేడుకలు జరుపుకోండని జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు అన్నారు. శనివారం ఆయన పోలీసు అధికారులతో మాట్లాడారు. కొత్త సంవత్సరంలో పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని తీసుకొచ్చి.. నేరాలను తగ్గించడానికి కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరం వేడుకలను అధికారుల నుంచి సిబ్బంది వరకు తమ స్టేషన్ పరిధిలోని వసతిగృహాలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల్లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసుల సేవాగుణాన్ని చాటాలని సూచించారు. చిత్తూరు పరిధిలోని అధికారులు, సిబ్బంది ప్రభుత్వాసుపత్రిలోని ఛారిటీవాల్ వద్ద వేడుకలు జరుపుకుని.. రోగుల్లో ఆనందాన్ని నింపుదామని ఎస్పీ కోరారు.



చంద్రగిరి



స్వామివారిని దర్శించుకుని వస్తున్న అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకర్‌రావు

కల్యాణవేంకన్న సేవలో డీఐజీ ప్రభాకర్‌రావు

శ్రీనివాసమంగాపురం (చంద్రగిరి), న్యూస్‌టుడే: శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారిని అనంతపురం రేంజి డీఐజీ ఆర్.ప్రభాకర్‌రావు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శనివారం ద్వాదశి సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారి చక్రస్నానం ఘట్టం వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనార్థమై విచ్చేసిన డీఐజీ ప్రభాకర్‌రావుకు డీఎస్పీ కనకరాజు, ఇన్‌ఛార్జి సీఐ విజయకుమార్ స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న ఆయనకు దేవాలయ అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. దేవాలయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్టీయూ కాలమాన పట్టికను ఆవిష్కరిస్తున్న విద్యాశాఖాధికారి ప్రసాద్

కాలమానపట్టిక ఆవిష్కరణ

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) నూతన సంవత్సర 2018 కాలమాన పట్టికను తిరుపతి గ్రామీణ మండలం విద్యాశాఖాధికారి, తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ప్రసాద్ ఆవిష్కరించారు. గ్రామీణ మండలం మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించి అందరికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ గ్రామీణ మండల అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి వి.వెంకటరమణారెడ్డి, ఎస్టీయూ నాయకులు ఎ.కృష్ణారెడ్డి, హమీద్‌బాషా, వాసుదేవయ్య, ఎం.వెంకటధర్మ, విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నరహరి వరప్రసాద్

ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

పేరూరు (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ పథకాలు, తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నరహరి ప్రసాద్ అన్నారు. తిరుపతి గ్రామీణ మండలం పేరూరులో పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలపై వివక్ష ఎక్కువగా ఉందన్నారు. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం 2003లో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలు కమిషన్ దృష్టికి తీసుకువస్తే త్వరగా స్పందించి న్యాయం చేస్తామన్నారు. గ్రామీణ మండలం జడ్పీటీసీ సభ్యురాలు కె.సుభాషిణి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు కాలువ పోరంబోకు స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. వీరికి మంచినీటి వసతి, మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి గుణవతి, ఎంపీడీవో రవికుమార్‌నాయుడు, గ్రామస్థులు చెంచుమోహన్, వేంకటరమణ, గోపి, శ్రీనివాసులు, మాజీ సర్పంచి సుబ్రహ్మణ్యం, మునస్వామి, వెలుగు ఏపీవో నాగేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆదివారమూ విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండల పరిధిలో విద్యుత్తు వినియోగదారుల సౌలభ్యం కోసం ఆదివారం సైతం విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని ఏడీఈ రమేష్ తెలిపారు. మండల పరిధిలోని విద్యుత్తుశాఖ కార్యాలయంలో సిబ్బంది ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. విద్యుత్తు వినియోగదారులు బిల్లులు చెల్లించి రశీదులు పొందాలని ఆయన విన్నవించారు.



చక్రత్తాళ్వార్‌కు తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు



చక్రత్తాళ్వార్‌కు అభిషేకం చేస్తున్న వేద పండితులు



పద్మసరోవరంలో చక్రత్తాళ్వార్‌కు పుణ్యస్నానం చేయిస్తున్న అర్చకులు

కనుల పండువగా చక్రస్నానం

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి పద్మసరోవరంలో వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం చక్రత్తాళ్వార్ చక్రస్నానం కనుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేకువ జామున నాలుగు గంటలకు అమ్మవారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ధనుర్మాసం పూజలు చేశారు. ఆలయంలో చక్రత్తళ్వార్‌కు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా పద్మసరోవరంలోని మండపానికి తీసుకొచ్చి కొలువు దీర్చారు. ఆ తర్వాత చక్రత్తాళ్వార్‌కు సుగంధ పరిమళ ద్రవ్యాలతో అర్చకులు పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా తిరుమంజనం చేశారు. అనంతరం చక్రత్తాళ్వార్‌కు పద్మసరోవరంలో మూడు పర్యాయాలు పుణ్యస్నానం చేయించారు. ఆ సమయం కోసం వేయి కళ్లతో ఎదురు చూసిన భక్తజనం పుణ్యస్నానాలు ఆచరించి పునీతులయ్యారు. కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి, సూపరింటెండెంట్ రవి, ఏవీఎస్వో పార్థసారథిరెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసమంగాపురంలో..

శ్రీనివాసమంగాపురం (చంద్రగిరి), న్యూస్‌టుడే: శ్రీనివాసమంగాపురంలో కొలువున్న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి చక్రత్తాళ్వార్ పవిత్రస్నానఘట్టంతో స్వామివారి వైకుంఠ ఏకాదశి రెండురోజుల ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. స్వామివారి ఉత్సవాల్లో భాగంగా శనివారం ద్వాదశి మహోత్సవం ఆద్యంతం భక్తుల గోవిందనామ స్మరణలతో వైభవంగా చేపట్టారు. ఉదయాత్పూర్వం ధనుర్మాసం పురస్కరించుకుని తిరుప్పావై సేవలతో స్వామివారిని మేల్కొలిపి నిత్యకట్ల కైంకర్య సేవలు నిర్వహించారు. చక్రత్తళ్వారుకు వేదపండిత, సహచర అర్చక బృందంతో పుష్కరిణి వద్ద స్నపన తిరుమంజనం సేవలు జరిపారు. అనంతరం చక్రస్నానం ఘనంగా నిర్వహించారు.

తుమ్మలగుంటలో...

తుమ్మలగుంట (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే: ద్వాదశిని పురస్కరించుకుని తిరుపతి గ్రామీణ మండలం తుమ్మలగుంటలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ద్వాదశి సందర్భంగా శనివారం ఉదయం స్వామివారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అంతకుముందు స్వామివారి ఉత్సవ మూర్తులకు వేదపండితులు స్నపన తిరుమంజన సేవ ఆగమశాస్త్రోక్తంగా... కనులపండువగా నిర్వహించారు. స్వామివారి స్నపన తిరుమంజన సేవలో భక్తులు పాల్గొని తరించారు. అనంతరం చక్రత్తాళ్వార్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కరిణిలో మూడుసార్లు స్నానం చేయించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రగిరి: పుష్కరిణిలో చక్రత్తాళ్వార్ పవిత్రస్నానంతో పాటు పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు రవి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎస్టీయూ సంఘం 2018వ సంవత్సరానికి చెందిన క్యాలండర్లు, డైరీలను ఎంపీడీవో వెంకటేశులతో పాటు పలువురు సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథం మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేయాలని పీఆర్సీ, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు, గౌరవ అధ్యక్షుడు నాంపల్లి, సుబ్రహ్మణ్యం, మండల అదనపు కార్యదర్శులు వాసు, గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రుక్మాంగద, నాయకులు వెంకట్రామయ్య, శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ క్యాలండరు, డైరీలు ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో వెంకటేశులు

ఘనంగా గరుడవాహన సేవ



పేరూరు, తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం ద్వాదశి రోజున పేరూరు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన నర్తనశాల హరికథ ఆకట్టుకుంది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తితిదే ధర్మప్రచార పరిషత్ సహకారంతో రమణయ్య హరిదాసు బృందం ఆధ్వర్యంలో నర్తనశాల హరికథను భక్తులకు వివరించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

పాకాల, న్యూస్‌టుడే: పాకాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నారాయణ ఆసుపత్రి, తిరుపతి వారి సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఎముకలు, గుండెజబ్బులు, మధుమేహం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న 270 మంది రోగ బాధితులు శిబిరానికి హాజరయ్యారు. వైద్యనిపుణుల ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్స, సలహాలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాకాల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జీవీప్రసాద్, కార్యదర్శి మనోహర్‌చౌదరి, కోశాధికారి కృష్ణమూర్తినాయుడు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు గురుస్వామినాయుడు, ఆర్వీప్రసాద్, మునస్వామి, తిరుమల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

జగన్ పాదయాత్ర విజయవంతం చేయాలి

దామలచెరువు (పాకాల), న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా వచ్చేవారం మండలంలో పర్యటిస్తున్నారని చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి అన్నారు. యాత్ర విజయవంతమయ్యేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించేందుకు నాయకులు, కార్యకర్తలతో దామలచెరువులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అభిమానులు, కార్యకర్తలతో పాటు తటస్థులు, సానుభూతి పరులు సైతం పాదయాత్రకు హాజరయ్యేలా నాయకులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాదయాత్ర మార్గాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జయదేవనాయుడు, తుడా మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

చంద్రగిరి

అమ్మవారిసేవలో ఈనాడు

తిరుచానూరు; ఉదయం:4.00-4.30: సుప్రభాతం;4.30-5.00: ధనుర్మాసం గంట;5.00-6.00: ధనుర్మాస దర్శనం;6.00-7.00: సహస్రనామార్చన, నిత్యార్చన;7.00-8.00: మొదటి గంట, నైవేద్యం;10.30-6.00: సర్వదర్శనం;10.30-12.00: కల్యాణోత్సవం;5.00-6.00: ఊంజల్‌సేవ;6.00-7.00: రాత్రిగంట, నైవేద్యం;7.00-8.45: సర్వదర్శనం;9.00: ఏకాంత సేవ.

- న్యూస్‌టుడే, తిరుచానూరు



కలగా.. తిరుచానూరు బస్టాండ్

పుణ్యక్షేత్రం తిరుచానూరులో బస్టాండ్ కల సాకారం అయ్యేలా లేదు. గత కొన్నేళ్లుగా బస్టాండ్ నిర్మాణం చేపడతామని చెబుతున్న తితిదే మాటలు ఆచరణలో అమలు కావడం లేదు. తితిదే స్పందించకపోవడం.. రెవెన్యూ అధికారుల నుంచి సానుకూల స్పందన లేకపోవడంతో సమస్య కొలిక్కిరావడం లేదు. ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో సమస్య తెరపైకి రావడం... ఆ తర్వాత పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి(నగరం)

తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారిని నిత్యం దాదాపు 20 వేల మంది భక్తులు దర్శించుకుంటారు. అత్యధిక మంది భక్తులు తిరుపతి నుంచి తిరుచానూరుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల ద్వారా చేరుకుంటారు. గ్రామంలో బస్టాండ్ లేకపోవడంతో బస్సులను రోడ్లపైన నిలబెట్టాల్సి వస్తోంది. ప్రైవేటు బస్సులను పోలీసు స్టేషన్ సమీపంలో, ఆర్టీసీ బస్సులను ఆస్థాన మండపం సమీపంలో నిలుపుతున్నారు. బస్టాండ్ లేకపోవడంతో రోడ్లపైన భక్తులను దింపడం, తిరిగి ఎక్కించుకోవడం చేస్తున్నారు. దీని వలన తరుచూ ఈ మార్గంలో ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య ఎదురౌతోంది. వేసవి కాలంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు



రహదారిపై నిలిచిఉన్న ఆర్టీసీ బస్సులు

ఎదుర్కొంటున్నారు. రోడ్లపైన ఎండవేడిమి తట్టుకోలేక స్పృహకోల్పోయిన సంఘటన ఉన్నాయి.

ఎన్నికల సమయంలో ప్రధాన అస్త్రం

బస్టాండ్ సమస్య ప్రతి ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలకు ప్రధాన అజెండా మారింది. ఓట్లు కోసం నాయకులు బస్టాండ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడం సాధారణమైపోయింది. రాజకీయ జోక్యం లేకపోవడంతో బస్టాండ్ స్థల సేకరణ అంశం కొలిక్కిరావడం లేదు. ఐదేళ్ల క్రితం గ్రామంలోని గోశాలకు సమీపంలో కొంత స్థలాన్ని ఇచ్చేందుకు రెవెన్యూ శాఖ అంగీకరించింది. కొన్ని రోజుల పాటు దీనిపై తితిదే అధికారులు, రెవెన్యూ అధికారుల మధ్య చర్చలు జరిగాయి. అధికారుల బృందం బస్టాండ్‌కు అనువైన ప్రదేశాలను గుర్తించింది. చివరకు తితిదే నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో రెవెన్యూ అధికారులు అంశాన్ని పక్కనబెట్టారు.

బస్టాండ్ లేని గ్రామంగా...

చిన్నచిన్న దేవాలయాలు ఉన్న గ్రామాల్లోనూ ఆర్టీసీకి బస్టాండ్ సౌకర్యం అందుబాటులో ఉంది. అమ్మవారు కొలువుదీరిన తిరుచానూరు.. బస్టాండ్ లేని గ్రామంగా గుర్తింపు తెచ్చుకుంది. భక్తులు ద్వారా ఆర్టీసీకి ఆదాయం లభిస్తోంది. ఆర్టీసీ యంత్రాంగం కూడా తమవంతు బాధ్యతగా తితిదే ఉన్నతాధికారులతో చర్చించి బస్టాండ్ నిర్మాణానికి ముందుకు రావాలని భక్తులు కోరుతున్నారు.



కొండచిలువ కలకలం

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: చిన్నగొట్టిగల్లు గ్రామం, త్యాగలగుంట సమీపంలో శనివారం సుమారు 10 అడుగుల భారీ కొండ చిలువ కనిపించింది. రోడ్డుకు అడ్డంగా ఉండగా స్థానికంగా పశువుల కాపరులు చూసి భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికంగా అటవీ ప్రాంతంలో కొండ చిలువను వదిలినట్లు వారు తెలిపారు.



శివాలయ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ సాయిరాం పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్ అన్నారు. శనివారం స్థానిక శివాలయంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చిమొక్కలను తొలగించి ఆలయ ఆవరణలో చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే అని ఎంపీపీ సంధ్య అన్నారు. శనివారం స్థానికంగా ఉన్న స్త్రీ శక్తి భవన్‌లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజల కోసం అమలు చేసే పథకాలు అర్హులకు అందడం లేదన్నారు. తహసీల్దార్ ఎం.ఆర్.భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ క్రిస్మస్‌కు చంద్రన్న కానుకలు అందజేశామన్నారు. జన్మభూమిలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. ఎంపీడీవో మురళి మాట్లాడుతూ 2వ తేది నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యానవనశాఖ అధికారిణి ప్రత్యూష మాట్లాడుతూ మండలంలోని 29 అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటితోటల పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. ఏపీవో చిన్నరెడ్డెమ్మ మాట్లాడుతూ 6,200 కార్డులు పంపిణీ చేశామని, 4,236 కుటుంబాలకు పనులు కల్పిస్తారని చెప్పారు. పంట సంజీవని కార్యక్రమం క్రింద 751 కుంటలు పూర్తి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా దీన్‌దార్‌పల్లి పంచాయతీలో గడ్డపారలు, పారల పంపిణీలో అవకతవకలు జరిగాయని ఎంపీటీసీ సభ్యులు స్వరూప ఆరోపించారు. దీనిపై ఏపీవో రెడ్డెమ్మను వివరణ కోరగా విచారించి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపీఎం రాధమ్మ మాట్లాడుతూ చంద్రన్న బీమా 14,295 మందికి రెన్యువల్ చేశామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆదినారాయణ మాట్లాడుతూ మండలంలో దేవరకొండ, ఎగవూరు, రంగన్నగారిగడ్డ లను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించామన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సంధ్య

సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు

స్థానికంగా శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. కొన్ని శాఖల అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అసలు రావడం లేదు. మండలంలోని 13 పంచాయతీల్లోని సర్పంచులకుగాను సమావేశానికి ఎగవూరు సర్పంచి ఒక్కరే హాజరయ్యారు.

ముగిసిన పశువైద్య శిబిరం

ఇరంగారిపల్లి(పాకాల), న్యూస్‌టుడే: మండల పశుసంవర్ధకశాఖ, తిరుమల డెయిరీ వారి సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని ఇరంగారిపల్లి పంచాయతీ అడుసుపల్లిలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి రైతులు 217 పశువులను శిబిరానికి తీసుకు వచ్చారు. నట్టల నివారణ మందు అందించడంతో పాటు, పిడుదుల నివారణకు బ్యూటాక్స్ పిచికారీ చేశారు. గర్భకోశవ్యాధుల బారిన పడిన పశువులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కె.వడ్డేపల్లి పశువైద్యాధికారిణి రాణి వివరించారు. కార్యక్రమంలో తిరుమల డెయిరీ ప్రాంతీయ ఇంఛార్జి ఏఎస్‌రాజు, ప్రాంతీయ మేనేజరు భానుమూర్తినాయుడు, ప్లాంట్ మేనేజరు జానకిరాంనాయుడు, గ్రామ రైతు సహదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరు విజయవంతం చేద్దాం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 10వ తేది వరకు మండలంలో జరగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశులు, ఈవోపీఆర్‌డీ రవీంద్రనాథ్ ఠాగూర్, గృహనిర్మాణ శాఖ ఏఈ చంద్రయ్య, పీఆర్ ఏఈ సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్వేత తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి

- **ప్రతాప్ -** ఒక్కక్షణం
- **జయశ్యామ్-** 2 కంట్రీస్
- **విఖ్యాత్-** ఆక్సిజన్
- **బిగ్‌సినిమా-** గృహం
- **వేల్‌రామ్స్-** హలో
- **జగత్- -** ఎమ్‌సీఏ
- **శ్రీనివాస-** ఒక్కక్షణం
- **కృష్ణతేజ-** ప్రాజెక్టు జెడ్
- **సంధ్య -** ఎమ్‌సీఏ
- **సీవీఎస్-** సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
- **మినీప్రతాప్-** టైగర్ జిందాహై
- **శ్రీనివాసతేజ-** జ్యూమాంజి
- **పీజీఆర్-** హలో
- **తేజ -** సీత రాముని కోసం
- **ఐ.ఎస్.మహల్-** నెక్ట్స్ నువ్వే
- **పళని-** వేళక్కారన్(త)
- **సీఎస్ సినిమాస్(దేవేంద్ర)-** జ్యూమాంజి

విద్యార్థుల వితరణ

సి.రామాపురం(రామచంద్రాపురం), న్యూస్‌టుడే: తిరుపతి బైరాగి పట్టెడలోని రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సి.రామాపురం వద్దగల అక్షయ క్షేత్రంలోని పిల్లలతో కలిసి శనివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సి.రామాపురం వద్ద గల అక్షయ క్షేత్రానికి విద్యార్థులు అందరూ కలిసి రూ.63,450/- విలువ గల ఆర్‌వో సిస్టమ్, వాటర్ గీజర్, మూడు బీరువాలు, ఒక వాటర్ కూలర్‌ను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి పాఠశాల జీఎం శివయ్య, ఏజీఎం మృత్యుంజయ రెడ్డి, డీన్ నిర్మల వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా జన్మభూమి నిర్వహించాలి

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థంగా నిర్వహించడానికి మండలశాఖ అధికారులు సన్నద్ధమవ్వాలని తహసీల్దారు పాకాల వెంకట్రాయులు అన్నారు. చంద్రగిరి మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఎంపీడీవో డాక్టర్ జి.వెంకటనారాయణతో కలసి ఆయన గ్రామకార్యదర్శులు, వీఆర్వోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే : రామచంద్రాపురం మండల తహసీల్దార్ అంజద్ హుసేన్‌ను రెవెన్యూ కార్యాలయ సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందనున్న సందర్భంగా శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు యుగంధర్ బాబు, జీవన్, ఏఎస్‌వో చంద్రకళ, సీనియర్ సహాయకులు హనుమంతరావు, వీఆర్‌వోలు, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



మంచిమాట సమస్త శక్తి మీలోనే ఉంది. అసమర్థులమని భావించకండి. మీరు ఏమైనా చేయగలరు, అన్నింటినీ సాధించగలరు.

- స్వామి వివేకానంద



చిత్తూరు

కారుణ్య నియామకాలకు ఉత్తర్వులు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలో పనిచేస్తూ మృతి చెందిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు శనివారం కారుణ్య నియామకం కింద ఉద్యోగ ఉత్తర్వులను అందజేశారు. ఈ మేరకు నగర మేయర్ హేమలత, నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం ముగ్గురికి నియామక ఉత్తర్వులను అందించారు.



వికాస్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



లిటిల్‌రోస్ పాఠశాలలో..



రవీంద్రభారతి పాఠశాలలో..



విద్యావిహార్ పాఠశాలలో..

పాఠశాలల్లో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని పలు పాఠశాలల్లో వేడుకలను నిర్వహించారు. లిటిల్‌రోస్ పాఠశాల నిర్వాహకుడు గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా చేపట్టారు. కేక్ కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. పాఠశాల డైరక్టర్లు రాధిక, లోహిత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్‌ను కోసి అందరికి అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ విజయకుమార్ పాల్గొన్నారు.
- శ్రీసరస్వతి పాఠశాలలో విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సర కేక్‌ను కోసి అందరికి పంపిణీ చేశారు. పాఠశాల నిర్వాహకుడు మార్కొండనాయుడు, ప్రధానోపాధ్యాయిని సుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- విద్యావిహార్ పాఠశాలలో కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్‌ను పాఠశాల నిర్వాహకులు నాగరాజయ్య కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- వికాస్ అకాడమి నిర్వాహకుడు అబ్బాస్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో కేక్ కట్ చేసి, కొత్త సంవత్సర విశేషాలను వివరించారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.
- ఆదర్శ పాఠశాలలో జరిగిన వేడుకల్లో నిర్వాహకుడు నరసింహులునాయుడు మాట్లాడుతూ.. జీవితంలో ప్రతి క్షణమూ విలువైనదేనని, కొత్త సంవత్సరంలో కొత్త ఆకాంక్షలతో ప్రారంభించాలని ఆశించారు.

అర్ధరాత్రి వేడుకల్లో.. అప్రమత్తంగా ఉండండి

రెస్టారెంట్లు, కళాశాలల్లో అగ్నిమాపక శాఖ తనిఖీలు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు చేసుకునే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు. శనివారం జిల్లాలోని ప్రధాన రెస్టారెంట్లు, కళాశాలలు, సంబరాలు జరగనున్న ప్రాంతాలను తనిఖీ చేశారు. వేడుకలు జరిగే ప్రాంతాల్లో నిర్వాహకులు జాగ్రత్తలను పాటించాలని, నిర్లక్ష్యంగా ఉంటే.. విషాదాన్ని చూడాల్సిన ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముంబయిలోని ఓ పబ్‌లో కేవలం చరవాణి కెమెరా ఫ్లాష్ కారణంగా ప్రమాదం ఎదురైందని.. సుమారు 14 మంది మరణించారని గుర్తు చేశారు. సంబరాలు నిర్వహించే వారు.. చేసుకునే వారు విధిగా పలు నిబంధనలను పాటించాలని సూచించారు. మంటలను అదుపు చేసే ఫైర్ ఎస్టింగ్యూషర్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నీరు, ఇసుక వంటి పదార్థాలను అందుబాటులో ఉంచుకోవాలని.. ప్రమాదాలు సంభవిస్తే వాటి ద్వారా మంటలను అదుపు చేయొచ్చని తెలిపారు. వేడుకల్లో ఫోం వంటి పదార్థాల వాడకం, మద్యం మీద కుమ్మరించుకోవడం తగవని సూచించారు. అనంతరం చిత్తూరు, తిరుపతి ప్రాంతాల్లో 31వ తేది అర్ధరాత్రి వేడుకలు జరగనున్న హోటళ్లు, రెస్టారెంట్లు, ఇంజినీరింగ్ కళాశాలలు, వసతిగృహాల్లో తనిఖీలు చేపట్టారు. స్థానికంగా అగ్ని ప్రమాదాలకు కారణాలను గుర్తించి, వాటిని సరిచేసుకోవాలని సూచించారు.



వేడుకలు జరిగే ప్రాంతాల్లో సూచనలు ఇస్తున్న జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి

26న ఓడీఎఫ్‌గా ప్రకటించాలి

పూతలపట్టు, న్యూస్‌టుడే: పూతలపట్టు మండలాన్ని జనవరి 26న గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓడీఎఫ్ మండలంగా ప్రకటించాలని పూతలపట్టు నియోజకవర్గం ప్రత్యేకాధికారి యుగంధర్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, డ్వాక్రా సంఘాల లీడర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పూతలపట్టు మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు మరింత వేగవంతం కావాలన్నారు. ప్రతి కుటుంబానికి మరుగుదొడ్లు ఉండటమే లక్ష్యం అన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మరుగుదొడ్డి లేని మహిళలకు డ్వాక్రా సంఘంలో ఉండే అర్హత కూడా లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అందవన్నారు. 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అధికారులను కోరారు. ఎంపీడీవో శ్రీదేవి, ఏపీఎం సింగన్న తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పాలనాధికారిని సన్మానిస్తున్న ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ఫెడరేషన్ సభ్యులు



జిల్లా పాలనాధికారికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలుపుతున్న ప్రభుత్వ న్యాయవాదులు

జిల్లా పాలనాధికారికి అభినందనలు

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : దేశంలోని మొదటి 10 మంది స్ఫూర్తిదాయక ఐఏఎస్‌లో ఒకరిగా నిలిచిన జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్నను శనివారం పలువురు శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు. మధ్యాహ్నం ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు కె.బాలకృష్ణారెడ్డి సభ్యులు పాలనాధికారిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. సాయంత్రం జిల్లా ప్రభుత్వ న్యాయవాది చంద్రశేఖర్, ఏజీపీ లోకనాథనాయుడు, బాలకృష్ణమనాయుడు, ఏపీపీ రామకృష్ణ తదితరులు జిల్లా పాలనాధికారిని కలిసి శాలువలతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు, నూతన సంవత్సర శుభాకాంక్షల తెలిపారు.



డీఈడీ ద్వితీయ సంవత్సర పరీక్షలను తనిఖీ చేస్తున్న డీవైఈవో విజయేంద్రరావు

డీఈడీ పరీక్షలకు 88మంది గైర్హాజరు

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : డీఈడీ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో భాగంగా నాలుగో రోజు శనివారం 2,823మంది విద్యార్థులకు గాను 2,735 మంది హాజరయ్యారు. మిగతా 88 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. నగరంలోని సంతపేట పీఎన్‌సీ పురపాలక పాఠశాల పరీక్ష కేంద్రాన్ని చిత్తూరు ఉప విద్యాశాఖాధికారి విజయేంద్రరావు పరిశీలించారు.

సీతమ్స్‌లో యువజనోత్సవ పోటీలు

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సీతమ్స్ కళాశాలలో యువజనోత్సవాలను నిర్వహించారు. శనివారం నగరంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులకు వివిధ రకాల పోటీలు జరిగాయి. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా స్థాయి కళాశాలల పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌కుమార్ తెలిపారు. వకృత్త్వ, వ్యాసరచన, క్విజ్, చర్చ, పోస్టర్/పెయింటింగ్, రంగోళి, ఏకపాత్రాభినయం, పాటల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



యువజనోత్సవ పోటీల్లో పాల్గొన్న సీతమ్స్ కళాశాల విద్యార్థులు



ప్రకృతి వ్యవసాయ సదస్సుకు వెళుతున్న జిల్లా రైతులు

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : ప్రకృతి ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు అందరూ కృషి చేయాలని పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు జిల్లా పథక అధికారి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయంపై ఆదివారం నుంచి జనవరి 8వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణకు శనివారం జిల్లా నుంచి 552 మంది రైతులను బస్సుల్లో పంపారు. చిత్తూరులో బస్సులను పచ్చజెండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు గుంటూరులో జరిగే శిక్షణలో సుభాష్ పాలేకర్ సూచనలు, సలహాలు విని ఆచరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి

పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి నిర్వహించనున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన అమరావతి నుంచి అన్ని జిల్లాల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగంతో కలిసి చేపట్టనున్న జన్మభూమిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులతో కలిసి పాల్గొనాలని ఆదేశించారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలను అర్హులకు అందించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న సమస్యలను స్థానిక ప్రజలనడిగి తెలుసుకుని అధికారుల ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా నుంచి తెదేపా జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, ఎమ్మెల్సీ బి.ఎన్. రాజసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహయాదవ్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు ఇనుకొండ సుబ్రమణ్యం, పర్వీన్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.



వీడియో సమావేశంలో నాని, రాజసింహులు, నర్సింహ యాదవ్ తదితరులు

చిత్తూరు

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

రెట్టగుంట(గుడిపాల), న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ 2018 డైరీని శనివారం సాయంత్రం ఎంపీపీ దీపశ్రీ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్ పాల్గొన్నారు. మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు డి.కుమార్, ప్రధానకార్యదర్శి సూర్యబాబు, గౌరవాధ్యక్షులు ఎన్.వెంకటేశులు, అసోషియేట్ అధ్యక్షులు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన సుబ్రహ్మణ్యంరెడ్డి

❖ తెదేపాలో చేరికకు నిర్ణయం! ❖ కుప్పం రాజకీయాల్లో కీలకమలుపు

శాంతిపురం, న్యూస్‌టుడే: చిత్తూరు జడ్పీ మాజీ ఛైర్మన్ ఎం.సుబ్రహ్మణ్యంరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిశారు. అమరావతిలో శనివారం రాత్రి మంత్రి అమరనాథరెడ్డి, కుప్పం తెదేపా ఇన్‌ఛార్జి పీఎస్ మునిరత్నంలతో కలిసి ముఖ్యమంత్రిని కలిశారు. నియోజకవర్గంలోని పలువురు తెదేపా ముఖ్యనేతలతో ఆయన అమరాతి వెళ్లారు. కుప్పం శాసనసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా సుబ్రహ్మణ్యంరెడ్డి మూడు దఫాలు చంద్రబాబుతో పోటీ పడి ఓడిపోయారు. 2007లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిపురం జడ్పీటీసీ సభ్యుడిగా కాంగ్రెస్ తరపున గెలుపొందిన ఆయన అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో చిత్తూరు జడ్పీ ఛైర్మన్ పదవిని చేపట్టారు. వైఎస్ మరణానంతరం.. జడ్పీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన సుబ్రహ్మణ్యంరెడ్డి వైకాపాలో చేరారు. కుప్పం వైకాపా అభ్యర్థిగా, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి చంద్రమౌళికి అవకాశాన్ని ఇవ్వడంతో ఆయన స్తబ్ధుగా ఉండిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన ఈనెల 3న కుప్పంలో కార్యకర్తలు, మద్దతుదారులతో సమావేశాన్ని నిర్వహించి వైకాపాకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

తెదేపాకు దగ్గరైనట్లే: సుబ్రహ్మణ్యంరెడ్డి వైకాపాకు రాజీనామా చేసిన అనంతరం.. తెదేపాలో చేరుతారని ప్రచారం జరిగింది. దాదాపు నెల రోజుల అనంతరం ఆయన ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసుకోవడంతో.. ఇక పసుపు కండువాను స్వీకరించడం లాంఛనమేనని తెలుస్తోంది. జిల్లాకు చెందిన మంత్రి అమరనాథరెడ్డి సమక్షంలో సీఎంను కలుసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైకాపా అధినేత జగన్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సందర్భంలో.. ఆ పార్టీ నుంచి బయటపడిన సుబ్రహ్మణ్యంరెడ్డి తెదేపాకు దగ్గరవడం గమనార్హం.



ముఖ్యమంత్రిని కలిసిన సుబ్రహ్మణ్యం రెడ్డి. చిత్రంలో మంత్రి అమరనాథరెడ్డి, కుప్పం తెదేపా ఇన్‌ఛార్జి పీఎస్ మునిరత్నం



సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ డివిజినల్ అధికారి కోదండరామిరెడ్డి

మహిళాభ్యున్నతికి సాధికార మిత్రల తోడ్పాటు

❍ వ్యక్తిగత మరుగుదొడ్లపై దృష్టి సారించండి

❍ ఆర్డీవో కోదండరామిరెడ్డి

చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : మహిళా సంఘాల్ని మరింతగా బలోపేతం చేస్తూ.. ప్రతిఒక్కరూ ఆర్థిక ప్రగతి సాధించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సాధికార మిత్రను తీసుకొచ్చిందని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కోదండరామిరెడ్డి అన్నారు. మండల సమాఖ్య కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం మహిళా సంఘాలతో సమావేశం జరిగింది. గ్రామాల్లో 35 సంఘాల కుటుంబాలను కలుపుకొని, ఒక సాధికార మిత్రను నియమించనున్నామని, వీరు తమ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలుపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మహిళ నెలకు రూ.10వేలు ఆదాయం పొందేలా సాధికార మిత్రలు చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. ఓడీఎఫ్ పథకం కింద గ్రామాల్లోని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన పెంచాలన్నారు. జనవరి 2 నుంచి 10వ తేది వరకు జరిగే జన్మభూమి-మా ఊరు గ్రామసభలకు ప్రజలందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. వైద్యాధికారి డా.వినాయక్ సామాజిక ఆరోగ్యం సూత్రాలు, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసన్, ఏపీవో శ్రీహరి పాల్గొన్నారు.

6, 7 తేదీల్లో చదరంగం పోటీలు

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ఎస్ఆర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జనవరి 6, 7 తేదీల్లో జిల్లా స్థాయి చదరంగం పోటీలను నిర్వహిస్తున్నట్లు అకాడమీ నిర్వాహకులు తెలిపారు. శనివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో టోర్నీ వివరాలను వెల్లడించారు. అండర్-15 బాలబాలికల విభాగంలో చిత్తూరులోని ఎన్‌జీవో భవనంలో రెండు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయన్నారు. అండర్-9 కింద తొమ్మిది ట్రోఫీలు, అండర్-12 కింద ఐదు ట్రోఫీలు, అండర్-15 కింద ఐదు ట్రోఫీలను, 15 ప్రోత్సాహక బహుమతుల్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు ఎన్‌జీవో భవనంలో సంప్రదించాలని కోరారు. సమావేశంలో టోర్నీ నిర్వాహకులు ప్రసాద్, సునీల్, దినేష్, వెంకటేష్, ఆదినారాయణ, గజేంద్ర, ఫయాజ్, శీన, గుణ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రతినిధులకు అమ్మవారి ప్రసాదాల్ని అందిస్తున్న దేవస్థానం ఛైర్మన్ విశ్వనాథ్ తదితరులు

భక్తిశ్రద్ధలతో ద్వాదశి పూజలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే : వైకుంఠ ద్వాదశి పండుగను శనివారం నగరంలోని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గిరింపేటలో వెలసిన శ్రీదుర్గాంబ దేవస్థానంలో విశేష అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, ఎమ్మెల్యే సత్యప్రభ, చిత్తూరు నగర మేయర్ హేమలత దర్శించుకున్నారు. అమ్మవారి ఉత్సవర్లకు అన్నపూర్ణాదేవి అలంకరణ చేశారు. ప్రజాప్రతినిధులు, భక్తులు పూజలు చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదాల్ని వితరణచేశారు. దేవస్థానం ఛైర్మన్ విశ్వనాథ్, రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ డైరెక్టర్ వైవీరాజేశ్వరి, ఈవో హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ ఓంశక్తి భక్తుల సంఘం అధ్యక్షుడు శంకర్‌బాబు, పాలక మండలి సభ్యులు డేగల రమేష్, విజయకుమార్, వరలక్ష్మి, వాసు తదితరులు పాల్గొన్నారు. గిరింపేటలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో ద్వాదశి పూజల్ని వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవర్లను వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి పూజాది కార్యక్రమాల్ని నిర్వహించారు. స్వామివారిని మాజీ ఎమ్మెల్యే సీకేబాబుతోపాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వాదశి పూజలు వైభవంగా జరిగాయి. ఉపవాస జాగరణ దీక్షను చేపట్టిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో ఆలయ రద్దీ కొనసాగింది.



సమావేశంలో ప్రసంగిస్తున్న మేయర్ హేమలత, చిత్రంలో కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం



పాల్గొన్న కార్పొరేటర్లు

జన్మభూమి సభలను విజయవంతం చేయాలి

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు సభలను విజయవంతం చేయాలని నగర మేయర్ హేమలత, నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం కోరారు. నగరపాలక కార్యాలయంలో శనివారం కార్పొరేటర్లు, అధికారులతో వారు సమావేశమయ్యారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు నగరపాలక సంస్థ పరిధిలో జన్మభూమి సభలు జరుగుతాయని, కార్యక్రమంలో భాగంగా ఆయా డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాల కోసం వినతులు స్వీకరిస్తామని వివరించారు. కార్పొరేటర్లు అందుబాటులో ఉండాలన్నారు. మేరకు సభల నిర్వహణకు షెడ్యూలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నగర ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.


ప్రభుత్వ కేసుల్లో విజయం సాధించేలా కృషి చేయాలి

జేసీ పీఎస్ గిరీష

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : ప్రభుత్వ కేసులు కోర్టు వరకు వచ్చినప్పుడు.. మిగతా విభాగాలతో పరస్పరం సమన్వయం చేసుకొని.. విజయం సాధించేందుకు కృషి చేయాలని జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ గిరీష కోరారు. శనివారం జిల్లా సచివాలయంలో ప్రభుత్వ న్యాయవాదులు, ఏపీపీలతో జేసీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జేసీ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాఖలైన కేసుల్లో ఎక్కువగా ప్రభుత్వమే నెగ్గేలా వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటుగా భూ ఆక్రమణలకు సంబంధించిన కేసుల్లోనూ వేగంగా ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడుకోవాల్సిన అవసరం న్యాయవాదులపైనా ఉందన్నారు. రెవెన్యూ, న్యాయవాదులు, ఏపీపీలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకొని కేసుల పురోగతిపై సమీక్షించుకోవాలని నిర్ణయించారు. ప్రభుత్వ న్యాయవాదులు చంద్రశేఖర్, లోకనాథనాయుడు, ఏపీపీ రామకృష్ణ, జిల్లా సచివాలయ సి-విభాగం పర్యవేక్షకులు నరసింహారావు, జిల్లాలోని ఏపీపీలు పాల్గొన్నారు.



ప్రభుత్వ న్యాయవాదులు, ఏపీపీలతో సమావేశమైన జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న



చిత్తూరు

రాఘవా: 2 కంట్రీస్
విజయలక్ష్మీ: జుమాంజీ-2 (ఇ)
గురునాథ: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: ప్రాజెక్టు 2 (ఇ)
దేవి: ఒక్క క్షణం
ఆనందా: వెలైకారన్ (త)
వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)





సమావేశంలో ప్రసంగిస్తున్న వైకాపా నేత జంగాలపల్లె శ్రీనివాసులు, పాల్గొన్న ఆటో డ్రైవర్లు

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: వైకాపా అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆ పార్టీ పార్లమెంట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లె శ్రీనివాసులు వెల్లడించారు. స్థానిక లక్ష్మీనగర్‌కాలనీలోని బీటీ కాంపౌండ్‌లో శనివారం వైకాపా ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. రవాణా, పారిశ్రామిక రంగాల్లో వేలాది మంది కార్మికుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, తెదేపా ప్రభుత్వం వాటిపై దృష్టి సారించడంలేదని విమర్శించారు. నియోజకవర్గంలో కొందరు వైఎస్సార్ వారసులు తామేనని చెప్పుకుంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించారని.. దీనిపై పార్టీ అధిష్ఠానమే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గత 20 ఏళ్లుగా నగర ప్రజలకు తన సొంత ట్రస్టు ద్వారా ఉచితంగా నీటిని సరఫరా చేశానని జంగాలపల్లి గుర్తు చేశారు. సమావేశంలో వైకాపా నాయకులు పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, త్యాగరాజన్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



పదవీవిరమణ ఉద్యోగిని సన్మానిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, పక్కన జడ్పీ సీఈవో తుకారాం

ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి

చిత్తూరు (జిల్లాపరిషత్), న్యూస్‌టుడే : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారందరికి పదవీవిరమణ తప్పనిసరి అని, విధుల్లో వారి సేవలను కొనియడాల్సిన అవశ్యకత ఉందని జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి తెలిపారు. జడ్పీ కార్యాలయంలో విద్యావిభాగం పర్యవేక్షకుడు విజయకుమార్ శనివారం పదవీవిరమణ చేసిన సందర్భంగా ఆయన్ను దుశ్శాలవతో సన్మానించి, బహుమతులను అందజేశారు. గీర్వాణి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందజేయడంలో అధికారులు, ఉద్యోగుల పాత్ర కీలకమని చెప్పారు. జడ్పీ సీఈవో తుకారాం మాట్లాడుతూ అధికారులకు ఉద్యోగులు సహాయకారిగా తోడ్పాటునందించాలన్నారు. జడ్పీ ఏవో వెంకటరత్నం మాట్లాడుతూ విజయకుమార్ అధికారులు, సహచర ఉద్యోగులతో స్నేహపూరితంగా వ్యవహరించారని కొనియడారు. ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల జిల్లా గౌరవాధ్యక్షుడు చంద్రప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి నిరంతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రభాకరరెడ్డి, ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కనకరాజులనాయుడు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అడవిపందులతో పంటలకు నష్టం

రామభద్రాపురం(గుడిపాల), న్యూస్‌టుడే: మండలంలోని రైతులు సాగుచేస్తున్న పంటలను అడవి పందులు నష్టపరుస్తున్నాయి. రైతులు దిక్కుతోచని స్థితిలో తలలు పట్టుకొంటున్నారు. శుక్రవారం రాత్రి చుక్కావారిపల్లె గ్రామవాసి ఉమ్మాపతి నాయుడికి చెందిన రెండెకరాల వరిపంటను పూర్తిగా నష్టపరచాయి. ఇటీవల వర్షాలు పడడంతో రైతులు వ్యయప్రయాసాలకోర్చి వరి పంటను సాగుచేశారు. పంట చేతికొచ్చే సమయంలో అడవి పందులు తొక్కి నాశనం చేస్తున్నాయి. పలుగ్రామాలు అటవీ ప్రాంతంలో ఉండడంతో పందులు గుంపులు గుంపులుగా వచ్చి ఒక్కసారిగా పాడు చేస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో ఇలా దెబ్బ తినడంతో రైతులు దిగులు చెందుతున్నారు.



చుక్కావారిపల్లెలో అడవి పందులు నష్టపరచిన వరి పంట



జిల్లా ప్రణాళిక శాఖ డీడీ ఎంవీ కూర్మారావును సత్కరిస్తున్న సీపీవో భాస్కరశర్మ, ప్రణాళిక శాఖ అధికారులు, ఉద్యోగులు

ప్రణాళిక శాఖ డీడీకి ఘనంగా సన్మానం

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లా ప్రణాళిక శాఖ కార్యాలయంలో డీడీగా పనిచేస్తూ ఆదివారం పదవీవిరమణ చెందనున్న ఎంవీ కూర్మారావును ఆ శాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సాయంత్రం జిల్లా సచివాలయంలోని ఆ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూర్మారావును సీపీవో భాస్కరశర్మ, ఏడీ వేణుగోపాల్, పీవో కృష్ణానాయక్, ఉద్యోగులు శాలువ, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందించారు. గడిచిన 34 ఏళ్లుగా ఆయన ప్రణాళిక శాఖలో చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

'స్నేహ' కాలమాన పట్టిక ఆవిష్కరణ

చిత్తూరు (జిల్లాపరిషత్), న్యూస్‌టుడే : స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమాన పట్టికను జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి శనివారం సాయంత్రం జడ్పీ కార్యాలయంలో విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందజేయడంలో తమ వంతు పాత్రను స్వచ్ఛంద సంస్థలు పోషించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బాబురావు, ప్రధానకార్యదర్శి రామచంద్రనాయుడు, పీఆర్వో సురేంద్రనాయుడు, కార్యదర్శులు పురంధరచౌదరి, ప్రసాద్, మహేష్, ప్రచార కార్యదర్శి మోహన్, హరిబాబు, మాజీ జడ్పీటీసీ దేవానందనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కాలమానపట్టికను ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00	పోవే..పోరా రిపీట్
12:00	ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00	పటాస్ పంచెస్ రిపీట్
03:00	క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00	పటాస్ రిపీట్
05:00	సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30	పటాస్ పంచెస్ రిపీట్
08:30	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30	నా షో నా ఇష్టం రిపీట్
10:30	సినిమా చూపిస్త మావ రిపీట్
11:30	పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా. ఈటీవీ (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగమహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC TTD — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం–3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరెట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO — ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

STAR MOVIES — **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

SONY PIX — ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD — ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

గంగాధర నెల్లూరు

మండల కన్వీనరుగా సురేష్

చవటగుంట (వెదురుకుప్పం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంస్థ మండల కన్వీనరుగా సురేష్‌ను నియమిస్తూ సదరు సంస్థ జిల్లా కన్వీనరు నరేష్ నియామక పత్రాన్ని అందజేశారు. శనివారం కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, ఈవృత్తిని స్వీకరించినవారు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంఈవో విజయకుమార్ చెప్పారు. కాలమాన పట్టికను శనివారం ఆయన ఆవిష్కరించిన ఆయన ఉపాధ్యాయ సంఘాలు విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

జాతీయస్థాయి క్రీడాకారులుగా గ్రామీణ విద్యార్థులు

- క్రీడలతో ఉన్నతవిద్య, ఉద్యోగం..
- లక్ష్యసాధనకు కృషి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద పిల్లలు.. చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని సాధన చేసి నైపుణ్యం సంపాదించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులుగా రాణిస్తున్నారు. క్రీడల కోటాలో ఉన్నత విద్యాభ్యసన, ఉద్యోగాల సాధనే ధ్యేయంగా వారు కృషి చేస్తున్నారు. వారే గంగాధరనెల్లూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన క్రీడాకారులైన అనీష్, లీలాప్రసాద్, వంశీ, శశికుమార్, జ్యోతిప్రసాద్

- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు.

ఉన్నత ఉద్యోగమే లక్ష్యం



మండలంలోని వేల్కూరు దళితవాడకు చెందిన కార్మికకుటుంబానికి చెందిన రాజేంద్రన్, అనసూయ దంపతుల కుమారుడైన **జ్యోతిప్రకాష్** జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఇతని ఇళ్ల పక్కనే చదునైన పొలం ఉండటంతో క్రికెట్‌తోపాటు పలురకాల క్రీడల్లో రోజువారీ సాధన చేస్తూ వచ్చాడు. సాఫ్ట్‌బాల్ క్రీడపై ఇష్టంతో ప్రత్యేకసాధన చేసి రాష్ట్రస్థాయి క్రీడాకారుడిగా ఎదిగాడు. పుత్తూరులో జరిగిన ఇంటర్‌జోనల్ సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీలో విజేతగా నిలిచాడు. జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారుడిగా ఎదిగి క్రీడల కోటాలో ఉన్నత ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జ్యోతిప్రకాష్ తెలిపాడు.

ఉన్నతచదువులే



మండలంలోని వేల్కూరుకు చెందిన వ్యవసాయ కూలీ నేపథ్యం కలిగిన సుజాత, సురేంద్రబాబు దంపతుల కుమారుడైన **శశికుమార్** స్థానిక పదోతరగతి చదువుతున్నాడు. స్వగ్రామానికి పాఠశాలకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. శారీరక దారుఢ్యం కలిగి ఉండటంతో పాటు క్రీడలపై ఆసక్తితో రోజువారీ సాధన చేస్తూ వచ్చాడు. సాఫ్ట్‌బాల్‌లో ఇతని నైపుణ్యాన్ని గుర్తించిన వ్యాయామ సంచాలకుడు శెల్వపాండియన్ ప్రత్యేకశిక్షణ ఇచ్చాడు. గురువు సూచనలు పాటించిన శశికుమార్ జోనల్, ఇంటర్‌జోనల్ పోటీల్లో పలుపతకాలు సాధించి రాష్ట్రస్థాయి క్రీడాకారుడిగా ఎదిగాడు. అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమస్థాయిలో రాణించాడు. క్రీడాకోటాలో ఉన్నతవిద్య అభ్యసించాలన్నదే తన ఆశయని శశికుమార్ అంటున్నాడు.

ఉన్నత విద్యాభ్యాసమే లక్ష్యం



మండలంలోని జీడీ నెల్లూరుకు చెందిన కార్మిక కుటుంబానికి చెందిన రాబర్ట్, ఉష దంపతుల కుమారుడైన **అనీష్** స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. క్రీడలపై ఆసక్తితో అనీష్ ఇంటి పక్కనే ఉన్న పాఠశాల క్రీడామైదానంలో రోజువారీ సాధన చేస్తూ వచ్చాడు. బేస్‌బాల్‌పై ఇష్టంతో ప్రత్యేకసాధన చేసి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాడు. ఇటీవల పశ్చిమగోదావరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాడు. క్రీడల కోటాలో ఉన్నత విద్యను అభ్యసించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అనీష్ తెలిపారు.

ఆశయం పోలీసు ఉద్యోగమే



మండలంలోని జీడీ నెల్లూరు కాలనీకి చెందిన ఎలక్ట్రిషియన్ గిరి, శోభ దంపతుల కుమారుడు **వంశీ.** స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. పొడగరి అయిన వంశీ సాఫ్ట్‌బాల్ క్రీడ పట్ల ఆసక్తి, పెంచుకుని ప్రత్యేకసాధన చేసి జోనల్, జిల్లాస్థాయిల పలుపతకాలు సాధించాడు. అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపి పతకం సాధించాడు. క్రీడల కోటాలో పోలీసు ఉద్యోగం సాధించాలని ఆశయంగా పెట్టుకున్నట్లు వంశీ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగం



మండలంలోని జీడీ నెల్లూరు దళితవాడకు చెందిన వ్యవసాయకూలీ కుటుంబానికి చెందిన కానిక్‌రాజు, మేరీ దంపతుల కుమారుడైన **లీలాప్రసాద్** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. లీలాప్రసాద్‌కు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలంటే చాలా ఇష్టం. పలురకాల క్రీడల్లో పాల్గొన్నా.. సాఫ్ట్‌బాల్ ఇతనికి ఉన్న సహజనైపుణ్యాన్ని గుర్తించిన వ్యాయామ సంచాలకులు శెల్వపాండియన్ ప్రత్యేకశిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి క్రీడాకారుడిగా తీర్చిదిద్దాడు. శిక్షణలో రాటుదేలిన లీలాప్రసాద్ జోనల్, జిల్లాస్థాయిలో పలు పతకాలు సాధించాడు. పశ్చిమ గోదావరిలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని పతకం సాధించాడు. జాతీయస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొని, ఆ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు లీలాప్రసాద్ అంటున్నాడు.

ఆసక్తి ఉన్న క్రీడల్లోనే ప్రోత్సహించాలి



బాగా చదవమని చెప్పడంతో పాటు విద్యార్థులకు ఆసక్తి, అభిరుచి ఉన్న క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరకదారుఢ్యంతో పాటు మానసిక ఒత్తిడి లేకుండా చదివి మంచి మార్కులు సాధించగలుగుతారు. ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలకు క్రీడామైదానం, ఆటల్లో ప్రవేశం లేకపోవడంతో వారు విపరీతమైన మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విద్యార్థులకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం ద్వారా వారు జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదిగి ఉన్నత విద్య, ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని తల్లిదండ్రులు గుర్తించాలి.

- శంకర్, ప్రధానోపాధ్యాయులు,
జీడీ నెల్లూరు హైస్కూలు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి వినాయకబాబు

కాన్పులు ఆస్పత్రుల్లోనే జరగాలి

పాలసముద్రం , న్యూస్‌టుడే: గర్భిణులు తప్పకుండా ఆస్పత్రుల్లోనే కాన్పులు చేసుకునేలా వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు అవగాహన కల్పించాలని వైద్యాధికారి వినాయకబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆరోగ్యకేంద్ర ఆవరణంలో వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాన్పు అయిన వెంటనే తల్లి ముర్రుపాలు తాగించడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కాన్పుకు ఆస్పత్రికి వెళ్లేందుకు 108 వాహనం, తల్లి బిడ్డ క్షేమంగా ఇంటికి చేర్చేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ 102 వాహనాలను ప్రభుత్వం సమకూర్చిందని వెల్లడించారు. బిడ్డ ఆరోగ్యంగా వుండేందుకు కిట్లు, తల్లికి పారితోషికంంగా రూ. వెయ్యి ఇస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. వేసిన టీకాల వివరాలతో కూడిన రికార్డులను నిర్వహించాలన్నారు. పర్యవేక్షులు మురళి, త్రిలోక్, వైద్య సిబ్బంది వున్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

పెనుమూరు, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే వ్యాధులు దూరం అవుతాయని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పి.పరమేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదకమయిన పరిసరాలు ఉండాలని చెప్పారు. తరచు ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వివరించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సహకారంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆసుపత్రి ఆవరణలో చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి విజయకుమార్, సీహెచ్‌వో శ్రీనివాసులు, పీహెచ్‌ఎన్ వరలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు పరమేశ్వరరెడ్డి, తదితరులు

సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత వైఎస్‌జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నారాయణస్వామి కోరారు. కార్వేటినగరంలో మండల వైకాపా కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమూరులో జరిగే ప్రజాసంకల్ప యాత్రకు మండలం నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెదేపా పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలుగా మిగిలాయని ఆరోపించారు. తెదేపా అవినీతి అక్రమాలను ఎండగట్టడానికే జగన్ ప్రజాసంకల్ప యాత్రను చేపట్టినట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ఘనవిజయం సాధించడం తథ్యమన్నారు. జగన్ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వైకాపా మండల అధ్యక్షుడు ధనంజయవర్మ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథంరెడ్డి, సర్పంచులు హమీద్, పుష్పలత, ఎంపీటీసీ సభ్యులు ధనంజయులురెడ్డి, ధనలక్ష్మీ, అన్నపూర్ణమ్మ, మంగమ్మ, కాంతమ్మ, నాయకులు హమీద్‌ఖాన్, శేషాద్రి, ధనశేఖర్, ధనాయాదవ్, రాంబాబురెడ్డి, కేశవరెడ్డి, సుబ్రహ్మణ్యం, గోపీనాథ్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణస్వామి

ఉత్సాహంగా వసంతోత్సవం

ఎగవూరు (గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని ఎగవూరు శ్రీరామమందిరంలో శనివారం వార్షిక వసంతోత్సవాన్ని ఘనంగా చేశారు. ఉదయమే సీతారాములకు ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసి ప్రత్యేక కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం సీతారాముల చిత్రపటాలను పుష్పపల్లకిలో ప్రతిష్ఠించి విశేషంగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగింపు ప్రారంభించారు. ఇంటి వద్దకు విచ్చేసిన సీతారాములకు భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా యువకులు రంగునీళ్లు చల్లుకుంటూ వసంతోత్సవం జరుపుకున్నారు. సీతారాములను ఆలయానికి తీసుకొచ్చి మంగళహారతి, నివేదనలు పూర్తి చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



పుష్పపల్లకిపై ఊరేగుతున్న సీతారాములు



రెవెన్యూ అధికారులకు, వీఆర్వోలకు సూచనలు చేస్తున్న తహసీల్దారు సుశీల

జన్మభూమిని విజయవంతం చేయాలి

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: జనవరి, రెండు నుంచి 11వరకు నిర్వహించే మాఊరు-జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దారు సుశీల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలను సూచించారు. శనివారం ఆమె తహసీల్దారు కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి, జన్మభూమి కార్యక్రమం విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమిపై ప్రజల్లో సామాజికచైతన్యం తీసుకురావాలన్నారు. పల్లెనిద్రచేసి ప్రతికుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల్లో కూరగాయలతోటల పెంపకం, ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటివి పరిశీలించాలని చెప్పారు. సమావేశంలో డీటీలు చంద్రబాబు, మోహన్‌సుబ్రహ్మణ్యం, ఆర్ఐలు బాబు, చంద్రశేఖర్, ఏఎస్‌వో శాంతి, వీఆర్వోలు పాల్గొన్నారు.

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: జనవరి రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి గ్రామ సభలు విజయవంతమయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి శంకరయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు కేటాయించిన పంచాయతీల్లో రెండో తేదీ నుండి 11వ తేదీవరకు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి రాజశేఖరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు



వేడుకగా ద్వాదశి పూజలు



విశేష అలంకరణలో కలిగిరికొండ శ్రీనివాసుడు

కలిగిరికొండ (పెనుమూరు), న్యూస్‌టుడే: కలిగిరికొండపై వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ద్వాదశి పూజలు వేడుకగా జరిగాయి. ప్రత్యేక పూజల్లో భాగంగా స్వామివారిని తెల్లవారుజామున సుప్రభాతసేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని మూలవిరాట్టుకు ద్వాదశి అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించి అర్చనలు, అష్టోత్తర పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు ఉత్తర ద్వారంతో స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజలు ఆలయ అర్చకులు వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. పూజల్లో ఆలయ ఛైర్మన్ ఈశ్వరప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

కలవకుంట (పెనుమూరు), న్యూస్‌టుడే: మండలంలోని కలవకుంట గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణస్వామికి శుక్రవారం రాత్రి పుష్పపల్లకీ సేవ వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా స్వామవారి కల్యాణోత్సవాన్ని అర్చకులు కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో లక్ష్మీనారాయణస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలకంరించిన పుష్పపల్లకీలో కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామిఆమ్మవార్లకు అడుగడుగునా మంగళహారతులు సమర్పించి మ్రొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజల్లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పచ్చికాపల్లం (వెదురుకుప్పం), న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా శనివారం ద్వాదశి పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొమరగుంటలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి, పచ్చికాపల్లంలోని కోదండరామాలయాలు, ఆర్కేయంపురంలోని శ్రీకృష్ణ భజన మందిరంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు సామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం, న్యూస్‌టుడే: నగరంలో వెలసిన శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ద్వాదశి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు దర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జాగరణ చేసిన భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ద్వాదశి సందర్భంగా భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడింది. వేడుకల్లో ఆలయాధికారి సూర్యనారాయణరాజు, షరాబు, రమేష్‌బాబు, అర్చకులు సుందరవరదాచార్యులు, కిరణ్‌భట్టాచార్యులు, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.




పూతరాని మామిడిచెట్టును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారిణి

మామిడిపూత రాలేదన్న ఆందోళన వద్దు

నెల్లేపల్లె (గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే : రైతులు మామిడిపూత రావడం లేదని ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారిణి బిందుప్రియ సూచించారు. శనివారం ఆమె మండలంలోని నెల్లేపల్లెలో చక్రపాణి మామిడితోటలో రైతులకు ఆత్మ ఆధ్వర్యంలో సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిశంబరు నెలనుంచి జనవరి, రెండోవారం వరకు మామిడి పూత దశలవారీగా వస్తుందన్నారు. పూత ఒకేసారి రావడానికి లీటరు నీటిలో పదిగ్రాముల పొటాషియం నైట్రేటు, అయిదు గ్రాముల యూరియా కలిపి చెట్టుపై పిచికారి చేయాలని సూచించారు. నీటి తడులను తక్కువగా పెట్టాలని చెప్పారు. ఆత్మ బీటీఎం దేవేంద్ర, ఏటీఎం అరుణ, రైతులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో మెరుగైన విద్యాబోధన చేసి ప్రతి బడి ఈడు పిల్లవాడు పాఠశాలకు వచ్చేలా బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు రాజేంద్రన్ సూచించారు. శనివారం ఆయన మండల విద్యావనరుల కేంద్రంలో యూటీఎఫ్ దినచర్య పుస్తకాన్ని, కాలమానపట్టికను సంఘ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో మరింత ఉత్సాహంగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. సమయపాలన పాటించి, ఆటపాటల ద్వారా మెరుగైన విద్యాబోధన చేయాలన్నారు. అందరూ సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు.



చిత్తూరు

రాఘవా: టైగర్ జిందా హై (హి)
విజయలక్ష్మి: జవాన్
గురునాథ: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
దేవి: జూలియట్ లవ్ ఆఫ్ ఇడియట్
ఆనందా: వెలైకారన్ (త)
వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

పెనుమూరు

రాధాకృష్ణ: ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయిలు)



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ హరిబాబునాయుడు, జడ్పీటీసీ సభ్యుడు రుద్రయ్యనాయుడు

సామాజిక తనిఖీ పారదర్శంగా జరగాలి

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ పారదర్శకంగా జరగాలని ఎంపీపీ హరిబాబునాయుడు, జడ్పీటీసీ సభ్యుడు రుద్రయ్యనాయుడు సూచించారు. శనివారం సాయంత్రం సామాజిక తనిఖీ సిబ్బందితో ఎంపీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ తనిఖీలో బయటపడుతాయని చెప్పారు. సామాజిక తనిఖీ సిబ్బంది ప్రతి పనిని పరిశీలించి నివేదిక తయారు చేయాలని సూచించారు. ఉపాధి పథకంలో అవకతవకలు లేకుండా ఉండేదుకే సామాజిక తనిఖీలు చేపట్టుతున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీలకు కేటాయించిన సిబ్బంది పూర్తిచేసిన పనులను తనిఖీచేయాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా వ్యవహరించాలన్నారు.

శిరస్త్రాణం అలంకారం కాదు...

బలిజకండ్రిగ (పాలసముద్రం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామని స్థానిక ఎస్‌ఐ జయప్ప హెచ్చరించారు. శనివారం మండలంలోని శ్రీకావేరిరాజుపురం ప్రధాన కూడలి వద్ద వాహనాల దస్త్రాలను తనిఖీ చేసి హెల్మెట్ లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్‌లను ధరించడం వారి ప్రాణరక్షణ కోసమేనని చెప్పారు. వాహనాల రికార్డులు సక్రమంగా వుంచుకోవాలని అన్నారు. నూతన సంవత్సర వేడుకలల్లో యువత మద్యం తాగి వాహనాలను వేగవంతంగా నడరాదన్నారు.

వాలీబాల్ విజేతలు

నరసింహారాజపురం (శ్రీరంగరాజపురం), న్యూస్‌టుడే: యువజన మహోత్సవంలో భాగంగా 29వ తేదీ ఎస్‌ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన ఆటలపోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను ఎన్‌ఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మంజుల శనివారం అభినందించారు. మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన సీనియర్ బాలికల వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలవడం హర్షదాయకమన్నారు. ఉపాధ్యాయులు గణపతి, చంద్రశేకర్, గోవిందరెడ్డి, అరుణ, జయచంద్రనాయుడు పాల్గొన్నారు.

వీధుల్లో హంగామా చేస్తే చర్యలు

పెనుమూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాది సందర్భంగా ఎవరైనా వీధుల్లో హంగామా చేస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై చాన్‌భాషా హెచ్చరించారు. యువకులు 31వ తేదీ రాత్రి నూతన ఏడాదికి స్వాగతం పలికే నెపంతో హంగామా చేస్తుంటారని చెప్పారు. మద్యం సేవించి వాహనాల్లో సంచరిండం నిషిద్ధమని, తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు తమ తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకుని ప్రవర్తించాలని సూచించారు. ప్రమాదాల్లో అంగవైకల్యం కలిగితే జీవితాంతం ఇబ్బందులు తప్పవన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. వేడుకలను ఇంటి వద్దనే కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా జరుపుకోవాలని హితవు పలికారు.



యువత కార్యనిర్వాహక కార్యదర్శి నియామకం

పెనుమూరు, న్యూస్‌టుడే: జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా మండలంలోని తిరివిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పంగుళూరు కిషోర్‌నాయుడును నియమించారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని నియామక ఉత్తర్వులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పట్ల యువత ఆకర్షితులయ్యే విధంగా కృషిచేస్తానని చెప్పారు. తన నియామకానికి కృషిచేసిన నియోజకవర్గ బాధ్యుడు హరికృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు రుద్రయ్యనాయుడు, ఎంపీపీ హరిబాబునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన సంవత్సరాది వేడుకలు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీలక్ష్మీనరసింహ డీఈడీ కళాశాలలో ముందస్తు నూతన సంవత్సరాది వేడుకలను ఛాత్రోపాధ్యాయులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఛాత్రోపాధ్యాయులు కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదువుకుని డీఎస్సీలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



కుప్పం

పోలీసుల అదుపులో మోసగాడు

నూలుకుంట (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే: రైలులో ఓ అమాయక వ్యక్తిని ఉద్యోగాల పేరుతో నమ్మించి నిరుద్యోగ యువకుల నుంచి డబ్బులు వసూలు చేసి పరారైన మోసగాడిని పట్టుకొని శనివారం రాత్రి పోలీసులకు అప్పగించారు. స్థానికుల కథనం మేరకు గత అక్టోబరులో నూలుకుంట గ్రామానికి చెందిన దేవరాజు కుప్పం నుంచి రైలులో బెంగళూరుకు వెళుతుండగా.. రైలులో ఓ మాయగాడితో పరిచయం ఏర్పడింది. యువకులకు ఆర్మీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని అతను నమ్మించాడు. దీంతో ఎన్.కొత్తపల్లె, నూలుకుంట గ్రామాలకు చెందిన యువకులకు అతను సమాచారాన్ని తెలియజేశాడు. దీనిపై బెంగళూరుకు నలుగురు యువకులు వెళ్లగా రూ.2.65 లక్షలు వసూలు చేసి మాయగాడు పరారయ్యాడు. దీనితో అతని కోసం మూడు నెలలు అన్వేషించారు. గ్రామంలో జరిగిన పంచాయతీల్లో దేవరాజు డబ్బులు కట్టాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం రామకుప్పం మండలం గోవిందపల్లెలో బంధువుల ఇంటికి వచ్చిన మాయగాడు నూలుకుంట యువకుల చేతికి దొరికిపోయాడు. అతడిని రాత్రి కుప్పం పోలీసులకు అప్పగించారు.



మైక్ ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న ఎస్సై బీవీ శివకుమార్

'హద్దు మీరితే దండన తప్పదు'

శాంతిపురం, రామకుప్పం, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సంబరాల పేరుతో యువత హద్దుమీరితే పోలీస్ చట్టపరంగా చర్యలు తప్పవని రాళ్లబూదుగూరు, రామకుప్పం ఎస్సైలు బీవీ శివకుమార్, సురేష్‌బాబులు స్పష్టం చేశారు. శనివారం వారు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. డిసెంబరు 31 రాత్రి మద్యంతో చిక్కినా, రోడ్లపై బైక్ రేసింగ్‌లు, నృత్యాలు తదితర కార్యక్రమాలను నిర్వహించినా తనిఖీల్లో చిక్కితే చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబరు 31న ఉదయం నుంచి జనవరి 1న రాత్రి వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. ఆటోల్లో మైకుల ద్వారా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.

గృహ ప్రవేశాలు సరే...

విద్యుత్తు ఏది?



కొటాలూరులో విద్యుత్తు లేక అలంకారప్రాయంగా ఎన్టీఆర్ గృహాలు



మల్లానూరులో ఖాళీగా ఉన్న చంద్రన్న కాలనీ

- ☛ ఎన్టీఆర్ గృహాలకు ఇవ్వని కనెక్షన్లు
- ☛ నేటికీ అద్దె ఇళ్లలోనే లబ్ధిదారులు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: పేదల ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తున్నారు. ఈ పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నా.. విద్యుత్తు సౌకర్యం కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలమవుతున్నారు. చంద్రన్న కాలనీల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు పూర్తయినా.. విద్యుత్తు సరఫరా చేయలేదు. అక్టోబరు 2న గృహప్రవేశాలు చేసినా పక్కాగృహాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. దీని వల్ల నేటికీ నిరుపేదలు అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో గృహ నిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టినా.. క్షేత్రస్థాయిలో పేదలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించలేకపోతున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఆశయం నీరుగారిపోయే అవకాశాలు లేకపోలేదు. ఇకనైనా అధికారులు, పాలకులు స్పందించి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పేదలు నిర్మించుకున్న ఇళ్లకు విద్యుత్తు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యుత్తు సరఫరాకు ఎదురుచూపులు

నియోజకవర్గవ్యాప్తంగా కాలనీల పేరుతో ఎన్టీఆర్ గృహాలను నిర్మించుకుని నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యుత్తు సరఫరా చేయలేదు. దీని వల్ల ప్రజలు అష్టకష్టాలు పడి ఇళ్లను పూర్తి చేసినా విద్యుత్తు సరఫరా లేక అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారు. కుప్పం మండలంలో గత మూడు నెలలుగా ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు పుంజుకొన్నాయి. దళవాయికొత్తపల్లె పంచాయతీ మాడల్‌కాలనీ, మల్లానూరు, కొటాలూరు పంచాయతీల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు దాదాపు తుది దశకు చేరుకుంటున్నాయి. చాలా మంది పేదలు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకొని విద్యుత్తు సర్వీసులు ఇస్తే ఇక్కడ నివసించేందుకు ఎదురుచూస్తున్నారు.

కేంద్ర పథకంపై ఆశ

విద్యుత్తు వసతి లేని పేదల నివాస గృహాలకు అతితక్కువ ధరకే విద్యుత్తు సర్వీసులు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. రెండేళ్లపాటు అందుబాటులో ఉన్నా ఆరుమాసాల క్రితం ఈ పథకం గడువు ముగిసిపోయింది. గతంలో ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఈ పథకం కింద విద్యుత్తు సర్వీసులు పొందారు. నూతనంగా నిర్మించిన గృహాలకు విద్యుత్తు సర్వీసులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులకు మరో అవకాశం ఇస్తే.. ప్రతి ఇంటికి విద్యుత్తు వెలుగులు ప్రసాదించినవారవుతారు.

విద్యుత్తు సౌకర్యం కల్పిస్తాం

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద నిర్మించిన కాలనీలకు విద్యుత్తు వసతి కల్పిస్తాం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పథకం గడువు ముగిసిపోవడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తాం.

- సుబ్రహ్మణ్యం, డీఈ, గృహనిర్మాణశాఖ, కుప్పం

అద్దె రూ.2 వేలు

మేము తమిళనాడు నుంచి 30 ఏళ్ల క్రితం వలస వచ్చి మల్లానూరులో స్థిరపడ్డాం. నా భర్త గీత కార్మికుడిగా పని చేసే వారు. చెట్టుపై నుంచి పడటంతో కాలు దెబ్బతింది. ప్రస్తుతం బిడ్డల సంపాదనతో జీవిస్తున్నాం. మాకు సొంతిల్లు లేక నెలకు రూ.2 వేలు అద్దె చెల్లించి బాడుగ ఇంట్లో ఉంటున్నాం. మా ఇంటి నిర్మాణాన్ని అక్టోబరులోనే పూర్తి చేశాం. అప్పట్లో అధికారులు, నాయకులొచ్చి గృహప్రవేశాలు కూడా చేశారు. కానీ ఇంతవరకు విద్యుత్తు సర్వీసు ఇవ్వలేదు. విధి లేక అద్దె ఇంట్లోనే నేటికీ నివసిస్తున్నాం. అధికారులు, పాలకులు స్పందించి మా కాలనీకి విద్యుత్తు సౌకర్యం కల్పిస్తే మాలాంటి పేదలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

-శాంతమ్మ, మల్లానూరు



పండుగ వాతావరణం ఉట్టిపడాలి

- ❖ ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట
- ❖ 'జన్మభూమి' సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీనివాసులు

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో పండుగ వాతావరణం ఉట్టిపడాలని శాసన మండలి సభ్యుడు గౌనివారి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జనవరి 2 నుంచి 11 వరకు జరిగే జన్మభూమి కార్యక్రమం విజయవంతానికి శనివారం మండల సచివాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలను ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా నిర్వహించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. మండల పరిధిలోని 23 పంచాయతీల్లో పది రోజుల పాటు జరిగే కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగే విధంగా కార్యాచరణ అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల, గ్రామ పంచాయతీ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగిన సామాజిక, వ్యక్తిగత అభివృద్ధి, సమస్యల పరిష్కారం వివరాలను గ్రామసభల్లో ప్రజలకు వివరించాలన్నారు. పంచాయతీ స్థాయిలో అభివృద్ధిపై సమగ్ర సమాచారంతో డిజిటల్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ గృహాల నిర్మాణం, స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల లక్ష్యసాధనకు గ్రామీణులను చైతన్యవంతం చేయాలన్నారు. మహిళా ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం పెంపునకు ప్రాధాన్యతను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ పుష్ప, రెస్కో మాజీ వైస్ ఛైర్మన్ డి.చలపతి ప్రసంగించారు. మండల ఉపాధ్యక్షుడు ఉదయ్‌కుమార్, రెస్కో డైరెక్టర్లు ఆర్.జయరామిరెడ్డి, విశ్వనాథ నాయుడు, వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బసవరాజు, జీసీ గోవిందరాజులు, నాగభూషణం, మండల సహకార బ్యాంకు డైరెక్టర్ ఎన్.త్యాగరాజు, మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇ.జనార్దన్‌రెడ్డి, ఆర్.ఎస్.మణి, తెలుగు యువత అధ్యక్షుడు బి.కేశవులు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ వైస్ ఛైర్మన్ ఉయ్యాల జయరామిరెడ్డి, నాయకులు నర్సరీ శేఖర్, గోపాల్, కేశవరెడ్డి, అర్జునప్ప, సుగుణమ్మ, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈవో వెంకటరమణ, అధికారులు చెన్నకేశవులు, అజయ్, ఆంజనేయులు, ఎంపీటీసీలు, సర్పంచిలు, జన్మభూమి కమిటీల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల పరిధిలో జనవరి 2 నుంచి 11 వరకు జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శివప్రసాద్ కోరారు. శనివారం మండల సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 17 పంచాయతీల్లో 10 రోజుల పాటు నిర్వహించే జన్మభూమి గ్రామసభల్లో ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై చర్చ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామసభలకు ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యే విధంగా పాలకులు, అధికారులు కృషి చేయాలని కోరారు. ఉచిత పశు వైద్య శిబిరాలు, ప్రజా వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



రామకుప్పంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో శివప్రసాద్



శాంతిపురంలో హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు



ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న కాపు సంఘ నాయకులు

ముఖ్యమంత్రికి కాపుల కృతజ్ఞతలు

కుప్పం, న్యూస్‌టుడే: కాపు కులస్తులను బీసీలలో చేరుస్తూ నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి ఆ సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గ కాపు సంఘ ఛైర్మన్ వీజీ చిన్ని ఆధ్వర్యంలో పలువురు రాజధాని అమరావతిలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి కాపు కులస్తుల కోసం కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవసరమైన కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. భవన నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రెండు విడతలుగా రూ.50 లక్షల వంతున అందజేస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గోపీనాథ్, సత్యేంద్రశేఖర్, శివ, నాను, ప్రకాష్, వెంకటేష్, సోము, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె

'జన్మభూమి'కి అధికారుల నియామకం

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : పట్టణంలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు పర్యవేక్షణ అధికారులను నియమించినట్లు పురపాలక సంఘం కమిషనర్ భవానిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ.. 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 1, 6, 11, 16, 21, 26, 31వ వార్డులకు పురపాలక సంఘం మేనేజర్ రాంబాబును పర్యవేక్షణ అధికారిగా నియమించనున్నారు. 2, 7, 12, 17, 22, 27, 32 వార్డులకు డీఈఈ పీఎస్.మహేష్, 3, 8, 13, 18, 23, 28, 33వ వార్డులకు టీపీఓ మధుసూదన, 4, 9, 14, 19, 24, 29, 34 వార్డులకు పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి మురళీధర్, 5, 10, 15, 20, 25, 30, 35 వార్డులకు పురపాలక సంఘం ఏఈ గోపినాథ్‌ను నియమించినట్లు చెప్పారు.



రక్తదాతలను సన్మానిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యులు, రక్తనిధి కేంద్రం సిబ్బంది

రక్తదాతల సేవలు ప్రశంసనీయం


మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : ఆపద సమయంలో రక్తదానం చేసి ఆదుకుంటున్న రక్తదాతల సేవలు ప్రశంసనీయమని రక్తనిధి కేంద్రం వైద్యుడు నారాయణయ్య అన్నారు. హెల్పింగ్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల రక్తదానం చేసిన రక్తదాతలకు శనివారం ప్రశంసా పత్రాలు అందజేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2017 సంవత్సరంలో రక్త సేకరణలో మదనపల్లె రక్తనిధి కేంద్రం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు రక్తదాతలే కారణమని తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సంస్థ నిర్వాహకుడు అబుబకర్ సిద్దిక్, పవన్, ఇమ్రాన్, ముక్తియార్, మహేష్‌తో పాటు రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల సమస్య లేకుండా చూడండి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : జన్మభూమి సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన రేషన్‌కార్డుల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తహసీల్దార్ రంగస్వామి సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశమయ్యారు. జనవరి 2వ తేదీ నుంచి జరగనున్న జన్మభూమి కార్యక్రమాలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్‌కార్డులకు సంబంధించి 3829 కార్డుల కోసం అంతర్జాలం చేశామన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఎన్టీఆర్ గృహపథకం కింద కేటగిరి-2 కింద అర్బన్‌లో 266, గ్రామీణ ప్రాంతంలో 168 ధ్రువీకరణ పత్రాలు కేటాయించాల్సి ఉందన్నారు.

లోక కల్యాణం కోసం గాయత్రీదేవి యజ్ఞం

చెంబకూరు(రామసముద్రం),న్యూస్‌టుడే: చెంబకూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం మండల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గాయత్రిపరివార్ సంస్థచే లోక కల్యాణం కోసం గాయత్రీదేవికి యజ్ఞం నిర్వహించారు. గాయత్రిమాతను కొలువు తీర్చి అగ్నిగుండ హోమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. వర్షాలు బాగా కురిసి, పంటలు పండి లోకం సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా గాయత్రి పరివార్ సంస్థ సభ్యులు అమ్మవారిని మొక్కుకున్నారు.



గరుడవాహనంపై ఊరేగుతున్న లక్ష్మీజనార్దనస్వామి

వైభవంగా గరుడోత్సవం

రామసముద్రం,న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీజనార్దనస్వామి గరుడోత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారిని గరుడ వాహనంపై కొలువుతీర్చి గ్రామంలో ఊరేగించారు. ఇంటింటా స్వామివారికి పూజలు చేశారు. సాయంత్రం ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అన్ని మండలాల్లో నేడు విద్యుత్తు బిల్లులు వసూలు

మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : డివిజన్‌లోని తంబళ్లపల్లె, పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల పరిధిలో గల అన్ని మండలాల్లో విద్యుత్తు బిల్లులను ఈ నెల 31న ఆదివారం కూడా వసూలు చేస్తామని స్థానిక ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. వినియోగదారులు ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు బకాయిలను చెల్లించి ట్రాన్స్‌కోకు సహకరించాలని కోరారు. బిల్లుల వసూలు కేంద్రాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు.



శ్రీప్రసన్న వెంకటరమణస్వామి ఆలయం

ఆలయాల్లో అభిషేకాలే కాదు..

విశేష పూజలు పెంచండి

✻ జిల్లాలోని ఈఓలకు సహాయ కమిషనరు ఆదేశం ✻ కలెక్టర్ ఆదేశాలతో శాఖలో వచ్చిన కదలిక

మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : జిల్లాలోని దేవాలయాలు కేవలం అభిషేకాలకే పరిమితం కాకుండా ఇతర పూజలను సైతం నిర్వహించాలని దేవాదాయశాఖ సహాయ కమిషనరు కస్తూరి ఈఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలోని 6బీ, 6సీ ఆలయాల్లో పూజలు పెంచేందుకు సూచనలు జారీ చేశారు. ఆలయాల్లో జరిగే పూజా కార్యక్రమాల నిర్వహణ, వాటి వల్ల ఆదాయం పెంపునకు తీసుకోవాల్సిన చర్యల గురించి దేవాదాయశాఖ దృష్టి పెట్టకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టరు, ఆలయాల ఆదాయం పెంచడానికి పూజలు దోహద పడుతాయని, ఈ మేరకు వాటి నిర్వహణకు ఈఓలు తగు చర్యలు చేపట్టాలని, ఆదాయం పెంపునకు ప్రణాళికతో ముందుకెళ్లాలని సహాయ కమిషనరును జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దేవాదాయశాఖలో కదలిక ప్రారంభమైంది.

పెంచాల్సిన పూజలివే

జిల్లాలోని 6బీ, 6సీ ఆలయాల్లో ప్రస్తుతం అభిషేక పూజలకే ప్రాధాన్యతనిచ్చి, ఇతర విశేష పూజల నిర్వహణ గురించి ఆలయాల ఈఓలు పట్టించుకోవడం మానేశారు. ఇందులో భాగంగా ఆలయాల్లో వివిధ రకాల పూజలను తిరిగి నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, వెంటనే విశేష పూజలను ప్రారంభించాలని ఏసీ ఈఓలను ఆదేశించారు. ఆయా రోజుల్లో పండుగల ప్రాధాన్యతలను గుర్తించి, వాటి విశేష పూజల నిర్వహణకు ఉపకరించే చర్యలు చేపట్టాలని సహాయ ఈఓలకు సూచించారు. పూజల నిర్వహణలో ఆలయాల్లో హోమాలు, అభిషేకాలు, ప్రదోష కాలంలో రుద్రాభిషేక పూజలు, పౌర్ణమి పూజలు, అమావాస్య పూజలు, యాగం, ప్రవచనాలు, సంగీత పోటీలు, నృత్య పోటీలు, పిల్లలు నిర్వహించే నాటికలు, కళాకారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రవచనాలు, హరికథలు, భజనలు వంటివి ప్రోత్సహించాలని, సమాజంలో జరిగే ఏ చిన్న కార్యక్రమమైనా ఆలయంలో నిర్వహించేలా చూడాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

భక్తులను ఆహ్వానించండి

సమాజంలో పెరుగుతున్న భక్తి భావం దృష్టిలో ఉంచుకుని ఆలయాలకు భక్తులను ఆహ్వానించేందుకు ఈఓలు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. కాగా విశేష పూజలపై భక్తులకు ఆలయాల్లో సరైన సమాచారం తెలిపే వారు కరవయ్యారు. ఈఓలకు సైతం పూజలు నిర్వహణపై సరైన అవగాహన లేకపోవడంతో పూజలు అంతంత మాత్రమే జరుగుతున్నాయి. విశేష పూజలపై డివిజన్ స్థాయిలో ఆలయాలకు చెందిన అర్చకులకు, ఈఓలు, డివిజనల్ ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తే, భవిష్యత్తులో ఆదాయం పెంచుకోవడానికి మార్గం సుగమం కానుంది. సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి భావం పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించి వాటిని ముందుగానే ప్రచారం చేస్తే ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

ఆలయాలపై నివేదిక పంపండి

జిల్లాలో చిన్న చిన్న ఆలయాలు 3 వేల ఆలయాలు ఉన్నాయి. ప్రస్తుతం ఎన్నెన్ని ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయనే అంశంతో పాటు, దేవాలయాల్లో జరిగే పూజలు, భవనం స్థితిగతులు, వాటి పరిస్థితులు మొదలగు అంశాలపై సర్వే చేసి నివేదిక పంపాలని జిల్లా సహాయ కమిషనరు ఈఓలను ఆదేశించారు. ఆలయాలను అభివృద్ధి దిశగా నడిపేందుకు ఈఓలు కృషి చేయాలని సహాయ కమిషనరు ఆదేశించారు. కార్యక్రమాలను ఆర్జేసీతో పాటు డీసీలు సైతం పర్యవేక్షించాలని కలెక్టరు ఆదేశించినట్లు సమాచారం.

మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాలి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : మదనపల్లె డివిజన్‌లోని మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని మదనపల్లె డీఎస్పీ చిదానందరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెండోపట్టణ పోలీస్‌స్టేషన్‌లో మద్యం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబరు 31, జనవరి 1న పురస్కరించుకుని విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజు అధికారులు నిర్ణయించిన నిబంధనల ప్రకారమే మద్యం విక్రయాలు చేయాలన్నారు. మద్యం దుకాణాల్లో లైటింగ్ ఉండాలని, ప్రతి మద్యం దుకాణం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మద్యం దుకాణాల్లో బ్లూకలర్ అద్దాలు కాకుండా మద్యం దుకాణంలో ఉండే వారు కనిపించేవిధంగా తెల్లటి అద్దాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాల్లో అగ్నిప్రమాదాలు నివారించేందుకు అవసరమైన అగ్నిప్రమాదాల నివారణ సామగ్రిని ఉంచుకోవాలన్నారు. ఎవరైనా తాగి వాహనాలు నడిపితే వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు వారిని జైలుకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో రెండోపట్టణ సీఐ సురేష్ కుమార్, మద్యం దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ చిదానందరెడ్డి

1న హార్సిలీహిల్స్‌కు 25 ప్రత్యేక బస్సులు

మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకుని జనవరి 1న హార్సిలీహిల్స్‌కు వెళ్లాలనుకునే వారి కోసం స్థానిక ఆర్టీసీ 1వ డిపో పరిధిలోని పలు ప్రాంతాల నుంచి 25 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక 1వ డిపో మేనేజరు రాజ్యలక్ష్మి తెలిపారు. జనవరి 1న మదనపల్లెలోని ఆర్టీసీ బస్టాండు నుంచి ఉదయం 7.30 గంటల నుంచి హార్సిలీహిల్స్‌కు 10 బస్సు సర్వీసులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే కడప, రాయచోటి, గుర్రంకొండ తదితర ప్రాంతాల నుంచి రావాలనుకునే వారి కోసం అంగళ్లు నుంచి 6 బస్సులు, అనంతపురం-కదిరి తదితర ప్రాంతాల వారి కోసం కాండ్లమడుగు దేవళం క్రాస్ నుంచి 5బస్సులు, పీటీఎం-బి.కొత్తకోట తదితర ప్రాంతాల వారికి బి.కొత్తకోట నుంచి హార్సిలీహిల్స్‌కు 4 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డీఎం తెలిపారు.

తెదేపా హయాంలోనే గ్రామీణాభివృద్ధి

కేసీపల్లె(రామసముద్రం),న్యూస్‌టుడే: తెదేపా హయాంలోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని మండల తెదేపా సీనియర్ నాయకులు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కేసీపల్లె గ్రామపంచాయతీ మిట్టఎంటాడి గ్రామంలో 14వ ఆర్థిక ప్రణాళిక నిధులు, ఉపాధిహామీ పథకం నిధులు రూ.9.4 లక్షలతో వీధులకు సీసీరోడ్ల నిర్మాణాలను చేపట్టారు. శనివారం గ్రామసర్పంచి తులసమ్మ, మండల తెదేపా నాయకులు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సరవేగంగా జరుగుతాయన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు చిన్నప్పరెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరు విజయవంతం

రామసముద్రం,న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకటసిద్ధయ్య కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమ నిర్వహణపై శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన్మభూమి కార్యక్రమంలో కొత్తగా రేషన్‌కార్డులు, పింఛన్ల లబ్ధిదారులకు మంజూరుతో పాటు పంపిణీ కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. 2018 జనవరి 2వ తేదీన నారిగానిపల్లె, కమ్మవారిపల్లె, 3వ తేదీన ఎలకపల్లె, చెంబకూరు, 4వ తేదీన ఆర్.నడింపల్లె, కాప్పల్లె, 5న కురిజల, ఎలవానెల్లూరు, 6న అరికెల, మాలేనత్తం, 7న పెద్దకురప్పల్లె, 8న మూగవాడి, కేసీపల్లె, 9న చొక్కండ్లపల్లె, మినికి, 10న రాగిమాకులపల్లె, ఊలపాడు, 11న రామసముద్రంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామచంద్రయ్య, మండల తెదేపా అధ్యక్షుడు కృష్ణమూర్తియాదవ్, మండల అధికారులు, గ్రామసర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం నింపేందుకే కుట్టులో శిక్షణ

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకే ప్రభుత్వం మహిళలకు కుట్టులో శిక్షణ ఇస్తోందని మదనపల్లె మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక రామారావు పాఠశాలలో మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఒక్కో మహిళకు రూ.13 వేలు ఖర్చు పెట్టి కుట్టుపై శిక్షణ ఇస్తోందన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, శ్రీవాణి, జయమ్మ, బాబునాయుడు, మెప్మా పీఆర్‌పీ అబ్బాస్, కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలు పాల్గొన్నారు



జేసీఎం చర్చి ప్రాంగణం

నూతన ఏడాదికి జేసీఎం చర్చి ముస్తాబు

మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : స్థానిక జేసీఎం చర్చి ప్రాంగణం నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబైంది. ఇందులో భాగంగా చర్చి ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రార్థనా మందిరాన్ని సైతం ప్రత్యేక పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఈ వేడుకల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 11.30 నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు చర్చి ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకోనున్నారు. స్థానిక ఆరోగ్యవరంలోని చర్చి ప్రాంగణం, సెంట్ లూక్స్ చర్చి ప్రాంగణం, గుడిసెవారిపల్లెలో, సీటీఎం క్రాస్‌రోడ్డులో, గుండ్లబురుజులో, కొత్తపల్లెలో, ఈస్ట్‌పేటలో, ఆరోగ్యమాత చర్చి ప్రాంగణాలు నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమయ్యాయి.

మదనపల్లె

నేడు ద్విచక్ర వాహనాల ర్యాలీ

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : జగన్మోహన్‌రెడ్డి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మదనపల్లె నియోజకవర్గానికి రానున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం స్థానిక అంబేడ్కర్ కూడలి నుంచి ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి తెలిపారు. పట్టణంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ అనంతరం దేశాయ్ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం ఉంటుందని, వైకాపా కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో ర్యాలీకి, సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : అర్హులైన లబ్ధిదారులందరికీ మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేయాలని ఎమ్మెల్సీ దొరబాబు సూచించారు. శనివారం పురపాలక సంఘం ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ ఛాంబర్‌లో అధికారులు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రతి రోజు వార్డుల్లో జన్మభూమి నిర్వహించాలన్నారు. ప్రతి రోజు నాలుగు షెడ్యూళ్ల చొప్పున పర్యవేక్షణ అధికారులతో సభలు జరపాలన్నారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మంజూరైన పథకాలను లబ్ధిదారులకు జన్మభూమి కార్యక్రమంలో అందించాలన్నారు. సీఎం డ్యాష్ బోర్డుకు వచ్చిన ఫిర్యాదులపై పరిశీలించి పరిష్కరించాలన్నారు. అర్హులైన వారికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని, దీన్ని త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో సాగి జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, పురపాలక సంఘం ఛైర్మన్‌తోపాటు వైస్ ఛైర్మన్ భవానిప్రసాద్, కమిషనర్ భవానిప్రసాద్, తహసీల్దార్ రంగస్వామి, గృహనిర్మాణశాఖ డీఈ చంద్రశేఖర్, తెదేపా పట్టణ అధ్యక్షుడు పులిమోహన్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దొరబాబు, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ తదితరులు



యూటీఎఫ్ కాలమాన పట్టికను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

యూటీఎఫ్ కాలమాన పట్టిక ఆవిష్కరణ

నిమ్మనపల్లె,న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో యూటీఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో కాలమాన పట్టికను ఎంపీడీవో గంగయ్య, మండల తెదేపా నాయకులు మల్లికార్జున శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అంజాద్‌వల్లి మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడులు బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు విజయ్, యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ గంగులప్ప, మండల ప్రధాన కార్యదర్శి వంశీ, కోశాధికారి నరసింహులు, ఉపాధ్యాయులు జమీల్, దేవలనాయక్, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని విద్యార్థికి గాయాలు



ఖలీద్

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : లారీ ఢీకొని విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన గుర్రంకొండ మండలంలో శనివారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గుర్రంకొండకు చెందిన మహబూబ్‌బాషా కుమారుడు ఎస్.ఖలీద్ (14) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఉదయం పాఠశాలకు వెళ్తుండగా పాఠశాల ఎదుట లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడిని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. మదనపల్లె రెండోపట్టణ పోలీసులు సమాచారాన్ని గుర్రంకొండ పోలీసులకు తెలిపారు.

గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలం

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వైకాపా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి విమర్శించారు. శనివారం సంఘం సభ్యులు స్థానిక నీరుగట్టువారిపల్లెలోని టమోటా మార్కెట్‌ను పరిశీలించారు. సరకు తీసుకొచ్చిన రైతులతో, హమాలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఆదికేశవులు, రాష్ట్ర కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, రైతు ఐక్య సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న వైకాపా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి, తదితరులు

జన్మభూమి విజయవంతానికి కృషి

రామసముద్రం,న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం విజయవంతానికి తెదేపా శ్రేణులంతా పని చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు కృష్ణమరాజు యాదవ్ కోరారు. రామసముద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జన్మభూమి గ్రామసభలు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా తెదేపా నాయకులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులను గ్రామసభల ద్వారా లబ్ధిదారులకు మంజూరు చేయడంలో అధికారులకు సూచనలు, సలహాలను అందించాలని కోరారు.



వైకాపా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పారెడ్డి

చేనేత సదస్సు జయప్రదం చేయండి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : జనవరి 1వ తేదీన సీటీఎం గ్రామంలో నిర్వహించనున్న చేనేత సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి కోరారు. శనివారం నీరుగట్టువారిపల్లెలో వైకాపా చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు భవనేశ్వర్‌సత్య అధ్వర్యంలో చేనేత కార్మికులు, వైకాపా కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జనవరి 1వ తేదీన మదనపల్లె నియోజకవర్గంలో ప్రజా సంకల్పయాత్ర ప్రారంభమౌతుందన్నారు. అడగంటివారిపల్లె, చిలకవారిపల్లె, మిట్టపల్లె, సీటీఎం క్రాస్ మీదుగా రైల్వేగేటుకు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు సదస్సు నిర్వహిస్తారన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సులో చర్చించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : జంక్‌పుడ్‌తో ఆరోగ్యానికి హానికరం అని మదనపల్లె మున్సిపల్ వైస్ ఛైర్మన్ భవానీప్రసాద్, జ్ఞానోదయ పాఠశాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్‌రావు అన్నారు. శనివారం స్థానిక జ్ఞానోదయ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసుకొచ్చిన వంటలను ప్రదర్శించారు. కూరగాయలతో తయారు చేసిన బొమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు అరుణ, చందనలతో పాటు 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ భవానీప్రసాద్, జ్ఞానోదయ పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్‌రావు తదితరులు

నిందితులను అరెస్టు చేయండి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : తన భర్తను హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని పీలేరుకు చెందిన అనురాధ డీఎస్పీ చిదానందరెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. బెస్త సంఘం ఆధ్వర్యంలో డీఎస్పీని కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. తన భర్త లక్ష్మీశేఖర్‌ను రెండునెలల క్రితం కొంత మంది హత్య చేశారని ఆమె తెలిపారు. తన భర్తను చంపిన నిందితులు పీలేరులో యథేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. ఈ విషయాలపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. హంతకులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఆమె ఫిర్యాదుపై స్పందించిన డీఎస్పీ కేసుపై విచారణ చేస్తామన్నారు.



మదనపల్లె

ఎస్ఆర్: ఎంసీఏ
సిద్ధార్థ: హలో
శ్రీకృష్ణా: 2 కంట్రీస్
సాయిచిత్ర: ఒక్క క్షణం
సునీల్: జుమాంజి
మినీసిద్ధార్థ : టైగర్ జిందగి హై
ఎంఎస్ఆర్: ప్రాజెక్ట్ 2
రవి: ఎంసీఏ



ప్రాంగణ నియామకాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రాంగణ నియామకాల్లో 14 మంది ఎంపిక

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : ప్రాంగణ నియామకాల్లో 14 మంది ఎంపికైనట్లు ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగారెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ నుంచి వచ్చి ప్రతినిధులు కళాశాలలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారని, నాలుగో సంవత్సరం విద్యార్థులు 120 మంది పాల్గొనగా 14 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు ప్రదీప్‌రెడ్డి, వీవీఎన్ భాస్కర్, వెంకటవరప్రసాద్, విజయభాస్కర్‌నాయుడు, వేణుగోపాల్‌రెడ్డిలతో పాటు పలువురు అధ్యాపకులు అభినందించారు.

నగరి



సాధికారమిత్రలకు శిక్షణ ఇస్తున్న మెప్మా అధికారులు

వారధులుగా సాధికారమిత్రలు

నగరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులకు వారికి లబ్ధిచేకూర్చేలా సాధికారమిత్రలు వారధులుగా వ్యవహరించాలని మెప్మా సీవో సుజాత పేర్కొన్నారు. నగరి మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం సాధికారమిత్రలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 14,350 కుటుంబాలకు సంబంధించి 427 మందిని సాధికారమిత్రలుగా ఎంపిక చేశామన్నారు. ప్రతి 35 కుటుంబాలకు ఒకరిని నియమించి, వారికి ప్రభుత్వం అందించే 24 రకాల పథకాలను అందించే లక్ష్యంతో సాధికారిత మిత్రల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. జన్మభూమి సభలలో సాధికారమిత్రలను ప్రజలకు పరిచయం చేయిస్తామని వారి ద్వారానే ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. శిక్షణ తరగతులను మెప్మా సీవోలు చంద్ర, మనోహర్ తదితరులు నిర్వహించారు.

బుగ్గదేవాలయంలో వస్త్రదానం

బుగ్గఅగ్రహారం(నగరి), న్యూస్‌టుడే: వైకుంఠ ద్వాదశి సందర్భంగా బుగ్గఅగ్రహారంలోని కంచి శంకరమఠంలో అన్నదాన సమాజ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. 45 సంవత్సరాలుగా ప్రతి వైకుంఠ ద్వాదశి రోజున అన్నదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 100 మందికి పేదలకు వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో డా.రామచంద్రన్, శ్రీనివాసులునాయుడు, విజయేంద్ర, రమేష్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ద్వాదశి వేడుకలు

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని షిర్డిసాయిబాబా ఆలయంలో ద్వాదశి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నారికేళజలాలతో అభిషేకించి, అర్చనలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలు ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగాయి.

విద్యార్థులకు నూతన సంవత్సర విందు

నగరి, న్యూస్‌టుడే: పీసీఎన్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలోని విద్యార్థులకు నూతన సంవత్సర విందును కౌన్సిలర్ రేవతి ఆధ్వర్యంలో శనివారం అందించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇదే తరహాలో బిరియాని భోజనం వడ్డించడంతో వారిలో నూతన సంవత్సర ఉత్సాహం కల్పిస్తున్నట్లు దాత తెలిపారు. విద్యార్థులకు శాఖాహారం, మాంసాహారం వితరణగా అందించారు. కార్యక్రమంలో దాతలు బాలన్, రమేష్, తెదేపా పట్టణ అధ్యక్షుడు బీడీ భాస్కర్, కార్యదర్శి గుణశేఖర్, బాబురెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి నిజాం, ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామ సభలు

విజయపురం (నింద్ర), న్యూస్‌టుడే: అన్ని పంచాయతీల్లోనూ జనవరి రెండో తేదీ నుంచి జన్మభూమి గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలగణేష్ తెలిపారు. గ్రామసభలు నిర్వహించే గ్రామాలు, తేదీలను శనివారం ప్రకటించారు. జన్మభూమి-మన ఊరు గ్రామసభలను జరుగుతాయని తెలిపారు.

గ్రామసభలను విజయవంతం చేయాలి

నింద్ర, న్యూస్‌టుడే: జనవరి రెండో తేదీ నుంచి మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ జరగనున్న జన్మభూమి-మనఊరు గ్రామసభలను విజయవంతం చేయాలని మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులను ఎంపీడీవో మోహన్‌వర్మ కోరారు. గ్రామసభలను నిర్వహించే తేదీల పత్రాలను శనివారం వారికి పంపిణీ చేశారు. ప్రజలు ఈ గ్రామసభలకు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

డంపింగ్ యార్డు పనులు పూర్తి

చవరంబాకం (నింద్ర), న్యూస్‌టుడే: మండల పరిధిలో చవరంబాకం, విజయపురం, నింద్ర మండలాల్లోని పలు పంచాయతీల్లో ఉపాధి హామీ నిధులతో డంపింగ్ యార్డు నిర్మాణ పనులు పూర్తి చేసారు. పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చెత్త సేకరణతో పాటు స్థానిక కూలీలకు ఉపాధి కల్పించడం, రైతులకు సేంద్రియ ఎరువులు పంపిణీ చేయడానికి అనువుగా ఉంటుందని స్థానికులు తెలిపారు.

జన్మభూమిలో కొత్త రేషన్‌కార్డులు పంపిణీ

నింద్ర, న్యూస్‌టుడే : కొత్తగా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు జన్మభూమి కార్యక్రమంలో వారి గ్రామాల్లోనే పంపిణీ చేయనున్నట్లు తహశీల్దారు బాబు తెలిపారు. ఎంపీపీ వసంతమ్మ అధ్యతన స్థానిక మండల పరిషత్ కార్యాలయావరణలో శనివారం నింద్ర మండల సర్వసభ్య సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలన్నింటిని ఆన్‌లైన్లో నమోదు చేసామన్నారు. జన్మభూమి గ్రామసభలకు పర్యవేక్షణాధికారులుగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా సమావేశాలకు హాజరవ్వాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఓడీఎఫ్ పంచాయతీలుగా మార్చడానికి సహకరించాలని కోరారు. ఏఈవో రాఘవేంద్ర మాట్లాడుతూ మండలంలో ఆరు ద్రమ్‌సీడర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వందశాతం రాయితీతో మట్టినమూనా పరీక్షల ఆధారంగా రైతులకు జిప్సం, జింకుసల్ఫేట్, బోరాన్, మెగ్నీషియం, విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలు బేబి మాట్లాడుతూ గర్భిణులకు అన్న అమృత హస్తం, ప్రీస్కూల్ పిల్లలకు ఒకపూట భోజనం ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లలకు బాలామృతంతో పాటు గుడ్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. కిశోర బాలికలకు కొనసాగుతున్న సబల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రస్తుతం నిలిపివేసిందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమాద్రి మాట్లాడుతూ ఎన్‌ఆర్‌డీడబ్ల్యూపీ పథకంలో తాగునీటి ట్యాంకు లేని పీఎస్‌కండ్రిగ, ఇరుగువాయి, కైపాకంబీసీకాలనీ, నెట్టేరికాస్, బీజీకండ్రిగ, దేశురగరం గ్రామాలకు 1.36కోట్లుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఒరూరుపేట దళితవాడ, మేళంబాకంఆదిఆంధ్రవాడ, డీకేబేడు దళితవాడలకు 54లక్షలతో ప్రతిపాదనలు నివేదిక పంపినట్లు చెప్పారు. ఆరూరు చెర్లో ఎస్టీకాలనీ, పీఆర్‌పురం యానాదికాలనీలకు 26లక్షలతో నివేదికలు తయారు చేసినట్లు వెల్లడించారు. మీకోసంలో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు 500 అర్జీలు రాగా వాటిని ఉన్నతాధికారులకు నివేదించినట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌కో ఏఈ చంద్రబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.225కే గృహాలకు కరెంటు సర్వీసులు ఇస్తున్నామని పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు వివరించాలన్నారు. గ్రామ పంచాయతీల్లో, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు విద్యుత్తును పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మండలానికి 20 వ్యవసాయ సర్వీసులు మంజూరైనట్లు తెలిపారు. గృహనిర్మాణశాఖ డీఈ సాంబశివరావు మాట్లాడుతూ మొత్తం 830 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయని, వాటిలో 573 పూర్తి చేసి 63శాతం నియోజకవర్గంలోనే ముందంజలో ఉన్నట్లు వివరించారు. 214 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. సాగునీటిశాఖ ఏఈ భాస్కర్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 42 చెరువులకు 2.5 కోట్లతో పనులు చేపట్టామని టెండరు ఖరారుతో మరో 2కోట్లు పనులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. పలు చెరువులకు ఆధునీకరణ పనుల కోసం జపాన్ నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. చెరువులకు వరద కాల్వ ద్వారా నీరు చేరే సత్రవాడ ఆనకట్ట ఆధునీకరణ పనుల కోసంరూ. 5.43కోట్లు నాబార్డు నిధులకు నివేదికలు పంపినట్లు తెలిపారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు సమావేశాలకు గైర్హాజరవడం పట్ల పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసారు. పశువైద్యాధికారిణి నాగలక్ష్మి మాట్లాడుతూ చంద్రన్న పశుగ్రాస క్షేత్రం కోసం 105 ఎకరాలు మండలంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. వేసవిలో పశుగ్రాసం కావాల్సిన రైతులు కేజీ ఒక రూపాయి చొప్పున రైతులకు చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉద్యానశాఖ అధికారులు కూరగాయల విత్తనాలను ఎంపీపీ వసంతమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి చేతుల మీదుగా పంపిణీ చేసారు. కార్యక్రమంలో డీసీసీబీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లునాయుడు, ఎంపీడీవో మోహన్‌వర్మ, కో-ఆప్షన్ సభ్యుడు జయరామ్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో తహశీల్దారు బాబు.. అంగన్‌వాడీలకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వసంతమ్మ

రాజశేఖర్‌వర్మ మృతి తెదేపాకు తీరనిలోటు

పుత్తూరు, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలోని 19వ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్‌వర్మ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. శనివారం గుండెపోటుతో మృతి చెందిన ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005, 2014లలో 19వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచి ప్రజలకు సేవలు అందించారన్నారు. రాజశేఖర్‌వర్మ తండ్రి కూడా తనతోనే ఉన్నారని గుర్తు చేసుకున్నారు. వార్డులో నిర్మించే భవనానికి రాజశేఖర్‌వర్మ పేరు పెట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుకు సూచించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని, చంద్రన్న బీమా, పార్టీ ద్వారా ఇన్సూరెన్స్ వంటివి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తెదేపా నాయకుడు గాలి భానుప్రకాష్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో తెదేపా నాయకుడు గాలి జగదీష్, మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ భాస్కర్, ఎంపీపీ గంజి మాధవయ్య, కౌన్సిలర్లు ఆనంద్, రత్నం, గోపీ, నాగయ్య, పట్టణ తెదేపా అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి షణ్ముగరెడ్డి, రవినాయుడు, గాలి జీవరత్నంనాయుడు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి, వైకాపా నాయకులు డీఎన్ ఏలుమలై, నారాయణబాబు, ప్రతాప్, లారీ మోహన్, శ్రీధర్‌రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, ఆర్‌వ రవిరెడ్డి, డీఈ ఎండీ రఫీ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, తదితరులు



చెత్తకుప్పలను తొలగిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.శాంతి, పారిశుద్ధ్య కార్మికులు

చెత్తపై సమరం

నగరి, న్యూస్‌టుడే: పట్టణంలో చెత్తపై సమరం సాగించాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.శాంతి పిలుపునిచ్చారు. నగరి సంతమైదానంలో శనివారం ఉదయం ఆమె పారిశుద్ధ్య కార్మికులతో పాటు స్వచ్ఛభారత్ లో భాగంగా చెత్త తొలగించే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో రోడ్లపై చెత్తను వేసే సంప్రదాయం ప్రజలు మానుకోవాలని, ప్రతి ఇంటిలో నీలం, పచ్చ రంగులలో చెత్తబుట్టలు ఏర్పాటు చేసుకుని తడిచెత్త, పొడిచెత్తగా విభజించాలన్నారు. మున్సిపల్ వాహనం వచ్చినప్పుడు మాత్రమే చెత్త అందులో వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పట్టణంలో చెత్తకుప్పలు కనిపించరాదని, ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె కోరారు. మున్సిపల్ ప్రత్యేక యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకుని చెత్తను ఫోటోలు తీసి పంపితే వెంటనే మున్సిపల్ కార్మికులు స్పందించి చెత్తను తొలగిస్తారని తెలిపారు. మహిళలు స్వచ్ఛతపై సమరం సాగించాలని ఆమె సూచించారు. చెత్తను తొలగింపు కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారం

శ్రీరామాపురం (నింద్ర), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఆర్‌కే రోజా చొరవతో నింద్ర మండల పరిధిలోని శ్రీరామాపురం బీసీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. మూడేళ్లగా విద్యార్థులను తాగునీటి సమస్య వెంటాడింది. తాగునీటి శుద్ధి పరికరాన్ని ఎమ్మెల్యే వితరణ చేయడంతో సమస్య పరిష్కారమైందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిడ్స్‌వ్యాధిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి

నింద్ర, న్యూస్‌టుడే: ఎయిడ్స్‌వ్యాధి గ్రామాల్లో లేకుండా ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించాలని స్లెప్స్ సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు అన్నారు. నింద్ర మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మార్సీ కార్యాలయావరణలో, ఆశావర్కర్లకు పీహెచ్‌సీ ఆవరణలో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకడానికి కారణాలను వివరించారు. ఎయిడ్స్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వారిని గుర్తించి గోప్యంగా వారికి సలహాలు, వైద్యసేవలు సంస్థ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య విద్యాధికారి రామచంద్రయ్య, స్లెప్స్ సంస్థ సమన్వయకర్తలు హిందుమతి, జయసుధ, అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలు బేబి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్‌వాడీలకు అవగాహన కల్పిస్తున్న స్లెప్స్ సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు

నగరి

మంచిమాట

మనకు శ్రద్ధ కావాలి, ఆత్మవిశ్వాసం కావాలి. బలమే జీవనం, బలహీనతే మృత్యువు. 'మేము ఆత్మ స్వరూపులం, మృత్యురహితులం, ముక్తులం, పవిత్రులం, స్వభావసిద్ధంగా పరిశుద్ధులం. అటువంటి మేము ఎప్పుడైనా ఏ పాపమైనా చేస్తామా?.. అసంభవం!' ఇటువంటి విశ్వాసం కావాలి. ఆ విశ్వాసం మనల్ని మనుషులను చేస్తుంది. దేవతలను చేస్తుంది. ఈ శ్రద్ధాభావం లోపించటంవల్లనే దేశం నాశనమైపోయింది



పట్టణ అభివృద్ధికి సహకరించాలి

నగరి, న్యూస్‌టుడే: పట్టణ అభివృద్ధికి అధికారులు సహకారం అవసరమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.శాంతి పేర్కొన్నారు. శనివారం జరిగిన నగరి మున్సిపల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సమావేశాలకు అన్ని శాఖల అధికారులు రావడం లేదని వాపోయారు. సభ్యులు ప్రజల సమస్యలు వివరించడానికి అనుకూలంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా సమావేశాలకు రావాలన్నారు. అప్పుడే పట్టణంలోని ప్రజల సమస్యలు పరిష్కారం కాగలవని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధానంగా స్వచ్ఛత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. అర్హులైన పేదలందరికీ సొంతింటి నిర్మాణానికి రంగం సిద్ధమైందని, 826 మందికి అపార్ట్‌మెంట్ హౌసింగ్ ద్వారా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన 200 మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆమె వివరించారు. నగరి సి.ఐ. మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ పట్టణంలో అన్ని రాజకీయపార్టీల నాయకులు కార్యకర్తలు ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటుకు మున్సిపల్ అనుమతి పొందాల్సి ఉందని, నగరిలో ఈ విధానం పాటించడం లేదని తెలిపారు. ఇకపై పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలంటే మున్సిపల్ అధికారులు అనుమతిని తెలిపేలా ఫ్లెక్సీలపై అనుమతి, తొలగింపు తేదీల ముద్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. తేదీలను అనుసరించి తాము చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం చాలా అవసరమని, ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు అవగాహన కల్పించాలని చెప్పారు. హెల్మెట్ ధారణపై అందరూ అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సభ్యులు మాట్లాడుతూ కరియమాణిక్య స్వామి దేవాలయం వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా.. పాలకవర్గం ఆధ్వర్యంలోనే కెమెరాలు అందిస్తామని తెలిపారు. సభ్యులు మాట్లాడుతూ నగరి ఆసుపత్రిలో వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పన్ను వసూళ్లలో బిల్లుకలెక్టర్లు చేతివాటం చూపుతున్నారని, పాతుకుపోయిన వారిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. జనవరిలో బిల్ కలెక్టర్ల విభాగంపై చర్యలు తీసుకుంటామని ఛైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. కార్యాలయంలోనూ సిబ్బంది కొన్నేళ్లుగా వారి శాఖలకు పరిమితమై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి పనితీరుపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వారిని వేరే శాఖలకు బదిలీ చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. పట్టణంలో అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. సమావేశానికి మున్సిపల్ వైస్ ఛైర్మన్ నీలమేఘం, మేనేజర్ రవికుమార్, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



మున్సిపల్ సమావేశంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.శాంతి



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో బహుమతుల ప్రధానం

పూర్వ విద్యార్థుల కలయికతో సత్ఫలితాలు

పుత్తూరు, న్యూస్‌టుడే : పూర్వ విద్యార్థుల అనుభవాలు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు పంచుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ఎస్వీపీసెట్ వైస్ ఛైర్మన్ రావూరి బాలాజీ తెలిపారు. శనివారం పట్టణ పరిధిలోని శ్రీవెంకటేశ పెరుమాల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం "ఆలుమ్నీ మీట్-2కె17 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలను తెలిపేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి వ్యయ ప్రయాసలు కోర్చి పూర్వ విద్యార్థులు రావడం ఎంతో ఆనందదాయకమని చెప్పారు. కళాశాల అభివృద్ధికి, ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్న వారికి పూర్వ విద్యార్థులు తమ విలువైన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మధురాంతకం, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని యువకుడి మృతి

పుత్తూరు, న్యూస్‌టుడే: రైలు ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. జీఆర్‌పీల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పూడి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం రాత్రి రైలు ఢీకొని యువకుడి మృతి చెందినట్లు స్థానికులు పుత్తూరు రైల్వే పోలీసులకు సమాచారం అందించారన్నారు. మృతి చెందిన యువకుడి వయస్సు 26 సంవత్సరాలు ఉంటుంది. బ్లూకలర్ జీన్స్ ప్యాంటు, తెల్లని షర్టు ధరించి ఉన్నాడు. గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ విజయగోపాల్ తెలిపారు.



పూడి రైల్వేస్టేషన్ వద్ద రైలు ఢీకొని మృతి చెందిన యువకుడు

2 వేల పింఛన్లు పంపిణీ

బజారువీధి (పుత్తూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి రెండో తేదీ నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో నియోజవర్గానికి రెండు వేల ఎన్టీఆర్ భరోసా ఫించన్లు మంజూరయ్యాయని, వాటిని అర్హులైన వారికి అందజేస్తున్నట్లు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు చెప్పారు. శనివారం పుత్తూరు పంచాయతీరాజ్ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కోసం నియోజకవర్గం నుంచి నాలుగువేలకూ పైగా వినతులు వచ్చాయని, వాటిలో అర్హులైన వారు 2450 మంది ఉన్నట్లు సర్వేలో తేలిందన్నారు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం మరో 450 ఫించన్లు మంజూరు చేయాల్సి ఉందన్నారు. ప్రత్యేకాధికారులకు ఫించన్లు మంజూరు చేసే అధికారం ఇచ్చారని వారి ద్వారా కొన్ని ఫించన్లు వస్తాయని తెలిపారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద నియోజకవర్గానికి 7600 ఇళ్లు మంజూరు అయ్యినట్లు చెప్పారు. పుత్తూరు, నగరి మున్సిపాలిటీల్లో ఇళ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలన్నారు. జీ3 తరహా గృహాల నిర్మాణాలకు స్థలాలు ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. రేషన్‌కార్డులు, దీపం గ్యాస్ కనెక్షన్లు, అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా 12 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.5.28లక్షలు చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ భాస్కర్, ఎంపీపీ గంజి మాధవయ్య, గాలి జగదీష్, నగరి పట్టణ అధ్యక్షుడు బీడీ భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుణశేఖర్, నాయకులు మాధవనాయుడు, వెంకటేశు, మోహన్‌రాజు, సుదర్శన్, భూపాల్, గోవిందస్వామి, రమేష్ తదితరులు ఉన్నారు.



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు



నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

క్రమశిక్షణతో చదువుకుంటే మంచి భవిష్యత్తు


పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ సదాశివం పేర్కొన్నారు. శనివారం వివేకానంద పాఠశాలలో నూతన సంవత్సరాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం విద్యార్థులు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలన్నారు.

వసతులు కల్పనకు శ్రీకారం

నగరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ వందపడకల ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించడానికి అవసరమైన వసతుల కల్పనకు అభివృద్ధికమిటీ సభ్యులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రిలో బీపీ పరిక్ష పరికరాలు, ఈసీజీ, సెలైన్ స్టాండ్స్, ఫార్మసీ కేంద్రానికి ఫర్నీచర్, రక్తాన్ని నిల్వ ఉంచడానికి అవసరమైన ఏసీ యూనిట్‌ని, పారిశుద్ధ్య పనులకు అత్యవసరంగా అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడానికి హెడీఎస్ నిధుల నుంచి ఖర్చుచేయడానికి సభ్యులు తీర్మానం చేశారు. ఆసుపత్రిలో రోగులకు అత్యవసర సేవలు అందించడానికి అంబులెన్సును ఏర్పాటు చేయాలని కోరారు. అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు స్పందిస్తూ, దాతల ద్వారా సమకూర్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

పల్స్‌పోలియోపై ప్రజలకు అవగాహన

విజయపురం (నింద్ర), న్యూస్‌టుడే: పల్స్‌పోలియో కార్యక్రమంపై మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశులు తెలిపారు. మండల పరిధిలోని ఎఎన్‌ఎమ్‌లు, ఆశావర్కర్లకు స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో శనివారం పల్స్‌పోలియో చుక్కలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 28, మార్చి 11వ తేదీల్లో నిర్వహించే పల్స్‌పోలియోపై ముందస్తుగా ప్రజలకు సమాచారం అందించాలన్నారు. 0-5 ఏళ్లలోపు చిన్నారులు గ్రామాల్లో ఎంత మంది ఉన్నారో వివరాలు సేకరించాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి వాసంతి, సీహెచ్‌వో దేవకృపవరం, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



పుత్తూరు

- **శాంతి:** ఎంసీఏ
- **శ్రీనివాస:** టు కంట్రీస్
- **విష్ణుమహల్:** హలో

నగరి

- **శ్రీనివాస:** .టు కంట్రీస్
- **ఎన్.ఎం.సి:** ఎంసిఏ
- **రాజేశ్వరి:** వేలకారన్(త)

నింద్ర

- **ఎస్వీటాకీస్:** అన్నాదురై(త)

తుడా డైరెక్టర్‌గా ధనంజయులునాయుడు

వడమాలపేట, న్యూస్‌టుడే: మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ధనంజయులునాయుడు తుడా డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ధనంజయులునాయుడు తిరుపతిలో ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు, తుడా ఛైర్మన్ నరసింహాయాదవ్‌లను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, తుడా నిధులు ద్వారా నియోజకవర్గంలోని గ్రామాలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న ధనంజయులునాయుడు

ఆలయంలో ప్రత్యేక పూజలు

చిన్నఆలపాకం (నింద్ర), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆలపాకం పంచాయతీ చిన్నఆలపాకంలో కొలువైన శ్రీరాముల వారి ఆలయంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠఏకాదశి ఉత్సవాల్లో భాగంగా పూజలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం దేవతామూర్తులకు పాలాభిషేకం, గంధాభిషేకం, కర్పూరహారతి, కుంకుమార్చన చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు వైకుంఠద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకున్నారు.

పలమనేరు



సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యాధికారి యుగంధర్

ప్రజలను అప్రమత్తం చేసేందుకు
జన్మభూమి చక్కని వేదిక

గంగవరం, న్యూస్‌టుడే: వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు జన్మభూమి కార్యక్రమం ఒక చక్కటి వేదిక అని మండల ప్రధాన వైద్యాధికారి యుగంధర్ పేర్కొన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో శనివారం పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరిలో జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మొత్తం తప్పక హాజరు కావాలన్నారు. విధిగా ప్రతి పంచాయతీ కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయటంతో పాటు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. పత్తికొండ పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీనివాసులు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సంధ్య, ఆరోగ్య పర్యవేక్షకులు జ్యోతీశ్వర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి సతీమణి రేణుకారెడ్డి

ప్రభుత్వానికి మద్దతివ్వాలి

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేద ప్రజల కోసం చేస్తున్న సేవలను గుర్తుంచుకుని మద్దతుగా నిలవాలని రాష్ట్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె పెద్దపంజాణి, బైరెడ్డిపల్లె మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతూనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల కోసం శ్రమిస్తున్నారన్నారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల స్పందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి మండలం గౌదమాకులపల్లెకు చెందిన పార్వతమ్మకు రూ.71 వేలు, బైరెడ్డిపల్లె మండలం నెల్లిపట్లకు చెందిన ప్రతాప్‌రెడ్డికి రూ.85 వేలు, బైరెడ్డిపల్లెకు చెందిన పెరుమాల్ వడియార్‌కు రూ.85 వేల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, కిశోర్‌గౌడు, సుబ్రహ్మణ్యంశెట్టి, మురహరిరెడ్డిలు పాల్గొన్నారు.

ఆర్టీసీతో వివాదం కొలిక్కి!

కొత్త ఏడాదిలో దుకాణ సముదాయం! ✷ చురుకుగా కదులుతున్న పురపాలక సంఘం

పలమనేరు, న్యూస్‌టుడే: న్యాయస్థానంలో వ్యాజ్యం కారణంగా ఆగిన మున్సిపల్ దుకాణ సముదాయం నిర్మాణం కొత్త ఏడాదిలో ప్రారంభం కానుంది. ఇక్కడి ఆర్టీసీ బస్టాండు సమీపంలో మున్సిపల్ అధికారులు, ఆర్టీసీ అధికారులకు మధ్య వివాదానికి దారి తీసిన 50 సెంట్ల స్థలం ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరుశాఖల అధికారులను సమన్వయపరచి స్థలాన్ని కేటాయించడానికి ఉన్నతాధికారులు ప్రయత్నించారు. దాంతో సమస్యకు మార్గం సుగమమైంది. మున్సిపల్ అధికారులు ఇప్పటికే అక్కడ 28 దుకాణాలను నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేశారు. అందుకు సంబంధించి దుకాణాలు వేలంలో పొందిన వారి నుంచి ఒక్కొక్క దుకాణానికి రూ. లక్ష చొప్పున ధరావత్తు కూడా సేకరించారు. గత ఏడాది రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి చేతుల మీదుగా దుకాణ సముదాయానికి శంకుస్థాపన కూడా చేశారు. అయితే ఆర్టీసీ అధికారులు ఆ స్థలం తమకు చెందినదని న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో దుకాణ సముదాయం నిర్మాణం ఆగిపోయింది. ప్రస్తుతం మంత్రి చొరవ తీసుకుని వ్యవహారాన్ని పరిష్కరించడానికి ఉన్నతాధికారులను సంప్రదించారు. వివాదంలో ఉన్న కొంత స్థలాన్ని ఆర్టీసీకి ఇచ్చేలా అధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఏడాదిలో వివాదం సమసిపోయి దుకాణ సముదాయం నిర్మాణ పనులు మొదలు కానున్నాయని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తెలిపారు. గుత్తేదారు శనివారం స్థలాన్ని



దుకాణ సముదాయం నిర్మాణ ప్రాంతం

స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఉద్యానవనాల అభివృద్ధికి నిధులు

ప్రస్తుతం దుస్థితిలో ఉన్న ఉద్యానవనాలను అభివృద్ధి చేయడానికి కూడా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కానున్నాయి. పట్టణంలోని బాపూజీ, గుండుబావి ఉద్యానవనాల అభివృద్ధికి నిధులు విడుదలయ్యాయి. బాపూజీ ఉద్యానవనానికి రూ.38 లక్షలు, గుండుబావికి రూ.37 లక్షలు విడుదలయ్యాయి. కొత్త ఏడాదిలో ఉద్యానవనాలను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. పట్టణ నడిబొడ్డున ఉన్న బాపూజీ ఉద్యానవనంలో ప్రస్తుతం ఉన్న చెట్లను పరిరక్షిస్తూ.. మరింత పచ్చికను పెంచడానికి చర్యలు తీసుకుంటారు. పిల్లలు ఆడుకోవడానికి కూడా ఆటపరికరాలను ఏర్పాటు చేయనున్నారు. నడకదారి కూడా నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.



హంతకుడిని శిక్షించాలి

పలమనేరు, న్యూస్‌టుడే: రాజమండ్రిలో లాలాచెరువు మసీదులో ఒక వ్యక్తిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ మహబూబ్ డిమాండ్ చేశారు. శనివారం ఆ మేరకు స్థానిక డీఎస్పీ చౌడేశ్వరికి వారు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ఉదయం పూట మసీదులో హత్య చేయడాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని చెప్పారు. ముస్లింల మనోభావాలు దెబ్బతింటే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఒక్క ముస్లింకు అన్యాయం జరిగినా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షౌకత్‌అలీ, హుస్సేన్, ఆసిఫ్ బాషా, రషీద్, అష్రఫ్‌లు పాల్గొన్నారు.



చెరువు వద్ద బాలుడి కోసం నిరీక్షిస్తున్న కుటుంబసభ్యులు, గ్రామస్థులు

ఆచూకీ లేని బాలుడు

కొనసాగుతున్న గాలింపు చర్యలు

గంగవరం, న్యూస్‌టుడే: ఈత కోసం చెరువులో దిగి గల్లంతైన బాలుడి ఆచూకీ 30 గంటలు గడిచినా లభించలేదు. గంగవరం మండలం, గుండుగల్లు పంచాయతీ, గంగాపురం గ్రామానికి చెందిన మహేంద్ర కుమారుడు బి.వెంకటేష్ (15) శుక్రవారం గ్రామ సమీపంలోని సుబ్బారెడ్డి చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లి గల్లంతైన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే చెరువులో బాలుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రంగంలోకి గజ ఈతగాళ్లను దింపి చెరువును జల్లెడ పట్టారు. అయినా బాలుడి ఆచూకీ మాత్రం తెలియలేదు. దీంతో చెరువు గట్టుపై ఎదురుచూస్తూ కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళనతో గడుపుతున్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, మరికొందరు గజ ఈతగాళ్లను చెరువులో దింపి ముమ్మరంగా గాలిస్తున్నారు.



యూటీఎఫ్ క్యాలెండరు ఆవిష్కరిస్తున్న ఎంఈవో హేమలత, నాయకులు

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో శనివారం ఎస్టీయూ, యూటీఎఫ్‌ల డైరీ, క్యాలెండర్లను వేర్వేరుగా ఎంఈవో హేమలత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షుడు యువరాజ్, ప్రధాన కార్యదర్శి శివశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారెల్లభాస్కర్, వాసన్న, జిల్లా నాయకులు జయరాం, రవి, నారాయణస్వామి, అంజాద్ రాజా, ఆనందరెడ్డి, గుర్రప్ప, బాలసుబ్రహ్మణ్యం, నాగరాజ, చంద్రశేఖరయ్య, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ, మండలశాఖ అధ్యక్షుడు ఆంజప్ప, ప్రధాన కార్యదర్శి జనార్దన, నాయకులు సాంబిరెడ్డి, యుగంధర్, గోపాలకృష్ణ, శ్రీనివాసులురెడ్డి, పోతయ్య, గుణశేఖర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

హంద్రీ నీవా కాలువలో చిరుత పిల్లల కలకలం

వి.కోట, న్యూస్‌టుడే: హంద్రీ నీవా కాలువలో చిరుత పిల్లలు సంచరించినట్లుగా జరిగిన ప్రచారంతో కలకలం రేగింది. మండల పరిధిలోని దొడ్డిపల్లె గ్రామానికి చెందిన నాగభూషణం, అన్నప్ప, ఈశన్నలు గొర్రెలు, పశువులను మేపడానికి వెళ్లారు. నెర్నిపల్లె, మిట్టూరు గ్రామాల మధ్య హంద్రీ నీవా కాలువ వద్ద శనివారం సాయంత్రం రెండు చిరుత పులి పిల్లలు వారికి కనిపించాయి. పరుగు పరుగున వారు గ్రామానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని స్థానికులకు చెప్పడం ఆ నోట, ఈ నోట ఆ వార్త పరిసర గ్రామస్థులకు తెలిసింది. దీంతో అటవీశాఖ అధికారులు గాలించగా ఎటువంటి ఆనవాళ్లు లభించలేదు. అవి హైనా పిల్లలై ఉంటాయని, ఇవి కూడా చిరుత పులి పిల్లలను పోలి ఉంటాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

మాస్టర్‌ప్లాన్ వద్దే వద్దు

మునిసిపల్ సమావేశంలో కౌన్సిలర్ల నినాదాలు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణానికి మాస్టర్‌ప్లాన్ అవసరం లేదని శనివారం నిర్వహించిన పురపాలక సంఘం ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్లు నినాదాలు చేశారు. సమావేశం ప్రారంభం కాగానే పలువురు కౌన్సిలర్లు హాలులో ఒక్కసారిగా లేచి చిన్న పట్టణాన్ని మాస్టర్ ప్లాన్ పేరుతో ఛిన్నాభిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బైపాస్, కృష్ణగిరి-కుప్పం రహదారులను పట్టణం వెలుపల నుంచి నిర్మిస్తున్నప్పుడు లోపల 200 అడుగుల రోడ్డు అవసరం లేదన్నారు. బైపాస్ వచ్చిన మీదట ప్రస్తుతం పట్టణంలో ఉన్న రోడ్డే సరిపోతాయన్నారు. దీనికి వేలాది మంది జీవనోపాధిని పోగొట్టడం ఎందుకన్నారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులు కూడా మాస్టర్ ప్లాన్ వలన తీవ్రనష్టం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు. మున్సిపల్ పాలకవర్గం ఈ విషయంలో తమకు సహ



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ శారద

కరించాలని వారు కోరారు. ఒక దశలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులతో వాగ్వాదానికి కూడా దిగారు. అసలు ఈ ప్లాన్ ప్రస్తావన ఎందుకు తీసుకొచ్చారన్నారు. పలమనేరు కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాలు ఇప్పటికీ పంచాయతీలుగా ఉండగా తక్కువ జనాభా ఉన్న పలమనేరును మున్సిపాలిటీ చేయడమే కాకుండా ఇప్పుడు మాస్టర్ ప్లాన్ పేరిట ధ్వంసం చేయడం మంచిది కాదని వైస్ ఛైర్‌పర్సన్ చాన్‌బాషా, కౌన్సిలర్లు ఎస్‌డీ మురళీకృష్ణ, నవీన్, విజయ్, మురళీమోహన్, కిరణ్‌కుమార్‌లు అధికారులతో పేర్కొన్నారు.



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

మురికివాడల అభివృద్ధికి ప్రతిపాదనలు

పట్టణంలో మురికివాడల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ శారద తెలిపారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఆస్తి పన్నులు 95 శాతం వసూలైనట్లు చెప్పారు. మున్సిపల్ నికర ఆదాయంలో 40 శాతం మురికివాడలకు, 15 శాతం షెడ్యూల్డు కులాలు, 7.5 శాతం షెడ్యూల్డు తెగలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల అభివృద్ధికి వెచ్చించనున్నామన్నారు. పట్టణ పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఈ ఏడాది రూ.6.75 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

పథకాల సద్వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించగలరని పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రతాప్ పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో శనివారం సాధికారమిత్ర మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వీఓ ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆరోగ్య పథకాల గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఆరోగ్య పథకాలను అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రజల ఆరోగ్య సమస్యల నివారణ, మాతాశిశు మరణాల నివారణకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలు చేసే ఆరోగ్య పథకాలను తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఎన్టీఆర్ ఉచిత వైద్యసేవ, 102 ఉచిత కాల్, ఆస్పత్రి పరికరాల నిర్వహణ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, 108 అంబులెన్స్, చంద్రన్న సంచార చికిత్స, ఉచిత డయాలసిస్ సేవలు, జననీ సురక్ష యోజన, జననీ శిశు సురక్ష కార్యక్రమం, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజనలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామాల్లో ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యవిద్య అధికారి కొండయ్య, వెలుగు ఏపీఎం సుధారాణి, సీసీలు, వీఓ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి శివప్రతాప్

పలమనేరు

విద్యార్థులకు 'సంకల్పం' పుస్తకాల పంపిణీ

వి.కోట, న్యూస్‌టుడే: ఓగు ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు 'సంకల్పం' పుస్తకాలను మాతృభూమి సంస్థ పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. 50 మంది విద్యార్థులకు ఉచితంగా 'సంకల్పం' పుస్తకాలు అందజేశారు. నిర్వాహకులు సుభాన్, రోషన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలస్థితిలో పశువైద్య కేంద్రాలు

● బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న అధికారులు ● పాడైపోతున్న మందులు



వర్షానికి ఉరుస్తున్న మేలుమాయి పశువైద్య కేంద్రం

గంగవరం న్యూస్‌టుడే: పశువైద్య కేంద్రాలకు జబ్బు చేసింది. ఏ వైద్య కేంద్రాన్ని పరిశీలించినా సమస్యలతో సతమతమవుతున్నాయి. శిథిలావస్థకు చేరుకున్న భవనాలతో భద్రత కొరవడింది. వర్షాలు పడితే ఉరుస్తున్నాయి. దీనితో విలువైన మందులు, దాణా పాడైపోతున్నాయి. తరచూ పైకప్పు నుంచి పడే సిమెంటు పెచ్చుల కారణంగా వైద్యాధికారులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. వీటి నిర్వహణ కొరవడటంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 11 ప్రధాన కేంద్రాలు, 16 ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిలో 12 కేంద్రాలు దుస్థితిలో ఉన్నాయి.



నీటి చెమ్మ కారణంగా పాడైపోతున్న పశుదాణా

భద్రత ప్రశ్నార్థకం

శిథిలమైన పశువైద్య కేంద్రాల్లో విలువైన వస్తువులు, మందులు, పరికరాలకు భద్రత కొరవడింది. చాలా వరకు భవనాలకు అమర్చిన కిటికీలు, తలుపులు పూర్తిగా పాడైపోయాయి. రాత్రి వేళ ఎవరి పర్యవేక్షణ లేదు. విలువైన వస్తువులు చోరీకి గురయ్యే అవకాశం ఉంది. ఆసుపత్రుల మరమ్మతుకు, నూతన భవన నిర్మాణ పనులకు ఈ మధ్యకాలంలో ఎటువంటి నిధులు మంజూరు కాకపోవడంతో భవనాలు మరీ అధ్వానస్థితికి చేరుకున్నాయి. మరమ్మతు చేసినా ఫలితం లేని పరిస్థితి నెలకొంది.

మండలం	పశువైద్య కేంద్రాలు		శిథిల మైనవి
	ప్రధాన కేంద్రాలు	ఉప కేంద్రాలు	
గంగవరం	2	6	6
బైరెడ్డిపల్లి	2	4	2
పలమనేరు	2	2	2
వి.కోట	2	2	1
పెద్ద పంజాణి	3	2	1
మొత్తం	11	16	12

ఉన్నతాధికారుల దృష్టికి...



గంగవరం ప్రధాన కేంద్రానికి మాత్రమే గతేడాది నిధులు మంజూరు చేశారు. మిగిలిన వైద్య కేంద్రాలకు ఎటువంటి నిధులు మంజూరు చేయలేదు. శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, అక్కడ కల్పించాల్సిన కనీస మౌలిక వసతుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

- మదన్ నాయుడు, మండల ప్రధాన పశువైద్యాధికారి, గంగవరం

మూడు దశాబ్దాల చరిత్ర



నేలపల్లెలోని పశువైద్య ఉపకేంద్రం

పెద్దపంజాణి మండలంలోని కొళత్తూరు పంచాయతీ నేలపల్లె పశువైద్య ఉపకేంద్రం నిర్మించి సుమారు మూడు దశాబ్దాలు గడుస్తోంది. భవనం పైకప్పు పెచ్చులూడిపోయి ప్రమాదకరంగా తయారైంది. ఇక్కడ పని చేసే సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పశువులకు వైద్యం చేయడానికి వినియోగించే బోను కూడా శిథిలమైంది.



నాలుగు రోడ్ల వద్ద డాబాలో తనిఖీ చేస్తున్న ఎస్సై రాజశేఖర్

డాబాలపై పోలీసులు దాడులు


పలమనేరు గ్రామీణ, గంగవరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 69 సమీపంలోని డాబాలపై శనివారం గంగవరం పోలీసులు దాడులు నిర్వహించారు. 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొందరు డాబాల్లో అక్రమంగా మద్యం నిల్వ చేసే అవకాశం ఉండటంతో ముందస్తుగా పోలీసులు తనిఖీలు చేశారు. డీఎస్పీ కె. చౌడేశ్వరి ఆదేశానుసారం మండల పరిధిలోని నాలుగు రోడ్లు, గండ్రాజుపల్లె, కర్ణాటక సరిహద్దులోని డాబాల్లో శనివారం రాత్రి ఎస్సై రాజశేఖర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. 31న రాత్రి 10 గంటలకే డాబాలను మూసివేయాలని యజమానులకు సూచించారు. డాబాల వద్ద ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



చెట్టును తొలగించకుండా నిర్మించిన గది

చెట్టుకు రక్ష ... బైపాస్‌తో శిక్ష!

పలమనేరు, న్యూస్‌టుడే: కొమ్మలు అడ్డు వచ్చాయని భారీ వృక్షాలను నరికిస్తున్న ఈ రోజుల్లో ఒక చెట్టు కోసం గది నిర్మాణాన్ని మార్చుకున్న వైనమిది. చెట్టు దెబ్బ తినకుండా, జాగ్రత్తగా గది నిర్మించడం గమనార్హం. పట్టణ సమీపంలోని మన్నార్‌నాయనిపల్లె గ్రామంలో నాగలరాళ్ల కోసం గుడి నిర్మించాలనుకున్నారు. నిర్మాణం చేపడుతుంటే పైకప్పునకు ఒక వేపచెట్టు అడ్డు వచ్చింది. దీనితో చెట్టు దెబ్బ తినకుండా పైకప్పు ఎత్తు మార్చుకోవడమే కాకుండా చెట్టు వంగిన ప్రదేశంలో గోడకు రంధ్రం పెట్టి మరీ నిర్మించారు. వృక్షాన్ని రక్షించాలన్న వారి తపన, భక్తి ఇక్కడ స్పష్టమవుతోంది. ఇంత చేసి కాపాడినా త్వరలో ఇక్కడ రానున్న నాలుగు వరుసల బైపాస్ నిర్మాణంలో అధికారులు గుడి కోసం నిర్మించిన గదిని కూల్చేస్తారని గ్రామస్థులు వాపోతున్నారు. అప్పుడు ఈ చెట్టు కూడా పోతుందని వారు పేర్కొన్నారు.



పలమనేరు

మంజునాథ: 2 కంట్రీస్
రంగమహల్: హలో
పద్మశ్రీ: ఎంసీఏ
వి.వి.మహల్: ఒక్క క్షణం



వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

వృద్ధాశ్రమంలో దుప్పట్ల వితరణ

వి. కోట, న్యూస్‌టుడే: స్థానిక సంఘమిత్ర వృద్ధాశ్రమంలో వృద్ధులకు డీకే ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ నిరాదరణకు గురైన, అనాథ వృద్ధులకు వృద్ధాశ్రమాల వల్ల ఆదరణ లభిస్తుందన్నారు. వృద్ధాశ్రమాలను దాతలు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం దాదాపు 30 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు తుకారాం, గోపికృష్ణ, అయ్యప్ప, ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రాకారోత్సవం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక కోదండరామస్వామి ఆలయంలో శనివారం వైభవంగా ప్రాకారోత్సవం జరిగింది. ముక్కోటి ద్వాదశిని పురస్కరించుకుని ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సీతా లక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి ఉత్సవమూర్తులను వివిధ పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి మంగళవాయిద్యాలతో ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ఉత్తరద్వారం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తిప్పాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉభయదార్లుగా సుబ్బారావు కుటుంబీకులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.



ప్రత్యేక అలంకరణలో సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి మూలవిగ్రహాలు



ఆలయం చుట్టూ ఉత్సవమూర్తుల ప్రాకారోత్సవం



కందకం తవ్వకాలను అడ్డుకున్న రైతులు

'పంట పొలాలను విడిచి కందకాలు తవ్వాలి'

గాంధీనగరం (గంగవరం), న్యూస్‌టుడే: పంట పొలాలను విడిచి అటవీ సరిహద్దులో కందకం తవ్వకం పనులు చేపట్టాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గాంధీనగరం గ్రామ సమీపంలో ఏనుగుల దాడులను అడ్డుకునేందుకు అధికారులు కందకం తవ్వుతున్న విషయం తెలిసిందే. ఈ తవ్వకాలను పంట పొలాల మీదుగా చేపట్టడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కందకం తవ్వకం పనులను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. మండల భాజపా నాయకులు రైతులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా పంటలు సాగవుతున్నా పట్టించుకోకుండా అధికారులు ఇష్టానుసారం తవ్వకాలు చేస్తున్నారన్నారు. దీంతో సాగులో ఉన్న పంటలు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన అటవీశాఖాధికారులు సంఘటన స్థలం వద్దకు చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా అటవీ భూమిలోనే తవ్వకాలు జరిపేలా చర్యలు తీసుకుంటామని తెలపడంతో వారు శాంతించారు. భూమి రికార్డులను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని ఫారెస్టు రేంజర్ మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, రామన్న, రామచంద్రయ్య, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

పీలేరు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైకాపా రైతు సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి

భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : గ్యారమీ ఫాతేహా పండుగను పురస్కరించుకుని పట్టణంలో అన్ని మకాన్‌ల వద్ద నుంచి పుష్పపల్లకిలలో గంధాన్ని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు, యువత భక్తి గీతాలాపన చేశారు. తదుపరి శనివారం మధ్యాహ్నం అన్ని మకాన్‌ల వద్ద ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మత గురువులు, మత పెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాకు ఒరిగిందేమీ లేదు : వైకాపా

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి చిత్తూరు జిల్లాకు చెందినవారైనా ఈ జిల్లాకు ఒరిగిందేమీ లేదని, ఇక్కడ జరిగిన అభివృద్ధి శూన్యమని వైకాపా రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో వైకాపా ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎలాంటి రైతుసంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. జిల్లాలో టమోటా, వేరుసెనగ పంటలను ఎక్కువగా పండిస్తారని, అయితే ఇంతవరకు ఈ రెండు పంటలకు గిట్టుబాటు ధర కల్పించనే లేదని అన్నారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం దురదుష్టకరమన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆదికేశవులరెడ్డి, బోస్, శ్రీనివాసులు, శివానందరెడ్డి, శ్రీధర్‌రాయల్, నీళ్ల భాస్కర్, కేశవరెడ్డి, కాలనీ శంకర, సాగుబడి ఆనందరెడ్డి, గాంధీపేట రఘు పాల్గొన్నారు.

వాల్మీకిక్షేత్రంలో ఘనంగా ద్వాదశి వేడుకలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : తితిదే ఆధ్వర్యంలో స్థానిక శ్రీపట్టాభి రామాలయంలో శనివారం ద్వాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా వైకుంఠ ఏకాదశి రోజునే ఉత్తరద్వారం తెరుస్తారు. అయితే ఇక్కడ అందుకు భిన్నంగా వైకుంఠ ఏకాదశి మరుసటి రోజైన ద్వాదశిరోజున వైకుంఠద్వారం తెరవడం సంప్రదాయం. స్థానిక శ్రీ పట్టాభిరామాలయం ఉత్తరముఖంగా మహాద్వారం నిర్మితమై ఉన్నందున, ఇక్కడి ఆలయానికి వచ్చే భక్తులకు నిత్యం వైకుంఠ దర్శనం జరుగుతుందని చెబుతారు. అందుకే ఇక్కడ ద్వాదశివేడుకలు జరగడం ఆనవాయితీ. ఆలయప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి గడియలు ముగిసి ద్వాదశి గడియలు ప్రవేశించే సమయంలో చక్రస్నానంలో పాల్గొనడం సూర్యుడికి చేసే సేవతో సమామని అన్నారు. కార్యక్రమంలో అర్చకులు, తితిదే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన కోలాట నృత్యాలు

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని కె.దొడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో వెలసిన శ్రీ సాయిబాబా ఆలయం వద్ద వైకుంఠఏకాదశి సందర్భంగా శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన కోలాట నృత్య భజనలు అలరించాయి. ఆలయం వద్ద పూజా కార్యక్రమాలతో పాటు రాత్రి భజన కార్యక్రమంలో భాగంగా కోలాట నృత్యాలు నిర్వహించారు. శ్రీశ్రీనివాస భజనబృందం వారు ప్రదర్శించిన కోలాట నృతాలు చూడటానికి చట్టుప్రక్కల గ్రామాల నుంచి అధికసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త నాగయ్యస్వామి ఏర్పాటు పర్యవేక్షించారు.

వితరణ గుణం మానవీయ లక్షణం

కలికిరి, న్యూస్‌టుడే : దాన గుణం విశిష్ట మానవీయ లక్షణమని, బిడ్డల నిరాదరణకు గురైన వయోవృద్ధులైన తల్లిదండ్రులను ఆదుకుంటున్న స్వచ్ఛంద సేవా సంస్థలను పౌర సమాజం ప్రోత్సహించాలని తెదేపా యువ నాయకుడు డాక్టర్ నల్లారి అమరనాథరెడ్డి అన్నారు. శనివారం కలికిరి సమీపంలోని కొర్లకుంట సర్వోదయ వృద్ధాశ్రమంలో సిరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎంపీటీసీ బసిరితో కలిసి అమరనాథరెడ్డి 25మంది వయోవృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాహితీవేత్త, కవి వేంపల్లి అబ్దుల్ ఖాదర్, బసిరి మాట్లాడుతూ శ్వాసతో ఆరంభమయ్యే జీవితం ఆ శ్వాస ఆగిపోగానే అంతమవుతుందని, చావు పుట్టుకుల మధ్య 'మనం' ఏంచేశామన్న ఆలోచన ప్రతిఒక్కరికీ కలిగిన నాడు త్యాగశీల, ఆరోగ్యవంతమైన సమాజం ఆవిర్భవిస్తుందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగభూషణంరెడ్డి, ముస్లిం హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు మసూద్, అమ్మకేర్ హాస్పిటల్ డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ నజీర్, డాక్టర్ మస్తాన్, మాజీ హజ్ కమిటీ సభ్యుడు మాసూమ్‌రఫీ, స్థానిక నాయకులు నవనాథ్, శ్రీమన్నారాయణరెడ్డి, ఖాజా, చికెన్ మస్తాన్, నరేష్ పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు... తీరిన సమస్యలు

'ఈనాడు' వాట్సాప్‌నకు వినతుల వెల్లువ

బస్‌షెల్టర్‌ను పునరుద్ధరించాలి



సమస్య : కలికిరి-మదనపల్లె మార్గంలోని పాలిటెక్నిక్, జేఎన్‌టీయూఏ కళాశాలల మధ్య ఉన్న బస్ షెల్టరు శిథిలావస్థకు చేరింది. గతంలో ప్రయాణికుల సౌకర్యార్థం దాతలు బస్ షెల్టరు నిర్మించినా ఆలనాపాలనా కరవై పైకప్పునకు వినియోగించిన బండరాళ్లు విరిగిపడి ప్రమాదకరంగా మారింది. బస్‌షెల్టర్‌ను పునర్నిర్మించి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

- ప్రదీప్‌కుమార్, పాలిటెక్నిక్ విద్యార్థి, కలికిరి

సమాధానం : బస్‌షెల్టర్ పునరుద్ధరణ, రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఏర్పాటు అంశాలను ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- అంజమ్మ, సర్పంచి.

చేతిబోరు మరమ్మతులకు వినతి



సమస్య : మండల పరిధి గుండ్లూరు తెలుగు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన చేతిబోరు మరమ్మతుకు నోచుకోకవడంతో నీటిసమస్య తలెత్తింది. మధ్యాహ్న భోజన సమయంలో తాగేందుకు, చేతులు శుభ్రం చేసుకోవడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చేతిబోరు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలి. **- రామన్న, విద్యార్థి తండ్రి**

సమాధానం : గుండ్లూరు పాఠశాలలో మరమ్మతుకు నోచని చేతిబోరును రిపేరు చేయిస్తాం. విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

- జయచంద్ర, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, కలికిరి

కలికిరి మండలంలో సమస్యలు తీవ్రంగా ఉండటంతో ప్రజలు 'ఈనాడు-వాట్సాప్' దృష్టికి తీసుకువచ్చారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మీరు కూడా స్పందించండి. సమస్యల చిత్రాలను క్లిక్ చేసి 'ఈనాడు- వాట్సాప్'నకు పంపండి.

మీరూ స్పందించండి.

- కలికిరి, న్యూస్‌టుడే

వాట్సాప్ నంబరు:


79890 87038

స్పందనకు వందనం

గేటు పునరుద్ధరణ

కలికిరి (గుండ్లూరు), న్యూస్‌టుడే : కలికిరి మండల పరిధి గుండ్లూరు పంచాయతీ కార్యాలయానికి గేటు పునరుద్ధరించడంతో ఆకతాయిల ఆగడాలు నివారణ అయ్యాయి. గతంలో పంచాయతీ కార్యాలయానికి ప్రహరీ ఉన్నా.. గేటు లేకపోడంతో మద్యం ప్రియులకు భవనం అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో పంచాయతీ ఆవరణ చుట్టూ మద్యం సీసాలతో నిండిపోయి ఆకతాయిల చేష్టలకు నిలయంగా మారిందని గత నవంబరు 22న 'ఈనాడు'లో 'గేటు లేదు.. ఆగడాలకు అంతులేదు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి మురళీనాథరెడ్డి, కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి ఊడిపోయిన గేటును డిసెంబరు 19న పునరుద్ధరించి ఆకతాయిల చేష్టలను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నారు.

నాడు




నేడు



మెరుగుపడిన పారిశుద్ధ్యం

సత్యాపురం (కలికిరి) : కలికిరి పంచాయతీలోని సత్యాపురం ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారి బురదమయంగా మారి పారిశుద్ధ్యం లోపించింది. రహదారిపై ఏర్పాటుచేసిన తాగునీటి కొళాయి నుంచి నిత్యం పైపులైన్ లీకేజీ కారణంగా రహదారిపైకి నీరు చేరి అధ్వానంగా మారింది. దారిలో రాకపోకలు సాగించే విద్యార్థులు, ప్రజలు ఇబ్బందిపడుతున్నారని స్థానికులు 'ఈనాడు' దృష్టికి తీసుకురావడంలో డిసెంబరు 8న పత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి తరుణాక్షరెడ్డి డిసెంబరు 12న సిబ్బందితో కొళాయికి మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టి పారిశుద్ధ్యం మెరుగుపర్చారు.

నాడు



నేడు



విద్యార్థులకు అభినందనలు

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే : భగవద్గీత పఠనంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్న స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు దీప్తి, హరితలను ఆ పాఠశాల ప్రిన్సిపల్ సరళ శనివారం అభినందించారు. గుర్రంకొండ మండల పరిధి చిట్టిబోయినపల్లె సత్యనారాయణస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు.

కైజాల్‌యాప్‌పై అవగాహన

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే : తెదేపా కార్యకర్తలందరు అంతర్జాలంపై అవగాహన పెంచుకోవాలని కైజాప్ యాప్ శిక్షకుడు ప్రదీప్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం కైజాల్‌యాప్‌పై తెదేపా కార్యకర్తలు, నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను సులువుగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని చెప్పారు. ప్రతిపల్లెలోను స్మార్ట్‌ఫోన్ ఉన్న పదిమంది తెదేపా కార్యకర్తలను ఎంపిక చేసుకోవాలని అన్నారు. వారి ఫోన్‌కు పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం వస్తుందని తెలిపారు.



హ్యాపీ న్యూఇయర్ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న కాకతీయ విద్యార్థులు



నృత్యం చేస్తున్న రవీంద్రభారతి చిన్నారులు

పాఠశాలల్లో ముందస్తు వేడుకలు

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్, న్యూస్‌టుడే : ఇక్కడి తిరుపతి మార్గంలోని కాకతీయ పాఠశాలలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకల్లో కాకతీయ విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సులోచన, పాఠశాల బాధ్యులు ఎ.భాస్కరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు పి.అక్బర్‌ఖాన్, సునూప, దివ్య, నళిని, నశ్రిన్, మహేశ్వరి, ఇందిర, లావణ్య పాల్గొన్నారు.

● మల్లెలగ్రౌండ్స్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి మాట్లాడుతూ కొత్త ఏడాదంతా పిల్లలు సంతోషంగా గడపాలని, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆశీర్వదించారు.

చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్, న్యూస్‌టుడే : చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వపథకాలు సద్వినియోగం చేసుకోవాలని చేనేత కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మల్లయ్య అన్నారు. శనివారం పీలేరులో జరిగిన ఆ సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేతలు విద్య, రాజకీయాల్లో రాణించేందుకు సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి ఏపీపీఎస్ పోటీ పరీక్షలకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నీలా పండరీనాథ్ మాట్లాడారు. సమావేశంలో చేనేత సంఘం నాయకులు భానుప్రకాష్, ఆకుల వాసు, కృష్ణయ్య, త్యాగరాజు, షణ్ముగం, రవీంద్ర పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాడండి

కలకడ, న్యూస్‌టుడే : ఆటో కార్మికులు తమ హక్కుల సాధనకు...సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మురళి పిలుపునిచ్చారు. కలకడలో శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలామంది చదువుకుని ఉద్యోగాలు రాకపోవడంతో జీవనోపాధి కోసం ఆటోలు నడుపుతున్నారని.. అధికారులు జరిమానాలు విధించరాదని తెలిపారు. ఎస్సై కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆటో నడుపుతున్న వారు డ్రైవర్ లైసెన్స్ తప్పకుండా కలిగివుండాలని, యూనిఫాం ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లరాదని, రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య, నియోజక వర్గ కార్యదర్శి చిన్నయల్లప్ప, తెదేపా నాయకుడు జిలానీ, ఆటో యూనియన్ నాయకులు జలాలుద్దీన్, శ్రీనివాసులు, మహబూబ్‌అలి, షాబత్, అన్వర్, న్యామత్, అస్రఫ్ పాల్గొన్నారు.

పీలేరు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సందర్భంగా ప్రశాంతంగా సంబరాలు చేసుకోవాలని, శృతిమించి వ్యవహరిస్తే కేసులు తప్పవని పీలేరు అర్బన్ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. శనివారం స్థానిక అర్బన్ సీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనాలు, కార్లలో అరుపులు, కేకలు వేస్తూ సంచరించవద్దని చెప్పారు. ఇప్పటికే పట్టణ పరిధిలోని ప్రధాన ఆలయాలు, కూడళ్ల వద్ద ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.



సీఐ వేణుగోపాల్

● నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు నిర్వహించుకోవచ్చని పీలేరు ఎక్సైజ్ సీఐ మురళీకిషోర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం దుకాణాల యజమానులు ఈ విషయాన్ని గుర్తించి నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవచ్చని సూచించారు. బెల్టు దుకాణాలను నిర్వహిస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఇటీవల గూడరేవుపల్లెకు చెందిన నారాయణ, భాస్కర్‌రెడ్డి బెల్టు దుకాణాలను నిర్వహిస్తుండగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి జైలుకు పంపామని సీఐ వివరించారు.

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి నిర్వహించుకునే సంబరాలు శ్రుతిమించితే చర్యలు తప్పవని ఎస్సై పురుషోత్తమరెడ్డి హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు ప్రజలకు ఇబ్బందికలిగే విధంగా ఉండరాదన్నారు. మద్యం తాగి అతివేగంగా వాహనాలు నడపడం, సైలెన్సర్ల గొట్టాలను తీసివేసి పెద్దగా శబ్దం చేస్తూ వీధుల్లో సంచరించడం వంటివి చేస్తే వాహనాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా సంబరాలు చేసుకోవాలన్నారు.

వాల్మీకిపురం : కొత్త సంవత్సరం ఉత్సవాల్లో యువత నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం తాగి యధేచ్ఛగా వ్యవహరించడం, మహిళలను వేధించడం, నివాస ప్రాంతాల్లో లౌడ్‌స్పీకర్లు పెట్టి నృత్యాలు చేయడం వంటి చర్యలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని హెచ్చరించారు.

కంభంవారిపల్లె : నూతన సంవత్సరం సందర్భంగా ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని ఎస్‌ఐ శివకుమార్ హెచ్చరించారు. జూదం, కోడిపందేల వంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు.

తక్కువ వ్యయంతో పాలిటన్నెల్స్ వసతి

సన్నకారు రైతులకు అవకాశం

ఇందిరమ్మ కాలనీ (పీలేరు ఆర్‌ఎస్‌మెయిన్) న్యూస్‌టుడే : ఉద్యానశాఖ ద్వారా పెద్దపెద్ద షెడ్లు వేసుకోలేని సన్నకారు రైతులకు తక్కువ వ్యయంతో పాలిటన్నెల్స్ మంజూరు చేస్తామని రాష్ట్ర పాలిహౌస్ విస్తరణ ప్రత్యేక అధికారి శరవణన్ అన్నారు. శనివారం పీలేరు మండల పరిధి కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఆదర్శ ఉద్యానరైతు వెంకట్రమణారెడ్డి వ్యవసాయక్షేత్రంలో అభ్యుదయ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటన్నెల్ 200 నుంచి 800 చ.మీటర్ల వరకు ఎవరి స్థాయిని బట్టి వారు వేసుకోవచ్చని తెలిపారు. ఒక చ.మీ.కు రూ.600 రూపాయల వరకు ఖర్చు అవుతుందని, ఇందులో రాష్ట్రప్రభుత్వం యాభై శాతం రాయితీ ఇస్తుందని, ఈ పాలిటన్నెల్ ద్వారా రైతులు నెలకు రూ.15 నుంచి రూ.20వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ఔత్సాహిక రైతులు రక్షిత వ్యవసాయం చేసేందుకు ముందుకు వస్తే శాఖాపరంగా అన్ని రకాల రాయితీలు త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. శాఖాపర సహాయ సహకారాలకు వాట్సాప్ ఇతర మాధ్యమాలను కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పీలేరు ఉద్యానశాఖ సహాయ సంచాలకురాలు సుభాషిణి మాట్లాడుతూ ఒక ఏడాది లోపే ఉద్యానపంటల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, మార్కెటింగ్ సౌకర్యాన్ని సులభతరం చేస్తామని తెలిపారు. పాలిహౌస్ రైతులు మాట్లాడుతూ పాలిహౌస్‌లలో పంటల నిర్వహణకు శాఖాపరంగా సుశిక్షితులైన ఉద్యాన అధికారిని నియమించాలని కోరారు. క్రిమిసంహారక మందులు, ఆర్గానిక్ వ్యవసాయంపై నియంత్రణ ఉన్న అధికారిని నియమిస్తే చీడపీడల నుంచి పంటలను తక్షణం రక్షించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుల సూచనలను ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి దృష్టికి తీసుకుపోతామని శరవణన్ అన్నారు. సమావేశంలో పులిచెర్ల, పీలేరు ఉద్యానశాఖ అధికారులు శివకుమారి, లక్ష్మీప్రసన్న, ఉద్యానశాఖ ఇంజినీరు వినోద్, ఆంధ్రాబ్యాంకు మేనేజరు రమేష్‌బాబు, పాలిహౌస్ అభ్యుదయ రైతులు సదాశివరెడ్డి, ధర్మానందరెడ్డి, గీతారాణి, గురునాథగుప్త తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానశాఖ అధికారి శరవణన్



అత్యాచారయత్నం నిందితునిపై కేసు

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : మండల పరిధి పల్లవోలు పంచాయతీ పల్లవోలు పడమర కాలనీకి చెందిన ఓ వివాహిత (29)పై అదే గ్రామానికి చెందిన ఎస్.రాజారెడ్డి (60) అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఎస్సై పురుషోత్తమరెడ్డి తెలిపారు. ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం ఇంటిలో ఒంటరిగా ఉన్న వివాహితపై నిందితుడు అఘాయిత్యానికి యత్నించినట్లు తెలిపారు. శనివారం బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ముస్లింలపై దాడులు తగదు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ముస్లింలపై జరుగుతున్న దాడులు ఆపాలని తెదేపా రాష్ట్ర మాజీ మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ ఖదీం, నాయక్‌వీధి మసీదు ముతవల్లీ అజీం అన్నారు. శనివారం ముస్లిం హక్కుల పోరాటసమితి, ముస్లిం యూత్ అసోసియేషన్, ముస్లిం సంఘాలు, మసీదు ముతవల్లీలు సంయుక్తంగా విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామున రాజమండ్రిలోని లాలాచెరువు నూరానీ మసీదులోకి గుర్తు తెలియని దుండగలు ప్రవేశించి మసీదు మౌజన్‌ను దారుణంగా హత్య చేసి, ఖురాన్‌ను పాక్షికంగా దగ్ధం చేసిన సంఘటనను వారు ముక్తకంఠంతో ఖండించారు. ఈ సమావేశంలో ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మసూద్, ముస్లిం యూత్ మండల అధ్యక్షులు సయ్యద్, ఎంహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖలందర్, ఆ సంఘం నాయకులు జమీర్, జావెద్, అల్తాఫ్, రహంతుల్లా, హారీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కలికిరి, న్యూస్‌టుడే : రాజమండ్రిలోని లాలాచెరువు నూరానీ మసీదులో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు మౌజన్‌ను దారుణంగా హత్యచేసిన దోషుల్ని కఠినంగా శిక్షించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మసూద్ డిమాండ్ చేశారు. శనివారం ఇక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో దాడులు పెరుగుతున్నాయని, ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా దుశ్చర్యలు జరగడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. కార్యక్రమంలో మతపెద్దలు ప్రముఖకవి వేంపల్లి అబ్దుల్‌ఖాదర్, ముస్లిం హక్కుల పోరాటసమితి జిల్లా కార్యదర్శి షేక్ ఖలందర్, సభ్యులు ఇనాయతుల్లా, ఫజులుల్లా, అమాన్, జమీర్, అబుబకర్ పాల్గొన్నారు.

మార్కెట్ సమస్యలపై వైకాపా ఆరా

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : వైకాపా రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి శనివారం కలికిరి వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలించారు. ఉదయం మార్కెట్‌కు చేరుకున్న ఆయన ఇక్కడి వసతులు, రైతుల సమస్యలపై ఆరా తీశారు. మార్కెట్లో నిర్వహిస్తున్న గొర్రెల సంతను పరిశీలించిన ఆయన వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, ఆదికేశవరెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలి

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలు పేదలకు అందేవిధంగా విధులు నిర్వహించాలని వెలుగు ఏపీయం అనూరాధ శనివారం అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న సాధికార మిత్ర సభ్యుల శిక్షణ కార్యక్రమం శనివారం నాటితో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించామని, వారు ప్రతి కుటంబం వద్దకు వెళ్లి, వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందజేయాలని సూచించారు. సాధికార మిత్ర సభ్యులు నిజాయితీగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు సమన్వయకర్తలు శ్రీనివాసులు, నరసింహులు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా 'జన్మభూమి'కి ఏర్పాట్లు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : జనవరి 2వతేదీ నుంచి 11 వరకు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్నిశాఖల అధికారులు కృషి చేయాలని పీలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఓంకార్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఈ పదిరోజుల్లో సెలవులు పెట్టకుండా ప్రజలకు జవాబుదారీగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయాలని సూచించారు. ఎంపీడీవో ధనలక్ష్మి, తహసీల్దార్ ప్రమీల, హౌసింగ్ ఏఈ సదాశివారెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

కలకడ : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొని వైద్యసేవలు అందించాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి లక్ష్మినారాయణ సూచించారు. శనివారం కలకడ పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గర్భిణుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్‌రాజు, సుబ్బరత్న పాల్గొన్నారు.



వాల్మీకిపురం సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఓంకార్

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్ : జన్మభూమి గ్రామసభల్లో ప్రతి మండల స్థాయి అధికారి విధిగా పాల్గొనాలని ఎంపీడీవో వసుంధర అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2వ తేదీ మేళ్లచెరువు, 3న అగ్రహారం, 4న ముడుపులవేముల, కావలిపల్లె, 5న రేగళ్లు, వేపులబైలు, 6న తలపుల, 7న జాండ్ల, గూడరేవుపల్లె, 8న బోడుమల్లువారిపల్లె, బాలంవారిపల్లె, 9న దొడ్డిపల్లె, 10న కాకులారంపల్లె, యర్రగుంటపల్లె 11న పీలేరులో గ్రామసభలు జరుగుతాయని చెప్పారు.

గుర్రంకొండ : జన్మభూమి మాఊరు గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ రామచంద్ర తెలిపారు. 2న తరిగొండ, రామాపురం, 3న శెట్టివారిపల్లె, టి.రాసుపల్లె, 4న అమిలేపల్లె, మర్రిమాకులపల్లె, 5న మర్రిపాడు, 6న సంగసముద్రం, ఖండ్రిగ, 7న సరిమడుగు, 8న టి.పసలవాండ్లపల్లె, 9న చెర్లోపల్లె, ఎల్లుట్ల, 10న నడిమిఖండ్రిక, 11న గుర్రంకొండలో గ్రామ పంచాయతీ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తామని తెలిపారు.



పీలేరు

షకూర్:	ఎంసీఏ
అజంతా:	ఒక్క క్షణం
ఎస్వీమహల్:	హలో
ఎస్వీడీలక్స్:	టూ కంట్రీస్

కలికిరి

విష్ణు:	టూ కంట్రీస్
ప్రసాద్:	ఎంసీఏ

మదనపల్లె

ఎఎస్ఆర్:	ఎంసీఏ
సిద్ధార్థ:	హలో
శ్రీకృష్ణా:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్ధార్థ:	టైగర్ జిందగి హై
ఎంఎస్ఆర్:	ప్రాజెక్ట్ 2
రవి:	ఎంసీఏ



పుంగనూరు

అన్ని మండలాల్లో నేడు విద్యుత్తు బిల్లులు వసూలు

మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : డివిజన్‌లోని తంబళ్లపల్లె, పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల పరిధిలో గల అన్ని మండలాల్లో విద్యుత్తు బిల్లులను ఈ నెల 31న ఆదివారం కూడా వసూలు చేస్తామని స్థానిక ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. వినియోగదారులు ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు బకాయిలను చెల్లించి ట్రాన్స్‌కోకు సహకరించాలని కోరారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం

కందూరు (సోమల), న్యూస్‌టుడే : విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని ఎంఈవో బాలాజీనాయక్ పేర్కొన్నారు. మండలంలోని కందూరు ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులకు, తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ, సీఆర్పీ సురేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు


సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్సుపర్సన్ రామయ్య

పుంగనూరు, న్యూస్‌టుడే : రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి, మంచి దిగుబడులు సాధించడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సహాయ సంచాలకులు రామయ్య అన్నారు. శనివారం స్థానిక ఉద్యానశాఖ కార్యాలయంలో మామిడి, కూరగాయల సాగుపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిష్యూకల్చర్, బిందు సేద్యం, మల్చింగ్ వంటి సాగుపద్ధతులతో పాటు మామిడి పూత రావడానికి, తెగుళ్ల నివారణ, పిందెలు నిలవడానికి యాజమాన్య పద్ధతులను వివరించారు. సమావేశంలో స్థానిక ఉద్యానశాఖాధికారి కోటేశ్వరరావు, ఏపీఈవోలు సుబ్రమణ్యం, శ్రీనివాసులు, బత్తెమ్మ, వాణి, స్వప్న పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి రెడ్డెప్ప

మహాసంకల్ప పాదయాత్రను జయప్రదం చేద్దాం

పుంగనూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి మహాసంకల్ప పాదయాత్రను పుంగనూరు నియోజకవర్గంలో జయప్రదం చేద్దామని రాష్ట్ర వైకాపా కార్యదర్శి ఎన్.రెడ్డెప్ప పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పురపాలక ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో నిర్వహించిన వైకాపా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తంబళ్లపల్లె నియోజకవర్గంలో పాదయాత్ర సాగుతున్నదని జనవరి 4న నియోజకవర్గంలోని పాలమందకు పాదయాత్ర చేరుకుంటుందన్నారు. 6న సదుంలో, 7న కల్లూరులో నిర్వహించే బహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, నేతలు ఫక్రుద్దీన్ షరీఫ్, అమరేంద్ర, మురగప్ప, ఇఫ్తికర్ అహ్మద్, కొన్నిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.


విద్యార్థినులకు జేఐహెచ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందిస్తున్న ఎంఈవో లీలారాణి

ఉన్నత విద్య చదివించండి

పుంగనూరు, న్యూస్‌టుడే : ముస్లిం విద్యార్థినులు ఉన్నత చదువులు చదవాలని ఎంఈవో లీలారాణి కోరారు. శనివారం స్థానిక ఫల్లాహ్ పాఠశాలలో జమాతే ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థికసాయం, జీవనోపాధి పొందడానికి పేద మహిళకు పిండిమిషన్ యంత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల్లో 10 శాతం మంది విద్యార్థినులే పదోతరగతి పైన చదవడానికి వెళ్తున్నారన్నారు. మంచి ర్యాంకులు తెచ్చే విద్యార్థినులు సైతం ఆర్థికంగా చదువుకు స్వస్తి చెబుతున్నారని పేర్కొన్నారు. జేఐహెచ్ మహిళా విభాగం అధ్యక్షురాలు షాహీనా మాట్లాడుతూ విద్యార్థినులకు వారి, వారి తరగతిని బట్టి రూ.1000 నుంచి రూ.3వేల వరకు ఆర్థికసాయం చేశామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఇస్మాతున్నీషా, బ్రహ్మకుమారి సభ్యురాలు అరుణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న మేకల చిన్నేపల్లె బాలికలు

కూలీ బిడ్డలు.. క్రీడారాణులు

- రాష్ట్రస్థాయిలో రాణింపు
- మేకలచిన్నేపల్లె విద్యార్థినుల ప్రతిభ

వారంతా మారుమూల ప్రాంతాలకు చెందిన బాలికలే. తల్లిదండ్రులు దగ్గరే ఉంటూ నిరంతరం తమను చదివించడానికి వారు పడే కష్టాలను గుర్తించి ఆ కష్టాలకు తగ్గ ఫలితాలను సాధించాలనే తపన వారిది. చదువుతో పాటు సమయం దొరికినప్పుడు క్రీడల్లో సాధన చేస్తూ అదనపు అర్హత సాధించడానికి కృషి చేస్తున్నారు. ఇందుకు వ్యాయామ ఉపాధ్యాయురాలు చూపే శ్రద్ధ తోడైంది. దాతలు క్రీడాదుస్తులు అందించే చూసిన ప్రోత్సాహం వారిలో మరింత కసిని పెంచింది. దీంతో ఇటీవల జరిగిన పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయిల్లో సత్తా చాటి తమ ప్రతిభను నిరూపించుకున్నారు. వారే చౌడేపల్లె మండలంలోని మేకలచిన్నేపల్లె బాలికలు.

చౌడేపల్లె (శెట్టిపేట), న్యూస్‌టుడే : మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల అటవీ ప్రాంతానికి సమీపంలోని మారుమూల ప్రాంతం. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు క్రీడల్లో రాణిస్తూ మండలంలోనే కాదు.. జిల్లాలోనే వారు చదువుకుంటున్న బడి ప్రాధాన్యతను నిలుపుతున్నారు. బాలికల తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు వారిలో పట్టుదల తెప్పించాయి. ప్రభావతి, వందన, రూప, వినిత పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల సూచనలు పాటించి కబడ్డీ, ఖోఖో పోటీల్లో రాణించారు.

◆ మండలంలోని పందిళ్లపల్లె పంచాయతీ ముదిరెడ్డిపల్లెకు చెందిన ప్రభావతి తల్లిదండ్రులు నిరుపేదలు. అమ్మ మంజుల కాలానుగుణంగా లభించే పండ్లు సేకరించి పల్లెల్లో తిరిగి అమ్మగా వచ్చిన సొమ్ముతోను, కూలి డబ్బులతోను ముగ్గురు పిల్లలను చదవిస్తున్న భర్త రెడ్డెప్పరెడ్డికి తోడుగా నిలిచింది. వీరి కష్టాలను గుర్తించిన మేకలచిన్నేపల్లె పదోతరగతి చదువుతున్న ప్రభావతి చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించింది. అదనపు అర్హతల వల్ల మంచి అవకాశాలు పొందవచ్చని భావించి క్రీడల్లో శిక్షణ తీసుకుంది. చిత్తూరులో ఇటీవల జరిగిన కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్స్ బాలికల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. చిత్తూరు జిల్లా జట్టు తరఫున ప్రకాశం జిల్లా పెద్దపావనిలో జరిగిన రాష్ట్రస్థాయిలో పోటీల్లో తలపడి అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంది. అనంతపురం జిల్లా కదిరిలో మహిళావిభాగం తరఫున జరిగిన పోటీల్లోనూ ప్రతిభ చూపింది. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన 200 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానం, 400 మీటర్ల పరుగుపోటీలో తృతీయస్థానం కైవశం చేసుకుని ప్రతిభ కనపరిచింది.


ప్రభావతి

◆ మండలంలోని పందిళ్లపల్లెకు పంచాయతీ ముదిరెడ్డిపల్లెకు చెందిన రాధ కుమార్తె వందన. రైతు కుటుంబానికి చెందిన ఈ బాలికకు చిన్నతనం నుంచి ఆటలంటే మక్కువ. మేకలచిన్నేపల్లె జడ్పీ ఉన్నతపాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలు పాటించి కబడ్డీ ఆడటంలో దిట్ట. ఇటీవల రాష్ట్రస్థాయిలో అండర్-14 విభాగంలో జరిగిన చంద్రగిరిలో జరిగిన పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి ప్రతిభ చూపించింది. గత సంవత్సరం జూనియర్ విభాగంలో జోనల్ స్థాయిలో పాఠశాల జట్టును విజయపథంలో నడిపించడంలో కీలకపాత్ర పోషించింది.


వందన

◆ మేకలచిన్నేపల్లె ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న రూప పేదరికాన్ని జయించి క్రీడారంగంలో మెరుస్తోంది. శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లెకు చెందిన రమేష్, మంజుల కూలీ కుటుంబానికి చెందినవారు. వీరి కుమార్తె రూప చదువుతో పాటు క్రీడారంగంలోనూ కృషిచేసి కబడ్డీలో రాణిస్తోంది.


రూప

◆ మేకలచిన్నేపల్లె అంగన్‌వాడీ కార్యకర్త మునీశ్వరి కుమార్తె వినిత. తొమ్మిదో తరగతి చదువుచున్న ఈ బాలిక కబడ్డీలో రాణిస్తూ ఇటీవల చంద్రగిరిలో జరిగిన రాష్ట్రస్థాయిలో పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు తరఫున తలపడింది. జాతీయస్థాయిలో క్రీడా పోటీలకు ఎంపికై భవిష్యత్తులో పోలీసు, రైల్వేశాఖల్లో ఉద్యోగాలు సాధిస్తానని అభిప్రాయం వ్యక్తం చేసింది.


వినిత

జన్మభూమిలో అధికారుల పాత్ర కీలకం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే : మండలంలో 2వ తేదీ నుంచి 11 వరకు జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో అధికారుల పాత్ర కీలకమని ఎంపీడీవో ఉమాలక్ష్మి అన్నారు. జన్మభూమి జరగనున్న గ్రామాలలో ఎక్కడా మరుగుదొడ్డ బిల్లులు అందలేదనే సమస్య రాకూడదని జిల్లా పాలనాధికారి ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల ఖాతాలకు వెంటనే బిల్లులు జమ చేయించాలని అన్నారు. ఇప్పటికే చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టేలా చూడాలని, మొదటి, రెండోవిడత బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన్మభూమి ముగింపు లోపు కనీసం నాలుగు పంచాయతీలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించాలన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సదుం : మండలంలో 2 నుంచి జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దేవేంద్రబాబు తెలిపారు. 2న తిమ్మానాయనపల్లె, అమ్మగారిపల్లె పంచాయతీలు, 3న జోగివారిపల్లె, చెరుకువారిపల్లె, 4న గొంగివారిపల్లె, 5న 79-ఏపిం తమకులపల్లె, పాలమంద, 6న యర్రాతివారిపల్లె, 7న చింతలవారిపల్లె, ఊటుపల్లె, 5న కంభంవారిపల్లె, రెడ్డివారిపల్లె, 9న తాటిగుంటపాళెం, నడిగడ్డ, 10న బూరగమంద, 11న సదుం పంచాయతీల్లో గ్రామసభలు ఉంటాయన్నారు.


రొంపిచెర్ల సమావేశంలో మట్లాడుతున్న ఎంపీడీవో ఉమాలక్ష్మి

చౌడేపల్లె : అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణల్లో పెరటి కూరగాయల సాగును పెంపొందించాలని ఎంపీడీవో శంకరయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జన్మభూమి గ్రామసభలకు అన్నిశాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించి ప్రగతి వివరాలు తీసుకుని రావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు భాగ్యలత, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.


శైలకుమార్


వేదవ్యాస రంగభట్టర్


సప్తగిరి

స్వచ్ఛ పుంగనూరు ప్రచార రాయబారులు

పుంగనూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా పుంగనూరు పురపాలకకు ప్రచార రాయబారులుగా సేవలు అందించడానికి తిరుపతికి చెందిన రచయిత డా.శైలకుమార్, రచయిత, గాయకుడు వేదవ్యాస రంగభట్టర్, సినీనటుడు సప్తగిరి అంగీకరించారని పురపాలక కమిషనరు లోకేశ్వరవర్మ తెలిపారు. స్వచ్ఛ పుంగనూరు స్వచ్ఛసర్వేక్షణ్ పోటీల్లో తగిన గుర్తింపు పొందడానికి ప్రచార రాయబారులను ఏర్పాటు చేయాలని జిల్లా పాలనాధికారి సూచించిన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రజలు పాటించాల్సిన విధానాలపై ఈ ప్రముఖ వ్యక్తులు పాటలు, గేయాలు, సదస్సుల ద్వారా ప్రచారం చేస్తారన్నారు.

ప్రజలకు ప్రభుతానికి వారధులు సాధికార మిత్రలు

పుంగనూరు, న్యూస్‌టుడే : సమాజంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి సాధికార మిత్రలు అధికారులు, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయాలని వెలుగు ఏపీఎం హరికృష్ణారెడ్డి కోరారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సాధికార మిత్రలకు నిర్వహించిన శిక్షణ తరగతుల సమావేశంలో మాట్లాడారు. సమాజ సాధికారత సాధించడానికి ఈ సాధికార మిత్రలు స్వయం సహాయక సంఘాల పటిష్ఠతకు కృషిచేస్తూ ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలన్నారు. మండల పరిధిలోని 42 శాఖల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ వాణిశ్రీ, సీసీలు మునిరత్న, గంగోజి, హేమలత, సుగుణ, సీఆర్పీలు, మండల సమాఖ్య లీడర్లు పాల్గొన్నారు.

సోమల : కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య, శిశుసంక్షేమ పథకాలను వెలుగు సాధికార మిత్రలు తెలియజేయాలని ఆరోగ్యవైద్యాధికారి మహమ్మద్‌రఫీ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం పలు పంచాయతీల పరిధిలో ఎంపిక చేసిన సాధికార మిత్రలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధికార మిత్రలు గర్భిణులకు కల్పిస్తున్న వైద్య ఆరోగ్యసేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. తర్వాత ఏపీఎం రమేష్, సీఆర్పీలు శోభారాణి, కావ్య, కవిత, సీసీఓ రామచంద్ర, నాగరాజ మాట్లాడారు. సీహెచ్ఓ రవిచంద్రన్, పాల్గొన్నారు.


పుంగనూరు సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం హరికృష్ణారెడ్డి

పుంగనూరు

పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే : పలు పాఠశాలల్లో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. పాఠశాలలకు ఆదివారం, సోమవారం సెలవు ప్రకటించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం కేకులు కోసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. రొంపిచెర్ల క్రాస్‌లోని పీపుల్‌సాఫ్ట్ పాఠశాల, రొంపిచెర్లలోని తెలుగుపాఠశాల, పెద్దమల్లెల పాఠశాల, గానుగచింత పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ముందస్తు వేడుకలు చేసుకున్నారు.

గరుడ వాహనంపై ఊరేగింపు



చౌడేపల్లెలో గరుడ వాహనంపై ఊరేగుతున్న వేణుగోపాలస్వామి



ఆవులపల్లెలో ప్రత్యేక అలంకరణలో ...



బూరగమందలో ఊరేగుతున్న స్వామివారు

చౌడేపల్లె, న్యూస్‌టుడే : స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో వెలసిన రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి శనివారం గరుడ వాహనంపై ఊరేగారు. ముందుగా స్వామివారికి తెల్లవారుజామున సుప్రభాతసేవ, అభిషేక మహోత్సవాలు నిర్వహించారు. నైవేద్య ప్రసాదాలు సమర్పించారు. అనంతరం బలిజసేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారిని వాహనమూర్తులుగా అలంకరించారు. హరేరామ హరేకృష్ణ ఆలపించిన స్వామినామాలతో పురవీధులు మార్మోగాయి. మంగళవాయిద్యాల మధ్య స్వామివారు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. బలిజసేవాసంఘం, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు వెంకటరత్నంనాయుడు, కడియాల శ్రీధర్‌బాబు, రంగబాబు, శ్రీరామ హరుణ్‌లు భక్తులకు ప్రసాదాలు అందించారు.

మిట్టపల్లె (సోమల) : మండలంలోని ఆవులపల్లెలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి ఆలయంలో మనంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ చేశారు. రాత్రి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అలాగే మిట్టపల్లె, నంజంపేట, కమ్మపల్లె, సూరయ్యగారిపల్లె, చింతలవారిపల్లె, మిట్టపల్లె, బురుజుపల్లెలోని శ్రీవారి ఆలయాల్లోను, దేవలకుప్పంలోని శనేశ్వరుని ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

బూరగమంద (సదుం) : మండలంలోని బూరగమంద గ్రామంలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. అంతకుమునుపు ఆలయంలో స్వామివారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త వెంకటరెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.



తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పీఎఫ్ఐ నేతలు

నిందితులను అరెస్టు చేయాలి

పుంగనూరు, న్యూస్‌టుడే : రాజమండ్రిలోని లాలాచెర్వు నూరాని మసీదులో మౌజాన్ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా డివిజన్ అధ్యక్షుడు ఫయాజ్ కోరారు. శనివారం తహసీల్దారు కార్యాలయం ఎదుట పీఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ప్రాంతాల తరహాలో హత్యలు, దాడులు ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రారంభం కావడం ప్రమాదకరమన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. అధికార ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ ధర్నాలో నేతలు జహూర్ బాషా, అతిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దారు మాధవరాజుకు వినతిపత్రం అందించారు.

భూసమస్యలను వెంటనే పరిష్కరించాలి

వెంకటదాసరిపల్లె (కల్లూరు), న్యూస్‌టుడే : తమ గ్రామంలో నెలకొన్న భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని వెంకటదాసరిపల్లె పంచాయతీ మచ్చా ఎస్సీకాలనీ గ్రామస్థులు ఎంపీపీ మురళీధర్, డీటీ రహంతుల్లాను కోరారు. శనివారం మచ్చా ఎస్సీకాలనీలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీటీ రహంతుల్లా మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములను చదును చేసుకుని వ్యవసాయం చేసుకునే రైతులకు భూసమస్యలు ఎదురైతే తమ దృష్టికి తేవాలని, దస్త్రాలను పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. తరువాత పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ పలు సమస్యలను ప్రస్తావించారు. ఎస్సై విశ్వనాథనాయుడు మాట్లాడుతూ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, సర్పంచి సిద్దయ్య, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గుణశేఖర్, మండల ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు క్రాంతికుమార్, మునిరత్నం పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

103ఇ.రామిరెడ్డిగారిపల్లె (కల్లూరు), న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని పాకాల జ్యుడీషియల్ కోర్టు న్యాయవాది దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జ్యోతినగర్, 102ఇ.రామిరెడ్డిగారిపల్లె, పులిచెర్లలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య సఖ్యత కుదరక పోతే భార్యకు భరణం చెల్లించక తప్పదన్నారు. భూసమస్యల చట్టాల గురించి సమావేశంలో వివరించారు. తరువాత ప్రముఖ న్యాయవాది గౌరీశంకర్ మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం గురించి ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, చట్టం ద్వారా ప్రభుత్వ శాఖల్లో ఏ సమాచారం అయినా నెలరోజుల్లో పొందాలని లేకపోతే కోర్టును ఆశ్రయించ వచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీధర్, తహసీల్దారు లక్ష్మీనరసయ్య, కల్లూరు ఎస్సై విశ్వనాథనాయుడు, ఎంపీడీవో సౌభాగ్యం, సర్పంచులు వెంకటాచలం, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.



చౌడేపల్లె సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి భారతి

దిగువపల్లె (చౌడేపల్లె) : గ్రామీణ ప్రజలందరికీ చట్టాలపై అవగాహన అవసరమని పుంగనూరు సీనియర్ సివిల్‌జడ్జి భారతి పేర్కొన్నారు. మండలంలోని దిగువపల్లె పంచాయతీ కార్యాలయంలో న్యాయమూర్తి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న సమాజంలో ఎప్పటికప్పుడు చట్టాలు, నిబంధనలు తెలుసుకోవాలని సూచించారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, ఎస్సై శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఆజాద్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత




మాట్లాడుతున్న తహసీల్దారు మాధవరాజు

పుంగనూరు, న్యూస్‌టుడే : మండలం, పట్టణంలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తహసీల్దారు మాధవరాజు కోరారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సదుద్దేశంతో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశానికి సార్థకత ఉండేలా ఎస్సీ, ఎస్టీల సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్నామన్నారు. మండలస్థాయి అధికారులు సమస్యలపై పూర్తిస్థాయిలో క్షేత్రపరిశీలన జరపాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు, ఎస్సై అరుణ్‌కుమార్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శ్రేయస్సుకు పోరాడేది యూటీఎఫ్

సోమల, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడేది యూటీఎఫ్ సంఘమని రాష్ట్ర కౌన్సిలర్ రామచంద్రయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మీపతి, జీసీకే ప్రసాద్ పేర్కొన్నారు. సోమలలో శనివారం యూటీఎఫ్ సమావేశం జరిగింది. తర్వాత ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో బాలాజీనాయక్, యూటీఎఫ్ నేతలు నూతన సంవత్సర కాలమాన పట్టికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకట్రమణారెడ్డి, పార్థసారథి, సహదేవ, రమణయ్య, రాజశేఖర్, చెన్నకేశవులు, లక్ష్మీనారాయణ, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు

గోకుల్:	హలో
ఎంఎస్ఆర్:	ఒక్క క్షణం
తాజ్‌మహల్:	ఎంసీఏ
వెంకటేశ్వర:	2 కంట్రీస్

మదనపల్లె

ఎంఎస్ఆర్:	ఎంసీఏ
సిద్ధార్థ:	హలో
శ్రీకృష్ణ:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్ధార్థ :	టైగర్ జిందగీ హై
ఎంఎస్ఆర్:	ప్రాజెక్ట్ 2
రవి:	ఎంసీఏ



రైతులను సన్మానించిన రామనాథానాయుడు తదితరులు

రైతుల సహకారం మరువలేనిది

రాయవారిపల్లె (కల్లూరు), న్యూస్‌టుడే : రాయవారిపల్లె నుంచి డీపీరోడ్డు పదిపుట్లబైలు వయా గొట్టిపాటివారిపల్లె, మద్యావారిపల్లె, గెలసంవారిపల్లె తారురోడ్డు నిర్మాణానికి రూ.కోటి 20లక్షలు మంజూరైందని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న 21 మంది రైతులు తమ పొలాలను స్వచ్ఛందంగా ఇచ్చేందుకు చూపిన సహకారం మరువలేనిదని జిల్లా తెదేపా నాయకులు రామనాథానాయుడు, పాకాల వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు కొనియాడారు. శనివారం మద్యావారిపల్లెలో జరిగిన సమావేశంలో తారురోడ్డు కోసం భూములను ఇచ్చిన మద్యావారిపల్లె, గొట్టిపాటివారిపల్లె, గెలసంవారిపల్లెకు చెందిన రైతులను వారు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి జయసుధ, మాజీ సర్పంచి మోహన్‌నాయుడు, స్థానిక తెదేపా నాయకులు చిన్నబ్బనాయుడు, నాగరాజనాయుడు మాట్లాడుతూ తారురోడ్డు నిర్మాణానికి అహర్నిశలు శ్రమించిన తెదేపా నాయకుడు రామనాథంనాయుడు కృషి ఎంతో ఉందన్నారు. తరువాత వారు రామనాథంనాయుడు, శ్రీనివాసులునాయుడు, మండల తెదేపా నాయకులు సుబ్రమణ్యంనాయుడును సమావేశంలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చంద్రమ్మ, ఆ పార్టీ నాయకులు గోపీనాయుడు, భాస్కర్‌నాయుడు, రామకృష్ణమనాయుడు, మహమ్మదాలి, అన్వర్, నూరుబాషా తదితరులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్టుకు డిమాండ్

కల్లూరు, న్యూస్‌టుడే : రాజమండ్రి లాల్‌చెరువులోని నూరాని మసీదు మౌజన్‌ను శుక్రవారం హత్యచేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పులిచెర్ల మండల ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బారేషావలి, ఉపాధ్యక్షుడు అల్తాఫ్ డిమాండ్ చేశారు. శనివారం వారు కల్లూరులో మాట్లాడుతూ మౌజన్‌ను కిరాతకంగా హత్య చేయడంతో పాటు ఖురాన్‌ను తగులబెట్టి ప్రజాస్వామానికి విరుద్ధంగా ముస్లిం మనోభావాలను దెబ్బతియ్యడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో ఆరీఫ్, మోసిన్, హెచ్.ఎస్.అబ్దుల్లా, బారేషావలి, షమీవుల్లా పాల్గొన్నారు.

పూతలపట్టు

యాదమరి ఎస్సైగా మనోహర్



యాదమరి, న్యూస్‌టుడే: యాదమరి మండల ఎస్సైగా మనోహర్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. యాదమరిలో పనిచేస్తున్న ఆర్.రఘుప తిని వీఆర్‌కు పంపారు. ఖాళీగా ఉన్న ఎస్సై పోస్టుకు పలమనేరు అర్బన్ ఎస్సైగా పనిచేస్తున్న బి.మనోహర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అర్ధగిరిలో ఈనాడు: తవణంపల్లి; ఉదయం:5.00-5.30 - సుప్రభాత సేవ, అలంకారం;5.30-7.00 - దర్శనం;7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం;9.00-10.00 - అభిషేకం;10.00-11.30 - దర్శనం;11.30-12.00 - ఆకుపూజ;**మధ్యాహ్నం:** 12.00-12.30 - వడమాలసేవ, నైవేద్యం;12.30-1.15 - దర్శనం;1.15-1.45 - విరామం;1.45-3.30 - దర్శనం;3.30-4.00 -సహస్రనామార్చన;**సాయంత్రం:**4.00-5.00 - దర్శనం;5.00-5.30 - ఆకుపూజ;5.30-7.00 - దర్శనం;**రాత్రి:**7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం.

- న్యూస్‌టుడే, తవణంపల్లె



కాణిపాకం వినాయకుడిని దర్శించుకు వస్తున్న కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వీరప్ప, జస్టిస్ బుద్ధపోల్, కుటుంబ సభ్యులు

వినాయకుడి సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని శనివారం ఉదయం కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వీరప్ప, జస్టిస్ బుద్ధ హాల్ ఆర్‌బీ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఈవో పెనుమాక పూర్ణచంద్ర రావు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం న్యాయమూర్తులు, కుటుంబ సభ్యులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. మూషికమండపంలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ప్రాంగణంలోని వీరాంజనేయస్వామి, నవగ్రహాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. న్యాయమూర్తుల వెంట ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్ రమేష్, చిత్తూరు న్యాయస్థాన సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి యుగంధర్

26న ఓడీఎఫ్‌గా ప్రకటించాలి

పూతలపట్టు, న్యూస్‌టుడే: పూతలపట్టు మండలాన్ని జనవరి 26న గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓడీఎఫ్ మండలంగా ప్రకటించాలని పూతలపట్టు నియోజకవర్గం ప్రత్యేకాధికారి యుగంధర్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, డ్వాక్రా సంఘాల లీడర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పూతలపట్టు మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు మరింత వేగవంతం కావాలన్నారు. ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి ఉండటమే లక్ష్యం అన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మరుగుదొడ్డి లేని మహిళలకు డ్వాక్రా సంఘంలో ఉండే అర్హత కూడా లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అందవన్నారు. 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అధికారులను కోరారు. ఎంపీడీవో శ్రీదేవి, ఏపీఎం సింగన్న తదితరులు పాల్గొన్నారు.

రికార్డులన్నీ సక్రమంగా ఉండాలి

తవణంపల్లె, న్యూస్‌టుడే: వాహనాలకు సంబంధించిన రికార్డులన్నీ కలిగి ఉండాలి. లేకుంటే జరిమానా విధిస్తామని ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. అరగొండ-చిత్తూరు ప్రధాన రహదారిలో యూబీ పల్లె మలుపు వద్ద శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేశారు. ఆర్‌సీ, పొల్యూషన్, బీమా మొదలైన రికార్డులు పరిశీలించారు. ఇవి సరిగా లేనివారికి జరిమానా విధించారు.



వాహనాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలిస్తున్న ఎస్సై ఉమామహేశ్వరరావు

మరుమల్లె.. ముద్దులొలికే ముల్లె..

మా ఎగువ తవణంపల్లె!

ముసిముసి నవ్వుల పల్లె..
ముద్దులొలికే ముల్లె..
మురిపించే.. మై మరిపించే
కృషి కురిపించే.. మరుమల్లె
ప్రగతి.. ఎల్లలెరుగని పల్లె
చూడచక్కని జాబిల్లి..
సుక్కల్లో సందమామ..
లెక్కల్లో.. అదిరే లేమ..
ఆన్‌లైన్‌లో అగ్రతాంబూలం
సమస్యలపై ఉగ్రప్రతాపం!
అభివృద్ధికే అందలం..
ఆ పల్లే.. మా ఎగువ తవణంపల్లె!

- న్యూస్‌టుడే, తవణంపల్లె

ఎగువ తవణంపల్లె పంచాయతీ అభివృద్ధి, రికార్డులు ఆన్‌లైన్ చేయడం, నిధుల సద్వినియోగం చేసుకోవడంలో జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. ఎగువ తవణంపల్లె పంచాయతీ పరిధిలో ఎగువ తవణంపల్లె, దళితవాడ, మిట్టపల్లె, ఎస్టీకాలనీ, గోనెపల్లి, కొత్తగోనెపల్లి, కొండకింద కనికాపురం గ్రామాలున్నాయి. పంచాయతీ పరిధిలో సుమారుగా 382 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. మొత్తం సుమారుగా 1,467 మంది జనాభా ఉన్నారు.

పురోగతివైపు పరుగులు..

ఎగువ తవణంపల్లె పంచాయతీ అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది. పంచాయతీలో జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 412 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. సుమారు 30 మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్నారు. 25 డ్వాక్రా మహిళా సంఘాలు ఉండగా వీటిలో 378 మంది సభ్యులుగా ఉన్నారు. పంచాయతీ పరిధిలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. వందశాతం అక్షరాస్యత నమోదైంది. మౌలిక వసతులు బాగున్నాయి. పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంది. పంచాయతీలో దాదాపు అన్ని వీధుల్లో వీధి దీపాలు ఉన్నాయి. ప్రభుత్వ సాయంతో బీఆర్‌జీఎఫ్, జడ్పీటీఎఫ్‌సీ, ఎన్ఆర్‌డీడబ్ల్యూపీ, ఎన్ఆర్ఈజీఎస్ కింద పలు రకాలుగా నిధులు విడుదల చేసుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేశారు. శ్మశాన వాటికను అభివృద్ధి చేసుకున్నారు. సుమారు రూ.20 లక్షల నిధులతో సీసీ రహదారులు నిర్మించారు.



మిట్టపల్లెలో నిర్మించిన మరుగుదొడ్లు



ఎగువ తవణంపల్లె ఎస్సీవాడలో నిర్మితమవుతున్న సీసీ రహదారులు

గ్రామసభలకు ప్రాధాన్యం

పంచాయతీలో ఏడాదికి నాలుగు గ్రామసభలను నిర్వహిస్తారు. జనవరి, ఏప్రిల్, ఆగస్టు, అక్టోబరులో జరిపి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రధానంగాఅధికారులు, పాలకులు ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నారు. జన్మభూమి, దీపం పథకం, పింఛన్లకు సంబంధించి ఈ విధంగా అనేక రకాలుగా గ్రామసభలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

రికార్డులన్నీ ఆన్‌లైన్‌లోనే..

పంచాయతీకి సంబంధించిన రికార్డులన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరచడం ఇక్కడ ప్రత్యేకత. జనన, మరణ ధ్రువీకరణ విషయాలు, పంచాయతీ ముందస్తు ప్రణాళికలు, నగదు వివరాలు, పారిశుద్ధ్య పనులు, గ్రామసభ, ఆడిట్, స్వచ్ఛతే సేవ ఇలా సమస్త వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం



పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రధానంగా గ్రామసభల ద్వారా ప్రజాసమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పథకాలను జనాలకు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందిస్తున్నాం. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు పోరాడుతున్నాం.

- జీవరత్నంరెడ్డి, సర్పంచి

అందరికీ ఆదర్శం



ఎగువ తవణంపల్లె పంచాయతీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది మిగిలిన పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తోంది. పంచాయతీకి జాతీయస్థాయిలో గుర్తింపు రావడం మండలానికే గర్వంగా ఉంది. అధికారులు పనిచేయడానికి మరింత శ్రద్ధగా ఉంటుంది. ఎగువ తవణంపల్లె పంచాయతీకి దక్కిన అరుదైన గుర్తింపుతో మిగిలిన పంచాయతీల్లోని అధికారులు ఆసక్తితో పనిచేస్తారు. పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ రికార్డులు ఆన్‌లైన్ చేయడంపై పదే పదే సలహాలు, సూచనలందిస్తున్నాం.

- రవికుమార్, ఎంపీడీవో

కృషి చేస్తున్నాం..



పంచాయతీకి చెందిన రికార్డులన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తాం. అభివృద్ధికి కృషి చేస్తున్నాం. అన్ని విధాలా నిధులు రాబట్టి పంచాయతీ అభివృద్ధికి పనులు చేయించుకుంటున్నారు. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి గట్టిగా ప్రయత్నిస్తున్నాం. పారిశుద్ధ్య పరిరక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

- సుందరేశన్, పంచాయతీ కార్యదర్శి

వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

పూతలపట్టు, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల నుంచి వారపు సంతగేటుకు వచ్చేవ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని తెదేపా నియోజకవర్గం బాధ్యురాలు లలితకుమారి అన్నారు. మండలకేంద్రంలో జరుగుతున్న వారపు సంతగేటు పనులను ఆమె శనివారం పరిశీలించారు. అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఆమె మాట్లాడుతూ నీటి వసతులు, మరుగుదొడ్లు వ్యాపారులకు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలు తిరిగే చోట సిమెంటు రోడ్లు ఏర్పాటుచేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. ఆమెతోపాటు నాయకులు యువరాజులనాయుడు, చంద్రమౌళి, దొరబాబు, కాంతారావు, ఇంద్రసేననాయుడు ఉన్నారు.



వారపు సంతగేటు పరిశీలిస్తున్న లలితకుమారి



కేక్ కోస్తున్న ఉత్తమ విద్యార్థులు

ఉత్తమ విద్యార్థులకు సత్కారం

పూతలపట్టు, న్యూస్‌టుడే: ఈ విద్యాసంవత్సరంలో పాఠశాల పునఃప్రారంభం అయినప్పటి నుంచి జనవరి వరకు పాఠశాలకు సెలవు పెట్టకుండా హాజరైన విద్యార్థులను ఉపాధ్యాయులు సత్కరించారు. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థులతో కేక్ కోయించారు. స్థానిక మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దామోదరనాయుడు మాట్లాడుతూ జూన్ నుంచి జనవరి వరకు 144 రోజులు పాఠశాల పనిచేయగా ఇందులో 11మంది విద్యార్థులు సెలవు పెట్టకుండా హాజరయ్యారని తెలిపారు. పాఠశాలకు విధిగా హాజరయ్యే విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటారని అన్నారు. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను సత్కరించడం సంతోషదాయకమన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

పీడీవీ కండిగ (బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎంపీపీ సుచిత్ర చెప్పారు. మండలంలోని పీడీవీ కండిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆ గ్రామానికి చెందిన దుర్గ జయంతిని పురస్కరించుకొని ఆమె తల్లి శ్యామల, సోదరుడు విక్రమ్‌లు పాఠశాలకు 15ఫ్యాన్లను విరాళంగా అందించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్లాంకెట్లను ఉచితంగా ఇచ్చారు. కాటప్పగారిపల్లె మాజీ సర్పంచి చిరంజీవి పాఠశాలకు రెండు ఫ్యాన్లను అందించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, తెదేపా మండల మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచి సురేంద్రనాయుడు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు రామచంద్రనాయుడు, తెదేపా మండల కార్యదర్శి జనార్దన్, పాఠశాల ఉపాధ్యాయులు హరినాథ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంచిమాట

పాశ్చాత్య ప్రపంచంలో జీవితం పైకి నవ్వులమయంగా ఉంటుంది. కానీ లోలోపలంతా విషాదం; చివరికి అది వేదనగా పరిణమిస్తుంది. భారతీయ సమాజం నిరాశా నిస్పృహలు ఆవరించినట్లు కనిపిస్తుంది. కానీ లోపలంతా ఉల్లాసాలతో నిండి ఉంటుంది.

\- స్వామి వివేకానంద

పూతలపట్టు



ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి

పూతలపట్టు, న్యూస్‌టుడే: ప్రజలు సమస్యలతో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా అధికారులే గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని నియోజకవర్గం ఇన్‌ఛార్జి లలితకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. జనవరి 2నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజల్లోకి ఎప్పుడో వెళ్లిపోయింది. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అనవసర రాద్ధాంతం వల్ల ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యువరాజులనాయుడు, కన్వీనర్ దొరబాబు, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, సహకార సంఘం అధ్యక్షులు కాంతారావు, ఇంద్రసేననాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గోపి, మండల ప్రధాన కార్యదర్శి ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లె, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా నియోజకవర్గ బాధ్యురాలు లలితకుమారి కోరారు. మండల పరిధిలోని సీడీఎం కల్యాణ మండపంలో శనివారం తెదేపా నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ బాధ్యురాలు లలితకుమారి మాట్లాడుతూ జనవరి 2వ తేది నుంచి నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు వేణుగోపాలనాయుడు, ఎంపీపీ సరళకుమారి, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరచౌదరి, అర్దగిరి ఆలయ ఛైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులు, తెదేపా జిల్లా బీసీసెల్ ఉపాధ్యక్షుడు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐరాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో జరగనుంది. ఈ విషయాన్ని ఎంపీడీవో సతీష్‌కుమార్ తెలిపారు. ఈ క్రమంలో 2వ తేదీన కాణిపాకం, చిన్నకాంపల్లె, వడ్రాంపల్లె, 3న చిగరపల్లె, బొమ్మసముద్రం, 45-కొత్తపల్లె, 4న ముదిగోళం, మద్దిపట్లపల్లె, ఎం.పైపల్లె, 5న మిట్టూరు, పుత్రమద్ది, కామినాయనపల్లె, 6న కోళ్లపల్లె, ఎగువవసతపల్లె, పి.ఎర్రెపల్లె, 7న నాగంవాండ్లపల్లె, 35-యర్రంపల్లె, 8న పుల్లూరు, మొరంపల్లె, పాతపాళ్యం, 9న భీమినేనివారిపల్లె, పేరయ్యగారిపల్లె, నాంపల్లె, 10న పొలకల, గుండ్లపల్లె, వేదగిరివారిపల్లె, 11న ఐరాల, ఇరువారంపల్లెలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి లలితకుమారి



క్రీడాకారుడికి రూ.10వేల ఆర్థికసాయం అందిస్తున్న దాత విక్రమ్ తల్లి శ్యామలమ్మ

క్రికెట్ క్రీడాకారునికి చేయూత

పీడీవీకండిగ(బంగారుపాళ్యం),న్యూస్‌టుడే: మండలంలోని అండా రెడ్డిపల్లెకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు ఇరువారం ప్రసాద్‌కు పీడీవీకండిగ గ్రామానికి చెందిన విక్రమ్, ఆయన తల్లి శ్యామలమ్మ చేతులమీదుగా శనివారం రూ.10వేల ఆర్థికసాయం అందచేశారు. ఈ క్రీడాకారుడు భారత్ సౌత్‌జోన్ టీ20 క్రికెట్ క్రీడకు ఎంపికయ్యారు. వచ్చే మార్చినెల 25 నుంచి 30 వరకు జరిగే క్రీడల్లో పాల్గొంటారని చెప్పారు. శ్రీలంకతో మూడు టీ20లు, ఐదు వన్‌డే మ్యాచ్‌లు ఆడటం జరుగుతుందని క్రీడాకారుడు వివరించారు. తనకు ఆర్థిక సాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు, తెదేపా నాయకులు రాధాకృష్ణ, చరణ్, చిత్తూరు తెదేపా నగర యువత అధ్యక్షుడు వినయ్, తెదేపా మండల కార్యదర్శి జనార్దన్, మాజీ సర్పంచి సురేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

యాదమరి, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) క్యాలెండర్, డైరీలను మండల విద్యాశాఖ అధికారి జయప్రకాష్ ఆవిష్కరించారు. శనివారం సాయంత్రం యాదమరిలో నిర్వహించిన కార్యక్రమంలో యాదమరి మండల ఎస్టీయూ సంఘం నేతల ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో సరికొత్త లక్ష్యాలతో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షుడు ఎన్ఆర్ మదన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం పిళ్లై, సంఘం నాయకులు గుణశేఖర్, గోవిందస్వామి, బాలచంద్రారెడ్డి, జగదీష్, గణపతి, నరసింహులు శెట్టి, గోవింద ప్రసాద్, రంగనాథం, విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈవో జయప్రకాష్

వేగంగా జాతీయ రహదారి విస్తరణకు భూముల అప్పగింత

వరిగపల్లె (యాదమరి), న్యూస్‌టుడే: చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా జరిగేందుకు వీలుగా భూములను పూర్తిస్థాయిలో అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ గిరీష రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జేసీ యాదమరి మండల కుక్కలపల్లె రెవెన్యూ గ్రామం పరిధిలోని జాతీయ రహదారి విస్తరణ పనులు, నిర్మాణాలు, స్థలాలను పరిశీలించారు. మోర్దానపల్లె వద్ద రహదారి పరిధిలో నిర్మించిన గృహాలను పరిశీలించారు. తమకు ఇంకా నష్టపరిహారం అందలేదని వారు తెలిపారు. డీకేటీ భూములకు నిర్ణయించిన మేర పరిహారం ఇస్తామని జేసీ వారికి వివరించారు. అనంతరం వరిగపల్లె వద్ద జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. రహదారి విస్తరణకు పాఠశాల స్థలం కొంత సేకరిస్తున్న నేపథ్యంలో గ్రామం పరిధిలోనే 68 సెంట్ల భూమిని పాఠశాలకు కేటాయించాలని తహసీల్దారు రెడ్డప్పను ఆదేశించారు. అనంతరం జేసీ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు.



కుక్కలపల్లె వద్ద జాతీయ రహదారిలో నిర్మాణాలు పరిశీలిస్తున్న జేసీ పీఎస్ గిరీష







చిత్తూరు

రాఘవా: 2 కంట్రీస్

విజయలక్ష్మి: జుమాంజీ-2 (ఇ)

గురునాథ్: హలో

ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ

చాణక్య: ప్రాజెక్టు 2 (ఇ)

దేవి: ఒక్క క్షణం

ఆనంద: వెల్లెకారన్ (త)

వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

కాణిపాకం

వినాయక: హలో

బంగారుపాళ్యం

వినాయక మహల్: 2కంట్రీస్

ఘనంగా ముందస్తు నూతన సంవత్సరం వేడుకలు

యాదమరి, న్యూస్‌టుడే: మండలంలోని పలు పాఠశాలల్లో శనివారమే ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. 31న ఆదివారం, జనవరి 1న సోమవారం సెలవులు కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. కేక్ కత్తిరించి పంచుకున్నారు. మండలంలోని దాసరపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు వాసు, విద్యార్థులు కేక్‌ను కత్తిరించారు. ప్రైవేటు పాఠశాలల్లోనూ నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ కేక్ కత్తిరించి సంబరాలు జరుపుకొన్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.



పాఠశాలలో కేక్‌ను కత్తిరిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



సత్యవేడు



ఎస్టీయూ కాలమానపట్టిక, దైనందినిలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మంచిమాట

బాధలన్నింటినీ సహిస్తూ, అనుక్షణం క్షమిస్తూ, నిస్వార్థానికి మారుపేరైన మాతృత్వమే భారతీయ నారీమణులకు ఆదర్శం.

–స్వామి వివేకానంద



విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో విద్యారంగపరిరక్షణకు, ప్రభుత్వపాఠశాలల బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు కంకణబద్ధులు కావాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు పూడిశ్రీనువాసులు తెలిపారు. వరదయ్యపాళెం ఎమార్సీభవనంలో శనివారం ఎస్టీయూ ముద్రించిన నూతన ఆంగ్లసంవత్సర కాలమాన పట్టికలు, దైనందినిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అదనపు కార్యదర్శి పోలూరు జగన్నాథం మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. జిల్లాకార్యదర్శి వెంపల్ల చిన్నయ్య మాట్లాడుతూ గత 70ఏళ్లుగా విద్యారంగపరిరక్షణ కోసం ఎస్టీయూ చేస్తున్న పోరాటాల ఫలితంగా నేడు ఎన్నో సమస్యలు పరిష్కారానికి గురయ్యాయని తెలిపారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కరవుభత్యాలను వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు తీర్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు శ్యాంసుందర్, మునిక్రిష్ణయ్య, మోతీలాల్, చెంగయ్య, రమేష్, వీరాస్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ ఇసుక పర్మిట్ల పక్కదారి తగదు

సత్యవేడు మండల సమావేశం

సత్యవేడు, న్యూస్‌టుడే: వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు మంజూరు చేస్తున్న ఇసుక పర్మిట్‌లు లబ్ధిదారులకు చేరకుండా పక్కదారి పడుతున్నట్లు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు సుందరరామిరెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీ మస్తాన్ అధ్యక్షతన సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేసేందుకు తాము కృషి చేస్తుంటే కొందరు పరోక్షంగా ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారన్నారు. అష్టకష్టాలు పడి ఇసుకను మండలానికి రప్పించే ప్రయత్నాలు చేస్తుంటే దాన్ని సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్ల కాలంలో రూ.72 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం పలు శాఖల అధికారులు అభివృద్ధి పనులను వివరించారు.

- రహదారులు భవనాల శాఖ అధికారి గిరిష్‌బాబు మాట్లాడుతూ రూ.20 కోట్లతో చిన్నపాండురు, సత్యవేడు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైన నేపథ్యంలో ఆరు నెలల లోపు పూర్తి చేస్తామన్నారు. గాంధీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ఆన్‌లైన్ టెండర్లు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.
- మండల ఉపాధ్యక్షుడు రవిరెడ్డి మాట్లాడుతూ పుదుకుప్పం, పేరడం వద్ద ఉన్న కల్వర్టులకు పిట్టగోడలు లేక ప్రమాదకరంగా మారాయని పలుమార్లు విన్నవించిన ఫలితం కనిపించడం లేదన్నారు. ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా అంటూ ఆయనపై మండిపడ్డారు.
- నీటి ఎద్దడి తలెత్తినప్పుడు రైతులకు వ్యవసాయశాఖ ద్వారా అరువుకు స్ప్రింక్లర్ పైపులను అందిస్తారు. సీజన్ ముగిసిన తరవాత వాటిని స్థానిక కార్యాలయంలో చేర్చాల్సి ఉంటుంది. ప్రస్తుతం వాటిని పొందిన రైతుల తిరిగి చేర్చకపోవడం వల్ల మిగిలి రైతులకు ఇబ్బందులు కలుగుతున్నట్లు రవిరెడ్డి అధికారుల దృష్టికి తెచ్చారు.. దీనిపై స్పందిచిన ఏవో గౌరి మాట్లాడుతూ తమకు శాశ్వత భవనం లేదని, తాము ఉండేందుకు అవస్థలు పడుతున్నందున పైపులు కావాల్సిన వారు తమను సంప్రదిస్తే సమీపంలోని రైతుల నుంచి పైపులను అందిస్తామని సమాధానమిచ్చారు. ప్రస్తుతం మండల మహిళా సమాఖ్య కార్యాలయ భవనం వృథాగా ఉన్నందున దానిని వ్యవసాయ శాఖకు కేటాయిస్తున్నట్లు సభ్యులు తీర్మానం చేశారు. దీంతో ఎప్పటి నుంచో వేధిస్తున్న వ్యవసాయశాఖ గోదాము సమస్యకు పరిష్కార మార్గం దొరికింది.



సమావేశంలో మాట్లాడుతున్న సుందరరామిరెడ్డి

- పలువురు సర్పంచులు మాట్లాడుతూ తమ పంచాయతీలకు లక్షల రూపాయల నిధులున్నా ఇసుక కొరత వల్ల అభివృద్ధి పనులు చేపట్టలేక పోతున్నామని వాపోయారు. ఎంపీపీ మస్తాన్ మాట్లాడుతూ కొందరు ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశమంటే అలుసుగా తీసుకుంటున్నారని, దీనివల్ల పంచాయతీలో అభివృద్ధి కుంటుబడుతుందన్నారు. ప్రజాప్రతినిధులు బాధ్యతగా లేకుంటే అధికారుల్లో జావాబుదారితనం లోపిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి అందరు సహకరిస్తేనే లక్ష్యం చేరుకోగలమని ఆయన తెలిపారు.

పలుశాఖల అధికారుల గైర్హాజరు

సాధారణంగా సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులందరు హాజరు కావాల్సి ఉంటుంది. గత కొన్ని సమావేశాలకు పలు శాఖల అధికారులు డుమ్మా కొడుతూ ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండకుండా పోతున్నారు. దీంతో కార్యాలయాలకు వెళ్లినా దొరకని అధికారులు సమావేశాలకూ రాకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక సమావేశాన్ని తూతూ మంత్రంగా కానిచేస్తున్నారు. వరుసగా విద్యుత్, మార్కెటింగ్, చిన్నతరహా పరిశ్రమలు, ఆర్టీసీ, మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు గైర్హాజరు అవుతుండడంతో స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసేందుకు తీర్మానం ప్రవేశపెట్టారు.

జన్మభూమిని విజయవంతం చేయండి

జనవరి రెండు నుంచి పదకొండు వరకు నిర్వహించనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్ కోరారు. అధికారులు ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనుల జాబితాను సిద్ధంచేయాలని సూచించారు. గ్రామాల్లో వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదుచేసి అర్జీదారులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఇన్‌చార్జ్ అధికారులు పదిరోజుల పాటు గ్రామాల్లోనే ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు అందుబాటులో ఉండి కార్యక్రమానికి సహకరించాలన్నారు.



శిక్షణ తరగతులకు బయల్దేరిన రైతులు

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

నారాయణవనం, న్యూస్‌టుడే: అమరావతిలో ఆదివారం నుంచి జనవరి ఎనిమిదో తేదీ వరకు నిర్వహించనున్న ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులకు నారాయణవనం మండలరైతులు శనివారం బయల్దేరి వెళ్లారు. వ్యవసాయశాఖాధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తుంబూరు, నైనారుకండ్రిగ, పాలమంగలంఉత్తరం, పాలమంగలం దక్షిణం, అరణ్యంకండ్రిగ నుంచి రైతుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో వెళ్లారు.



ఉపాధ్యాయురాలు ఏంజిలినా ఎస్తర్ లిడియా దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

క్రమశిక్షణకు మారుపేరు.. ఏంజిలినా

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణలకు మారుపేరుగా ఉపాధ్యాయురాలు ఏంజిలినా ఎస్తర్ లిడియా తన వృత్తిని నిర్వర్తించారని.. ఆమె అందరికీ ఆదర్శప్రాయురాలని పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి పంకజాక్షి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు ఏంజిలినా ఎస్తర్ లిడియాకు ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖాధికారిణి మాట్లాడుతూ పిల్లలకు ఉపాధ్యాయురాలే కాకుండా 'అమ్మ'గా చూసుకోవడం.. పిల్లల కోసం సంపాదనలో సగభాగం వెచ్చించి ప్లేట్లు, గ్లాసులు, పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు యుగంధర్‌రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు ఇంట్లో కంటే పాఠశాలలోనే అధికశాతం పిల్లలతో గడిపేస్తుంటారని.. ఆమె సమయపాలన అందరికీ ఆదర్శమన్నారు. చివరగా సన్మాన గ్రహీత దంపతులను పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నందికి మహాదీపారాధన



ఆలయంలో భక్తజన సందోహం

పళ్లికొండేశ్వరుని చెంత..

భక్తజనుల పులకింత

నాగలాపురం, న్యూస్‌టుడే: ఇసుక వేస్తే రాలనంత జనం.. చెవులకు ఇంపుగా హరనామ ఘోష.. ఒకవైపు ప్రదోషాభిషేకాలు.. మరోవైపు భక్తుల పంచాక్షరీ జపాలు.. వెరసి సురుటుపల్లి పళ్లికొండేశ్వరాలయంలో శనిత్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మహాప్రదోష పూజలు భక్తులను పులకితుల్ని చేస్తూ కోలాహలంగా జరిగాయి. మునుపెన్నడూ లేని రీతిలో భక్తులకు ప్రదోషాభిషేకాలను తిలకించేందుకు పాలకమండలి డిజిటెల్ తెరలతో ఏర్పాట్లు చేయగా.. సుదూర ప్రాంతాల నుంచి ఆలయానికి విచ్చేసిన భక్తజనం పూజలను తిలకిస్తూ ఓంనమఃశివాయ జపంతో ఆలయాన్ని ఇలకైలాసం చేశారు. ఆలయంలోని పళ్లికొండేశ్వరునికి ఉదయం తైలకాభిషేకం చేయగా.. సాయంత్రం ప్రదోష ఘడియలలో నందీశ్వరునికి మహాప్రదోషాభిషేకాలను పదిహేను వందల లీటర్ల పాలు, 700 లీటర్ల పెరుగులతో పాటు తేనె, పసుపు, కుంకుమలతో ప్రధానార్చకులు కార్తికేశవన్ నిర్వహించారు. అభిషేకాలు జరుగుతున్నంత సేపు భక్తులు స్వామిని సేవించగా.. అభిషేకానంతరం స్వామి ఆలయ ప్రదక్షిణలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. 2017 ఏడాది ఆఖరి మహాప్రదషం కావడంతో స్థానికులతో పాటు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి తరలిరాగా ఆలయంతో పాటు పార్కింగ్ ఆవరణం కిక్కిరిసి రహదారిపై వాహనాలు బారులు తీరాయి.



ఆలయం వెలుపల కిక్కిరిసిన వాహనాలు

తితిదేలో విలీనానికి సహకరిస్తా : మంత్రి

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలోని హరికంఠేశ్వరాలయాన్ని తితిదేలో విలీనం చేయటానికి తన వంతు తోడ్పాటునందిస్తానని దేవాదాయ శాఖామంత్రి పి. మాణిక్యాలరావు అన్నారు. ఆలయ సమస్యలను నాగలాపురం భాజపా మండలాధ్యక్షుడు సెల్వంరెడ్డి, సంపత్‌మొదలియార్ కలసి విజయవాడలో మంత్రికి శనివారం విన్నవించారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలో నుంచి తప్పించి తితిదేలో విలీనం చేయించాలని కోరామన్నారు. సురుటుపల్లి పళ్లికొండేశ్వరాలయానికి రెగ్యులర్ ఈవో, హరికంఠేశ్వరాలయానికి అర్చకుల నియామకం చేయించాలని కోరామన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఆలయాన్ని తితిదే విలీనం చేసే ప్రయత్నాలకు సహకరించడంతో పాటు పళ్లికొండేశ్వరాలయంపై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. హరికంఠేశ్వరాలయం తితిదేలో విలీనమయ్యాక.. తితిదే అధికారులు అర్చకుల నియామకం చేస్తారని మంత్రి తెలిపినట్లు నేతలు పేర్కొన్నారు.



నాగలాపురం నేతల విన్నపాలను పరిశీలిస్తున్న దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు

సత్యవేదు



సమావేశంలో మాట్లాడుతున్న పూర్వవిద్యార్థి ప్రసాద్

చదువుల తల్లి రుణం తీర్చుకోవాలి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ఉన్నతవిద్యలను అభ్యసించి, ఉన్నతస్థితికి చేరడమే కాకుండా, విద్యావంతులుగా తీర్చిదిద్దిన చదువుకున్న బడి రుణం తీర్చుకోవడమే జీవితం ధన్యమని వరదయ్యపాళెం జడ్పీ ఉన్నతపాఠశాల పూర్వవిద్యార్థి (టెలికాం ఉద్యోగి, తిరుపతి) ప్రసాద్ తెలిపారు. వరదయ్యపాళెం జడ్పీ ఉన్నతపాఠశాల పూర్వవిద్యార్థి ప్రసాద్ విద్యార్థులకు ఉపయోగపడేలా రూ.5వేలు విలువ జేసే వివిధ తెలుగు, ఆంగ్ల వ్యాకరణాలు, నిఘంటువులు, ఇతర గ్రంథాలయ పుస్తకాలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో జూనియర్ కళాశాలలకు తాను ప్రతిఏటా విద్యాపరమైన గ్రంథాలను, పుస్తకాలను అందిస్తుంటానని చెప్పారు. చదువుకున్న పాఠశాలకు ఇతోధిక సాయం చేయాలన్న ఆశయంతోనే, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను పంపిణీ చేయదలిచానని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు మోహన్‌బాబు మాట్లాడుతూ ప్రసాద్‌ను ఆదర్శంగా చేసుకొని, ప్రతి ఒక్కరూ ఉన్నతస్థానాలకు చేరుకొని సేవాదృక్పథాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిసుబ్రమణ్యం, రాము, బందిల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఏపీడీ సుబ్రమణ్యం, ఏపీవో కృష్ణయ్య

సౌర విద్యుత్ మోటార్లతో మంచి ఫలితాలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలో ఎన్టీఆర్ జలసిరి పథకం కింద బోర్లు నిర్మించుకున్న లబ్ధిదారులు సౌర విద్యుత్తు సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల మంచి ఫలితాలు పొందవచ్చని ఉపాధి హామీపథకం ఏపీడీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కేవీబీపురం మండలంలోని ఎన్టీఆర్ జలసిరి పథకం కింద బోర్లు నిర్మించుకున్న లబ్ధిదారులను శనివారం సాయంత్రం ఆయన స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి కలిశారు. ఎన్టీఆర్ జలసిరి వల్ల సాగులో లేని పొలాలను కూడా సాగులోకి తీసుకొచ్చేందుకు వీలు కలిగిందని రైతులు వివరించారు. ఈసందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ రైతులకు ఆమోదయోగ్యంగా పైపులు, మోటార్లు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో కృష్ణయ్య, సర్పంచి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎంజీఎం విద్యార్థి ప్రదర్శన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించిన చరణ్‌తేజ్‌ను ఎంజీఎం డైరెక్టర్ మయూర్ అభినందించారు. మదనపల్లెలో రెండ్రోజుల పాటు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనలో చరణ్‌తేజ రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి పరిసరాలు ఏ విధంగా ఉంటాయన్న విషయమై తయారు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. స్మార్ట్ సాగు గురించి చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి

సాయిరామ్: 2 కంట్రీస్
బలరాం: ఒక్క క్షణం
విజయలక్ష్మి: గరుడ వేగ
శ్రీనివాస: జ్యూమాంజి
రామచంద్ర: హలో
ఆర్ఆర్: ఎం.సి.ఎ.

వరదయ్యపాళెం

గౌరీశంకర్- 2 కంట్రీస్

'జన్మభూమి'ని సద్వినియోగం చేసుకోండి

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరిగే 5వ విడత జన్మభూమి-మాఊరును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నరసింహమూర్తి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదో విడత జన్మభూమి జరిగే గ్రామాల్లో వైద్య శిబిరాలు, పోషకాహార ప్రదర్శనలు, పశు వైద్య శిబిరాలు, రుణమేళా, రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో పింఛన్లకు 280 మంది, రేషన్‌కార్డులకు 321 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు విజయసింహారెడ్డి, సహకార సంఘం ఛైర్మన్ సుబ్రమణ్యంరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, ఈవోఆర్డీ విజయకుమారి, తెదేపా నాయకులు సుధాకర్‌నాయుడు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బీఎన్‌కండ్రిగ: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరసింహమూర్తి

జన్మభూమి షెడ్యూల్ ఇలా...

బీఎన్‌కండ్రిగ మండలంలో 2న పుత్తేరి, పీవీకండ్రిగ, ఆలత్తూరు, 3న పార్లపల్లి, పల్లమాల, కొత్తపాళెం, 4న కాటూరు, వీఎస్‌పురం, 5న పెద్దపాలవేడు, ఆర్.అనంతాపురం, జీఎన్ కండ్రిగ, 6న కనమనంబేడు, గాజులపెళ్లూరు, నీర్పాకోట, 7న కాంపాళెం, కుక్కంబాకం, కంచనపుత్తూరు, 8న వేణుగోపాలపురం, నెలవాయి, 9న కారణి, వెస్ట్‌వరత్తూరు, 10న కళ్లివెట్టు, తలారివెట్టు, 11న బీఎన్‌కండ్రిగ గ్రామాలో జన్మభూమి సభలు జరుగుతాయి.

2నుంచి జన్మభూమి-మా ఊరు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2 నుంచి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని అన్ని పంచాయతీకేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు షెడ్యూల్ వివరాలను తెలిపారు. జనవరి 2న కారిపాకం, పులివల్లం, బత్తులవల్లం, 3న నెలటూరు, కడూరు, అరుదూరు, 4న అయ్యావారిపాళెం, కురుంజలం, కాంబాక్కం, 5న ఇందిరానగర్, సీఎల్ఎన్‌పల్లి, మరదవాడలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6న కళత్తూరు, మావిళ్లపాడు, అంబూరులలో, 7న సంతవేలూరు, కువ్వాకుల్లి, 8వ తేదీన రాచర్ల, యానాదివెట్టు, కంచరపాళెంలలోను, 9న తొండంబట్టు, పాండూరు, చిన్నపాండూరు, 10వ తేదీన చిలమత్తూరు, మత్తేరిమిట్ట, 11వ తేదీన వరదయ్యపాళెంలో ముగియనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.



మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

గంగనీటి కోసం నిరసన

బుచ్చినాయుడుకండ్రిగ,న్యూస్‌టుడే: గంగనీటిని విడుదల చేయాలని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొత్తపాళెం రైతులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వర్షాలను నమ్ముకుని పంటలు వేశామని, ఆశించినంత మేర పడక పోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ముందస్తుగా గంగ నీరు చెరువులకు వదలకపోతే 350 ఎకరాల పంటలు ఎండి తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఇలా వస్తున్నారు.. అలా వెళుతున్నారు

మున్నాళ్ల ముచ్చటగా శ్రీసిటీ డీఎస్పీ స్థానం

సత్యవేడు, న్యూస్‌టుడే: అతి పెద్ద పారిశ్రామికవాడ శ్రీసిటీ సెజ్‌లో ప్రశాంత వాతావరణం నెలకొల్పి మరి కొన్ని పరిశ్రమలు ఇక్కడ నెలకొల్పే ఉద్దేశంతో డీఎస్పీ స్థాయి హైటెక్ పోలీస్టేషన్ ఏర్పాటు చేస్తామని పాలకులు హామీ ఇచ్చారు. అందులో భాగంగా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గత ఏడాది కడప జిల్లా మైదుకురు డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీలక్ష్మిని శ్రీసిటీకి పంపారు. వచ్చిన కొద్ది రోజులకే బదిలీ కావాలని ఆమె ప్రభుత్వ పెద్దలను కలవడంతో వీఆర్‌కు పంపారు. అక్టోబర్ 7న గుంటురు వీఆర్‌లో ఉన్న డీఎస్పీ లక్ష్మీపతిని శ్రీసిటీకి పంపారు. ఆయన కూడా తనకు బదిలీ కావాలని ఉన్నతాధికారులకు విన్నవించడంతో గుంటూరు సీసీఎస్‌కు ఇటీవల ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు.



తాత్కాలిక డీఎస్పీ స్థాయి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీపతి (పాతచిత్రం)

బదిలీలకు కారణాలు ఇవేనా...

డీఎస్పీ స్థాయి అధికారికి తగిన సిబ్బందిని నియమించకపోవడం, ఏ స్టేషన్లు తమ పరిధిలో ఉన్నాయి... ఏ ఏ మండలాలు అప్పగించారో తెలియకనే విధులు నిర్వహించాల్సి వస్తుండటం ప్రధాన కారణంగా తెలుస్తోంది. హైటెక్ పోలీస్టేషన్‌కు 11 మంది ఎస్ఐలు, ముగ్గురు సీఐలు, 190 మంది వరకు సిబ్బందిని నియమిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినా సిబ్బంది నియామకం ఇప్పటి వరకు చేట్టలేదు. సిబ్బంది లేకుండా మొదటగా డీఎస్పీ నియామకం చేపట్టడంతోనే ఇబ్బందులు వస్తున్నాయి. శాశ్వత ప్రాతిపదికన భవన సదుపాయాలు లేకపోవడం... శ్రీసిటీ వారు కల్పించిన తాత్కాలిక భవనంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. పారిశ్రామికవాడలో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ ప్రమేయం ఏమి లేకుండానే సత్యవేడు, వరదయ్యపాళెం ఎస్సైలు కేసులు నమోదు చేసే అధికారం కలిగి ఉన్నప్పుడు తామెందుకు ఇక్కడ విధులు నిర్వహించాలో కూడా పాలుపోని పరిస్థితి. తగిన సిబ్బంది నియామకం, శాశ్వత భవన నిర్మాణం ఇతర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది.



కేక్ కోసి సంబరాలు చేసుకుంటున్న నిర్వాహకులు, విద్యార్థులు

జేబీఆర్‌లో వేడుకలు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: స్థానిక జేబీఆర్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి తరగతి గదిలోనూ కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల సీఏవో గోపి, అంకయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న నెహ్రూ యువకేంద్ర కార్యదర్శి జబరాజ్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

నాగలాపురం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత అభ్యున్నతికి అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నెహ్రూ యువకేంద్ర కార్యదర్శి జబరాజ్ సూచించారు. నాగలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ పథకాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగభృతి, ప్రధానమంత్రి జీవనజ్యోతి, సుకన్య యోజన వంటి పథకాలపై నేటికీ అందరికీ అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. ప్రతి పథకాన్ని యువత అవగతం చేసుకుని వారితో పాటు తోటివారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేష్‌కుమార్, సేవాకార్యకర్తలు రాజశేఖర్, వెంకటేష్, యుగంధర్, విఘ్నేష్ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయలక్ష్మి కుటుంబ సభ్యులతో కలసి శనివారం వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. వీరికి స్థానిక న్యాయమూర్తి సంధ్యారాణి స్వాగతం పలికారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం వీరికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి రేఖాపల్లి కుటుంబ సభ్యులతో కలసి ఇక్కడి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీనివాసులరెడ్డి, తనిఖీ అధికారులు సుదర్శనం, నాగభూషణం, పీఆర్‌వో సతీష్‌మాలిక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

వీఐపీ డైరీ:

ముక్కంటి ఆలయ ఈవో డి.భ్రమరాంబ శనివారం ముక్కంటి ఆలయంలో అందుబాటులో ఉంటారు. పురపాలక సంఘ కమిషనర్ రమేష్ బాబు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రఫి వారి కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

పౌరసంక్షేమ సంస్థకు కుట్టుమిషన్ వితరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని పౌరసంక్షేమ సంస్థకు రాష్ట్ర అఖిల గాండ్ల తెలి యువజన సంఘం కార్యవర్గ సభ్యుడు కన్నావరం హరిబాబు శనివారం కుట్టుమిషన్‌ను వితరణగా ఇచ్చారు. ఈ కుట్టుమిషన్‌ను సంస్థ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

లెక్కలు.. చిక్కులు.. జిమ్మిక్కులు..

✻ వార్షిక లెక్కలపై సభ్యుల నిలదీత ✻ 'పుర' సమావేశం.. ఆద్యంతం గందరగోళం

గడిచిన వార్షికంలో వ్యయం చేసిన నిధులు.. వచ్చే సంవత్సరంలో పట్టణ ప్రజలకు చేపట్టనున్న అభివృద్ధి పనులు.. సమకూర్చుకోనున్న నిధులు తదితర అంశాలు ప్రధాన అజెండాగా శనివారం నిర్వహించిన పురపాలక సంఘ సర్వసభ్య సమావేశం ఆద్యంతం గందరగోళంగా మారింది. ఖర్చు చేసిన నిధులకు, కాగితాల్లో చూపిన లెక్కలకు పొంతన లేదని.. పలు అనవసరపు అంశాలకు నిధులు కేటాయించడం.. వచ్చిన.. వ్యయం చేసిన నిధులకు పలు చోట్ల అంకెల జిమ్మిక్కులతో బడ్జెట్ ప్రతిపాదనలు అర్థరహితంగా ఉన్నాయని, విధి, విధానాలు పాటించలేదని, అనవసరపు అంశాలకు ఖర్చులు చూపించారంటూ పలువురు సభ్యులు ధ్వజమెత్తారు.

-న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



సమావేశపు హాలులో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న వైకాపా, భాజపా సభ్యులు

పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలోని జయరామారావు కౌన్సిల్ హాలులో శనివారం 2017-18 సాధారణ, ప్రాథమిక సెకండరీ విద్యకు సంబంధించి వార్షిక వివరాలు.. 2018-19 సంవత్సరానికి సిద్ధం చేసిన వార్షిక లెక్కల విషయమై సమావేశం జరిగింది. ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి, కమిషనర్ రమేష్‌బాబు సంయుక్త పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది. సమావేశంలో చర్చకు వచ్చిన పలు అంశాలు పరిశీలిస్తే..

➡ వార్షిక బడ్జెట్ సమావేశంలో మూలనిధి ఖాతా కింద రూ.24 కోట్లు చూపారని, సవరించిన బడ్జెట్‌లో రూ.16 కోట్లు చూపడం, రానున్న 2018-19 సంవత్సరానికి మూలనిధి ఖాతా కింద రూ.16 కోట్లు చూపడం ఎంత వరకు సమంజసమంటూ వైకాపా ఫ్లోర్ నేత మిద్దెలహరి, గుమ్మడి బాలకృష్ణయ్య ధ్వజమెత్తారు. అంటే.. మూలనిధి ఉంటేనే ఆర్థిక పురోగతి జరుగుతుందని, అలాంటిది ఎందుకు తక్కువగా చూపించారంటూ నిలదీశారు.

➡ తిరుపతి పార్లమెంటు సభ్యుడు వరప్రసాద్ తన నిధుల నుంచి పట్టణ అభివృద్ధికి రూ.16 లక్షలు కేటాయిస్తే బడ్జెట్ ప్రతుల్లో మాత్రం రూ.10 లక్షలుగా ఎందుకు చూపారంటూ వైకాపా సభ్యులు నిలదీశారు. ఎంపీ నిధులు చూపించారు.. ఎమ్మెల్యే తన గ్రాంటు నుంచి పట్టణ అభివృద్ధికి ఎంత మేర నిధులు ఇవ్వకపోవడంపై ధ్వజమెత్తారు.

➡ పట్టణ పరిధిలో దోమల బెడద ఎక్కువగా ఉందని, దోమల నియంత్రణకు తీసుకున్న చర్యలు వ్యర్థమైపోతున్నాయని కౌన్సిలర్ ఉదయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫాగింగ్ రెండ్రోజులు మాత్రమే జరిగిందని, మలాథియన్ ఆయిల్ గోళాల వల్ల కూడా ప్రయోజనం పెద్దగా కన్పించలేదన్నారు.

➡ టూరిస్టు బస్టాండు నుంచి రూ.45 లక్షలు ఆదాయం వస్తుందని బడ్జెట్ ప్రతుల్లో రాశారని, ఇప్పటి వరకు ఎంత మేరకు నిధులు వసూలు చేశారని, ఇన్నాళ్లపాటు ఎందుకు మిన్నకుండిపోయారంటూ భాజపా కౌన్సిలర్ ముత్తు నిలదీశారు. పట్టణంలో పురపాలక సంఘానికి సంబంధించి గ్రంథాలయాలు లేనప్పుడు.. గ్రంథాలయాల నిర్వహణకు నిధులు కేటాయించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దోమల నియంత్రణ కోసం గత ఏడాది ఎంత మేరకు వ్యయం చేశారన్న వివరాలు తెలియజేయాలని సమావేశంలో అధికారులను ప్రశ్నించారు.

➡ బోధకాలు గడిచిన పదిహేను సంవత్సరాలుగా లేదని ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయని, బోధకాలు నియంత్రణకంటూ నిధులు కేటాయించారని, గత ఏడాది ఎక్కడ.. ఎంత మేరకు నిధులు వ్యయం చేశారన్నది తెలియజేయాలంటూ కౌన్సిలర్ నివేదిత ప్రశ్నించారు. పలు పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నా.. బేసిన్లు ఏర్పాటు చేయలేదని, మరుగుదొడ్ల నిర్వహణకంటూ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపు చేశారని, ఇలాంటి అనవసరపు ఖర్చుల కంటే. . అవసరమైన వాటికి వ్యయం చేయాలని కోరారు.

➡ ప్రముఖ పుణ్యక్షేత్రంగా శ్రీకాళహస్తి ఎంతో ఘన ఖ్యాతిని చాటుకుందని, అలాంటి పురపాలక సంఘ పరిధిలో కమ్యూనిటీ టాయ్‌లెట్స్ లేకపోవడం ప్రజలకు, భక్తులకు ఎంతో అసౌకర్యంగా ఉందని, కమ్యూనిటీ టాయ్‌లెట్స్ అందుబాటులోనికి తీసుకురావాలని కౌన్సిలర్ విజయకుమార్ ధ్వజమెత్తారు. పురపాలక సంఘ పాఠశాలల్లో క్రీడాపరికాలు కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించారని, గతంలో ఏ పురపాలక సంఘ పాఠశాలకు క్రీడా పరికరాలు ఇవ్వలేదన్నారు. ఇకనైనా క్రీడా పరికాలు అందజేసే విధంగా దృష్టి సారించాలని కోరారు.

➡ అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వాళ్లు.. లైసెన్సులు తీసుకోవడం లేదని, అలాంటి వాళ్లకు లైసెన్సులు ఇస్తే పురపాలక సంఘ ఆదాయం పెరిగే అవకాశముందని పలువురు కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు.

➡ పట్టణంలోని చతుర్మాడ వీధుల్లో రాజకీయ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని ఇదే కౌన్సిల్ తీర్మానం చేసిందని, ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై కౌన్సిలర్ మిన్నల్ రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎందుకు శ్రద్ధ వహించలేదంటూ అధికారులను కోరారు. ప్రకటనల ఏర్పాటు సందర్భంగా వాటి కాలపరిమితిని ప్రకటనలపై నమోదు చేయడం, విధిగా పన్ను వసూలు చేస్తే పురపాలక సంఘానికి ఆదాయం వస్తుందన్నారు.

మళ్లీ.. వైకాపా ఆక్షేపణ

బడ్జెట్‌కు సంబంధించి సమగ్ర ప్రణాళికలను సెప్టెంబరులో రూపొందించి, నవంబరులో అభిప్రాయసేకరణలు చేపట్టాలని పురపాలక శాఖ డైరెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా.. అలాంటి తంతు జరపకుండా.. ఆర్భాటంగా, హడావుడిగా బడ్జెట్ సమావేశం నిర్వహించడంపై వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పష్టంగా ఇచ్చిన ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదంటూ ప్రశ్నించారు. ఇక సాధారణ నిధులు రూ.1.75 కోట్లు చూపారని, ఇందుకు రెండింతలుగా అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానాలు చేపట్టడంపై వైకాపా అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. సాధారణ నిధుల్లో 40 శాతం అంటే దాదాపు కోటి రూపాయలు కేటాయింపులు చూపడం సరికాదంటూ ఆక్షేపించారు. ఆర్థిక క్రమశిక్షణ రాహిత్యంతో లెక్కల జిమ్మిక్కులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ పురపాలక సంఘ కమిషనర్ రమేషబాబుకు వైకాపా సభ్యులు మిద్దెలహరి, బాలకృష్ణయ్యతో పాటు పలువురు కౌన్సిలర్లు ఆక్షేపణ పత్రం (డీసెంట్ నోట్) అందజేశారు.

సిమెంటు రోడ్లతో అభివృద్ధి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు వార్డుల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాల్వ ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో సమస్యలు తప్పుతున్నాయని పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి, కమిషనర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. పట్టణంలోని 4, 9 వార్డుల్లో సిమెంటు రోడ్ల పనులకు శనివారం భూమిపూజ చేశారు. పనులు వీలైనంత త్వరగా, నాణ్యతతో చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్లు సుప్రజ, బాలకృష్ణయ్య, నేతలు వేలు, శ్రీనివాసులరెడ్డి, రామచంద్ర, పురపాలక సంఘ ఏఈ ఏక్‌నాథ్‌యాదవ్ పాల్గొన్నారు.



'సంవత్సరాది'.. సందడి..

పట్టణంలోని పలు బేకరీ దుకాణాలు నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలను పురస్కరించుకుని అవసరమైన కేక్‌ల తయారీలో బీజీ అయ్యాయి. వినియోగదారులను ఆకట్టుకునే రీతిలో వివిధ రంగుల్లో.. వివిధ పదార్థాలతో తయారు చేసిన కేక్‌లను విక్రయించేందకు సిద్ధం చేశారు. జంతువులు, మొక్కలు, హృదయ చిహ్నాలు.. ఇలా ఎన్నో రకాలుగా కేక్‌లను తయారు చేసి ముందస్తుగా సిద్ధం చేస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మకాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

బేకరీ దుకాణాల్లో.. సంవత్సరాది సందర్భంగా తయారు చేసిన కేక్‌లు

తెదేపా సాంకేతిక విభాగం జిల్లా కార్యదర్శిగా ఢిల్లీబాబు



ఢిల్లీబాబు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెదేపా సాంకేతిక విభాగం జిల్లా కార్యదర్శిగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఢిల్లీబాబుకు జిల్లా అధినేతలు అవకాశం కల్పించారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుని నుంచి సమాచారం అందింది. ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కారణంగానే ఈ పదవి వచ్చిందని, పార్టీ పురోభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన ప్రకటనలో తెలిపారు.

మౌజన్ హత్యపై చర్యలు తీసుకోండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాజమండ్రి మసీదులో పనిచేసే మౌజన్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య కేసులో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికంగా ఉన్న ముస్లిం మతపెద్దలు, నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మక్కా మసీదు ముతవల్లి ఇలియాజ్ హుస్సేన్ నేతృత్వంలో సిరాజ్‌బాషా, మౌలానా మహ్మద్ ఆలీ తదితరులు నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.



నిరసన తెలుపుతున్న ముస్లిం నేతలు



వినతి పత్రాన్ని అందజేస్తున్న రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణ

దోభిఘాట్ల అభివృద్ధికి రూ.43 లక్షలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని దోభి ఘాట్ల అభివృద్ధికి రూ.43 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి పంపినందుకు తెదేపా నేతలకు రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ఆయా దోబీ ఘాట్ల అంచనా ప్రతిపాదనలతో ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారధికి వినతిపత్రాన్ని అందజేశారు. వీలైనంత త్వరగా నిధులు కూడా తెప్పించాలని కోరారు. తమ అభ్యర్థనను మన్నించిన ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘాల నేతలు మాధవరావు, షాకీర్‌ఆలీ, రామచంద్ర, పుష్ప, లత, జయ, హరినాయుడు, సుబ్బరామయ్య పాల్గొన్నారు.



దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి రేఖాపల్లికి తీర్థ ప్రసాదాలను అందిస్తున్న ఆలయ అధికారులు



ఆలయ సన్నిధిలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయలక్ష్మి దంపతులు

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయలక్ష్మి కుటుంబ సభ్యులతో కలసి శనివారం వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. వీరికి స్థానిక న్యాయమూర్తి సంధ్యారాణి స్వాగతం పలికారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం వీరికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి రేఖాపల్లి కుటుంబ సభ్యులతో కలసి ఇక్కడి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీనివాసులరెడ్డి, తనిఖీ అధికారులు సుదర్శనం, నాగభూషణం, పీఆర్వో సతీష్‌మాలిక్, బాబు తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థి చరణ్‌తేజ

ఆకట్టుకున్న ఎంజీఎం విద్యార్థి ప్రదర్శన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించిన చరణ్‌తేజ్‌ను ఎంజీఎం డైరెక్టర్ మయూర్ అభినందించారు. మదనపల్లెలో రెండ్రోజుల పాటు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనలో చరణ్‌తేజ రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి పరిసరాలు ఏ విధంగా ఉంటుందన్న విషయమై తయారు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. స్మార్ట్ సాగు గురించి చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునిరత్నంనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి



యూటీఎఫ్ డైరీలను విడుదల చేస్తున్న ఎంఈవో భారతి తదితరులు

యూటీఎఫ్ డైరీ విడుదల

తొట్టంబేడు, న్యూస్‌టుడే: తొట్టంబేడు మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో భారతి చేతుల మీదుగా యూటీఎఫ్ డైరీని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల విద్యాశాఖ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సూర్యప్రకాష్, చెంచయ్య, సుజాత, సుబ్రహ్మణ్యం, రమేష్, హేమాంబరధర్‌రావు, మణి, తులసీదాస్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ధనంజయులునాయుడిపై ఆంక్షలు తొలగించాలి

ఏర్పేడు, న్యూస్‌టుడే: ధనంజయులునాయుడుపై ఆంక్షలు తొలగించి పార్టీలో చేర్చుకునే దిశగా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు మండల తెలుగు తమ్ముళ్లు సిద్ధమయ్యారు. ఏర్పేడు పంచాయతీ కార్యాలయంలో శనివారం మండల తెదేపా సమావేశం నిర్వహించారు. తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం శ్రమించిన నేత ధనంజయులు నాయుడుపై అధిష్ఠానం విధించిన ఆంక్షలు తొలగించి యథావిధిగా పార్టీలోనే కొనసాగే దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. మండలకేంద్రంలో 20సెంట్ల భూమిలో రూ.5 లక్షలతో తెదేపా వ్యవస్థాపకులు, దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానించారు కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పొన్నారావు, ఎంపీపీ నాగరాణి, ఏపీసీడ్స్ అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, నాగరాజునాయుడు, సుధాకర్‌రెడ్డి, పవన్‌యాదవ్, మనోహర్‌నాయుడు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు సర్వేశ్వర్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న సర్పంచి రామబత్తెమ్మ దంపతులు

ఉత్తమ ఉపాధ్యాయునికి గుర్తింపు

కాపుగున్నేరి (శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే: ఉత్తమ ఉపాధ్యాయునికి సర్వత్రా గుర్తింపు, గౌరవం ఉంటాయని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గోపాలకృష్ణమూర్తి అన్నారు. మండలంలోని కాపుగున్నేరి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయులు సర్వేశ్వర్‌రెడ్డి పదవీ విరమణ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేశ్వర్‌రెడ్డి ఉపాధ్యాయునిగా ఎంతోమంది ఉత్తమ భావిపౌరులను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాపుగున్నేరి సర్పంచి రామబత్తెమ్మ, సుధాకర్‌రెడ్డి దంపతులతోపాటు పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వేశ్వర్‌రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునిక్రిష్ణారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రంగనాథం, ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



విక్రుతమాలలో ప్రత్యేక అలంకరణలో శ్రీ సంతాన సంపద వేంకటేశ్వరస్వామి



వేకువజామున స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి చేరుకున్న భక్తులు

వికృతమాలలో ఘనంగా ద్వాదశి

వికృతమాల (ఏర్పేడు), న్యూస్‌టుడే: మండలంలోని వికృతమాలలో వెలసిన శ్రీ సంతాన సంపద వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఆలయంలో జాగరణ చేసిన భక్తులు శనివారం వేకువజామునే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరింపజేశారు. అనంతరం ఉత్సవ మూర్తిగా తీర్చిదిద్ది గ్రామోత్సవం నిర్వహించారు. 10 వేలు మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. అదేరీతిలో పాపానాయుడుపేట, రాజులపాళెంలోని ఆలయాల్లో ద్వాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

లీకేజీలతో అవస్థలు



శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కుళాయిల పైప్‌లైన్లు లీకేజీలు కావడంతో తాగునీరు కలుషితం అవుతోందని 14వ వార్డు కౌన్సిలర్ ఉదయ్‌కుమార్ అన్నారు. ఈ విషయమై శనివారం పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబుకు ఆయన ఫిర్యాదు చేశారు. దీంతో కమిషనర్ ఇంజినీరింగ్ శాఖ అధికారులతో కలిసి పైపుల లీకేజీలను పరిశీలించి వీలైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

లీకేజీలను నియంత్రించాలని కమిషనర్‌కు విన్నవిస్తున్న కౌన్సిలర్ ఉదయ్‌కుమార్



ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

స్వచ్ఛత.. అందరి బాధ్యత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి.. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాకింగ్‌లో ముందు వరుసలో నిలబడాలంటే అందుకు అందరూ తమవంతు బాధ్యతగా సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి, కమిషనర్ రమేష్‌బాబు సంయుక్తంగా తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అమలుకు ప్రభుత్వం అందజేసిన కాంపాక్టర్ అనే భారీ లారీని శనివారం ప్రారంభించారు. ఈ వాహనం కారణంగా చెత్త తొలగింపు ఎంతో సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ విజయకుమార్, పలువురు అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'బాపూజీ'లో నూతన సంవత్సరం వేడుకలు


పాపానాయుడుపేట(ఏర్పేడు), న్యూస్‌టుడే: మండలంలోని పాపానాయుడుపేట బాపూజి విద్యాసంస్థల్లో విద్యార్థులు శనివారం ముందస్తుగా నూతన సంవత్సరం సంబరాలు నిర్వహించారు. కేకును కోసి మిఠాయిలును పంచిపెట్టారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. నూతన సంవత్సరంలో శుభ పరిణామాలు ఏర్పడాలంటూ సరస్వతిదేవికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త బాలాజినాయుడు, ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో ప్రావీణ్యత

అన్నాస్వామిపల్లి (రేణిగుంట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల్లో ఎనలేని ప్రావీణ్యత ఉంటుందని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండలంలోని అన్నాస్వామిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్రంశెట్టి ధనపాల్ పదవీ విరమణ సన్మానం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా ప్రవేశించాలంటే ఎంతో ప్రతిభ ఉండాలని పేర్కొన్నారు. ధనపాల్ ఎంతోమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థి బృందం ధనపాల్ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈవో జయచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు లోకనాథరెడ్డి, వెంకటరమణ, పురుషోత్తం, మాజీ వైస్ ఎంపీపీ సుబ్బన్న, పలువురు ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులు ధనపాల్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



తిరుపతి

ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్- ఆక్సిజన్
బిగ్‌సినిమా- గృహం
వేల్‌రామ్స్- హలో
జగత్- ఎమ్‌సీఏ
శ్రీనివాస-ఒక్కక్షణర్
కృష్ణతేజ- ప్రాజెక్టు జెడ్
సంధ్య - సప్తగిరి ఎల్ఎల్‌బీ
సీవీఎస్- సప్తగిరి ఎల్ఎల్‌బీ
మినీప్రతాప్- టైగర్ జిందాహై
శ్రీనివాసతేజ- జ్యూమాంజి
పీజీఆర్- హలో
తేజ - సీత రామునికోసం
ఐ.ఎస్.మహల్- నెక్ట్స్ నువ్వే
పళణి- వేళక్కారన్(త)
సీఎస్ సినిమాస్-జ్యూమాంజి

శ్రీకాళహస్తి

సాయిరామ్: 2 కంట్రీస్
బలరాం: ఒక్క క్షణం
శ్రీనివాస: జ్యూమాంజి
రామచంద్ర: హలో
ఆర్ఆర్: ఎం.సి.ఏ

రేణిగుంట

పద్మ 2 కంట్రీస్

కారు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: కారు ఢీకొని ఓవ్యక్తి తీవ్రగాయాలతో ఆసుపత్రిపాలైన సంఘటన పూతలపట్టు - నాయుడుపేట ప్రధాన రహదారి మల్లవరం సమీపంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. . ఆర్‌మల్లవరం సమీపంలోని కుమ్మరిపల్లికి చెందిన మణి(38) కూలీ పనికి వెళ్లి తిరిగి ఇంటికి రోడ్డుపై నడిచి వెళుతుండగా ఓ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడటంతో స్థానికులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. డ్రైవర్ అక్కడ నుంచి కారును తీసుకుని వేగంగా వెళ్లిపోయినట్లు వారు పేర్కొన్నారు. కారు నంబరును పోలీసుకు అందించడంతో ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.



కాలమాన పట్టికను ఆవిష్కరిస్తున్న తహసీల్దారు సుబ్రమణ్యం

సుఖసౌఖ్యాలు వెల్లివిరియాలి

అరవకొత్తూరు (శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలోనూ సుఖసౌఖ్యాలు వెల్లివిరియాలని తహసీల్దారు సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని కదిరమ్మ ఆలయంలో తితిదే ధర్మప్రచార మండలి జిల్లా సభ్యులు రాజకుమార్ సారథ్యంలో శనివారం నూతన సంవత్సరం కాలమాన పట్టిక ఆవిష్కరణ కార్యక్రమానికి తహసీల్దారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవునికి ఆధ్యాత్మికతతోనే ఆత్మసంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. అలిమేలుమంగా సమేత వేంకటేశ్వరస్వామి వారి చిత్రములు కలిగిన కాలమాన పట్టికను తితిదే ధర్మప్రచార మండలి సభ్యులు ప్రతిఏటా ఆవిష్కరించి ఉచితంగా పంపిణీ చేస్తుండటం అభినందనీయమన్నారు. అనంతరం భక్తులకు ఉచితంగా కాలమాన పట్టికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ కార్యదర్శి సుబ్రమణ్యం, మునిరాజ, రాము, కృష్ణారెడ్డి, ఆర్ఐ సుబ్రమణ్యం, మునెయ్య, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె

'జనం తక్కువే వచ్చారు'

తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర, బహిరంగ సమావేశాలకు నియోజకవర్గంలోని మండలాల నుంచి జనం తక్కువే వచ్చారని, జిల్లాలోని అన్ని మండలాల నుంచి నాయకులు జనాన్ని తీసుకొచ్చారని తెదేపా నాయకులు విమర్శించారు. భాస్కర్‌నాయుడు, శ్రీరాములు, శంకర్, చిన్నరెడ్డెప్ప, ఉప్పు వెంకటరమణ, గురుమూర్తి, గురునాథరెడ్డి, రెడ్డెప్ప తదితరులు శనివారం మాట్లాడుతూ.. వైకాపాకు నియోజకవర్గంలో జనాదరణ లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదని పేర్కొన్నారు.

జన్మభూమి గ్రామసభల్లో పింఛన్ల పంపిణీ

తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం 2018 జనవరి 2 నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీఓ రామకృష్ణ, తెదేపా మండలాధ్యక్షుడు భాస్కర్‌నాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2న బాలిరెడ్డిగారిపల్లె, కోసువారిపల్లె, 3న గంగిరెడ్డిపల్లె, దిగువపాళ్యం, 4న గుండ్లపల్లె, పంచాలమర్రి, 5న జుంజురపెంట, ఆర్ఎన్.తండా, 6న కొటాల, గోపిదిన్నె, 7న రెడ్డికోట, కుక్కరాజుపల్లె, 8న కోటకొండ, రేణిమాకులపల్లె, 9న మర్రిమాకులపల్లె, కన్నెమడుగు, 10న ఎద్దులవారిపల్లె, ఎర్రసానిపల్లె, 11న తంబళ్లపల్లెలో జరిగే గ్రామసభల్లో పాల్గొని అర్హులైనవారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



బి.కొత్తకోట మండలం కొండకిందపల్లెలో పశువులను పరీక్షిస్తున్న వైద్యులు

కొండకిందపల్లెలో పశువైద్య శిబిరం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలోని గుమ్మసముద్రం పంచాయతీ కొండకిందపల్లెలో శనివారం ఉచిత పశువైద్య శిబిరాన్ని హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 110 పశువులను పరీక్షించి మందులను వేశారు. మరో 10 పశువులకు గర్భకోశ చికిత్సలు చేశారు. 30 దూడలకు నట్టల నివారణ మందులు, మరో 15 పశువులకు ఇతర వ్యాధులకు చికిత్సలు అందించారు. పశువులకు వచ్చే వ్యాధులు,వాటి నివారణ, మేలుజాతి పశువుల పోషణపై రైతులకు అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో హెరిటేజ్ ప్రొక్యూర్‌మెంటు మేనేజరు వై.నాగరాజు,పశువైద్య సహాయకుడు అజారుద్దీన్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

జన్మభూమికి ఏర్పాట్లు పూర్తి

ములకలచెరువు, న్యూస్‌టుడే : జనవరి రెండో తేదీన ప్రారంభమయ్యే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో రాజగోపాల్ తెలిపారు. 2వ తేదీన మండలంలోని కాలువపల్లె, గూడుపల్లెలో జన్మభూమి కార్యక్రమం జరుగుతుందన్నారు. 142 కొత్తరేషన్‌కార్డులు పంపిణీకి ఆన్‌లైన్లో నమోదు చేసినట్లు తహసీల్దారు అమరేంద్రబాబు తెలిపారు. జన్మభూమిలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ రమేష్, పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ విక్రమ్‌రెడ్డి తెలిపారు.



మహబూబే సుబహానివారి దర్గా

భక్తిశ్రద్ధలతో గంధోత్సవం

ములకలచెరువు, న్యూస్‌టుడే : కదిరి రోడ్డులో వెలసిన మహబూబే సుబహాని ఉరుసు ఉత్సవాల్లో రెండో రోజు శనివారం భక్తిశ్రద్ధలతో గంధోత్సవం నిర్వహించారు. మతగురువు ముక్తియార్‌ఖాద్రి నుంచి గంధాన్ని పకీర్ల ఊరేగింపుతో దర్గా దగ్గరకు తీసుకువచ్చారు. దర్గాలో చదివింపులు ఇచ్చి హజరత్ మహబూబే సుబహానివారికి గంధం సమర్పించారు. కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు కాలేషా, పెద్దసంఖ్యలో హిందూముస్లిం భక్తులు పాల్గొన్నారు.

వేడుకలు శృతిమించొద్దు

ములకలచెరువు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు శృతిమించి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదని ఎస్సై ఈశ్వరయ్య హెచ్చరించారు. బహిరంగంగా, దాబాల్లో మద్యం తాగడం, అశ్లీల నృత్యాలు, మహిళలను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మోటారు సైకిళ్లు అతివేగంగా నడపడం, సైలెన్సర్లు తీసివేసి పెద్దగా శబ్ధం చేస్తూ వాహనాలు నడపడం తగదన్నారు.



పోలీసులు అరెస్టు చేసిన హైవే రాబరి హసీనా ముఠా సభ్యులు (పాతచిత్రం)

జనంలో..ఖాకీ వనం..!

● సర్కిల్‌లో నేరాలు తగ్గుముఖం..వందశాతం రికవరీ ● సమాచార వ్యవస్థ విస్తృతం..సీపీవోలు పోలీసులకు బలం
● నేర పరిశోధనలో సాంకేతిక విధానం అమలు ● సంక్షేమ కార్యక్రమాలు..రక్తదాన శిబిరాల నిర్వహణ

తంబళ్లపల్లె నియోజకవర్గంలో 2016-17లో నేరాలు తగ్గుముఖం పట్టాయి.. వందశాతం చోరీ సొత్తు రికవరీతో..సర్కిల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది..పోలీసులు పలు వినూత్న కార్యక్రమాలతో ప్రజలు, విద్యార్థులకు చేరువయ్యారు..ప్రతిపల్లెలో ఏమి జరిగినా తమకు వెంటనే తెలిసేలా సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకున్నారు.. పలు నేరాలకు సంబంధించి పోలీసులకు మహిళల నుంచే ఎక్కువ సమాచారం అందినట్లు చెబుతున్నారు.

ములకలచెరువు,న్యూస్‌టుడే: కస్తూర్బా పాఠశాలల దత్తత, పుస్తకాలు, క్రీడా పరికరాల పంపిణీ, యువకులతో పోలీసులు క్రికెట్, కబడ్డీ ఆడటం, రక్తదానం, ఇతర సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు పోలీసులు బాగా దగ్గరయ్యారు. సమాజానికి పనికివచ్చేలా యువ సీపీఓ వ్యవస్థను తీర్చిదిద్దారు. నేరపరిశోధనలో సాంకేతిక విధానం అవలంభించి పలు కేసులు ఛేదించారు. అక్రమ రవాణాను అరికట్టి జరిమానాలతో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మహిళలపై వేధింపులు, అత్యాచారాలకు సంబంధించి ఈ ఏడాది ఒక కేసు కూడా నమోదు కాలేదు. ప్రతి యువతి, మహిళ, విద్యార్థినులకు సీఐ, ఎస్సైల చరవాణుల సంఖ్య తెలుసు. మహిళా పోలీసుల సైకిల్ ర్యాలీకి రెండు వేలకు పైగా మహిళలు తరలివచ్చారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా స్వాగత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం మహిళలకు పోలీసులపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోంది. రోడ్డు ప్రమాదాల విషయం నివారణలో పోలీసులు విఫలమయ్యారు.

● పోలీసు విజయాలు

నేర పరిశోధనలో పోలీసులు సాంకేతిక విధానాలు అవలంభించి ఎన్నో కేసులు ఛేదించారు. నిందితులను అరెస్టు చేశారు. అందమైన యువతులను ఎరగా వేసి వాహనాల డ్రైవర్లు, క్లీనర్లను నిలువు దోపిడీ చేసే కర్ణాటకకు చెందిన షేక్ హసీనా అలియాస్ ప్యారీలను పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి నెలలో వేపూరికోట సమీపంలో ఈ ముఠా అనంతపురం లారీ చోదకుడిని దోచుకుంది. దోపిడీ దొంగల సెల్ ఫోన్ టవర్ లొకేషన్ ద్వారా హసీనా ముఠాను గుర్తించి అరెస్టు చేశారు.

● మదనపల్లెలో కోటి రూపాయల కోసం భార్యాభర్తలను కిడ్నాప్ చేసిన నిందితులను పట్టుకోవడంలో, మదనపల్లె ఏటీఎం చోరీ కేసులో ప్రధాన నిందితుడిని అరెస్టు చేయడంలో సీఐ రుషికేశవ కృషిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఏప్రిల్ నెలలో అనంతపురం జిల్లాకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ దొంగలను అరెస్టుచేసి రాగి తీగలను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత ఎనిమిది నెలల కాలంలో ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసు కూడా నమోదు కాలేదు. చోరీ కేసుకు సంబంధించి రూ.3.40 లక్షలు విలువైన సొత్తును పూర్తిగా రికవరీ చేశారు.

● సీపీఓలు పోలీసులకు బలం

జిల్లాలో ఎక్కడాలేని విధంగా 241 మంది యువకులు, 45 మంది యువతులు సామాజిక పోలీసులుగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. సర్కిల్లో మహిళా పోలీసులు లేనిలోటును తీరుస్తున్నారు. అనుమాన్పాద మహిళలను ప్రశ్నించే సమయంలో మహిళా సీపీవోల సాయం తీసుకుంటున్నారు.

● అక్రమ రవాణాదారుల ఆటకట్టు

ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా అక్రమ రవాణా చేసే వారి ఆటను పోలీసులు నియంత్రించారు. ఆరోగ్యానికి కీడు చేసే నిషేధిత గుట్కా, పాన్ పరాగ్ వంటి పొగాకు ఉత్పత్తులను భారీగా స్వాధీనం చేసుకుని కాల్చివేశారు. పన్నులు చెల్లించకుండా వివిధ మార్గాల ద్వారా ఎగుమతి చేస్తున్న గ్రానైట్, నిత్యావసర వస్తువులు, ఇతర ఆర్థిక నేరాలను అరికట్టడం ద్వారా వాణిజ్య పన్నులు, గనులశాఖ, మోటారు వాహనాల శాఖ ద్వారా ప్రభుత్వానికి రూ.15.49 లక్షల ఆదాయం వచ్చింది.

● రోడ్డు ప్రమాదాల నివారణలో విఫలం

అన్ని అంశాల్లో అంకితభావంతో పనిచేసిన నియోజకవర్గ పోలీసులు రోడ్డు ప్రమాదాల నియంత్రణలో విఫలమయ్యారు. ఈ ఏడాది ప్రమాదాల సంఖ్య బాగా పెరిగింది. రోడ్ల విస్తరణ, వేగనిరోధకాల ఏర్పాటు, శిరస్త్రాణంపై అవగాహన కార్యక్రమాలు, నిబంధనలు ఉల్లంఘించిన వారికి సామాజిక శిక్ష, చిన్నారులతో తండ్రులకు ఉత్తరాలు రాయించడం, ప్రమాదాల్లో నష్టపోయిన కుటుంబ సభ్యుల రోదనలతో లఘుచిత్ర ప్రదర్శన వంటి ఎన్నో ప్రయోగాలు, కార్యక్రమాలు నిర్వహించారు. అయినా ఆరు మండలాల్లో ఈ ఏడాదిలో జరిగిన ప్రమాదాల్లో 26 మంది మరణించారు. మృతుల్లో అధిక భాగం ద్విచక్రవాహనదారులే.

● ప్రమాదాల నివారణ కృషి

రోడ్డు ప్రమాదాల నివారణకు గతంలో ఎన్నడూలేని విధంగా కొత్త ఆలోచనలతో చర్యలు తీసుకుంటున్నాం. వాహనదారుల్లో అవగాహన ఇంకా పెరగాలి. వాహనం నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యులను జ్ఞాపకం తెచ్చుకోవాలి. ప్రమాదాలకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం ప్రమాదాల నివారణకే అన్న విషయాన్ని తెలుసుకోవాలి. ప్రమాద నివారణపై అవగాహన కార్యక్రమాలు ఇంకా విస్తృతం చేస్తాం. ప్రజల సహకారంతోనే నేరాలు తగ్గించగలిగాం.

- రుషికేశవ, సీఐ ములకలచెరువు

మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాలి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : మదనపల్లె డివిజన్‌లోని మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని మదనపల్లె డీఎస్పీ చిదానందరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెండోపట్టణ పోలీస్‌స్టేషన్‌లో మద్యం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబరు 31, జనవరి 1ని పురస్కరించుకుని విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజు అధికారులు నిర్ణయించిన నిబంధనల ప్రకారమే మద్యం విక్రయాలు చేయాలన్నారు. మద్యం దుకాణాల్లో లైటింగ్ ఉండాలని, ప్రతి మద్యం దుకాణం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మద్యం దుకాణాలల్లో బ్లాకలర్ అద్దాలు కాకుండా మద్యం దుకాణంలో ఉండే వారు కనిపించేవిధంగా తెల్లటి అద్దాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాల్లో అగ్నిప్రమాదాలు నివారించేందుకు అవసరమైన అగ్నిప్రమాదాల నివారణ సామగ్రిని ఉంచుకోవాలన్నారు. ఎవరైనా తాగి వాహనాలు నడిపితే వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు వారిని జైలుకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో రెండోపట్టణ సీఐ సురేష్ కుమార్, మద్యం దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ చిదానందరెడ్డి

ఆశ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

కురబలకోట, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కురబలకోట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ చందనప్రియ స్పష్టం చేశారు. స్థానిక పీహెచ్‌సీలో శనివారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..క్షేత్రస్థాయిలో ప్రజలతో సన్నిహితంగా ఉండేది ఆశ కార్యకర్తలేనన్నారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా వైద్యాధికారులకు తెలియజేయాల్సింది ఆశ కార్యకర్తలకేనని, అందువల్ల ప్రజలతో మమేకమై అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. హెచ్ఐవీ, టీబీ జబ్బులపై మరింత అప్రమత్తంగా ఉంటూ వెంటనే గుర్తించి వైద్య చికిత్సలు చేయించాలన్నారు. వచ్చే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. సమావేశంలో సీహెచ్‌వో జయచంద్రకుమార్, పర్యవేక్షకులు రాజేశ్వరి, ఏఎన్ఎంలు రెడ్డెమ్మ, సరిత, శాంతమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారిణి చందనప్రియ

శతాధిక వృద్ధురాలి మృతి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలం కోటావూరు పంచాయతీ బిల్లూరివారిపల్లెకు చెందిన వెంకట్రమణారెడ్డి భార్య రామసుబ్బమ్మ శనివారం మృతి చెందింది. వృద్ధాప్యం కారణంగా తుదిశ్వాస విడిచిన ఈమె వయస్సు 108 సంవత్సరాలు. ఈ ప్రాంతం లోనే శతాధిక వృద్ధురాలిగా రామసుబ్బమ్మకు గుర్తింపు ఉంది. రామసుబ్బమ్మ ఇటీవలి కాలం వరకు ఇంటి పనులు చేసుకుంటూ ఉండేదని స్థానికులు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



మున్వర్‌బాషా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బెంగళూరు నగరంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బి.కొత్తకోటకు చెందిన మున్వర్ బాషా(25) దుర్మరణం పాలయ్యాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు..బి.కొత్తకోట పట్టణంలోని బిలాల్‌మసీదు వద్ద ఉంటున్న అన్వర్‌బేగ్ కుమారుడు మున్వర్‌బేగ్ బెంగళూరులో వాహనాలకు సీట్లను తయారు చేసే రంగంలో కార్మికుడిగా స్థిరపడ్డాడు. శుక్రవారం రాత్రి బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ వద్ద ద్విచక్ర వాహనంపై మున్వర్ బాషా తో పాటు మరో యువకుడు వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో..ఇద్దరూ ద్విచక్రవాహనం పైనుంచి రహదారిపై పడ్డారు. దీంతో మున్వర్‌బాషా తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. రక్తస్రావం తీవ్రంగా ఉండటంతో మున్వర్‌బాషా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంలో గాయపడ్డ మరో యువకుడు నగరంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మున్వర్‌బాషా మృతితో బి.కొత్త కోటలో తీవ్రవిషాదం అలుముకుంది.

తంబళ్లపల్లె

అన్ని మండలాల్లో నేడు విద్యుత్తు బిల్లులు వసూలు

మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : డివిజన్‌లోని తంబళ్లపల్లె, పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల పరిధిలో గల అన్ని మండలాల్లో విద్యుత్తు బిల్లులను ఈ నెల 31న ఆదివారం కూడా వసూలు చేస్తామని స్థానిక ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. వినియోగదారులు ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు బకాయిలను చెల్లించి ట్రాన్స్‌కోకు సహకరించాలని కోరారు. బిల్లుల వసూలు కేంద్రాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు.

ఆలయాల్లో అభిషేకాలే కాదు..

విశేష పూజలు పెంచండి

✳ జిల్లాలోని ఈఓలకు సహాయ కమిషనరు ఆదేశం ✳ కలెక్టర్ ఆదేశాలతో శాఖలో వచ్చిన కదలిక



శ్రీప్రసన్న వెంకటరమణస్వామి ఆలయం

మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : జిల్లాలోని దేవాలయాలు కేవలం అభిషేకాలకే పరిమితం కాకుండా ఇతర పూజలను సైతం నిర్వహించాలని దేవాదాయశాఖ సహాయ కమిషనరు కస్తూరి ఈఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలోని 6బీ, 6సీ ఆలయాల్లో పూజలు పెంచేందుకు సూచనలు జారీ చేశారు. ఆలయాల్లో జరిగే పూజా కార్యక్రమాల నిర్వహణ, వాటి వల్ల ఆదాయం పెంపునకు తీసుకోవాల్సిన చర్యల గురించి దేవాదాయశాఖ దృష్టి పెట్టకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టరు, ఆలయాల ఆదాయం పెంచడానికి పూజలు దోహద పడుతాయని, ఈ మేరకు వాటి నిర్వహణకు ఈఓలు తగు చర్యలు చేపట్టాలని, ఆదాయం పెంపునకు ప్రణాళికతో ముందుకెళ్లాలని సహాయ కమిషనరును జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దేవాదాయశాఖలో కదలిక ప్రారంభమైంది.

పెంచాల్సిన పూజలివే

జిల్లాలోని 6బీ, 6సీ ఆలయాల్లో ప్రస్తుతం అభిషేక పూజలకే ప్రాధాన్యతనిచ్చి, ఇతర విశేష పూజల నిర్వహణ గురించి ఆలయాల ఈఓలు పట్టించుకోవడం మానేశారు. ఇందులో భాగంగా ఆలయాల్లో వివిధ రకాల పూజలను తిరిగి నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, వెంటనే విశేష పూజలను ప్రారంభించాలని ఏసీ ఈఓలను ఆదేశించారు. ఆయా రోజుల్లో పండుగల ప్రాధాన్యతలను గుర్తించి, వాటి విశేష పూజల నిర్వహణకు ఉపకరించే చర్యలు చేపట్టాలని సహాయ ఈఓలకు సూచించారు. పూజల నిర్వహణలో ఆలయాల్లో హోమాలు, అభిషేకాలు, ప్రదోష కాలంలో రుద్రాభిషేక పూజలు, పౌర్ణమి పూజలు, అమావాస్య పూజలు, యాగం, ప్రవచనాలు, సంగీత పోటీలు, నృత్య పోటీలు, పిల్లలు నిర్వహించే నాటికలు, కళాకారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రవచనాలు, హరికథలు, భజనలు వంటివి ప్రోత్సహించాలని, సమాజంలో జరిగే ఏ చిన్న కార్యక్రమమైనా ఆలయంలో నిర్వహించేలా చూడాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

భక్తులను ఆహ్వానించండి

సమాజంలో పెరుగుతున్న భక్తి భావం దృష్టిలో ఉంచుకుని ఆలయాలకు భక్తులను ఆహ్వానించేందుకు ఈఓలు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. కాగా విశేష పూజలపై భక్తులకు ఆలయాల్లో సరైన సమాచారం తెలిపే వారు కరవయ్యారు. ఈఓలకు సైతం పూజలు నిర్వహణపై సరైన అవగాహన లేకపోవడంతో పూజలు అంతంత మాత్రమే జరుగుతున్నాయి. విశేష పూజలపై డివిజన్ స్థాయిలో ఆలయాలకు చెందిన అర్చకులకు, ఈఓలు, డివిజనల్ ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తే, భవిష్యత్తులో ఆదాయం పెంచుకోవడానికి మార్గం సుగమం కానుంది.

సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి భావం పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించి వాటిని ముందుగానే ప్రచారం చేస్తే ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

ఆలయాలపై నివేదిక పంపండి

జిల్లాలో చిన్న చిన్న ఆలయాలు 3 వేల ఆలయాలు ఉన్నాయి. ప్రస్తుతం ఎన్నెన్ని ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయనే అంశంతో పాటు, దేవాలయాల్లో జరిగే పూజలు, భవనం స్థితిగతులు, వాటి పరిస్థితులు మొదలగు అంశాలపై సర్వే చేసి నివేదిక పంపాలని జిల్లా సహాయ కమిషనరు ఈఓలను ఆదేశించారు. ఆలయాలను అభివృద్ధి దిశగా నడిపేందుకు ఈఓలు కృషి చేయాలని సహాయ కమిషనరు ఆదేశించారు. కార్యక్రమాలను ఆర్జేసీతో పాటు డీసీలు సైతం పర్యవేక్షించాలని కలెక్టరు ఆదేశించినట్లు సమాచారం.

అధ్యాపకుడికి డాక్టరేట్

కురబలకోట, న్యూస్‌టుడే: మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగం అధ్యాపకులు గన్‌శ్యాం. ఎస్. బాప్‌చి డాక్టరేట్ అందుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శక్తిగణేష శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్‌నెట్, నెట్‌వర్క్‌లో సమాచార భద్రతకు సంబంధించి 'అటాక్ గ్రాఫ్ బేస్డ్ అప్రోచెస్ ఫర్ నెట్‌వర్క్ సెక్యూరిటీ హార్డరింగ్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు 'యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు' పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు వెల్లడించారు.



గన్‌శ్యాం.ఎస్.బాప్‌చి



ప్రాంగణ నియామకాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రాంగణ నియామకాల్లో 14 మంది ఎంపిక

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : ప్రాంగణ నియామకాల్లో 14 మంది ఎంపికైనట్లు ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగారెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ నుంచి వచ్చి ప్రతినిధులు కళాశాలలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారని, నాలుగో సంవత్సరం విద్యార్థులు 120 మంది పాల్గొనగా 14 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు ప్రదీప్‌రెడ్డి, వీవీఎన్ భాస్కర్, వెంకటవరప్రసాద్, విజయభాస్కర్‌నాయుడు, వేణుగోపాల్‌రెడ్డిలతో పాటు పలువురు అధ్యాపకులు అభినందించారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక


అంగళ్లు (కురబలకోట), న్యూస్‌టుడే: బెంగళూరుకు చెందిన గ్లోబల్ వ్యాల్యూ యాడ్ ఇంక్ శనివారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 34 మంది గోల్డెన్‌వ్యాలీ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

వైకాపా సభకు జనాలు కరవు

పెద్దమండ్యం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జగన్ తలపెట్టిన పాదయాత్రకు జనాలు కరవయ్యారని, దీంతో బయటి జిల్లాల నుంచి జనాలను తరలించారని తెదేపా నాయకులు ఆరోపించారు. శనివారం తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు విశ్వనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు గరిమున్నీసా విలేరులతో మాట్లాడుతూ.. ఎలాంటి నాయకుడిని ఎన్నుకోవాలో ప్రజలకు తెలుసన్నారు.

1న ఉచిత నేత్ర చికిత్స శిబిరం

ములకలచెరువు, న్యూస్‌టుడే : జనవరి ఒకటో తేదీన సప్తగిరి గ్రామీణబ్యాంకు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ములకలచెరువులో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు బ్యాంకు మేనేజరు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో దృష్టి సమస్యలు, నేత్ర సంబంధ వ్యాధులకు ఉచితంగా చికిత్స నిర్వహిస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి కేటరాక్ట్ శస్త్రచికిత్స నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజరు కోరారు.



మదనపల్లె

ఎస్ఆర్: ఎంసీఏ
సిద్ధార్థ: హలో
శ్రీకృష్ణా: 2 కంట్రీస్
సాయిచిత్ర: ఒక్క క్షణం
సునీల్: జుమాంజి
మినీసిద్ధార్థ : టైగర్ జిందగి హై
ఎంఎస్ఆర్: ప్రాజెక్ట్ 2
రవి: ఎంసీఏ

తంబళ్లపల్లె

విజయ: 2 కంట్రీస్

బి.కొత్తకోట

వెంకటేశ్వర: 2 కంట్రీస్
ద్వారకనాథ: హలో..

ములకలచెరువు

మాలిక్: 2 కంట్రీస్

నిందితులను అరెస్టు చేయండి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : తన భర్తను హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని పీలేరుకు చెందిన అనురాధ డీఎస్పీ చిదానందరెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. బెస్త సంఘం ఆధ్వర్యంలో డీఎస్పీని కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. తన భర్త లక్ష్మీశేఖర్‌ను రెండునెలల క్రితం కొంత మంది హత్య చేశారని ఆమె తెలిపారు. తన భర్తను చంపిన నిందితులు పీలేరులో యథేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. ఈ విషయాలపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. హంతకులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఆమె ఫిర్యాదుపై స్పందించిన డీఎస్పీ కేసుపై విచారణ చేస్తామన్నారు.

జన్మభూమి ప్రణాళిక విడుదల

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండలంలో 2వ తేదీ నుంచి నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం షెడ్యూలును అధికారులు శనివారం విడుదల చేసి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పంపిణీ చేశారు. 10 రోజుల పాటు జరిగే జన్మభూమి కార్యక్రమంలో 16 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే జి. శంకర్ ఆరు పంచాయతీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. 2వ తేదీన కందుకూరు, 3న బూర్లపల్లె, తుమ్మరకుంట గ్రామాల్లో జరిగే గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. 4న రంగసముద్రం, రాపూరివాండ్లపల్లెలో (రంగసముద్రంలో ఎమ్మెల్యే పర్యటన), 5న మద్దయ్యగారిపల్లె, మడుమూరులో, 6న టి.సదుంలో (ఎమ్మెల్యే పర్యటన), 7న కమ్మచెరువు, అంకిరెడ్డిపల్లె, 8న మల్లెల గ్రామంలో, 9న కాట్నగల్లు, పులికల్లు గ్రామాల్లో, 10న బూచిపల్లె (ఎమ్మెల్యే పర్యటన), సంపతికోట పంచాయతీల్లో, 11న పీటీఎంలో గ్రామసభలు నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

తిరుపతి

కాలమాన పట్టికను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు ←



'ఏపీ ఎన్జీవోస్-2018'

కాలమానపట్టిక ఆవిష్కరణ

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: ఏపీఎన్జీవోస్-2018 కాలమాన పట్టికను తిరుపతిలో ఆవిష్కరించారు. శనివారం స్థానిక ఏపీఎన్జీవో హోమ్‌లో తిరుపతి ఉప జిల్లా నాదికారి లక్ష్మీకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఉద్యోగుల ఐక్యతను చాటేలా ఏపీఎన్జీవో సంఘం ఇతర సంఘాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనంజయనాయుడు, నగర అధ్యక్షులు సురేష్‌బాబు, కార్యదర్శి విజయలక్ష్మి, జమాల్వాలి, కుసుమకుమారి, శ్రీనివాసులు, బాలాజీ, ప్రసన్నకుమారి, రాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కాలమాన పట్టికను విడుదల చేస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య అనురాధ

డిగ్రీ విద్య బలోపేతంలో అధ్యాపకుల పాత్ర కీలకం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ విద్యను బలోపేతం చేయడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమైందని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఆర్కే అనురాధ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 కాలమానపట్టికను ఆమె శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిగ్రీ కళాశాలల్లో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడంతో పాటుగా, మూల్యాంకనం, ఫలితాల విడుదలలో అధ్యాపకులు చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో సంఘ నాయకులు చంద్రశేఖర్, తమటం రామచంద్రారెడ్డి, రాజశేఖర్, శివశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరసింహ వర్మ, నరసింహులు, సుజన తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి సీఎంఈని ప్రారంభిస్తున్న మైక్రోబయాలజీ ప్రొఫెసర్ పి.వి.జి.కె.శర్మ, అభిజిత్‌చౌదరి, హనుమంతరావు తదితరులు

స్విమ్స్‌లో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం

తిరుపతి(స్విమ్స్), న్యూస్‌టుడే: స్విమ్స్ వర్సిటీలోని బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మేటిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర వైద్యవిద్యా కార్యక్రమం విజయవంతమైనట్లు ఇంఛార్జ్ సంచాలకులు డాక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాలలోని లెక్చరల్ గ్యాలరీలో నిర్వహించిన సీఎంఈలో 'రీవిజిటింగ్ ఆఫ్ మైకోబాక్టీరియం ట్యూబర్‌కులోసిస్' అనే అంశంపై నిపుణులు ప్రసంగించారు. కార్యక్రమంలో మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అభిజిత్ చౌదరి, మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ అల్లాడిమోహన్, బయోటెక్నాలజీ అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వి.జి.కె.శర్మ ట్యుబర్క్యులోసిస్ వ్యాధి తీవ్రత, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రసంగించారు. కార్యక్రమంలో బయోఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్లు శివకుమార్, భాస్కర్‌రెడ్డి, హరికృష్ణ, కళాశాల వైద్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


స్పైడర్ షార్ట్ ఫిల్మ్ ప్రచార కరపత్రిక ఆవిష్కరణ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: స్పైడర్ షార్ట్ ఫిల్మ్ ప్రచార కరపత్రికను శనివారం వ్యాపారవేత్త జేబీ శ్రీనివాస్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు డ్రగ్స్ వాడకం వలన కలిగే సమస్యలపై అవగాహన కల్పించేలా షార్ట్ ఫిల్మ్ రూపొందించినట్లు చెప్పారు.

నగరవాసికి తోడు.. సమస్యలు దౌడు!

తిరుపతిలో ప్రజల సమస్యల పరిష్కారంలో నగరపాలిక విఫలం అవుతోంది. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు జవాబుదారితనం లేకుండా పోయింది. సమస్యల పరిష్కారానికి అధికారులు చేస్తున్న కృషిని క్షేత్రస్థాయి సిబ్బంది నీరుగార్చుతున్నారు. అపరిష్కృత సమస్యలను ప్రజలు 'ఈనాడు' వాట్సాప్‌నకు పంపుతున్నారు. వాటిని నగరపాలిక ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతోంది. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం ఇలా.. - న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక)

దుస్థితిలో రిజర్వాయర్ రోడ్డు కాలువ



సమస్య: ఎమ్మెల్యే నివాసం సమీపంలోని రిజర్వాయర్ రోడ్డులోని ఇంటినెంబరు 5-5-335 వద్ద ఉన్న మురుగునీటి కాలువను శుభ్రం చేయడం లేదు. నెలల తరబడి శుభ్రం చేయక మురుగునీరు నిల్వ ఉండిపోయింది. నగరపాలిక కార్మికులు పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కాలువలో వ్యర్థాలు చేరి మురుగునీరు పారక దుర్వాసన వస్తోంది. నగరపాలిక కార్మికులు కాలువను శుభ్రం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- శ్రీనివాసులు, రిజర్వాయర్ రోడ్డు

సమాధానం: సంబంధిత ప్రాంత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించి కాలువను వెంటనే శుభ్రం చేయిస్తాం.

- ఉషాకుమారి, నగరపాలిక వైద్యాధికారిణి

రామాలయం మాడవీధుల్లో మురుగుపారని కాలువ



సమస్య: రాములవారి గుడి మాడవీధులకు ఆనుకుని ఉన్న శ్రీపాద స్కానింగ్ కేంద్రం పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఈ ప్రాంతంలో ఉన్న మురుగునీటి కాలువను శుభ్రం చేసి చాలా కాలమైంది. కాలువ నిండా చెత్తాచెదారం వేస్తున్నారు. దీంతో కాలువలోకి వస్తున్న మురుగునీరు పారకుండా నిల్వ ఉండిపోయింది. ఇలాగే వదిలేస్తే మరింత అధ్వానంగా తయారయ్యే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి కాలువను క్రమం తప్పకుండా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

- స్థానికులు, మాడవీధులు

సమాధానం: సిబ్బంది సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

- ఉషాకుమారి, నగరపాలిక వైద్యాధికారిణి

'ఈనాడు' వార్తలకు స్పందన

బాగుపడిన కాలువ




నాడు



నేడు

తిరుపతిలోని ఎమ్మార్‌పల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలో రహదారిపై ఉన్న పెద్ద కాలువకు రక్షణ గోడ లేదు. ఇక్కడ చిన్నపాటి ప్రమాదం జరిగి కాలువలో పడి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. సమస్యపై ఈనెల 17వ తేదీన 'కాలువ.. ప్రమాదానికి చేరువ!' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి కాలువకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మించారు.

విద్యుత్తు మీటరు ఏర్పాటు



నాడు



నేడు

తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలో పలుచోట్ల విద్యుత్తు మీటర్లు లేక పోవడంతో కొన్ని శాఖల్లో విద్యుత్తు చౌర్యం జరుగుతోంది. సమస్యపై 'లెక్కల్లో ఉజ్జాయింపు.. ఎందుకీ బుజ్జగింపు' శీర్షిక నవంబరు 18వ తేదీన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మీటర్లు ఏర్పాటు చేశారు.

ఈనాడు, తిరుపతి

మీరూ స్పందించండి

మీ డివిజన్‌లో సమస్యలా? రహదారులు దెబ్బతిన్నాయా? కాలువల్లో మురుగు నిండిందా? రహదారుల వెంట చెత్త దర్శనమిస్తోందా?.. ఇలాంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' మీకో అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా డివిజన్‌లో సమస్యపై ఫొటో తీసి, పేరు, చిరునామాతో ఈ కింద ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపించండి. సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రచురిస్తాం..

వాట్సాప్ నంబరు: 8008020003

సమాజ సేవలో అధ్యాపకుల పాత్ర కీలకం



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రెక్టార్ ఆచార్య భాస్కర్

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: సమాజసేవలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమైందని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య భాస్కర్ పేర్కొన్నారు. ఎస్వీయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సాంకేతిక విద్యను బోధించే అధ్యాపకులకు ప్రత్యేకంగా నిర్వహించిన 79వ పునశ్చరణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఎప్పటికప్పుడు నూతన ఒరవడిని అలవర్చుకుంటూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. మానవ వనరుల అభివృద్ధి కేంద్రం డైరెక్టర్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఆర్కే అనురాధ మాట్లాడుతూ పునశ్చరణ తరగతుల ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ కోదండరామిరెడ్డి, ఎన్ఆర్ఎస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: స్థానిక ఆర్ఎస్ మాడ వీధిలోని నగరపాలక పాఠశాలలో ఇటీవల నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు శనివారం ఆరుషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి పోటీలు నిర్వహించడం హర్షిందగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు భానుసాజేష్, అమర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కల్యాణ వేంకన్న ఆలయంలో రద్దీ

తుమ్మలగుంట, తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: ద్వాదశిని పురస్కరించుకుని తిరుపతి గ్రామీణ మండలం తుమ్మలగుంటలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం ఉదయం స్వామివారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకోలేని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. స్వామివారి ఉత్సవమూర్తులకు వేద పండితులు స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. అనంతరం చక్రత్తాళ్వార్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుష్కరిణిలో చక్రస్నానం చేయించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



చక్రత్తాళ్వార్‌కు అభిషేకం నిర్వహిస్తున్న వేద పండితులు




హుండీ ఆదాయం రూ.3.16 కోట్లు.

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయం శనివారం అధిక మొత్తంలో వచ్చింది. శ్రీవారికి భక్తులు శుక్రవారం సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 3.16 కోట్లు మేర ఆదాయం వచ్చినట్లు వెల్లడయింది. యాత్రికుల రద్దీ అధికంగా ఉండడంతో హుండీ ఆదాయం కూడా ఎక్కువ మొత్తంలో వచ్చింది.

తితిదే టోల్ ఫ్రీ నెంబరు: ఫిర్యాదులు, సూచనలు చేయడానికి, ఇతర సమాచారం కోసం సుంకంలేని దూరవాణి సంఖ్య **1800-425-4141** ద్వారా తెలియచేయవచ్చు.

శ్రీవారి సేవలో నేడు




తెల్లవారుజామున: 3.00-3.30: తిరుప్పావై పఠనం, 4.00-5.00: సర్వదర్శనం, 4.00-4.30: తోమాల సేవ(ఏకాంతం), 4.30-4.35: కొలువు, పంచాంగ శ్రవణం, 4.30-5.00: మొదటి అర్చన, సహస్రనామార్చన(ఏకాంతం), ఉదయం: 5.30: మొదటి గంట, సాత్తుమొర, 5.45-7.00: వీఐపీ దర్శనం (ప్రొటోకాల్ ప్రముఖులకు), 7.00- రాత్రి 7.30: సర్వదర్శనం, 9.00- సాయంత్రం 4.00: ప్రత్యేక ప్రవేశ దర్శనం, 10.00- 10.10: శుద్ధి, రెండో అర్చన(ఏకాంతం), సాయంత్రం 5.00-6.00: సహస్రదీపాలంకరణ సేవ(సర్కారు సేవ), 6.00: ఉత్సవ మూర్తుల ఊరేగింపు, రాత్రి 7.00- 7.30: శుద్ధి, రాత్రి కైంకర్యాలు(ఏకాంతం), 7.30-7.45: నైవేద్యం గంట, 7.45:1.00: సర్వదర్శనం, 1.00: ఏకాంత సేవ ఏర్పాట్లు, 1.30: ఏకాంత సేవ.

తిరుమల సమాచారం




తిరుమలలో భక్తుల రద్దీ శనివారం అధికంగా ఉంది. ధర్మదర్శనం కోసం వైకుంఠం-2 క్యూ కాంప్లెక్స్‌లో అర్ధరాత్రి సమయానికి కంపార్ట్‌మెంట్లన్నీ యాత్రికులు లేకుండా ఖాళీ అయ్యాయి. వేచి ఉన్న భక్తులందరికీ శ్రీవారి దర్శనం లభించింది. శ్రీవారి ధర్మదర్శనానికి 12 గంటల సమయం తీసుకుంది. ఆదివారం భక్తుల రద్దీ సాధారణంగా ఉండే అవకాశం ఉంది. స్వామి వారి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేయనున్నారు. ఆర్జిత సేవలు రద్దు కారణంగా టిక్కెట్లు లభించే అవకాశం లేదు.

తిరుమలలో నేడు



తిరుమల ఆలయంలో వేకువ జామున మూడు గంటలకు శ్రీవారికి తిరుప్పావై పఠనాన్ని నివేదిస్తారు. ● ఉదయం ఐదున్నర గంటలకు వీఐపీ దర్శనం ప్రారంభమవుతుంది. పొర్లు దండాల టోకెన్లను మధ్యాహ్నం రెండింటి నుంచి ఉచితంగా జారీ చేస్తారు. *● నాదనీరాజనం వేదికపై సాయంత్రం ఆరింటి నుంచి మృదంగ విన్యాస కార్యక్రమం జరుగుతుంది. హైదరాబాదుకు చెందిన యల్లా వెంకటేశ్వరరావు బృందం కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

ఆలయ దర్శిని



ముక్కంటి సమాచారం


శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉదయం 5.00 గంటల మంగళవాయిద్యాలు, గోమాతపూజ పూర్తయ్యాక 6.00 గంటలకు సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ద్వితీయ కాల అభిషేకానంతరం నిత్యోత్సవం, నిత్యకల్యాణం, చండీ, రుద్రహోమాలు చేస్తారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 6.00, 7.00, 9.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఆర్జిత అభిషేకసేవలు జరగనున్నాయి. ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీసూర్యనారాయణమూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ బసవసతి, ఆర్జిత సేవా టిక్కెట్ల విషయమై 08578-222240, 08578-221336 నంబర్లకు డయల్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

ముక్కంటి ఆలయంలోని ఆర్జిత సేవలు.. వాటి ధరలు

సుప్రభాతసేవ రూ. 50, గోమాత పూజ రూ. 50, అర్చన రూ. 25, సహస్రనామార్చన రూ. 200, త్రిశతి అర్చన రూ. 125, శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి నిర్వహించే రోజువారి ఆర్జిత అభిషేకసేవల్లో భాగంగా సాయంత్రం 4.30 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం రూ. 1500, సాధారణ రుద్రాభిషేకం రూ. 1000 (క్షీరాభిషేకం, పచ్చకర్పూరం, పంచామృత అభిషేకాలు), నిత్యదిట్ట అభిషేకం రూ. 100, శనేశ్వర అభిషేకం రూ. 150, అఖండ దీపారాధన రూ. 200, ప్రత్యేక ప్రవేశం రూ. 50, వీఐపీ బ్రేక్ దర్శనం రూ. 200, నిత్యోత్సవం రూ. 58, నిత్య కల్యాణోత్సవం రూ. 501, రుద్రహోమం రూ. 1116, చండీ హోమం రూ. 1116, అష్టోత్తర శత స్వర్ణ కమలార్చన (శుక్రవారం మాత్రమే)రూ. 1000, ప్రత్యేక ఆశీర్వచనం రూ. 500, సాధారణ సర్పదోష పూజలురూ. 300, ప్రత్యేక సర్పదోష నివారణ రూ. 750, ఆశీర్వచన, సర్పదోష నివారణ రూ. 1500 (అద్దాల మండపానికి పక్కన), ప్రత్యేక ఆశీర్వచన సర్పదోష నివారణ పూజలు రూ. 2500 (చెంగల్వరాయ స్వామి ఆలయం ఎదురుగా), రూ. 5 వేలు వీవీఐపీ పూజ (ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి వద్ద), ఏకాంతసేవ రూ. 200 వాహనపూజలు (పెద్దవి) రూ. 25, (చిన్నవి) రూ. 20.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

కాణిపాకం ఆలయదర్శిని



కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఆదివారం వేకువజామున 4.00 గంటలకు సుప్రభాత సేవ, గోపూజ. 4.30 బిందుతీర్థ అభిషేకం. 5.30 గంటలకు ప్రథమకాల పంచామృతాభిషేకం. అనంతరం సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ఉదయం 7.30, సాయంత్రం 5.45 గంటలకు క్షీరాభిషేకం. 9.00, 11.00 గంటలకు ద్వితీయ, తృతీయకాల పంచామృతాభిషేకం. ప్రత్యేక మండపంలో 11.30 నిత్య కల్యాణం. 10.00, 12.00 గంటలకు గణపతి హోమం నిర్వహించనున్నారు. ఉదయం 7.00, 8.30, 10.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామివారి నిజరూప దర్శనం. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సర్వదర్శనం. ఆలయం వద్ద బస వసతి కోసం 08573-281560, 08573-281222 ఆర్జిత సేవా టిక్కెట్లు, ఇతర పూజల విషయమై 08573-281540, కార్యాలయ సమాచారం కోసం 08573-281747 నెంబర్లకు డయల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

-న్యూస్‌టుడే, కాణిపాకం

భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల, తిరుపతి దేవస్థానం సరికొత్త రికార్డును నెలకొల్పింది. వైకుంఠ ద్వాదశి పర్వదినం సందర్భంగా శనివారం దాదాపు లక్ష మందికి శ్రీవారి దర్శనభాగ్యం కల్పించింది. శ్రీవారిని దర్శించుకుని వైకుంఠ ద్వార ప్రదక్షిణ చేయాలని ఆత్రుతతో గంటల తరబడి వేచి ఉన్న భక్తులందరికీ ఆ ఆశ నెరవేర్చింది. ఈ విషయంలో తితిదే ఉన్నతాధికారులు తీసుకున్న చొరవ ఫలించింది. వీఐపీ బ్రేక్ దర్శనంతో పాటు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను ఏమాత్రం పెంచలేదు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా సర్వదర్శనం భక్తులకు మాత్రమే అవకాశం కల్పించింది. రాత్రి 10 గంటల సమయానికి 15 కంపార్ట్‌మెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. ఆలయానికి చేరుకున్న తిరుమల జేఈవో శ్రీనివాసరాజు అధికారులతో సమీక్షించి భక్తులందరికీ దర్శనభాగ్యం కల్పించాలని సూచించారు. ఈ మేరకు వైకుంఠ ద్వారాలు మూసే సమయానికి భక్తులందరికీ శ్రీవారిని దర్శించుకున్నారు.



శ్రీవారి ఆలయం ఎదుట భక్తుల సందడి

తరగని రద్దీ

శనివారం తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య తక్కువగా ఉన్నా.. కొండపై భక్తుల సందడి మాత్రం తీవ్రంగా ఉంది. ధర్మదర్శనానికి 12 గంటల సమయం తీసుకుంది. శుక్రవారం వరుసల్లోకి చేరిన వారికి శనివారం సాయంత్రం 7 గంటల సమయానికి శ్రీవారి దర్శనం కలిగింది. తిరుగు ప్రయాణం అవుతున్న భక్తుల సంఖ్య అధికంగా కనిపించింది. ఆర్టీసీ కొరత లేకుండా బస్సులను సమకూర్చింది. దీంతో తిరుపతికి తిరుగు ప్రయాణం సులువుగా సాగింది. పరిస్థితి చూస్తే ఆదివారం నుంచి రద్దీ కాస్త తగ్గే అవకాశాలు ఉన్నాయి. శ్రీవారి ధర్మదర్శనం కోసం వైకుంఠం-2లో కంపార్ట్‌మెంట్లన్నీ ఖాళీగా ఉన్నాయి. తిరుమలకు కాలినడకన వచ్చే యాత్రికులకు దివ్యదర్శనం టోకెన్ల జారీని జనవరి 2న పునరుద్ధరించింది. అంగప్రదక్షిణ టోకెన్లు ఉచితంగా అందచేశారు. వయోవృద్ధులకు, దివ్యాంగులకు, చంటిబిడ్డతో పాటు తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను తితిదే మంగళవారం నుంచి పునరుద్ధరించనుంది.

◆ అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గంలో తిరుమలకు కాలినడకన భక్తులు తరలివచ్చినా శనివారం దివ్యదర్శనం టోకెన్లు జారీ చేయలేదు. సోమవారం అర్ధరాత్రి నుంచి మాత్రమే జారీ చేయనున్నారు.

◆ పద్మావతి, సీఆర్‌వో విచారణ కార్యాలయాల పరిధిలో విశ్రాంతి గృహాలు, కుటీరాలు వందలాదిగా ఖాళీగా ఉన్నాయి.

◆ ధర్మదర్శన సమయంలో మహాలఘు దర్శనం అమలు చేయనున్నారు. అదనపు లడ్డూ టోకెన్లను జారీ చేసి 3.50 లక్షల లడ్డూలను విక్రయించారు.

◆ శ్రీవారి ధర్మదర్శనానికి ఆదివారం 5 గంటల సమయం తీసుకునే అవకాశాలున్నాయి. ఉదయం పూట మాత్రమే ప్రొటోకాల్ ప్రముఖులకు వీఐపీ దర్శనం ఉంటుంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం కూడా కల్పించనుంది.

74 వేల మందికి దర్శనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని శుక్రవారం 74 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఆ రోజువేకువ జామున 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు 72,012 మంది భక్తులు దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. శనివారం తెల్లవారు జామున మూడు నుంచి అర్ధరాత్రి వరకు 98 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సమయానికి సర్వదర్శనానికి 6 కంపార్ట్‌మెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేశారు.



నాదనీరాజనం వేదికపై నామసంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్న కళాకారులు

ప్రవాస భారతీయుడు విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి ఓ ప్రవాస భారతీయుడు రూ. 10 లక్షల విరాళం శనివారం సమర్పించారు. హైదరాబాదుకు చెందిన ముద్దా బాల హనుమ కుమార్ పేరిట ఆయన సమీప బంధువు వేటూరి రాధాకృష్ణమూర్తి విరాళం తాలూకు చెక్కును తితిదే అధికారులకు అందజేశారు. విరాళం మొత్తం రూ. 1,016,116 చెక్కును శ్రీవేంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టు డిపాజిట్ చేయాలని సూచించారు. అదే విధంగా బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్టుకు రూ. 22 లక్షలు, విద్యాదానానికి రూ. లక్ష వంతున విరాళాలను దాతలు సమర్పించారు. వైకుంఠ ద్వాదశి పర్వదినం సందర్భంగా విరాళాలు వచ్చాయి.

వైభవంగా అధ్యయనోత్సవాలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల ఆలయంలో అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ధనుర్మాసం నేపథ్యంలో రంగనాయకుల మండపంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. ధనుర్మాసం పరిసమాప్తమయ్యే వరకు ఉత్సవాలు జరగనున్నాయి. అంత వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి రంగనాయకుల మండపంలో వేంచేసి ఉంటారు.

ప్రత్యేకాధికారిగా వేణుగోపాల్



తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టు ప్రత్యేకాధికారిగా వేణుగోపాల్‌ను నియమించాలని తితిదే భావిస్తోంది. ట్రస్టు డిప్యూటీ ఈవోగా వేణుగోపాల్ పని చేస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఈవోగా శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో కోదండరామారావును నియమించారు. త్వరలో వేణుగోపాల్ నియామకానికి సంబంధించి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వేణుగోపాల్ సేవలను కొనసాగించుకోవాలని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, తిరుమల జేఈవో శ్రీనివాసరాజును ట్రస్టు అధికారులు, సిబ్బంది ఇది వరకు విన్నవించారు. నియామకం వ్యవహారం పరిశీలనలో ఉంది.

అలరించిన నామసంకీర్తనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల నాదనీరాజనం వేదికపై నామసంకీర్తనా వీనులవిందుగా సాగింది. చెన్నైకి చెందిన అనంతకృష్ణన్ కుమార్ బృందం శనివారం సాయంత్రం ఆలపించిన నామసంకీర్తనలో.. 22 మంది కళాకారులు గంటన్నర పాటు శ్రీవారిని స్తుతించారు. వయోలిన్‌పై ఎం.ఎస్. అనంతకృష్ణన్, మృదంగంపై గణేష్ వాయిద్య సహకారం అందించారు. యాత్రికులను అలరించిన కళాకారులను తితిదే సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేసింది. స్వామివారి దర్శనభాగ్యాన్ని కల్పించింది. కార్యక్రమాన్ని శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్ నిర్వహించింది.